11-11Pg1fV:Layout 1 11/11/23 12:34 AM Page 1


తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విశాఖపట్నం

epaper.vaartha.com WWW.VAARTHA.COM fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

11-11-2023 శనివారం సంపుటి : 29
సంచిక : 282, పేజీలు : 10+4 వెల : 6.50


## గ్రామీణ సహకార వ్యవస్థలో
# వినూత్న సంస్కరణలు



### పారదర్శకంగా సహకార సంఘాల నిర్వహణ
### కంప్యూటీకరణ, ఇంటర్నెట్ సదుపాయం: సీఎం జగన్

**విజయవాడ.నవంబరు10,ప్రభాతవార్తప్రతినిధి:** గ్రామీణ సహకార సంఘ వ్యవస్థలో వినూత్న మార్పులు రైతుల మన్ననలను అందుకుంటున్నాయని సీఎం జగన్ స్పష్టం చేసారు. వ్యవసాయరంగానికి ఉపకరించు రీతిలో సహకార రంగంలో అనేక సంస్కరణలు చేసామని సీఎం తెలిపారు. రాష్ట్రంలో 'వై ఎపి నీడ్స్ జగన్' కార్యక్రమం జరుగుతున్న నేపథ్యంలో గ్రామీణ వ్యవసాయ పరపతి సంఘాలు, ఇతర సహకార వ్యవస్థలపై సీఎం ప్రజలకు ప్రత్యేకంగా సందేశం పంపారు. ఈ సందర్భంలో ఆయా సభల్లో అధికారులు, ప్రజా ప్రతినిధులు సీఎం సందేశాన్ని, రంగాల వారీగా చేపట్టిన అభివృద్ధిని వివరిస్తున్నారు. రైతులకు సహకార వ్యవస్థ ఆర్థికంగా వెన్నుదన్ను నిలవాలన్న సిఎం ఆకాంక్షకు అనుగుణంగా ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల నుంచి జిల్లా కేంద్ర సహకారబ్యాంకుల వరకు అనేక నూతన మార్పులు చోటుచేసుకుంటున్నాయి. గ్రామీణసహకార వ్యవస్థ పటిష్టానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేక కార్యచరణ పెట్టింది. నష్టాల బాటలో ఉన్న సహకార సంఘాలను ఆర్థికంగా పరిపుష్టం చేస్తోంది. ఇప్పటికే గ్రామీణ సహకార వ్యవస్థల్లో పలు సంస్కరణలను తీసుకుని వచ్చింది. వాణిజ్య బ్యాంకుల తరహాలో సహకార బ్యాంకింగ్ రంగంలో కంప్యూటీకరణతో పాటుగా పూర్తి స్థాయిలో ఇంటర్నెట్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకుని వస్తోంది. నిర్వీర్యంగా మారిన గ్రామీణ సహకార వ్యవస్థకు పూర్వవైభవాన్ని తీసుకుని వచ్చే దిశలో ప్రభుత్వం చర్యలు చేపట్టింది. వ్యవసాయం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు అత్యంత

≫2

## చంద్రబాబు స్కిల్‌స్కాం కేసు
# విచారణ 15కు వాయిదా

**విజయవాడ,నవంబరు10,ప్రభాతవార్తప్రతినిధి:** స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్ కేసులో ఏపీ అసెంబ్లీలో విపక్షనేత చంద్రబాబు ప్రధాన బెయిల్ పిటిషన్ విచారణ ఈ నెల15కి వాయిదా పడింది. విచారణకు అదనపు ఏపీ హాజరు కాలేకపోతున్నట్లు సీఐడీ ప్రత్యేక పీపీ వివేకానంద కోర్టుకు తెలిపారు. ఈ అంశంలో సీఐడీ వాదనలు విన్పించడానికి మరింత సమయంగా అవసరమని ఆయన హైకోర్టును అభ్యర్థించారు. తొలుత విచారణను ఈనెల 22కి వాయిదావేయాలని ఏపీ హైకోర్టును ప్రత్యేక పీపీ వివేకానంద అభ్యర్థించగా హైకోర్టు అంగీకరించలేదు. మరో వారంపాటు గడువు పెంచాలంటే సాధ్యం కాదని స్పష్టం చేసింది. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబు ప్రస్తుతం నాలుగువారాల మధ్యంతర బెయిల్‌పై ఉన్నారు. ఈ నెల 24వ తేదీతో ఈ బెయిల్ గడువు ముగుస్తుంది. ఇటీవలే చంద్రబాబు హైదరాబాద్ లోని ఎల్వీ ప్రసాద్ కంటి ఆస్పత్రిలో ఐవోఎల్ నేత్ర శస్త్ర చికిత్సను చేయించుకున్నారు.




ప్రస్తుతం ఆయన అక్కడి తన నివాస గృహంలో ఉన్నారు. మధ్యంతర బెయిల్ పిటిషన్ నిబంధనలను అనుసరించి

≫2








Contact us at
1800-200-[6392]
1800-102-[NEXA]
www.nexaexperience.com
NOW YOU CAN ALSO BOOK ONLINE

VIZAG: NEXA DASAPALLA HILLS (VARUN MOTORS PH: 04067263434), NEXA VIP ROAD (JAYABHERI AUTOMOTIVES PH: 04067263428).

Scan to book

Creative visualization. Accessories and features shown may not be part of standard equipment. Black glass on the vehicle is due to lighting effect. Trademarks used belong to respective Trademark Owners.
For details on functioning of safety features, including air bag, kindly refer to the Owner's Manual. Maruti Suzuki is the no. 1 makers of SUVs as per certificate issued by JATO dynamics limited on 12-September-2023 basis sales figures from April '2023 to August '2023.

11-11Pg2exHMNWJQE:Layout 1 11/11/23 12:15 AM Page 1





శుక్రవారం డెహ్రాడూన్‌లో ఇండో-టిబెటన్ బోర్డర్ పోలీసు కార్యక్రమంలో పాల్గొన్న కేంద్రహోంమంత్రి అమిత్‌షా

## చంద్రబాబు స్కిల్‌స్కాం కేసు విచారణ 15కు వాయిదా

తనపై స్కామ్ అభి యోగంపైన వ్యాఖ్యా నించకూడదు.ఆయన ఈ కేసులో పూర్తిస్థాయి బెయిల్ కోసం దాఖలు చేసిన పిటిషన్‌పై వచ్చే బుధవారానికి కోర్టు వాయిదా వేసింది

**ఫైబర్‌నెట్ కేసులో చంద్రబాబుపై పిటి వారెంట్‌పై విచారణ డిసెంబర్ 13వతేదీకి వాయిదా:** ఏపీ ఫైబర్‌నెట్ కేసులో చంద్రబాబుపై సీఐడీ దాఖలు చేసిన పిటి వారెంట్‌పై విజయవాడ ఏసీబీ కోర్టు విచారణను డిసెంబర్ 13వతేదీకి వాయిదా వేసింది. శుక్రవారం ఈ కేసుపై సీఐడీ విజయవాడ ఏసీబీ కోర్టులో మెమో దాఖలు చేసింది.దీనిపై శుక్రవారం విచారణ జరిగింది.ఏసీబీ కోర్టులో విచారణ సందర్భంగా ఈ కేసులో ఈ నెల 30వ తేది వరకు చంద్రబాబును అరెస్ట్ చేయవద్దని సుప్రీం కోర్టు ఇటీవల ఆదేశించిన విషయాన్ని బాబు న్యాయవాదులు ప్రస్తావనకు తీసుకుని వచ్చారు. సీఐడీ తరపు న్యాయవాదులు సుప్రీం కోర్టు ఆదేశాలు అనుగుణంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు.


**స్కిల్ కేసులో ఏపీ హైకోర్టును ఆశ్రయించిన లోకేష్ సన్నిహితుడు కిలారు రాజేష్:** స్కిల్‌స్కామ్ కేసులో టీడీపీ నేత నారా లోకేష్ సన్నిహితుడు కిలారు రాజేష్ ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. స్కిల్ స్కామ్‌లో సీఐడీ అధికారులు తనకు సెక్షన్ 160 కింద నోటీసులు ఇవ్వడాని రాజేష్ ఆరోపిస్తూ హైకోర్టులో తన న్యాయవాదుల ద్వారా పిటిషన్ దాఖలు చేసారు.విచారణ పేరు తో తనను సీఐడీ బెదిరించిందని ఆరోపించారు.శుక్రవారం ఈ పిటిషన్‌పై హైకోర్టు విచారణ జరిపింది.ఈ సందర్భంగా స్కిల్ కేసులో కిలారు రాజేష్‌ను ఎక్కడా నిందితునిగా పేర్కొన లేదని సీఐడీ తరపు న్యాయవాదులు న్యాయ స్థానం దృష్టికి తీసుకుని వెళ్ళారు.రాజేష్ అభియోగాలను ఖండించారు. ఈ క్రమంలో ఈ కేసులో కౌంటర్ దాఖలు చేయాలని హైకోర్టు సీఐడీని ఆదేశించింది. తదుపరి విచారణను ఈ నెల17కు వాయిదా వేసింది.

## నిప్పుతో చెలగాటమా?

నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం మరోసారి విచారించింది. ఎన్నో ఏళ్లుగా మనదేశ సంప్రదాయాల ప్రకారం నడుస్తోంది. వాటిని అనుసరించాల్సిన అవసరం ఉంది. అని సుప్రీం ధర్మాసనం అభిప్రాయ పడింది. ఈ సందర్భంగా బిల్లులకు ఆమోదం తెలపకపోవడంపై పంజాబ్ గవర్నర్‌ను ఉద్దేశిస్తూ మీరు నిప్పుతో ఆడుతున్నారంటూ వ్యాఖ్యానించింది. అంతేకాకుండా అసెంబ్లీ సమావేశం రాజ్యాంగ విరుద్ధమని గవర్నర్ పేర్కొనడాన్ని తప్పుపట్టింది. ఇదే సమయంలో ప్రొరోగ్ చేయకుండా అసెంబ్లీ ఎందుకు వాయిదా వేశారంటూ పంజాబ్ ప్రభుత్వాన్ని న్యాయస్థానం ప్రశ్నించింది. ఇదిలా ఉంటే, బిల్లు పెండింగ్ విషయంపై ఇటీవల జరిగిన వాదనలు సమయంలో గవర్నర్ జాప్యంపై సుప్రీం కోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. ప్రజలు ఎన్నుకున్న ప్రజాప్రతినిధులం కాదనే వాస్తవాన్ని గవర్నర్లు విస్మరించరాదని న్యాయస్థానం పేర్కొంది. ఈ విషయంపై గవర్నర్లు తమ పనితీరుపై చిన్నపాటి ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అవసరం కనిపిస్తోందని అభిప్రాయపడింది. గవర్నర్ల తీరుపై అసంతృప్తిని వ్యక్తంచేస్తూ వ్యాఖ్యానించింది.

# వినూత్న సంస్కరణలు

ప్రాధాన్యత కూడుకున్నదని సీఎం భావిస్తున్నారు.ఈ క్రమంలో పెట్టుబడి అవసరాలతో పాటుగా ఆర్థికంగా సమృద్ధి సాధించే దిశలో సహకార వ్యవస్థను తీర్చిదిద్దుతుంది.సహకార వ్యవస్థ, ఏపీ సమాచార,పౌరసంబంధాల వర్గాల సమాచారాన్ని అనుసరించి సీఎం జగన్మోహనరెడ్డి అధికారులకు సహకార సంఘాలకు సంబంధించి పలు మార్గదర్శకాలు జారీ చేసారు.సహకార వ్యవస్థకు సంబంధించి సీఎం జగన్ అధికారుల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకుంటున్నారు.సహకార సంఘాలు పంట రుణాలకు మాత్రమే పరిమితమయ్యే స్థితి నుంచి అన్ని రకాల అడ్వాన్సులు ఇచ్చే దిశకు తీసుకుని రావాలన్నారు. కొరటేట్ వ్యవస్థలో పోటీ చేసుకున్న అవినీతి,అలసత్వంలనే పరిస్థితుల్లో పూర్తి మార్పును తీసుకుని వచ్చే దిశలో ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు.గత ప్రభుత్వాలు తమ ప్రయోజనాల కోసం సహకార వ్యవస్థను బలహీన పర్చిందన్నారు.మన ప్రభుత్వం ఈ వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకుని వస్తోంది.ఆప్కాబ్‌ను రైతులకు అత్యంత ప్రయోజనం కలిగించే దిశలో పటిష్ఠం చేయాలన్నారు.లాభాల్లో ఉన్న జిల్లా సహకార బ్యాంకులు అనుసరిస్తున్న విధానాలపై నష్టాల్లో వున్న డీసీసీబీలకు అవగాహన కలిగించాలన్నారు. బ్యాంకింగ్ రంగంపై రైతులనుంచి వచ్చే ఫిర్యాదులు, సలహాలు,సూచనలు కుడా స్వీకరించే దానిపై తగిన విధంగా చర్యలను తీసుకోవాలని సీఎం అన్నారు.ఆర్బీకెల్లో కియోస్కులను సమర్ధవంతంగా వాడుకోవాలన్నారు.బ్యాంకింగ్ కార్యకలపాల్లోను క్రియోస్కుల ద్వారా అప్‌లోడ్ చేసే సదుపాయంకూడా ఉండాలన్నారు. రైతులకు సంబంధించి డాక్యుమెంట్లను కియోస్కుల ద్వారా అప్‌లోడ్ చేసే సదుపాయంకూడ ఉండాలన్నారు.ఆయన అనుగుణంగా కియోస్కుల్లో మార్పులు,చేర్పులు చేయాలన్నారు, వ్యవసాయ అనుబంధ రంగాల్లో విప్లవాత్మక మార్పు దిశగా ప్రభుత్వం తీసుకున్నున్న సంస్కరణల్లో భాగంగా మల్టీ పర్పస్ సెంటర్ల నిర్మాణంపైన సీఎం జగన్ తన సందేశంలో ప్రస్తావిస్తూ గిడ్డంగుల నిర్మాణం వేగవంతంగా జరుగుతుందన్నారు, నిర్దిష్ట వ్యవధిలో నిర్మాణ కార్యచరణ ప్రణాళికను రూపొందించాలన్నారు.ప్రతి ఆర్బీకే పరిధిలోను మల్టీపర్పస్ సెంటర్లు ఏర్పాటు కావాలన్నారు,వీటిలో గిడ్డంగులు,డ్రైయింగ్ యార్డులు,కోల్డురూమ్‌లు,పంటల స్టోరేజి కేంద్రాలు,ఇతర వ్యవసాయ పరికరాలు,సామా గ్రి ఉండాలన్నారు.పాలవెల్లువ కార్యక్రమం రైతాంగ ప్రయోజనానికి ఉద్దేశించిందన్నారు.వ్యవసాయంలో అంతర్భాగంగానే పాడిపరిశ్రమను గుర్తించాలన్నారు. సహకార బ్యాంకింగ్ రంగాలో ్లను,సంఘాల్లోను పాతుకుని పోయిన అవినీతిని పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. సమగ్రమైన బ్యాంకు సేవల కోసం ఆప్కాబ్, డీసీసీబీలనుంచి పీఏసీఎస్‌ల వరకు కంప్యూటీకరణ చేయాలన్నారు.మల్టీ పర్పస్ కేంద్రాల్లో నిర్దేశిత సేవల కోసం రూ.12వేలకోట్లు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు.సహకార రంగం పునర్ వ్యవస్థీకరణపైన, పాలవెల్లువ,రైతుభరోసా కేంద్రాల పరిధిలో మల్టీపర్పస్ కేంద్రాలపై సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులకు కీలక ఆదేశాలు ఇచ్చారు. రాష్ట్రంలోడీసీసీబీ (జిల్లా కేంద్ర సహకారబ్యాంకులు) సమర్ధత పెరగాలన్నారు.మంచి యాజమాన్య పద్ధతులు రావాలన్నారు.పీఏసీఎస్‌లలో నిర్దిష్ట సమయంలోగా కంప్యూటీకరణ చేయాలన్నారు. ఇందుకు వీలుగా కంప్యూటీకరణకు ప్రణాళికను రూపొందించాలన్నారు.వచ్చే సంవత్సరంలోగా స్థిరీకరణ చేయాలన్నారు.చక్కెర కర్మాగారాల్లో ఇథనాల్ ఉత్పత్తిపై దృష్టి సారించాలన్నారు. బ్యాంకింగ్ రంగంలో వాణిజ్యబ్యాంకులకు పోటీని తట్టుకునే స్థితిలో జిల్లా కేంద్ర సహకార బ్యాంకులు, సహకార సంఘాలుండాలన్నారు. నాణ్యమైన రుణ సదుపాయం ఉంటే బ్యాంకులు బాగా వృద్ధి చెందుతాయన్నారు.మంచి ఎస్ఓపీలను పాటించే విధంగా చర్యలు తీసుకున్నాం.,డీసీసీబీలు ఆర్థిక పరిపుష్టంగా ఉండటంతో పాటుగా రైతుల కోరికే అడ్వాన్సులు ఇవ్వ ఓ.,రాజబ్బుకునే దిశలో చర్యలు చేపట్టాం.డీసీసీబీలు పటిష్టంగా ఉంటే, రైతులు మేలు పొందుతున్నారన్నారు.రుణాలపై కచ్చితమైన భద్రత ఉన్నందున మంచి మేలు జరుగుతుంది. డీసీసీబీలు రాబాల రుణాల పట్ల కార్యచరణ చేసాం.బంగారంపై రుణాలపై కచ్చితంగా సహకార బ్యాంకుల్లో భద్రత ఉంటుందనే నమ్మకం రైతుల్లో ఉండేవిధంగా చర్యలు చేపట్టాం.రైతులు,సహకార బ్యాంకులు పరస్పరం సమన్వయంతో వ్యవహరించే విధంగా చర్యలు చేపట్టాం.రైతులు సహకార బ్యాంకులను ఓన్‌చేసుకునే అవి లాభాల సాధిస్తాయన్నారు.రైతులకు మంచి అండగా ఉంటాయన్నారు.బంగారం రుణాలకు కీలకంగా వ్యవసాయ అవసరాలకు తీసుకునే లోన్లపైన సహకార బ్యాంకులు ఇవ్వాలన్నారు.తక్కువ వడ్డీకి బంగారు రుణాలు,గ్యారంటీ ఇస్తే రైతులు తమ ఇళ్ళకు అందుబాటులో ఉండే సహకార బ్యాంకులనే వినియోగించుకుంటారన్నారు. వ్యవసాయ రంగంలో మనం విప్లవాత్మక మార్పులు తీసుకుని వచ్చామన్నారు.వీటి ద్వారా రైతులకు గతంలో ఎన్నడు లేనిరీతిలో ప్రయోజనం జరుగుతుందన్నారు.



భారత్, అమెరికా 2+2 సమావేశం సందర్భంగా శుక్రవారం న్యూఢిల్లీలో భేటీ అయిన రక్షణమంత్రి రాజ్‌నాథ్, విదేశాంగ మంత్రి జైశంకర్, అమెరికా విదేశాంగమంత్రి బ్లింకెన్ తదితరులు

# రాజేష్‌ను హతమార్చే కుట్ర

చేస్తున్నారా? అంటూ ప్రశ్నించారు. రాజకీయ పదవులు శాశ్వతం కాదని, కానీ అధికారులు శాశ్వతం అన్నారు.. జగన్‌రెడ్డికి భజన చేయటం డిజీపి ఆపాలన్నారు. జగన్‌రెడ్డి సిఎం అయినప్పటి నుంచి పోలీసులు వారి విధివిధానాలను మర్చిపోయారన్నారు. పోలీసు వ్యవస్థ క్రైమ్ మీటింగ్‌లు కానీ, డ్యూటీ మీట్‌లు కానీ, వార్షిక తనిఖీలు కానీ చేయకుండా, కేవలం జగన్ సేవలో తరించటం క్షంతవ్యం కాదన్నారు.. తెదేపాకు చెందిన వందలాది మందిపై కేసులు పెట్టి, అరెస్టు చేశారన్నారు. కానీ ఒక్క కేసులో పూర్తిస్థాయి చార్జిషీట్‌లు లేవని అన్నారు. సోషల్‌మీడియాలో పోస్టింగ్‌లపై తాను 45 ఫిర్యాదులు ఇచ్చానని, కానీ అవి ఏం అయ్యాయో తెలియదన్నారు. పోలీసుల నుంచి స్పందన లేదన్నారు. కిలారు రాజేష్‌తోపాఉ మా నాయకులపై ఎన్ని షాడో పార్టీలు పనిచేస్తున్నాయో డిజిపికి శ్వేతపత్రం విడుదల చేసే దమ్ముందా? అని ప్రశ్నించారు.. హైదరాబాద్ పోలీసులు కేసు నమోదుచేసి కేసును తీవ్రంగా పరిగణించి దర్యాప్తు చేస్తున్నారని తెలిపారు. టెర్రరిస్టులు, మావోయిస్టులు, జాతీయ-అంతర్జాతీయ విద్రోహ శక్తుల కదలికలను గమనించాల్సిన కౌంటర్ ఇంటెలిజెన్స్‌లను తెలుదేశం నాయకులపై ప్రయోగించటం చట్ట వ్యతిరేకమన్నారు. కిలారు రాజేష్‌ను వెంబడించిన ఆ నలుగురిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేస్తున్నామన్నారు.కిలారు రాజేష్‌పై రెక్కీ నిర్వహించటం పౌరహక్కులకు భంగం కలిగించటమేనని వర్ల రామయ్య వ్యాఖ్యానించారు.

# పొంగులేటి ఇంటిలో కీలక పత్రాలు స్వాధీనం?!

**హైదరాబాద్,నవంబర్11,ప్రభాతవార్త:** పాలేరు కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నివాసం నుంచి ఆదాయపన్ను శాఖ అధికారులు కీలకమై డాక్యుమెంట్లు తీసుకొని వెళ్ళినట్లు విశ్వసనీయంగా తెలిసింది. గురువారం తెల్లవారు జాము నుంచి ఐటీ సోదాలు పొంగులేటి శ్రీనివాసరెడ్డి సంబందించిన 33 ప్రదేశాల్లో చెన్నై, బెంగుళూర్ వంటి మహానగరాలతో పాటు నారాయణపూర్ అనే కుగ్రామం వరకు అనేక వూళ్ళలో జరిగాయి. శుక్రవారం జూబ్లిహిల్స్‌లోని పొంగులేటి ఇంటిలో రెండు బృందాలు తనిఖీలు చేశారు. నివాసంలోని ఒక గదలో అధికారులు చాలా సేపు ఉన్నారు. ఆఖరి ఆ గదిలో నుంచి మూడు బ్యాగులు బ్రీఫ్‌కేసు ప్రింటర్,కీలక డాక్యుమెంట్లు తమ వెంట ఐటి అధికారులు తీసుకెళ్ళినట్లు తెలిసింది. మరోవైపు బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 10లో రాఘవా ప్రైడ్ ఆఫీసులో ఐటి అధికారులు తనిఖీఉ చేశారు. జూబ్లిహిల్స్, బంజారాహిల్స్,సికిందరాబాద్, లాంకోహిల్స్,రాయదుర్గం, బషీర్‌బాగ్, ప్రాంతాలతో పాటు ఖమ్మం నగరం ఖమ్మం రూరల్ పాలేరు స్వగ్రామం కల్లూరు మండంలోని నారాయణపురంలో సోదాలు రెండో రోజు కూడా జరిగాయి. అంతే కాకుండా బెంగుళూర్ చెన్నైయిలో కూడా చేశారు.

# తెలంగాణ భవిష్యత్తుకు దారి కామారెడ్డి

## కెసిఆర్ పాలనకు చరమగీతం ప్రారంభం

## నామినేషన్ అనంతరం టిపిసిసి చీఫ్ రేవంత్ వ్యాఖ్యలు

**హైదరాబాద్, నవంబర్10,ప్రభాతవార్త:** తెలంగాణ భవిష్యత్ కామారెడ్డి ప్రజలు నిర్ణయించబోతున్నారని, బిఆర్ఎస్ పాలనకు చరమగీతం పాడేందుకు ప్రజలు సిద్దంగా వున్నారని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం కామారెడ్డిలో నామినేషన్ సమర్పించి అనంతరం జరిగిన బిసి డిక్లరేషన్ సభలో ఆయన ప్రసంగించారు. దేశం మొత్తం ఇవ్వాల కామారెడ్డి ప్రజలు ఇచ్చేతీర్పుపై ఆసక్తితో ఎదురు చూస్తున్నదని ఆయన అన్నారు. ఎమ్మెల్యే కావాలనుకుంటే కాంగ్రెస్ కార్యకర్తలు ఎక్కడైనా నన్ను గెలిపిస్తారు కానీ కెసిఆర్‌ను ఓడించేందుకు కామారెడ్డి నుంచి పోటీ చేస్తున్నాను అని రేవంత్‌రెడ్డి అన్నారు. గజ్వేల్‌లో 10ఏళ్ళ పాటు మోసం చేశారు. కామారెడ్డి భూములపై కెసిఆర్ కన్నుపడింది అందుకే ఇక్కడి నుంచి పోటీ చేస్తున్నారు. కెసిఆర్ సచివాలయానికి రారు ప్రజాసమస్యలు పరిష్కరించరు అని రేవంత్‌రెడ్డి విమర్శించారు.2015లో లింబయ్య అనే రైతు సెక్రటేరియట్ ఎదుట ఉరేసుకున్నాడు. దాన్యం విక్రయానికి తీసుకొచ్చి బీరయ్య అనే రైతు కుప్పల వద్ద పదిహెను రోజులు పడిగాపులు కాసి చివరకు గుండెపోటుతో ప్రాణం పోయింది ఇదే జిల్లాలో. కోనాపూర్ నీతల్లిగారి వూరని చెబుతున్నావ్ ఆత్మహత్య చేసుకున్న రైతులను ఎందుకు ఆదుకోలేదని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు,. కామారెడ్డిని బంగారు తునక చేస్తా అంటున్నా నువ్వు గజ్వేల్‌లో ఏం చేసినవు? గజ్వేల్ ఎర్రవెల్లి రైతులకు నువ్వు ఏం చేశారు.గజ్వేల్ రైతుల ప్రాణాలతో చెలగాటం ఆడినావు గజ్వేల్ ప్రజలు నీకు అండగా వుంటే కామారెడ్డికి ఎందుకు వచ్చినవ్, గజ్వేల్ రైతుల ప్రాణాలతో చెలగాటమాడిన నువ్వు ఇప్పుడు కామారెడ్డి రైతుల ప్రాణాలతో చెలగాటమాడటానికి వస్తున్నావా? కామారెడ్డి మాస్టర్ ప్లాన్ తో భూములు కొల్లగొట్టడానికి వస్తున్నావు అని రేవంత్ ఘాటుగా విమర్శలు చేశారు. రైతులు తిరగబడటంతో కొడుకును పంపి మాస్టర్‌ప్లాన్ రద్దు చేసినవ్ రద్దుకావాల్సింది మాస్టర్ ప్లాన్‌కాదు మీ పాలన రద్దుకావాలి అని ఆయన డిమాండ్ చేశారు. ఒక బిసి గంపగోవర్ధన్ సీటు కెసిఆర్ గుంజుకున్నడు. గంపగోవర్ధన్ గంపకింద కమ్మినట్లు కామారెడ్డి ప్రజలను కూడా గంపకింద కమ్మాలని చూస్తున్నడు కెసిఆర్ కామారెడ్డి ప్రజలు చూస్తూ వూర్కొంటారా? అని ఆయన ప్రశ్నించారు. కెసిఆర్ పోటీ చేయాలనుకుంటే సిద్దిపేట, సిరిసిల్ల లేవా రేవంత్ ప్రశ్నించారు. కామారెడ్డి ప్రజలు కెసిఆర్‌ను బండకేసి కొట్టుడు ఖాయం అని జోస్యం చెప్పారు. కెసిఆర్‌ను రెండుసార్లు ముఖ్యమంత్రిని చేస్తే లక్షకోట్లు సంపాదించారు మూడోసారి గెలిపించుమని కోరుతున్నారు. తెలంగాణలో కెసిఆర్ కుటుంబానికే పదవులు వచ్చాయన్నారు. మీకు పదవులు అనుభవించేందుకు విద్యార్థులు ఆతహత్య చేసుకున్నారు ఆర్టిసి కార్మికులు ఉద్యోగులు ఉద్యమాలు చేశారు కానీ వారి సమస్యలు పరిష్కరించడంలో ఉదాసీనత వ్యక్తం చేశావు. కెసిఆర్‌ను రాజకీయంగాబొందపెట్టడానికి కామారెడ్డిని ఎంచుకున్నాను ప్రజలు దీవించాలి. కెసిఆర్‌కు బుద్ది చెప్పాలని షబ్బీర్ అలికి నాకు ప్రత్యేకంగా చెప్పారని ఆయన తెలిపారు. ఎమ్మెల్యేలను కొనడానికి పోయిన రేవంత్‌రెడ్డిని మీరు ఎమ్మెల్యే చేయొద్దని అంటున్నారు కదా 40మంది ఎమ్మెల్యేలను 12మంది ఎమ్మెల్సీలను ఇద్దరు ఎంపిలను కొన్నది నీవు కదా గంప ఏపార్టీవాడు ఆయన్ను టిడిపి నుంచి కొన్నది నువ్వుకాదా అని ప్రశ్నించారు. ఆలుగడ్డ శ్రీను సబితమ్మ ఏపార్టీనుంచి గెలిచారు ఏపార్టీలో మంత్రి పదవులు అనుభవిస్తున్నారని నిలదీశారు. టిడిపి కాంగ్రెస్,కమ్యూనిస్టు పార్టీల నుంచి ఎమ్మెల్యేలను, జడ్పీటిసిలను ఎంపిటిసిలను కొనుగోలు చేసింది మీరు కాదా అని రేవంత్ బిఆర్ఎస్ అధినేతలు కెసిఆర్‌ను, కెటిఆర్‌ను హారీష్‌రావులను ఉద్దేశించి ప్రశ్నించారు,. రాష్ట్రాన్ని అమ్మకాలుకొనుగోలు కేంద్రంగా మార్చిందిమీరు కాదా అని ప్రశ్నించారు. ఎంపిలు,ఎమ్మెల్యేలు, జడ్పీటిసిలు ఎంపిపిల కొనుగోలుపై సిబిఐ విచారణకు కెసిఆర్ కెటిఆర్ సిద్దమా సూటిగా అడిగే ఈ ప్రశ్నకు సమాధనం చెప్పాలని డిమాండ్ చేశారు. నువ్వు సిద్దమైతే సిబిఐకి ఉత్తరం రాయాలే రేవంత్ సవాల్ విసిరారు. కామారెడ్డిప్రజలకు న్యాయం జరుగాలంటే కాంగ్రెస్ గెలవాలి ఆరు గ్యారెంటీలు అమలు కావాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలి అని ఆయనఅన్నారు.మూడోసారి ముఖ్యమంత్రిగా దోచుకోవడానికి వస్తున్నాడు. బూచోడు వచ్చి మీ భూములు గుంజుకుంటాడు మీకు కనబడదు మీకు వినబడదు అని అన్నారు.

# తెలంగాణలో 19 చోట్ల సిపిఎం, కొత్తగూడెంలో సిపిఐ నామినేషన్లు

**హైదరాబాద్, నవంబరు 10, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో సీపీఎం 19 స్థానాలకు పోటీచేస్తున్న నేపథ్యంలో శుక్రవారం నామినేషన్ల గడువు ముగిసే సరికి 19 మంది తమ నామినేషన్లను దాఖలు చేశారు. కాంగ్రెస్ పార్టీతో పొత్తు లేకపోవడంతో స్వతంత్రంగానే సీపీఎం 19 స్థానాల్లో పోటీ చేస్తుంది. కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీ సైతం సీపీఎం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారం ఏచూరితో మాట్లాడినప్పటికీ తెలంగాణ రాష్ట్ర పార్టీ ససెమిరా అనడంతో కాంగ్రెస్‌తో పొత్తు లేకుండా స్వతంత్రంగానే పోటీ చేస్తుంది. అయితే సీపీఐ పోటీచేసే స్థానంలో తాము పోటీ చేయబోమని ప్రకటించిన నేపథ్యంలో కొత్తగూడెంలో సీపీఎం తరపున పోటీ చేయలేదు.

రాష్ట్రంలోని 19 నియోజకవర్గాల్లో సీపీఎం పోటీ చేస్తుంది. భద్రాచలం, అశ్వారావుపేట, ఇల్లందు, పాలేరు, మధిర, వైరా, ఖమ్మం, సత్తుపల్లి, మిర్యాలగూడెం, నకిరేకల్, నల్గొండ, మునుగోడు, భువనగిరి, హుజూర్‌నగర్, కోదాడ, జనగాం, ఇబ్రహీంపట్నం, పటాన్‌చెరు, ముషీరాబాద్ నియోజకవర్గాల్లో సీపీఎం స్వతంత్రంగా పోటీ చేస్తుంది. కాంగ్రెస్ పార్టీతో సీపీఐ పొత్తు ఉన్నందున రాష్ట్రంలో కేవలం ఖమ్మం జిల్లాలోని కొత్తగూడెం నియోజకవర్గంలో మాత్రమే పోటీ చేస్తోంది.

సీపీఐతో తమకు అవగాహన ఉన్న నేపథ్యంలోనే కొత్తగూడెంలో తాము పోటీ చేయడం లేదని సీపీఎం ప్రకటించిన విషయం తెలిసిందే. సీపీఎంకు ఓటేసి బూర్జువా పార్టీలను ఓడించాలని సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రాజకీయ దళారీలకు, ప్రజా పోరాటాలకు మధ్య పోటీ జరుగుతుందని ఎవరిని గెలిపించాలో ప్రజలే నిర్ణయించుకోవాలన్నారు.

బీఆర్ఎస్, కాంగ్రెస్‌లకు చిత్తశుద్ధి లేదన్నారు. బీజేపీని ఓడించే శక్తి సీపీఎం ఒక్కటేనని.. బీజేపీకి భయపడే బీఆర్ఎస్ పొత్తు పెట్టుకోలేదని బీవీ రాఘవులు అన్నారు. కాంగ్రెస్ పార్టీ చేతి పార్టీ కాదని.. హ్యాండిచ్చే పార్టీ అని రాఘవులు మండిపడ్డారు.

## వారం - వర్జ్యం

తేది : 11-11-2023, శనివారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
ఆశ్వీయుజ మాసం, దక్షిణాయనం,
శరదృతువు, బహుళపక్షం
త్రయోదశి మ.1.58
చిత్త రా.1.46, వ.ఉ.8.41-10.23
దు.ఉ.6.09-6.55
శుభసమయం ఉ.7.40-8.10
స్వాతి కార్తె
రాహుకాలం ఉ.9.00-10.30 వరకు

## వార్తాఫలం

**మేషం :** ఎదుటివారు చెప్పేది ఆసాంతం విని ప్రత్యుత్తరం ఇవ్వండి. వాహన యోగ సూచన.

**వృషభం :** నూతన వస్తు వస్త్రాలను కొనుగోలు చేస్తారు. సాంకేతిక రంగంలోని వారికి అనుకూలం.

**మిథునం :** నమ్మిన సిద్ధాంతాల కోసం కొన్ని త్యాగాలు చేయవలసి వస్తుంది. స్వల్ప ధనలాభ సూచన.

**కర్కాటకం :** అవసరాలకు అనుకూలమైనంత ధనాన్ని కలిగి ఉంటారు. ప్రచారాలలో పాల్గొంటారు.

**సింహం :** ఓర్వలేని వారి వలన కొంత ఇబ్బందులను ఎదుర్కొంటారు. సమన్వాయంతో వ్యవహరిస్తారు.

**కన్య :** చేతి వృత్తి పనివారికి, ప్రింటింగ్ స్టేషనరీ వ్యాపారస్తులకు సానుకూలంగా ఉంటుంది.

**తుల :** మీ శక్తి సామర్థ్యాలు గుర్తింపదగినవిగా ఉంటాయి. అసహనాన్ని కలిగి ఉంటారు.

**వృశ్చికం :** అన్యభాషలు నేర్చుకోవాలనుకునే మీ కోరిక నెరవేరే సూచనలు గోచరిస్తున్నాయి.

**ధనుస్సు :** వృత్తి, ఉద్యోగాల పరంగా మీ ప్రతిభాపాటవాలు వెలుగుచూస్తాయి. ధనలాభం.

**మకరం :** అసహనాన్ని ఏమాత్రం దరిచేరనీయరు. స్వయం కృతాపరాధాలు చోటు చేసుకుంటాయి.

**కుంభం :** ఆర్థికపరమైన వ్యవహారాలు ఆశించిన స్థాయిలో ఉంటాయి. సభలలో పాల్గొంటారు.

**మీనం :** విదేశీయాన వ్యవహారాలలో ఏర్పడిన సాంకేతిక లోపాలు సద్దుమణుగుతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

### SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:10/11/23

DAY - SINGAM SERIES Dr No:212
1st Prize Rs.100000/- 621948
2nd Prize Rs.7000/- 51892
3rd Prize Rs.3500/-
09930 16485 31330 35751 38074
43882 67806 74568 76860 82890
4th Prize Rs.200/-
0678 0843 2520 2593 3819 4717 7004
7605 8000 8084
5th Prize Rs.100/-
0217 1818 4950 5645 5973 6647 6669
6873 8423 9612
6th Prize Rs.50/-
0137 1887 2853 4123 5444 7304 8839
0218 1989 2869 4180 5488 7512 8894
0281 2003 2986 4209 5596 7719 9009
0331 2009 3002 4516 5776 7886 9366
0774 2014 3014 4646 5793 7902 9513
0799 2275 3237 4747 5797 7984 9521
1157 2292 3341 4759 6004 8136 9752
1333 2300 3378 4843 6090 8150 9802
1428 2313 3384 4853 6134 8310 9956
1523 2395 3488 5023 6160 8528 9966
1583 2539 3503 5169 6317 8548
1774 2541 3817 5189 6476 8664
1824 2688 3836 5272 6713 8760
1826 2808 3868 5358 6984 8811
1838 2824 3931 5406 7261 8814

DAY - KUIL SERIES Dr No:212
1st Prize Rs.100000/- 334455
2nd Prize Rs.7000/- 35112
3rd Prize Rs.3500/-
11368 13588 13875 23747 56522
59299 67202 87962 96775 97986
4th Prize Rs.200/-
1304 2154 2363 3219 3491 5461 5838
7228 9282 9366
5th Prize Rs.100/-
0584 2706 2891 3434 6002 6098 6872
7528 8736 9230
6th Prize Rs.50/-
0014 1167 2649 4302 5824 6796 8966
0069 1179 2655 4324 5827 6862 9035
0101 1354 2738 4466 5840 6890 9083
0114 1717 2744 4656 5877 6960 9114
0138 1723 3436 5027 6061 7020 9197
0247 1867 3455 5128 6156 7282 9210
0263 2006 3558 5185 6303 7615 9374
0634 2028 3623 5214 6405 7869 9411
0683 2062 3690 5231 6414 7908 9671
0947 2207 3839 5328 6719 8006 9906
0990 2224 4009 5340 6743 8358
1056 2287 4045 5495 6764 8399
1063 2357 4107 5535 6769 8457
1092 2435 4119 5681 6776 8580
1152 2499 4275 5813 6788 8851

### ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:10/11/23

DAY - ROSA SERIES Dr No:212
1st Prize Rs.100000/- 272630
2nd Prize Rs.7000/- 87665
3rd Prize Rs.3500/-
11046 14997 16561 26726 38494
43565 48760 50249 58394 96660
4th Prize Rs.200/-
0485 0669 2359 3437 4152 4495 4580
4725 5885 8615
5th Prize Rs.100/-
2089 2151 2646 3454 4767 5180 8115
8189 8196 9101
6th Prize Rs.50/-
0325 2324 3567 4942 6960 8005 9349
0524 2368 3580 5100 7173 8246 9419
0813 2452 3592 5171 7182 8268 9499
0824 2477 3607 5183 7226 8410 9532
1227 2523 3824 5266 7289 8413 9550
1233 2656 4008 5375 7320 8497 9627
1287 2705 4034 5590 7335 8526 9708
1632 2996 4066 5670 7367 8543 9840
1636 3137 4174 5703 7401 8898 9841
1678 3162 4247 5707 7416 9023 9902
1739 3239 4474 6244 7446 9128
1806 3307 4690 6523 7457 9152
2003 3332 4697 6604 7633 9155
2163 3404 4756 6605 7859 9177
2301 3510 4812 6641 7958 9192

DAY - DEAR SERIES Dr No:212
1st Prize Rs.100000/- 957712
2nd Prize Rs.7000/- 06238
3rd Prize Rs.3500/-
16514 29435 42409 49461 54751
61974 70380 79398 80258 92241
4th Prize Rs.200/-
0006 0893 1939 4561 5370 6886 7936
8094 8395 9480
5th Prize Rs.100/-
0652 1839 2213 3547 3659 5729 7016
8361 8517 9175
6th Prize Rs.50/-
0004 1197 2705 3999 5483 6890 8615
0031 1363 2791 4083 5513 7013 8633
0130 1639 3142 4220 5543 7122 9372
0209 1927 3245 4248 5759 7209 9407
0312 1975 3363 4272 5861 7244 9436
0322 2015 3364 4469 5905 7337 9573
0422 2037 3403 4494 5941 7472 9621
0518 2072 3419 4496 5946 7524 9641
0645 2085 3421 4580 6182 7706 9713
0737 2442 3617 4642 6287 7828 9847
0924 2522 3773 4724 6412 7840
0983 2547 3779 4876 6440 7930
1008 2590 3855 5079 6488 8064
1103 2595 3862 5183 6533 8111
1149 2701 3938 5286 6851 8413

### THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:10/11/23

DAY - THANGAM SERIES Dr No:212
1st Prize Rs.100000/- 591201
2nd Prize Rs.7000/- 81622
3rd Prize Rs.3500/-
12629 48308 59253 62050 62560
67089 69694 76749 79110 96916
4th Prize Rs.200/-
0224 0767 1867 2371 3897 3900 7141
7292 9618 9960
5th Prize Rs.100/-
0040 0926 1161 1800 2239 4306 5337
5409 6268 6463
6th Prize Rs.50/-
0046 1785 2990 4230 5828 7162 9070
0058 1848 3122 4382 5837 7333 9127
0237 1933 3123 4563 5932 7814 9130
0373 2076 3135 4629 6048 7825 9421
0500 2116 3248 4661 6051 7839 9461
0658 2134 3312 4741 6196 7901 9518
0705 2188 3414 4971 6333 7927 9606
0832 2431 3465 5375 6386 8173 9656
0864 2602 3596 5380 6390 8205 9897
0873 2710 3612 5441 6583 8312 9976
0883 2716 3754 5505 6694 8513
1135 2845 3875 5596 6815 8700
1232 2922 3949 5641 6880 8712
1349 2935 3959 5667 6989 8829
1586 2944 4191 5744 7114 8843

DAY - VAIRAM SERIES Dr No:71
1st Prize Rs.50000/- 386156
2nd Prize Rs.7000/- 06473
3rd Prize Rs.3500/-
14679 38707 40931 46321 52592
57688 58435 71731 82982 88369
4th Prize Rs.200/-
0077 0526 0872 0933 1005 4345 7250
8442 8999 9113
5th Prize Rs.100/-
1658 2904 3193 3987 4216 4922 5668
6322 8394 8480
6th Prize Rs.50/-
0035 1812 2795 3915 5230 7953 9197
0141 1815 3019 3955 5422 8164 9198
0143 1818 3048 4010 5505 8223 9276
0230 1959 3073 4229 5899 8225 9478
0289 2002 3127 4310 6054 8236 9521
0376 2003 3280 4463 6235 8265 9527
0412 2026 3284 4678 6308 8336 9570
0572 2111 3369 4684 6348 8469 9644
0627 2186 3407 4700 6612 8636 9645
1137 2263 3410 4750 6875 8776 9960
1151 2317 3503 4805 7394 8875
1214 2362 3557 4845 7568 8901
1284 2365 3594 4887 7641 8945
1370 2404 3636 5131 7786 9127
1385 2446 3735 5140 7921 9156

### NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:10/11/23

DAY - NALLANERAM SERIES Dr No:212
1st Prize Rs.50000/- 413605
2nd Prize Rs.7000/- 77101
3rd Prize Rs.3500/-
08034 24682 30319 42081 60831
61410 68370 72569 85758 95232
4th Prize Rs.200/-
0983 1261 2814 4022 6453 7013 7018
7291 7718 9832
5th Prize Rs.100/-
0242 0349 2797 4231 4891 7420 8187
8936 8954 9483
6th Prize Rs.50/-
0016 1397 3325 5329 6427 8151 9485
0274 1481 3376 5353 6564 8193 9500
0573 1513 3718 5413 6805 8290 9631
0590 1569 3810 5472 6916 8521 9672
0653 1651 4567 5494 6953 8694 9704
0782 1913 4581 5527 6966 8804 9728
0828 2207 4822 5581 7003 8805 9767
0846 2259 5077 5634 7072 8819 9780
0847 2422 5109 5663 7520 8865 9954
0894 2671 5212 5674 7652 8905 9957
0974 2677 5221 6079 7714 8974
1096 2856 5239 6094 7863 8977
1196 2963 5251 6112 7899 8998
1212 3016 5281 6144 7909 9088
1368 3030 5314 6223 8000 9142

DAY - MANI SERIES Dr No:71
1st Prize Rs.50000/- 153529
2nd Prize Rs.7000/- 96608
3rd Prize Rs.3500/-
03804 19414 26938 28456 28623
34960 52364 57348 88840 96548
4th Prize Rs.200/-
0270 1476 3931 5218 6351 6657 7192
7324 9466 9752
5th Prize Rs.100/-
0460 0998 1041 1915 2788 3408 4186
4246 5073 8516
6th Prize Rs.50/-
0121 0867 2924 4817 6555 8109 9415
0136 0912 2937 4941 6745 8113 9467
0162 1034 3197 5036 6891 8268 9683
0168 1084 3358 5250 6896 8342 9747
0173 1154 3683 5299 6906 8346 9764
0186 1300 3884 5503 7008 8359 9836
0408 1339 4192 5759 7064 8766 9915
0418 1396 4256 5943 7067 8809 9972
0458 1444 4397 6077 7100 9088 9996
0471 1594 4454 6082 7529 9148 9999
0481 1669 4461 6093 7562 9208
0540 1893 4536 6483 7714 9228
0636 1973 4666 6487 7794 9282
0810 2435 4702 6523 7821 9330
0861 2910 4751 6547 8070 9390

### KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:10/11/23

DAY - KUMARAN SERIES Dr No:212
1st Prize Rs.50000/- 524764
2nd Prize Rs.7000/- 79318
3rd Prize Rs.3500/-
19705 39391 47784 49493 67084
71817 73445 77340 84195 97170
4th Prize Rs.200/-
0773 0821 4446 5464 5914 6106 6746
8666 8714 8827
5th Prize Rs.100/-
0003 0397 1078 3371 4294 5979 7183
8428 9506 9706
6th Prize Rs.50/-
0172 1363 3187 5014 6315 7159 8892
0252 1703 3203 5039 6385 7200 8899
0278 1821 3486 5078 6398 7281 8985
0337 1826 3509 5201 6428 7426 9167
0349 1922 3737 5219 6585 7468 9253
0401 2055 3875 5220 6606 7533 9474
0458 2142 3990 5326 6625 7610 9655
0612 2154 4069 5364 6729 7959 9733
0672 2168 4094 5414 6830 8073 9817
0701 2327 4163 5453 6851 8226 9897
0732 2486 4342 5517 6925 8237
0963 2523 4775 5686 7088 8389
1143 2701 4820 5852 7121 8690
1145 3120 4899 6040 7133 8811
1203 3174 4902 6157 7134 8864

DAY - VISHNU SERIES Dr No:212
1st Prize Rs.50000/- 574323
2nd Prize Rs.7000/- 54236
3rd Prize Rs.3500/-
03589 06738 13837 18059 47106
54226 63685 70815 72338 98541
4th Prize Rs.200/-
2604 3145 4512 4923 6470 7749 7937
8157 8298 9249
5th Prize Rs.100/-
0875 1281 3351 5396 6163 6238 6335
8142 9363 9941
6th Prize Rs.50/-
0025 1067 2494 3670 5170 7118 8992
0232 1216 2540 3675 5255 7286 9032
0246 1260 2719 3782 5371 7294 9259
0359 1358 2787 3918 5710 7391 9292
0368 1359 2819 3956 5719 7440 9390
0467 1422 2837 4002 5846 7752 9465
0505 1523 3016 4265 6160 7807 9611
0518 1562 3352 4440 6294 7836 9759
0570 1666 3369 4536 6445 8062 9886
0580 1727 3409 4706 6554 8079 9900
0722 1728 3444 4787 6572 8200
0745 2049 3484 4878 6629 8296
0879 2060 3524 4947 6643 8529
0884 2099 3534 5007 6677 8761
1002 2192 3583 5077 6994 8851

### SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:10/11/23

SWARNALAXMI SERIES Dr No:212
1st Prize Rs.50000/- 843467
2nd Prize Rs.7000/- 65442
3rd Prize Rs.3500/-
19494 21237 32349 43209 54600
65959 76141 76833 87714 98588
4th Prize Rs.200/-
1352 1560 3032 4399 4803 5126 5346
6287 9350 9633
5th Prize Rs.100/-
1291 1893 1962 2033 2253 3150 3729
6407 7557 7715
6th Prize Rs.50/-
0116 1455 3055 4745 6312 7491 9029
0198 1518 3078 4815 6345 7827 9076
0212 1550 3141 5275 6354 7852 9180
0256 1581 3163 5503 6362 7905 9182
0467 1809 3427 5569 6395 8031 9466
0488 1948 3465 5643 6573 8157 9513
0515 2010 3512 5692 6694 8319 9532
0565 2144 3618 5707 6978 8361 9807
0597 2207 3792 5743 6980 8461 9903
0734 2453 4162 5877 7072 8494 9933
0824 2592 4355 5913 7208 8521
0989 2604 4384 5921 7254 8557
1027 2758 4404 6047 7402 8637
1063 2931 4471 6097 7427 8702
1199 3005 4566 6142 7442 8776

DAY - LION SERIES Dr No:71
1st Prize Rs.50000/- 742827
2nd Prize Rs.7000/- 31640
3rd Prize Rs.3500/-
18557 29761 42180 53141 53584
64263 64738 75270 86973 97772
4th Prize Rs.200/-
0610 1667 2109 5109 5517 7077 7816
8552 9644 9758
5th Prize Rs.100/-
2260 2880 2970 3834 6217 7250 7635
7675 8034 8647
6th Prize Rs.50/-
0024 0926 2286 3677 5171 7604 9524
0035 0992 2386 3783 5789 7618 9601
0072 1043 2403 3949 5800 8012 9602
0092 1052 2456 4153 5858 8029 9607
0241 1406 2544 4170 5883 8068 9621
0354 1611 2550 4184 6060 8155 9678
0426 1643 2785 4388 6127 8451 9697
0485 1720 2820 4438 6229 8524 9719
0512 1903 2878 4532 6399 8567 9763
0540 1948 2969 4611 6567 8620 9910
0582 2082 3013 4660 7189 8750
0639 2181 3234 4672 7312 8783
0644 2230 3236 4715 7334 8895
0838 2233 3417 4783 7392 9326
0924 2253 3527 4971 7550 9492

# శివయ్య సన్నిధిలో మహారాష్ట్ర ముఖ్యమంత్రి పూజలు

**శ్రీకాళహస్తి,నవంబర్ 10 ప్రభాతవార్త:** తిరుపతిజిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న రాహుకేతుదోష నివారణ పూజలకు ఎనలేని ప్రాధాన్యత సంతరించుకుంటుంది. పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో వచ్చిన ముఖ్యమంత్రి ఏక్‌నాథ్‌షిండే ఇక్కడ నిర్వహించే కాలసర్పదోష నివారణ పూజలు జరిపించుకోవాలని కోరారు. వెంటనే అదికారులు ఆలయంలోని సహస్రలింగేశ్వరస్వామి ఆలయం వద్ద వేదపండితులచే ప్రత్యేక రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించారు.



మహారాష్ట్ర ముఖ్యమంత్రి షిండే దంపతులకు మెమొంటో అందిస్తున్న ఎంఎల్‌ఏ ఇఓ

శుక్రవారం మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏకనాథ్ షిండే కుటుంబసమేతంగా మహిమాన్వితమైన కాలసర్పదోష నివారణ పూజలను జరిపించుకున్నారు. వారు ఆలయానికి రాగా దక్షిణ గోపురం వద్ద ఆలయ ఇఓ కె వి సాగర్‌బాబు వేదపండితులచే స్వాగతం పలికారు. ప్రోటోకాల్‌మేరకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.ఆలయానికి

**ఎంఎల్‌ఏచే ప్రత్యేక ఏర్పాట్లు:** శ్రీకాళహస్తీశ్వ రాలయానికి భారత దేశ నలుమూలల నుంచి రాజకీయ నాయకులు, అధికారులు వచ్చినపుడు ఆలయాధికారులతో పాటు శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి హాజరై వారికి ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు.ఆయనే ఓ గైడ్‌లా ఆలయానికి సంబంధించిన చరిత్ర, ఆలయాభివృద్దికి వైకాపా ప్రభుత్వం చూపుతున్న శ్రద్ద, ఆలయంలో తాను అందించిన వితరణలను వివరిస్తున్నారు. అంతేకాక చారిత్రత్మకమైన ఆలయంకు సంబంధించిన సమాచారాన్ని ఆయా రాష్ట్రాల టూరిజంలో పొందుపరచాలని కోరుతున్నారు.శుక్రవారం మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే రాగా ఆయనతో పాటు శాసనసభ్యుడు మధుసూధనరెడ్డి ఆలయంలోని పూజలు, పూజల ప్రాధాన్యత ఇక్కడ ప్రధానాంశాలను వివరించారు.స్వామి అమ్మవార్ల ఆలయాల్లో అంతరాలయ దర్శనాలు ఏర్పాటు చేసి మూల విరాట్టుకు సంబంధించిన వివరాలను మహారాష్ట్రముఖ్యమంత్రికి వివరించారు. షిండే ఆలయంలో గోపూజలు నిర్వహించారు. గోవులకు ప్రత్యేకంగా దాణ తినిపించారు.

శివయ్యసేవలో అతిదుల తాకిడి:

**పంచభూత లింగాల్లో వాయులింగేశ్వ**రుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వ రాలయం. ఇక్కడకు తమిళనాడు,కర్నాటకల నుంచే కాకుండా దేశ,విదేశీభక్తులు హాజరై రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకుంటున్నారు.వారికి సత్ఫలితాలు రావటంతో మళ్ళీ మళ్ళీ ఇక్కడ పూజలు జరిపించుకొనుటకు వస్తున్నారు. తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి జయలలిత రెండు సార్లు ఇక్కడ రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకున్నారు. 2014 ఎన్నికల ముందు బిజెపి నాయకుడుగా నరేంద్రమోదీ, నారాచంద్రబాబునాయుడు, పవన్ కళ్యాణ్‌లు ఈ ఆలయాన్ని సందర్శించుకున్నారు. నరేంద్రమోదీ రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకున్నారు. ఆలయానికి నిత్యం కర్నాటక కు చెందిన దేవేగౌడ్ ప్రధాని హోదాలో ఇక్కడ దర్శించుకున్నారు.తన జన్మదిన వేడుకలను జరిపించుకున్నారు. నిత్యాన్నదాన పథకంలో భోజనం చేసారు.కాగా ఈ ఆలయాన్ని దేశాన్ని పరిపాలించిన ప్రముఖులు ఇందిరాగాంధీ, పివి నరసింహారావు, ముఖ్యమంత్రులుగా పని చేసిన జలగం వెంగళరావు, జనార్ధన్‌రెడ్డి, మర్రిచెన్నారెడ్డి, ఎన్‌టిరామారావు,నాదేండ్ల భాస్కర్‌రావులుస్వామి అమ్మవార్లను దర్శించు కున్నారు. వారందరూ బిక్షాల గాలిగోపురం నుంచి ప్రవేశించి పూజలు జరిపించుకున్నారు.

**గట్టి బందోబస్తు:** మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏకనాథ్ షిండే కుటుంబసమేతంగారాగా వారికి ఆలయాధికారులతో పాటు ఎంఎల్‌ఏ మధుసూధనరెడ్డి పర్యవేక్షించారు. ఇఓ కెవి సాగర్‌బాబు,డెప్యూటీ ఇఓ వెంకటసుబ్బయ్య, ఎఇఓలు ధనపాల్, సతీష్‌మాలిక్,ఎసి మల్లికార్జున్ ప్రసాద్,సూపరింటెండెంట్ నాగభూషణం నాయక్,టెంపుల్ ఇన్స్‌పెక్టర్ హరియాదవ్‌లు పర్యవేక్షించారు. పూజలు జరిపించుకున్న షిండేకు ఆలయం తరపున, ఎంఎల్‌ఏ ప్రత్యేకంగా స్వామి అమ్మవార్ల చిత్రపటాలు,కలంకారి కళాఖండాలను అందించారు.డివైయస్‌పి భీమారావు,సిఐవిక్రమ్ వారి సిబ్బంది బందోబస్తును ట్రాఫిక్‌ను నియంత్రించారు.ముఖ్యమంత్రి సాయంత్రం 4 గంటల వరకు ఆలయంలోనే సేద తీరారు.

# తిరుమల సమాచారం



## చిన్నశేషునిపై సిరులతల్లి అభయం
## అమ్మవారి బ్రహ్మోత్సవాలకు ధ్వజారోహణం

**తిరుపతి,నవంబర్ 10ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి పట్టపురాణి తిరుచానూరులో కొలువైన పద్మావతిఅమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల్లో తొలిరోజు శుక్రవారం రాత్రి ఐదుతలల చిన్నశేషుని వాహనంగా చేసుకుని అమ్మవారు భక్తులకు అభయమిచ్చారు. సాయంత్రం నిత్యకైంకార్యలు ముగించుకున్న ఉత్సవమూర్తి పద్మావతిని విశేషాభరణాలం కృతుల్ని చేసి చిన్నశేషవాహనంపై అధిరోహిం పజేశారు. అమ్మవారు గజ,అశ్వ,కళాబృందాల నడుమ మంగళవాయిద్యాలతో ఆలయ మాఢవీధుల్లో ఊరేగుతూ భక్తుల కర్పూర నీరాజనాలు అందుకున్నారు. భక్తులు పద్మావతి దేవీ నమోనమ: అంటూ నామస్మరణలతో తిరుచానూరు మాఢవీధులు భక్తితో నిండిపోయాయి. ఈ వాహనసేవలో టిటిడి జెఇఒ వీరబ్రహ్మాం దంపతులు, ఆలయ డిప్యూటీ ఇఒ గోవిందరాజులు, విఎస్‌ఒ బాలిరెడ్డి, పాంచరాత్ర ఆగమసలహాదారుడు శ్రీనివాసాచార్యులు, కంకణభట్టార్ మణికంఠస్వామి, అర్చకులు బాబుస్వామి, వేంపల్లి శ్రీనుస్వామి ,భక్తులు పాల్గొన్నారు. తిరుచానూరు పద్మావతిఅమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలకు శుక్రవారం ఉదయం శాస్త్రోక్తంగా ధ్వజారోహణం నిర్వహించారు. ఉదయం అమ్మవారిని సుప్రభాతంతో మేల్కొలిపి నిత్యకైంకర్యాలు జరిపించారు. అనంతరం నాలుగుమాఢవీధుల్లో తిరుచ్చి ఉత్సవంతో ధ్వజస్తంభంపైకి గరుత్మంతుని చిత్రం ఉన్న ధ్వజపటాన్ని ఆరోహణం చేశారు. ఈ కార్యక్రమంలో టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి దంపతులు, జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మాం దంపతులు, ఆలయ డిప్యూటీ ఇఒ గోవిందరాజులు, విఎస్‌ఒ బాలిరెడ్డి, పాంచరాత్ర ఆగమసలహాదారుడు శ్రీనివాసాచార్యులు, కంకణభట్టార్ మణికంఠస్వామి, అర్చకులు బాబుస్వామి, వేంపల్లి శ్రీనుస్వామి పాల్గొన్నారు.

## 14న టిటిడి బోర్డు సమావేశం
### వైకుంఠ ద్వార దర్శనాలపై సమీక్ష



**తిరుమల,నవంబర్ 10ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానం ధర్మకర్తలమండలి మూడవసమావేశం ఈనెల 14వతేదీ మంగళవారం తిరుమలలో జరగనుంది. టిటిడి బోర్డు ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి నేతృత్వంలోని సభ్యులు మూడవసారి సమావేశం కానున్నారు. ఈసమావేశంలో డిసెంబర్ 23నుండి 2024 జనవరి 1వరకు పదిరోజుల పాటు తెరచివుంచే వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి సామాన్యభక్తులకు దర్శనాలుకల్పించడం, విఐపిల దర్శనాలు, సౌకర్యాలుపై సమీక్షించనున్నారు. అలాగే రానున్న నాలుగునెలల కాలానికి అవసరమైన ముడిసరుకులు, ఆహారపదార్థాలు కొనుగోళ్ళకు ప్రాధాన్యత నిచ్చి చర్చించనున్నారు. కొన్ని మరమ్మతులకు నోచుకోని కాటేజీల గదులు, అభివృద్ధి పనులకు సంబంధించి చర్చించే సూచనలు కనిపిస్తున్నాయి.

# అంగన్‌వాడీ సిబ్బందికి జీతాలివ్వని ప్రభుత్వం

### - జగన్ సర్కారు కక్షసాధింపు చర్యలపై న్యాయపోరాటం - టిడిపి
### అంగన్‌వాడీ, డ్వాక్రా సాధికార విభాగాల రాష్ట్ర అధ్యక్షురాలు ఆచంట సునీత

**అమరావతి, నవంబర్ 10, ప్రభాతవార్త ప్రతినిధి:** సిఎం జగన్‌రెడ్డి చెప్పేదానికి, చేసేవాటికి ఎక్కడా పొంతన ఉండదని, ప్రజల ముందుకొచ్చిన ప్రతిసారి ఊకదంపుడు ఉపన్యాసాలు ఇవ్వటం, నా ఎస్సీలు, నా ఎస్టీలు, నా బీసీలు, నా మైనార్టీలు అని కపటప్రేమను ఒలకబోయటం తప్ప కనీసం పేద మహిళలు, చిన్నారుల కడుపు నింపే అంగన్‌వాడీ కేంద్రాలను కూడ సమర్ధంగా నిర్వహించలేని చేతగాని, సిఎంగా చరిత్రే సిగ్గుపడేలా పనిచేస్తున్నారని టిడిపి అంగన్‌వాడీ , డ్వాక్రా సాధికార విభాగాల రాష్ట్ర అధ్యక్షురాలు ఆచంట సునీత ఎద్దేవా చేశారు. శుక్రవారం టిడిపి జాతీయ కార్యాలయంలోఆమెమీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలోఅంగన్‌వాడీ కేంద్రాలు ఎంత అధ్వానంగా ఉన్నాయో చూస్తూనే ఉన్నామని అన్నారు. ఆయా కేంద్రాల్లో సరఫరా చేసే బియ్యం,చిక్కీల్లో పురుగులు, ఖర్జూర ప్యాకెట్లలో పాము కళేబరాలు, కాలపరిమితి ముగిసిన పాలప్యాకెట్లు సరఫరా ఘటనలు విదితమే అన్నారు. వాస్తవంగా క్షేత్రస్థాయిలో జరిగే తప్పిదాలు, లోపాలను కూడ సరిచేయలేని అసమర్ధ సిఎం ఊరికే ఉపన్యాసాల్లో ప్రజలపై ఎక్కడా లేని ప్రేమ చూపటం జగన్‌రెడ్డి నయవంచన విద్యల్లో ఒకటనే చెప్పాలన్నారు.. అంగన్‌వాడీ కేంద్రాల్లో పేదల పిల్లలు తినే ఆహారాన్ని జగన్‌రెడ్డో, ఆయన సతీమణి భారతిరెడ్డో ఒకసారి తింటే పిల్లలు ఎంత ఇబ్బంది పడుతున్నారో తెలుస్తోందన్నారు.

వేలకోట్ల ప్రజల సొమ్ముతో నిర్మించుకున్న ప్యాలెస్‌ల్లో రాజభోగాలు అనుభవిస్తున్న జగన్‌రెడ్డికి, అంగన్‌వాడీ సిబ్బంది జీతాలు పెంచటానికి మాత్రం మనసు రాదన్నారు.



ఎన్నికలకు ముందు అంగన్‌వాడీ కేంద్రాలను బ్రహ్మాండగా పునరుద్దరిస్తానని , ఆయా కేంద్రాల్లోని సిబ్బంది జీతభత్యాలు పెంచుతానని, , మహిళలు, పిల్లలకు మంచి నాణ్యమైన పౌష్టికాహారం అందిస్తానని ఇలా జగన్‌రెడ్డి అనేక ప్రగల్బాలు పలికారన్నారు. తీరా అధికారంలోకి వచ్చాక, అంగన్‌వాడీ కేంద్రాలను అనాధ కేంద్రాలుగా గాలికొదిలేశారని దుయ్యబట్టారు. గతంలో జగన్ ఇచ్చిన హామీ నెరవేర్చాలనిడిమాండ్ చేస్తూ అంగన్‌వాడీ సిబ్బంది ఛలో విజయవాడకు పిలుపునిస్తే వారిని పోలీసులు ఉక్కుపాదంతో దారుణంగా అణచివేశారన్నారు. తన చుట్టూ 40 మందికిపైగా సలహాదారుల్ని నియమించుకుని, వేలకోట్ల విలువైన ప్యాలెస్‌ల్లో రాజభోగాలు అనుభవిస్తున్న జగన్‌రెడ్డి, అంగన్‌వాడీ సిబ్బందికి జీతాలు పెంచటానికి మాత్రంమనసు రాదన్నారు. అంగన్‌వాడీ సిబ్బంది జీతాలు విశాఖపట్నంలో రుషికొండపై జగన్‌రెడ్డి నిర్మించుకుంటున్న భారీ భవనంలోని బాత్‌రూమ్ ఖరీదు కూడ చేయవా? అని ఎద్దేవా చేశారు. రాత్రిపగలు తేడా లేకుండా పనిచేసూనత, పేదలపిల్లల కడుపు నింపుతున్న అంగన్‌వాడీ సిబ్బందిపై కక్షసాధింపులకు పాల్పడటం ఈ సిఎంకే చెల్లిందన్నారు. ఏం తప్పుచేశారని కుప్పంలోని 86 అంగన్‌వాడీ సిబ్బందికి మెమోలు ఇచ్చి, ఇద్దరిని సస్పెండ్ చేశారో సిఎం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మెల్సీ ని కలిసి తమ బాధలు చెప్పుకోవటమే వారి నేరమా? అని ప్రశ్నించారు. కుప్పం వైకాపా ఎమ్మెల్సీ భరత్ తన కార్యక్రమాలకు, ఆయన సతీమణినిర్వహిస్తున్న జగనన్నతో జనం-భరతన్నతోమనం ..అనే కార్యక్రమంలోఅంగన్‌వాడీ సిబ్బందిని వినియోగిస్తుంటే ప్రభుత్వం ఎందుకు స్పందించదు అని నిలదీశారు.. ఎలాంటి విచారణ లేకుండా కనీసం సిబ్బందిని సంప్రదించకుండా అన్యాయంగా 85 మంది సిబ్బంది జీతాలు ఆపేసి, వారి కడుపులపై కొడతారా? అని ప్రశ్నించారు. అంగన్‌వాడీ సిబ్బందికి జీతాలే ఇవ్వని సిఎం, బహిరంగవేదికలపై మాత్రం వారిని ఉద్దరిస్తున్నాని , తనది పేదల ప్రభుత్వమని సిగ్గులేకుండాగొప్పలు చెప్పుకుంటున్నారని దుయ్యబట్టారు. కుప్పంలో అంగన్‌వాడీ సిబ్బందిపై ప్రభుత్వం తీసుకున్న చర్యలపై న్యాయపోరాటం చేస్తామని, ప్రభుత్వం తక్షణమే వారికి ఇచ్చిన మెమోలు వెనక్కి తీసుకుని, సస్పెండ్ చేసిన ఇద్దరిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని సునీత డిమాండ్ చేశారు.

## చంద్రబాబు కేసులపై సిబిఐ విచారణకు డిమాండ్

### - సిబిఐకి అప్పగించటానికి ప్రభుత్వానికి అభ్యంతరం లేకుంటే అఫిడవిట్ చేయాలని ఆదేశం

**విజయవాడ,నవంబరు10,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ విపక్ష నేత చంద్రబాబుపై స్కిల్ స్కామ్ కేసుతో ఆయన ప్రమేయం ఉన్న పలు కేసులను సీబీఐకి అప్పగించాలని మాజీ ఎంపీ,న్యాయవాది ఉండవల్లి అరుణ్‌కుమార్ ఏపీ హైకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌పై శుక్రవారం హైకోర్టులో విచారణ జరిగింది.ఈ కేసులో తాము బాధ్యులుగా పేర్కొన్న పలువురికి నోటీసులు జారీ చేయడంలో తీవ్ర జాప్యం జరిగిందని ఉండవల్లి తరపు న్యాయవాది ఏపీ హైకోర్టు దృష్టికి తీసుకుని వెళ్ళారు.నోటీసులు జారీ చేయడంలో జరిగిన ఆలస్యంపై విచారణ జరపాలని హైకోర్టు రిజిస్ట్రీని కోరింది.నోటీసులు ఆలస్యం కావడానికి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించింది.ఈ కేసు పరిధిలో ఉండవల్లి లేవనెత్తిన అనేకంశాలను చంద్రబాబు తరపు న్యాయవాదులు తీవ్ర అభ్యంతరకరంశాలుగా పేర్కొన్నారు.కేసు అసత్య అభియోగాలతో, ఆధారాలు లేకుండా నమోదు చేసినప్పుడు,ఇంకా సీబిఐ విచారణ ఏమిటని ప్రశ్నించారు.ఈ కేసుపై సమగ్ర విచారణ జరగాల్సిందేనని ఉండవల్లి తరపు న్యాయవాదులు వాదించారు.

ఈ కేసు ప్రభుత్వ వైఖరిని న్యాయస్దానం ప్రశ్నించింది. కేసును సీబిఐకి అప్పగించడానికి తమకు అభ్యంతరం లేదని ప్రభుత్వం తరపున ఏజీ శ్రీరామ్ కోర్టుకు తెలిపారు.ఇదే విషయాన్ని అఫిడవిట్ రూపంలో దాఖలు చేయాలని న్యాయస్దానం ప్రభుత్వాన్ని ఆదేశించింది.

## అందరికీ శుభాలు కలగాలని ఆకాంక్ష
## మహారాష్ట్ర సిఎం ఏక్‌నాథ్‌షిండే

**తిరుమల,నవంబర్ 10ప్రభాతవార్తప్రతినిధి:** అఃలాండకోటిబ్రహ్మాండనాయకుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకుంటే అంతా మంచి జరుగుతుందని, మహారాష్ట్ర ప్రజలకు అన్నీ శుభాలు కలగాలని ఆకాంక్షిస్తూ స్వామివారిని ప్రార్ధించినట్లు మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్నాథ్ షిండే తెలిపారు. నవీముంబైలో టిటిడి నిర్మిస్తున్న శ్రీవారి ఆలయం పనులు జోరుగా సాగుతున్నా యన్నారు. దేవుని ఆశీస్సులతో ఆలయం పూర్తయి స్వామివారి సేవలను మహారాష్ట్ర ప్రజలకు మరింత చేరవగా అందిస్తామన్నారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రి హోదాలో షిండే కుటుంబంతో కలసి శుక్రవారం వేకువజామున ఆలయంలోనికి చేరుకున్నారు. ఆలయ మహద్వారం వద్ద టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి స్వాగతం పలికారు. వేకువజామున స్వామివారి అభిషేకసేవలో పాల్గొని తన్మయులయ్యారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథమ్, విఎస్‌ఒ నందకిశోర్ స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయం వెలుపలకు వచ్చిన షిండే దంపతులు ఎదురుగా ఉన్న అఃలాండం వద్ద కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. వీరివెంట మహారాష్ట్రకు చెందిన టిటిడి పాలకమండలిసభ్యులు సౌరభ్‌బోరా, మిలింద్‌నర్వేకర్ ఉన్నారు. ఆలయం వెలుపల బిజెపి నాయకులు గుండాల గోపీనాధరెడ్డి, తొండమనాటి సుబ్రమణ్యంరెడ్డి స్వామివారి చిత్రపటం బహుకరించారు.



## విజయవాడలో సూపర్ స్టార్ కృష్ణ విగ్రహం ఆవిష్కరించిన కమల్‌హాసన్

**విజయవాడ,నవంబరు10,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుచలన చిత్రాల్లో నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తీసుకుని వచ్చిన ఘనత నటుడు,నిర్మాత,దర్శకుడు సూపర్ స్టార్ కృష్ణకు దక్కుతుందని విలక్షణ నటుడు కమల్ హాసన్ అన్నారు.జెమ్స్ బాండ్, చారిత్రక, పౌరణాకి, సాంఘిక చిత్రాల్లో చిరస్దాయి నిలిచి ఉండే పాత్రలను ఆయన పోషించారన్నారు.విజయవాడ గురునానక్ కాలనీలో కేడీజీవో పార్కులో ఏర్పాటు చేసిన నటశేఖర శేఖర కృష్ణ విగ్రహాన్ని కమల్ హాసన్, తూర్పు నియోజకవర్గ వైకాంగ్రెస్ ఇన్‌చార్జీ దేవినేని అవినాష్‌తో కలిసి ఆవిష్కరించారు. కళారంగంలోను,జీవితంలోను ఆయన సాహస వంతుడన్నారు.దక్షిణ భారత దేశంలో సినిమా స్కోప్,70ఎంఎంతో పాటు మారుతున్న టెక్నాలజీ లకు అనుగుణంగా ఆయన చిత్రాలు నిర్మించా రన్నారు. ఆయన చిత్రాలు అంతర్జాతీయ భాషల్లోకి డబ్ కావడం అపూర్వమన్నారు.ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించే అవకాశం తనకు రావడం సంతోషంగా ఉందన్నారు.కృష్ణ ఏ పాత్రలో నటిస్తే ఆ పాత్రలో ఒదిగిపోయే వారన్నారు.నూతనత్వాన్ని ప్రేక్షకులకు అందించడంలో ఆయన చేసిన కృషి మరువలేనిదన్నారు.విజయవాడ నగరం,పరిసరాలు చలనచిత్రాల చిత్రీకరణకు ఎంతో అనువుగా ఉన్నాయన్నారు.శంకర్ దర్శకత్వంలో నిర్మితమవుతున్న ఇండియన్(భారతీయుడు)-2ను ఇక్కడ చిత్రీకరిస్తున్నామని తెలిపారు.దేవినేని అవినాష్ మాట్లాడుతూ సూపర్‌స్టార్ కృష్ణ,మహేష్‌బాబు అభిమానులు ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేసారన్నారు.ఇందుకు కేవలం 10 రోజుల వ్యవధిలో సహాయ సహకారాలను అందించిన సీఎం జగన్‌కు సభాపూర్వకంగా కృతజ్ఞతలను తెలుపుతున్నామన్నారు.అల్లూరి సీతారామరాజుగా, క్రీస్తుగా,అర్జుననిగా కృష్ణ నట విశ్వరూపం మరువలేదన్నారు,ఆయన దర్శకత్వం వహించిన సింహాసనం తెలుగు,హిందీ భాషల్లో రికార్డులు సృష్టించిందన్నారు.కృష్ణ విగ్రహ ఉన్న ప్రపాంతాన్ని మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దుతామన్నారు. విజయవాడ నగర డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పద్మావతి అమ్మవారికి ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి పట్టువస్త్రాల సమర్పణ



**తిరుపతి,నవంబర్ 10ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రప్రభుత్వం తరపున తిరుచానూరులో కొలువైన పద్మావతిఅమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించడం తన పూర్వజన్మసుకృతమని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, తిరుపతి జిల్లా ఇన్‌ఛార్జిమంత్రి కె.నారాయణస్వామి తెలిపారు. ఈ అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తుల కోసం టిటిడి అన్ని వసతులు కల్పించిందన్నారు.రాష్ట్రంలో వర్షాలు సమృద్ధిగా కురిసి సస్యశ్యామలంగా ఉండాలని, రాష్ట్రప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్ధించినట్లు ఆయన తెలిపారు. అంతకుముందు నారాయణస్వామి దంపతులు, కుటుంబసభ్యులు పట్టువస్త్రాలతో అమ్మవారి ఆలయం వద్దకు చేరుకున్నారు. వీరికి టిటిడి జెఇఒ వీరబ్రహ్మాం, ఆలయ అర్చకులు స్వాగతం పలికారు. అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. అనంతరం అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలుఅందుకున్నారు.

## ఓటమి భయంతోనే వైఎస్సార్సీ టిడిపి నేతలపై దాడులు చేస్తున్నది: లోకేష్

**అమరావతి, నవంబర్ 10, ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాపా నేతలు ఓటమి భయంతో టిడిపి నేతలపై దాడులకు తెగబడుతున్నారని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ ఆరోపించారు.. చంద్రగిరి మండలం భీమవరం టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు మునిరత్నం నాయుడుపై వైకాపానేత కొటాల చంద్రశేఖర్‌రెడ్డి అనుచరులు హత్యాయత్నం చేయటం దారుణమన్నారు.. మునిరత్నం నాయుడు పరిస్థితి విషమంగా ఉందని తెలుస్తోందని పేర్కొన్నారు. ఆయన త్వరగా కోలుకోవాలన్నారు.ఆయనకు అన్నివిధాలా పార్టీ అండగా ఉంటుందన్నారు వైకాపా ఫ్యాక్షన్ పాలనలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని లోకేష్ పేర్కొన్నారు.

# జ్ఞానప్రసూనాంబకు బంగారు పుష్పాలతో అభిషేకం

**శ్రీకాళహస్తి,నవంబర్ 10 ప్రభాతవార్త** తిరుపతి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తి. ఆలయానికి అతిధుల తాకిడి అధికంగా ఉంటుంది. ఆలయం కార్తీక మాసానికి ముస్తాబు చేస్తున్నారు.ఆలయ ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు సూచనలతో ఆలయాధికారి కెవి సాగర్‌బాబు వారి సిబ్బంది యుద్ద ప్రాతిపదికపై ఏర్పాట్లు చేస్తున్నారు. శుక్రవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే గడిపారు.కార్తీక మాసం మహిళా భక్తుల మనోభావాలకు అనుగుణంగా ఏర్పాట్లు చేస్తున్నారు.అంతేకాక ఈ నెల 13న ఉదయం 7గంటలకు ఆలయంలో సామూహిక కేదార గౌరీ వ్రతానికి వేయికాళ్ళ మండపాన్ని ముస్తాబు చేస్తున్నారు. ఏర్పాట్లును ఆలయ ఇఓ కెవి సాగర్‌బాబు పర్యవేక్షిస్తున్నారు.

**అమ్మవారికి నిత్యోత్సవం:** శ్రీకాళహస్తీశ్వరాలయం కంచుగడప నుంచి ప్రవేశిస్తే మొదట దర్శనమిచ్చేది గురుదక్షిణామూర్తి.



కుడివైపు చూస్తే మృత్యుంజయస్వామి ప్రతిష్టిత లింగం ద ర్శ న వి ం స్తుం ది. ఎ డ వ ఎ వై ు నిత్యకళ్యాణోత్సవం దర్శనమిస్తుంది. ఇక శుక్రవారం ఆలయంలో నిత్యోత్సవం ప్రత్యేక ఆకర్షణ. భక్తులకు పండగే పండగ అన్నట్లు ఉంటుంది. ఆలయంలో నిత్యకళ్యాణం పచ్చ తోరణంలా పూజలు అ బి ే ష క ా ల ు నిర్వహించబడుతుంది. ఓ వైపు స్వామి అమ్మవార్లకు అభిషేకాలతో పాటు రాహుకేతుదోష నివారణ పూజలు, శనీశ్వరునికి ప్రత్యేకాభిషేకాలు, ఇక స్వామి అమ్మవార్లకు నిత్యకళ్యాణం, మృత్యుంజయస్వామికి అభిషేకాలతో పునీత మౌతుంది. శుక్రవారం ఆలయంలో వెలసిన దేవేరి జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారికి బంగారు చీర, వజ్రకిరీటంతో పాటు సాయంత్రం బంగారు పుష్పాలతో అభిషేకం ప్రత్యేకార్షణగా మారింది.ఈ సేవలకు స్థానిక భక్తులు విశేష సంఖ్యలో పాల్గొంటారు. అయితే అమ్మవారికి బంగారు పుష్పాల అభిషేకానికి దేవస్థానం అధికారులు ప్రచారం చేయలేదు.

పంజాబ్ నేషనల్ బ్యాంకు ...విశ్వాసానికి మరో పేరు! punjab national bank ...the name you can BANK upon!
(భారత ప్రభుత్వరంగ సంస్థ)
క్రెడిట్ డిపార్ట్‌మెంట్, 6-1-73, 2వ అంతస్తు, సయీద్ ప్లాజా, లక్డీ-కా-పూల్, జోనల్ ఆఫీస్, హైదరాబాద్-500004. ఈ-మెయిల్: zohydcredit@pnb.co.in ఫోన్: 040-23235212, 24475158
**కార్పొరేట్ రుణగ్రహీతల డ్యూ డిలిజెన్స్ కోసం సి.ఎ./సి.ఎస్./ కాస్ట్ అకౌంటెంట్ యొక్క ఎంప్యానెల్‌మెంట్**
పంజాబ్ నేషనల్ బ్యాంక్, జోనల్ ఆఫీస్, హైదరాబాద్, కార్పొరేట్ రుణగ్రహీతల డ్యూ డిలిజెన్స్ కోసం సి.ఎ./సి.ఎస్./కాస్ట్ అకౌంటెంట్ ఎంపానెలింగ్ కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.
పూర్తి వివరాలు మరియు దరఖాస్తు ఫారమ్‌ను బ్యాంక్ వెబ్‌సైట్ www.pnbindia.in (డౌన్‌లోడ్ ఫారమ్‌లు - థర్డ్ పార్టీ సంస్థల ఎంప్యానెల్‌మెంట్) నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. దరఖాస్తు ఫారమ్‌లను సమర్పించడానికి చివరి తేదీ 28-11-2023 సాయంత్రం 5.00.
ఈ ప్రకటనకు సంబంధించి ఏదైనా సవరణ/వివరణ ఉన్నచో బ్యాంక్ వెబ్‌సైట్‌లో మాత్రమే తెలియజేయబడతాయి. భవిష్యత్ సవరణ/వివరణ కోసం తరచుగా ఈ వెబ్ సైట్ సందర్శించగలరు: https://www.pnbindia.in.
బ్యాంకర్లు/ఇంతకు ముందున్న యజమానుల నుండి సంతృప్తికరమైన సూచన నివేదికలు దరఖాస్తు ఫారమ్ మరియు సపోర్టింగ్ డాక్యుమెంట్‌లతో పాటు జతచేయబడతాయి.
సం/-, అసిస్టెంట్ జనరల్ మేనేజర్

## టిడిపి ఇన్‌చార్జిల నియామకం

**అమరావతి, నవంబర్ 10, ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగు దేశం పార్టీ పలు నియోజకవర్గాల్లోపార్టీ ఇన్‌చార్జిలను నియమించింది..వివరాలిలా ఉన్నాయి.. టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు విజయవాడ పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షునిగా సొంగా సంజయ్ వర్మ (విజయవాడ తూర్పు నియోజకవర్గం)ను నియమించటం జరిగిందని ఎపి టిడిపి అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు ప్రకటన విడుదల చేశారు. అదేవిధంగా బద్వేల్ (ఎస్సీ) నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జిగా బొజ్జ రోషన్నను నియమించటం జరిగిందని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

11-11Pg4 :Layout 1 11/11/23 11:44 PM Page 1



వార్త

ఉపయోగపడని శాంతికంటే,
ఉపయోగకరమైన సంఘర్షణ మేలు.
-గోర్కీ

# మాటల్లోనే వ్యవ'సాయం'

మాటలు కోటలు దాటుతుంటే చేతలు గడపదాటలేదంటారు. వ్యవసాయం విషయంలో పాలకులు వ్యవహరిస్తున్న తీరు ఇందుకు అద్దంపడుతున్నది. కోట్లాది రూపాయలతో ఎన్నో రాయితీలతోపాటు,రైతుల సంక్షేమంకోసం మరెన్నో పథకాలు, కార్యక్రమాలు చేపడుతున్నా రైతుల జీవన విధానంలో ఆశించిన మార్పురావడం లేదు. ఎవరుఎన్ని మాట్లాడినా, ఎంత చేశామని చెప్పుకున్నా రైతుల పరిస్థితి నానాటికీ దిగజారిపోతున్నది. కారకులు ఎవరైనా, కారణాలు ఏవైనా దేశంలో రైతులు ఎంతోకాలంగా బలైపోతూనే ఉన్నారు. ఈ దుస్థితికి ఎంతోమంది, మరెన్నో విభాగాలతోపాటు ప్రకృతి చేస్తున్న విన్యాసాలు కూడా కారణాలవుతున్నాయి. ప్రకృతి ఎందుకోఏమోకానీ పగబట్టి, పంతంబూని రైతులపై దెబ్బమీద దెబ్బ వేస్తున్నదేమోననిపిస్తున్నది. అయితే అతివృష్టి, లేకుంటే అనావృష్టితో దేశంలోని రైతాంగం అల్లాడిపోతున్నది. కొన్ని రాష్ట్రాలు అతివృష్టితో వరదల బీభత్సాలతో అల్లాడిపోతుంటే మరికొన్ని చుక్కనీటి కోసం అర్రులు చాస్తున్నాయి. ఒకే రాష్ట్రంలో కొన్ని ప్రాంతాలు అతివృష్టి, కుంభవృష్టిలతో వరుణదేవుడు విరుచుకుపడుతుంటే మరికొన్ని ప్రాంతాల్లో సాగునీటి సంగతి దేవుడెరుగు తాగునీటికి కటకటలాడాల్సిన దురదృష్టపు పరిస్థితులు ఎదుర్కొంటున్నారు. ఈసారి దేశవ్యాప్తంగా ఐదువందల జిల్లాల్లోపైగా కరవు ఛాయలు కన్పిస్తున్నాయి. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు వార్తలు అందుతున్నాయి. అయితే గత రెండు,మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలు కొన్ని ప్రాంతాల రైతులకు ఊరట కల్పిస్తున్నాయి. మొత్తం మీద దేశవ్యాప్తంగా చూస్తే ఈసారి కరవు ప్రభావం తీవ్రంగా ఉండే అవకాశాలు ఉన్నాయని వ్యవసాయరంగ నిపుణులే అంచనా వేస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో రైతులకు కావాల్సింది మాటలు, వాగ్దానాలు కాదు. ఎవరి దయాదాక్షిణ్యాల మీదనో బతకాలని దేశంలోని ఏ రైతూ కోరుకోవడం లేదు. కోరుకోరు కూడా. వారికి న్యాయబద్ధంగా కావాల్సింది, రావాల్సింది సకాలంలో అందిస్తే చాలు. ఆ బాధ్యతలను నిర్వహించడంలో పాలకులు విఫలమవుతుండడం వల్లనే ఈ పరిస్థితులు దాపురిస్తున్నాయి. ఆ వైఫల్యాలే అన్నదాతల ఆత్మహత్యలకు, వ్యవసాయరంగం కుదేలుకు కారణమవుతున్నాయి. ఈ విషయాన్ని విస్మరించి ఏదో చేస్తామని, ఐదేళ్లలో రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని చెప్పడం ఎంతవరకు న్యాయమో ఆలోచించాలి. విత్తేదగ్గర నుంచి విక్రయించే వరకు రైతులకు అన్ని కష్టాలే. ప్రతిస్థాయిలోనూ దళారుల దోపిడీకి గురవుతున్నారు. మొత్తం వ్యవసాయరంగానికి మూలం విత్తనాలు, ఎరువులు, గిట్టుబాటు ధర. అలాగే మొలచిన మొక్కలకు చీడపీడలు ఆశించకుండా కాపాడే క్రిమిసంహారక మందులు, వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ఈ అంశాలు వ్యవసాయరంగంలో అత్యంత ప్రధానమైనవి. నాణ్యమైన విత్తనాలు, సరసమైన ధరలకు సకాలంలో రైతులకు అందించే విషయంలోపాలకులు విఫలమవుతున్నారనే చెప్పొచ్చు. గత రెండు,మూడు దశాబ్దాలుగా పాలకులు చెప్తూనే ఉన్నా అవి మాటలకే పరిమితమవుతున్నాయి. నాసిరకం,నకిలీ విత్తనాలు దేశమంతా సరఫరా అవుతున్నాయి. గత నెలలో ఈ నకిలీ విత్తనాల విషయంలో ఒక లేఖకు స్పందించి తెలంగాణ హైకోర్టు ప్రభుత్వానికి నోటీసులు జారీచేసింది. విత్తనాల కోసం రైతులు ప్రైవేట్ వ్యాపారులపై ఆధారపడాల్సివస్తున్నదని, వారిపై ప్రభుత్వ నియంత్రణ లేదం టూ అందిన ఒక లేఖను రాష్ట్ర హైకోర్టు ప్రజాప్రయోజన వ్యాజ్యంగా తీసుకొని రాష్ట్రప్రభుత్వ ప్రధానకార్యదర్శి,వ్యవసాయరంగ ముఖ్యకార్యదర్శి రాష్ట్ర పోలీసు డైరెక్టర్ జనరల్‌తోపాటు మరికొందరు ఉన్నతాధికారులకు నోటీసులుఇచ్చింది. వాస్తవానికి నకిలీ,నాసిరకం విత్తనాల సమస్యలు రానురాను తీవ్రరూపం దాలుస్తున్నది. తలతాకట్టుపెట్టి అప్పోసొప్పో చేసి మొత్తం పెట్టుబడి పెట్టి శ్రమంతా చేసిన తర్వాత కోతకువచ్చే సమయంలో అవి నాసిరకమో, నకిలీవనో తేలితే రైతులు కుప్పకూలిపోతున్నారు. మళ్లీపెట్టుబడికి అప్పుతెచ్చేమార్గం లేక ఆత్మాభిమానం చంపుకొని అప్పులవాళ్ల ముందు తలవంచుకోలేక అన్నదాతలు బలవన్మరణాలకు గురవుతున్నారు. ఒకరుకాదు ఇద్దరుకాదు. దేశవ్యాప్తంగా వేలాది మంది నేలతల్లిని నమ్ముకున్న హాలికులే అదే భూమిలో అర్థాంతరంగా కలిసిపోతున్నారు. ఇదేదోఇప్పుడు ఈ ప్రభుత్వా లు వచ్చిన తర్వాత మొదలు కాలేదు. గత రెండు,మూడు దశాబ్దాలుగా జరుగుతూ వస్తున్నది. రానురాను పెరిగిపోతున్నది. వ్యవసాయాన్ని ఇంతగా సంక్షోభంలోకి నెడుతున్న నకిలీ విత్తనాలను నిర్మూలించేందుకు ఎంతోకాలంగా ప్రయత్నాలు జరుగుతున్నా, కేసులుపెడుతున్నా అవి ఆగడంలేదు. చట్టంలోనే లోపం ఉంది. విత్తన చట్టం అన్నదాతల కంటే దళారులకే ప్రయోజనకరంగా ఉందనే ఆరోపణలను కొట్టివేయలేం. ఇక అన్నింటికంటే ముఖ్యమైంది, మూలమైంది గిట్టుబాటు ధర. వ్యవసాయరంగంలో పెట్టుబడికి అవసరమైన ఎరువులు, క్రిమిసంహారక మందుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. ఇక పెరిగిన డీజిల్ ధర వ్యవసాయరంగంపై తీవ్ర ప్రభావం చూపుతున్నది. కూలీల రేట్లు అందుకోలేనంతగా పెరిగిపోయాయి. గ్రామీణ ఉపాధి హామీపథకం ఏమేరకు ఎవరికి ఉపయోగపడిందో కానీ వ్యవసాయరంగాన్ని కోలుకోలేకుండా చేస్తున్నది. దీంతో సాగుచేస్తేనే నష్టం వస్తుందనే ఆలోచనతో కొందరు రైతులు వ్యవసాయానికి మంగళం పాడుతున్నారు. కాడి కింద పెడుతున్నారు. ఇది విస్తరిస్తే ఏమవుతుందో పాలక పెద్దలు ఒక్కసారి ఆలోచించాలి. ఇంతపెద్ద జనాభాకు కావాల్సిన ఆహారోత్పత్తులు వారి 'చెమట' పుణ్యమేననే విషయాన్ని విస్మరించరాదు.

# నేరచరితులతో పెరుగుతున్న రాజకీయ కాలుష్యం!

**ఈ విషయంలో రాజ్యాంగ నిపుణులు, మేధావులు, న్యాయకోవిదులు సుదీర్ఘంగా ఆలోచించి మరింత లోతుగా అధ్యయనం చేయాల్సిన అవసరం ఉంది. రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీల నేతలు మనసుపెట్టి ఆలోచించాల్సిన తరుణమిది. కొత్త చట్టాలు, సవరణలు అటుంచి ఉన్న చట్టాలను త్రికరణశుద్ధితో వేగవంతంగా దర్యాప్తులు జరిపి తీర్పులిస్తే ప్రజాస్వామ్యానికి ఎంతో మేలు జరుగుతుంది. ఇలాగే కొనసాగితే నేరచరితులు విజృంభించి రాజకీయాలను శాసించే స్థాయికి చేరుకుంటారు. ప్రజాస్వామ్యం అపహాస్యమై అరాచకం ప్రబలిపోతుంది.**

**దామెర్ల సాయిబాబ**

ఎన్నో సమస్యలు ప్రభుత్వ విధానాలు కూలంకషంగా చర్చించి నిర్ణయాలు తీసుకొని దేశప్రజలకు దిశా,దశ నిర్దేశించాల్సిన ప్రజాస్వామ్యానికి పట్టుగొమ్మలుగా, రాజ్యాంగానికి పుట్టినిల్లుగా భావిస్తున్న ప్రజాప్రతినిధుల సభల్లో నేరచరితులు ప్రవేశిస్తుండడం పట్ల ప్రజాస్వామ్యవాదుల్లో ఆందోళన వ్యక్తమవుతున్నది. ఈ విషయంలో న్యాయస్థానాలు కూడా జోక్యంచేసుకొని కొన్ని సూచనలతోపాటు,ఆదేశాలు ఇచ్చాయి. కేసుల విచారణ దర్యాప్తులో జరుగుతున్న జాప్యం కొందరికివరంగా మారుతున్న విషయం తెలిసిందే. తాజాగా ఎమ్మెల్యేలు,ఎంపిలు, ఎమ్మెల్సీలు లాంటి ప్రజాప్రతినిధులు నిందితులుగా ఉన్న క్రిమినల్ కేసుల్లో విచారణలను వేగవంతం చేసేందుకు సుప్రీంకోర్టు గురువారం అత్యంత కీలకమైనతీర్పు వెలువరించింది. సంవత్సరాల తరబడి పెండింగులో ఉంటున్న కేసులు భారత రాజకీయ ప్రజాస్వామ్యంపై తీవ్రప్రభావం చూపుతున్నదని ఓ కేసు విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ఆందోళన వ్యక్తంచేసింది. వీటిసత్వర పరిష్కారానికి హైకోర్టులో జిల్లాజడ్జిలు, ప్రత్యేక న్యాయస్థానాలకు గురువారం దేశఅత్యున్నత న్యాయస్థానం నిర్దిష్టమైన సూచనలు చేసింది. ముఖ్యంగా విచారణలో జరుగుతున్న జాప్యాన్ని నివారించేందుకు హైకోర్టుల్లో ప్రత్యేక ధర్మాసనాలు ఏర్పాటు చేయాలని ఉత్తర్వులు జారీచేసింది. ప్రజాప్రతినిధులపై కేసులు వేగవంతంగా విచారణ పూర్తిచేయాలని, శిక్షపడ్డ దోషులపై జీవితకాలం నిషేధం విధించాలంటూ న్యాయవాది అశ్వినీ ఉపాధ్యాయ దాఖలు చేసిన పిటిషన్‌పై తీర్పు ఇస్తూ విచారణలో ఉన్న కేసులను వేగవంతంగా పరిష్కరించడంపై మార్గనిర్దేశాలు ఇచ్చింది. అయితే జీవితకాలం నిషేధం విధించాలన్న పిటిషనర్ విజ్ఞప్తి విచారణను పెండింగ్‌లో పెట్టింది. దేశంలో ఏళ్లతరబడి ప్రజాప్రతినిధు లపై ఉన్నకేసులు పెండింగ్‌లో ఉంటున్నాయి. ఎన్నికై ఐదేళ్లకాలం పూర్తయిన తర్వాతకూడా ఈకేసులు విచారణ జరుగుతున్నాయి. దేశవ్యాప్తంగా ఐదేళ్లకు పైబడి దాదాపు 2116 కేసులు విచారణలో ఉన్నట్లు అధికార రికార్డులే వెల్లడిస్తున్నాయి. ఇక మొత్తం దేశవ్యా ప్తంగా కేసులు 5,175పెండింగ్‌లో ఉన్నాయి. ఎన్నికల ఎన్నికలకు కేసులు పెరిగిపోతున్నాయి. నేరచరితుల విషయంలో దేశఅత్యున్నత న్యాయస్థానం కల్పించుకొని ఆదేశాలు ఇవ్వడం ఇది మొదటిసారి కాదు. నాలుగేళ్ల క్రితం కూడా సుప్రీంకోర్టు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ కొన్ని మార్గదర్శకాలు సూచించింది. తీవ్రమైన క్రిమినల్ కేసుల్లో అభియోగాలు ఎదుర్కొంటున్న వారిని పోటీకి అనర్హులను చేసే విషయంలో పార్లమెంటే చట్టంచేయాల్సిన సమయం ఆసన్నమైందని సుప్రీంకోర్టు ధర్మాసనం వ్యాఖ్యానించింది. భారతదేశంలో నేరమయ రాజకీయాల సమస్య ప్రజాస్వామ్యానికి ప్రమాదకరంగా మారకముందే పార్లమెంటుచట్టం తెస్తుందనే విశ్వాసం తమకు ఉందని సుప్రీం వెల్లడించింది. క్రిమినల్ కేసుల్లో అభియోగాలు నమోదైన దశలోనే అనర్హతవేటువేయాలని, ఇంట్రెస్టెడ్ ఫౌండేషన్ సంస్థ మరో రాజకీయ నాయకుడు సుప్రీంకోర్టులో వేసిన పిటిషన్‌ను విచారిస్తూ సుప్రీంకోర్టు ధర్మాసనం నాలుగేళ్లక్రితమే ఈ వ్యాఖ్యలు చేసింది. ఈ కేసు సందర్భంగా తీర్పు చెబుతూ నేరస్తులు రాజకీయాల్లోకి ప్రవేశించకుండా కొత్తచట్టం కోసం భారత ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారని ప్రజాస్వామ్యదేశంలో రాజ్యాంగబద్ధమైన పాలనలో జీవించాలన్నఆకాంక్షతో సమాజం ఎంతోఆశతో ఎదురుచూస్తున్నదని, ఐదుగురుసభ్యులతో కూడిన ధర్మాసనం ఆనాడే వ్యాఖ్యానించింది. అంతే కాదు రాజకీయాల్లో నేరమయం కావడం ప్రజాస్వామ్యవెన్నుల్లో వణుకుపుట్టిస్తుందని, రాజ్యాంగపరమైన ఆదేశాలను దెబ్బతీస్తుందని, చివరకు ప్రభుత్వ మూలాలపై కూడా దాడిచేస్తుందని నేరచరితులను రాజకీయాల్లో నిషేధించడం ద్వారా దీనికిఅడ్డుకట్ట వేయవచ్చునని అభిప్రాయపడింది. అర్థబలం, అంగబలం అన్నింటికంటే గొప్ప శక్తులుగా మారినప్పుడు దేశం నష్టపోతుందంటూ ఈ విషయంలో చట్టం చేయాల్సిన బాధ్యత పార్లమెంటుకే వదిలిపెట్టింది. ఈసందర్భంగా కొన్ని మార్గదర్శకాలను కూడా సుప్రీం జారీచేసింది. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు సమర్పించే నామినేషన్ పత్రాల్లో తమపై ఉన్న క్రిమినల్ కేసుల వివరాలను పేర్కొనడమేకాక, ఎలక్ట్రానిక్ మీడియా, దినపత్రికల ద్వారా ప్రజలకు తెలియచేయాలని సూచనలు ఇచ్చింది. ఈ నిబంధనలను కొంతమేరకు అమలు చేస్తున్నా శతకోటి దరిద్రాలకు

## ఒక్క మాట

అనంతకోటి ఉపాయాలన్నట్లు అవి విస్తృతంగా ప్రచారం కాకుండా కొందరు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. అందుకే ఈ నేరచరితులు రాజకీ యాల్లోకి ప్రవేశించడంతో పెద్దమార్పు కన్పించడం లేదు. అన్నిటికంటే ముఖ్యంగా కేసువిచారణలో జరుగుతున్న జాప్యం కారణంగా ప్రజాప్రతినిధులు పూర్తికాలం కొనసాగి,మళ్లీ ఎన్నికవుతున్నారు. న్యాయస్థానాలేకాదు ప్రజాస్వామ్యవాదులు, స్వచ్ఛందసంస్థలు ఏనాటి నుంచో నేరస్తులను రాజకీయాలకు దూరంగా ఉంచాలని ఎలుగెత్తిచాటుతూనే ఉన్నాయి. మనసులో ఎలావున్నా నేరచరితులపట్ల వ్యతిరేకత ఉన్నట్లు పార్టీల నేతలు కన్పిస్తున్నారు. కానీ ఆచరణకు వచ్చేసరికి త్రికరణశుద్ధిగా నేరచరితులను అడ్డుకునేందుకు ప్రయత్నం చేయకపోగా కొన్ని పార్టీలు రెడ్‌కార్పెట్ వేసి స్వాగతం పలుకుతున్నాయి. అందుకే నేరచరితులు అవకాశాలను బట్టి పరిస్థితులకు అనుగుణంగా ఆయా పార్టీల్లో చేరి ప్రజాప్రతినిధులుగా ఎన్నికై మంత్రిపదవులు వెలగబెడుతున్న వారెందరో ఉన్నారు. దేశంలో ప్రస్తుతం సిట్టింగ్ ఎంపిల్లో నలభైశాతం వరకు క్రిమినల్ కేసులు నమోదైనట్లు అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్ (ఏడీఆర్) నేషనల్ ఎలక్షన్‌వాచ్ విశ్లేషించాయి. ప్రస్తుతం అందుబాటులో ఉన్న 763సిట్టింగ్ ఎంపిలు పోటీచేసే ముందు సమర్పించిన అఫిడవిట్‌లను విశ్లేషించడం,అందులో 300లకుపైగా సిట్టింగ్ ఎంపిలపై క్రిమినల్ కేసులున్నట్లు ఆసంస్థలు వెల్లడిం చాయి. అందులో 194మందిపై దాదాపు 25శాతం హత్య, హత్యాయత్నం,కిడ్నాప్,మహిళలపై నేరాలువంటి క్రిమినల్ కేసులు ఉన్నట్లు కూడా పేర్కొంది. ఈ రాష్ట్రమని, ఆ రాష్ట్రమని కాదు. అన్నిరాష్ట్రాల్లో హెచ్చుతగ్గులుగా క్రిమినల్ కేసులు తేటతెల్లమైనట్లు ఏడిఆర్ పేర్కొంది. వాస్తవంగా ఎన్నికలు వచ్చినప్పుడు రాజకీయా లకు నేరచరితులను దూరం చేయాలనే నినాదం చాలా కాలంగా వినిపిస్తూనే ఉన్నది. అయితే 1960 దశకంలో నేరచరితులను పక్కన కూర్చోబెట్టడానికి ప్రజలు ఏమనుకుంటారోననే జంకు, భయం ఉండేది. కాలంతోపాటు పరిస్థితులు మారాయి. నేరచరితులు నేరుగా రాజకీయాల్లోకి దిగే దురదృష్టపు రోజులు దాపురించాయి. ఇది ఎంతో కాలంగా గౌరవప్రదంగా రాజకీయమే జీవనంగా సాగించేకొందరు నేతల మనోవేదనగా మారింది. అప్పుడప్పుడు ఆ వేదన కట్టలుతెంచుకొని బయటకువస్తున్నది. గతంలో నేరచరితులను దూరంగాపెట్టాలనే విషయం అప్పటిఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అన్నిరాజకీయ పార్టీలు ఏకాభిప్రాయానికి వచ్చాయి. కొన్ని స్వచ్ఛందసంస్థలు వివిధ పార్టీలకు చెందిన పలువురు నేరచరితుల పేర్లను కేసుల రికార్డులతోసహా బయటపెట్టాయి. కానీ ఆయాపార్టీల వారికి టిక్కెట్లు ఇవ్వకుండా ఉండలేకపోయాయి. గతంలో ఒకసారి ఈవిషయం ఆనాటి ముఖ్యమంత్రి ఎన్టీరామారావుకు విచిత్రమైన అనుభవం ఎదురైంది. కరీంనగర్‌లో ఎన్నికలప్రచారంలోపాల్గొంటూ నేరచరితులకు, సారా కాంట్రాక్టర్లకు టిక్కెట్లు ఇవ్వరాదని తమ పార్టీ నిర్ణయించిందని బహిరంగంగానే ప్రకటించారు. ఆ తర్వాత ఆదిలాబాద్ జిల్లాలో జరిగిన విలేకరుల సమావేశంలో అలా ప్రకటించారు కదా అలాంటివారికి మీరెందుకు టిక్కెట్లు ఇచ్చారని ఒక విలేకరి ప్రశ్నించాడు. దానికి ఆయనవెంటనే స్పందిస్తూ 'ఏం చేయమంటావు బ్రదర్ వజ్రాన్నివజ్రంతోనే కోయాలి,దుష్టుడిని దుష్టుడితోనే కొట్టాలి' అని జవాబు ఇచ్చారు. ప్రత్యర్థులు దుష్టులు అవునో కాదోకానీ తమ పార్టీతరపున పోటీచేసేవారిలో దుష్టులు ఉన్నారని తేల్చేశారు. ఇది అక్కడున్న ఆనాటి తెలుగుదేశం నేతలకు చాలా ఇబ్బంది కలిగించింది. వాస్తవంగా చూస్తే ఎన్టీఆర్ అన్నది నూటికి నూరుపాళ్లు నిజం. ఇలా ఒకరిని చూసి మరొకరు నేరచరితులను రంగంలోకి దింపుతున్నారు. విజయమే లక్ష్యంగా గెలుపుగుర్రాలను ఎన్నుకుంటున్నారు తప్ప వారి నేరచరిత గురించి పట్టించుకోవడం లేదు. ఏయేనేరాల్లో శిక్షపడిన వారు ఎంతకాలం పోటీకి అనర్హులో స్పష్టంగా నిబంధనలున్నాయి. ఇప్పుడు తాజాగా అభియోగదశనుండే (చార్జ్‌షీట్)అనర్హతవేటు వేయాలనే అభ్యర్థనను కొందరు ప్రజాస్వామ్యవాదులు వాదన లేవనెత్తారు. పోలీసువ్యవస్థ ఎంతటి పతనఅవస్థకు చేరిందో ప్రత్యేకించి చెప్పాల్సిన పనిలేదు. అధికారంలో ఉన్నరాజకీయ నేతలను ఎదిరించి పనిచేయలేని దుర్భర పరిస్థితులు నెలకొన్నాయి. ఈ దురదృష్టపు పరిస్థితుల్లో అధికారంలో ఉన్నవారు తమ ప్రత్యర్థిపార్టీలకు చెందినవారిపై ఎప్పుడైనా, ఎలాగైనా కేసులు పెట్టించడం పెద్దకష్టం కాకపోవచ్చు. ఒకవేళ చార్జ్‌షీట్‌తోనే అనర్హతవేటుపడే పరిస్థితులువస్తే ఎన్నివేలమంది నేతలుముఖ్యంగా అధికారపార్టీకి వ్యతిరేకంగా ఉన్నవారు అనర్హులవుతారో వేరే చెప్పక్కర్లేదు. ఈ విషయంలో రాజ్యాంగ నిపుణులు, మేధావులు, న్యాయ కోవిదులు సుదీర్ఘంగా ఆలోచించి మరింత లోతుగా అధ్యయనం చేయాల్సిన అవసరంఉంది. రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీల నేతలు మనసుపెట్టి ఆలోచించాల్సిన తరుణమిది. కొత్త చట్టాలు, సవరణలు అటుంచి ఉన్న చట్టాలను త్రికరణశుద్ధితో వేగవంతంగా దర్యాప్తులుజరిపి తీర్పులిస్తే ప్రజాస్వామ్యానికి ఎంతోమేలు జరుగుతుంది. ఇలాగే కొనసాగితే నేరచరితులు విజృంభించి రాజకీయాలను శాసించే స్థాయికి చేరుకుంటారు. ప్రజాస్వామ్యం అపహాస్యమై అరాచకం ప్రబలిపోతుంది.●



దేశం కోసం తమ జీవితాలను అర్పించగల, సర్వత్యాగాలు చేయగల, సర్వసన్నద్ధులైన యువకులు నేడు కావాలి.

**స్వామి వివేకానంద**



మనిషి తన చిత్తంలోని ప్రవృత్తులను నియంత్రించుకొని, తన వశంలో ఉంచుకోవడమే యోగం.


**పతంజలి**

# ప్రజాసమస్యలను పరిష్కరించే నాయకులు రావాలి

**మేకిరి దామోదర్**

తెలంగాణ శాసనసభకు ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులంతా ఖరారు అయ్యారు. అన్ని పార్టీలు తమ జాబితాను వెల్లడించాయి. ఆ మేరకు అభ్యర్థులకు బి ఫారములు ఇచ్చింది. తమతమ స్థానాల్లో అభ్యర్థులు ప్రచార హోరును పెంచుతున్నారు. కీలకపోరు, ప్రచారహోరు ఊపందుకొని దూసుకుపోతున్నారు. ప్రజా పాలకులంటే? ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలు ఎన్నికల్లో ఓట్లద్వారా ఎన్నుకోగా పాలకులుగా అధికారపీఠాన్ని అధిష్టిస్తారు. పాలకుల్ని ప్రజలు మోస్తున్నా ప్రజలందరినీ వారు మోయాలి. ప్రజల కష్టాలను తొలగించి సంక్షేమ, సమ్మిళిత, సమసమాజాన్ని నిర్మిస్తూ పాలితుల రక్షణ బాధ్యతలు చేపట్టాలి. కన్నతండ్రి ఎలాబాధ్యతతో ఉంటాడో అలా ఉంటూ ప్రజల ప్రీతి పాత్రుడవ్వాలి. బిడ్డ ఏడుపు విని తల్లి ఎలా పరిగెడుతుందో అలా ప్రజలు ఆపదలో ఉన్నప్పుడు నాయకుడు అలా పరుగెత్తాలి. అలాంటి వారే నిజమైన ప్రజాసేవకులు. లీడర్ అంటే వైబ్రేషన్ దండును ముందుండి నడిపించేవాడు. మంచికై పరితపించడం, ముక్కుసూటితనం నిజమైన నాయకుడి నైజం. జనాన్ని తన వెంట నడిపించుకునే నైపుణ్య శీలి. ఆత్మస్థైర్యాన్ని కొండంత నింపుకొని ప్రజాఅనుగ్రహాన్ని పొందుతూ అభద్రతా భావం లేనివాడే నాయకుడు. ఎంత చదువు ఉన్నా మిడిసిపడకుండా వినయంగా ఉండాలి. ఎన్ని అభివృద్ధి పనులు చేసినా ఓర్పుకలిగి ఉండాలి. ఎలాంటి స్వార్థం లేకుండా మంచి పనులు చేయాలి. ప్రజాపాలనంటే కల్లబొల్లి మాటలు చెప్పడం కాదు. పారదర్శకమైన ఆచరణే ఆ నాయకున్ని రక్షిస్తుంది. లేకుంటే ఎంతటి నాయకుడైనా ఓటర్ల మన్నను పొందనప్పుడు అగాధంలో పడిపోకతప్పదు. ఈ ప్రశ్న పాతదైనా నేటికీ ఎప్పటికీ ప్రశ్నలు ప్రశ్నలుగానే మిగిలిపోతున్నాయి. మన రాష్ట్రంలోఎన్నికల ప్రక్రియ పార్టీల బి ఫారములతో గుర్తింపుపొంది ప్రచారం ముమ్మరంగా సాగుతుంది. తుఫాన్ వేగంతో మేనిఫెస్టోలో హామీల జోరు, ప్రచార హోరును చూస్తున్నారు. భరిస్తున్నారు ప్రజలు నాయకులు ఎసిబంగ్లాలు, అట్టహాసాలు, ఆర్భాటాలు వైభోగాలు వదిలిపెట్టి ప్రజల ఇళ్లముందు ఓట్లకోసమై వాలుతున్నారు. ఎవరి గొప్పలు వారు సభలు,సమావేశాల్లో,ర్యాలీలో ఊదరగొడుతున్నారు. ప్రత్యర్థుల బలహీనతలను ఓటరు మహాశయుల చెవులు పగిలేలా ఢంకా బజాయిస్తూ దండోరా వేస్తున్నారు. రాజకీయ పార్టీలు ఈ ఎన్నికల్లో వేస్తున్న ఎత్తులు, జిత్తులన్నీ ప్రజలను ప్రలోభపెట్టి అమలు కాని హామీలతో అధికారపక్షం అధికారాన్ని నిలుపుకోవడానికి ప్రతిపక్షం ఏదోలా అధికారాన్ని చేపట్టడానికి ప్రజలపై వల్లమాలిన ప్రేమ ఒలకబోస్తున్నారు. నేడు జరుగుతున్న ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపికలో ఇలాంటి అవకతవకలు వల్ల రాత్రికి రాత్రే పార్టీలుమారడం చూస్తున్నాం. ఎన్నికల ప్రచారంలో రాజకీయపక్షాలకు దేశం, రాష్ట్రం మీద గాని ప్రజల మీదగాని ఏమాత్రమైనా గౌరవభావం, ప్రేమ,భక్తి ఉంటే ఏరులైపారుతున్న నల్లధనాన్ని, మద్యాన్ని, ఆల్‌ఫ్రీ హామీలను నిరోధించేందుకు రాజకీయాల్లో విలువల కోసం చేతులు కలపాలి. రాజకీయ పార్టీలన్నీ ధనవంతులనే ప్రజాప్రతినిధులుగా చేయాలనుకునే దౌర్భాగ్య సంస్కృతికి చరమగీతం పాడాలి. జాతీయ,ప్రాంతీయ, పార్టీలు ఆ దిశగా రాజకీయాల్లో నైతికవిలువలు పెంపొందేలా చిత్తశుద్ధిని ప్రదర్శించాలి. డబ్బులతో ఓట్లు కొనుగోలు చేసే హీన సంస్కృతి క్షమించరాని నేరం. అన్ని పార్టీలు తరతమ భేదాలు లేకుండా యధేచ్ఛగా ఆ మహా అపరాదానికి ఒడిగడుతున్నాయి. ఇలా కాసుల మూటలతో జనాన్ని ప్రలోభపెట్టిపార్టీలు దండుకుంటున్న ఓట్లు దేశానికి తీవ్రంగాచేటుచేస్తున్నాయి. ప్రజాస్వామ్య పాలనలో అధికారం పొందడానికి ప్రజలకు చేసిన వాగ్దానాలను నిలబెట్టుకోవాలి. గెలిచే పదవిలోకి వచ్చాకమాట తప్పి, మడమ తిప్పుతున్నారు. పార్టీలు ఓట్లేసినప్రజలను అలా నిలువునాముంచి వేస్తున్నాయి. అందుకే గతంలోనే ఎన్నికల సంఘం మీరు చేయగలిగేవే చెప్పండి. ఇచ్చిన హామీలను ఎలా నెరవేరుస్తారు? ఎంత కాలం పూర్తిచేస్తారో మేనిఫెస్టోలో స్పష్టంగా వివరించండి అని హితబోద చేసింది. వారి హితబోధలు పార్టీలకు రుచించడంలేదు. ఇలా ఆపద మొక్కులు మొక్కడంలో పార్టీలు పోటీపడుతున్నాయి. గడువులోగా హామీలను నెరవేర్చని పార్టీలు గద్దె దిగిపోయేలా మరో ప్రత్యేకచట్టాన్ని అమలులోకి తీసుకురావలసిఉంది.●

## ప్రజావాక్కు



### పర్యావరణహితంగా దీపావళి

దీపావళి దేశవ్యాప్తంగా ఆనందోత్సవాలతో జరుపుకునే వెలుగుల పండుగ. చెడుపై నుంచి సాధించిన విజయానికి ప్రత్యేకంగా ప్రజలు ఈ పండుగను జరుపుకుంటారు. ఈ రోజున ఆనందంతో ప్రతిఇంటా సాయంత్రంవేళ దీపాలు వెలిగించడం, బాణాసంచా కాల్చడంఆనవాయితీ. అయితే బానాసంచా తయారీకి ఉపయోగించే ప్రమాదకర బేరియం, మెగ్నీషియం, సీసం, సోడియం తదితర రసాయనాల కారణంగా వీటిని కాల్చడం ద్వారా కాలుష్యం అధిక మోతాదులో విడుదలవుతుంది. ఈ పొగను పీల్చడం ద్వారా ఊపిరితిత్తులు, మూత్రపిండాలు, రక్తపోటు, నాడీమండల సమస్యలు తలెత్తుతున్నాయి. సుప్రీంకోర్టు కూడా ప్రమాదకర రసాయనాలు కలిసిన బాణాసంచాపై నిషేధం విధించింది. ధ్వని, వాయు కాలుష్యాన్ని అరికట్టేందుకు దీపావళి పండుగను హరిత టపాసులతో జరుపుకోవాలి.

-చల్లా చంద్రశేఖర్‌రావు, కలువాయి, నెల్లూరుజిల్లా

### ప్రవర్తనలో మార్పురావాలి

సమాజం చాలాత్వరగా మారిపోతుంది. మానవుల మనస్తత్వం కూడా మారిపోయి మనిషి జీవితం యాంత్రికం అయిపోయింది. విద్య ద్వారా సంస్కారాలు అబ్బి మనిషి సమాజానికి ఉపయోగపడతాడని చాలా మంది మేధావులు భావించారు. కానిచదువు స్వార్థాన్ని ఉపాధిని కోరుకుంటున్నాయి. ఏ చదువు చదివితే విదేశాలకు వెళ్లవచ్చు అని ప్రతివారు ఆలోచిస్తున్నారు. అన్యాయం జరిగితే ప్రశ్నించే 'ఆ నలుగురు' నేడు ఎక్కడా కనిపించరు. ఆనలుగురు స్వార్థపరులైపోయారు. కనుక మనిషిపై మనిషి నియంత్రణ లేదు. చదువు కేవలం ఉద్యోగం కోసమే. 'మేము మా కోసమే అనే ధోరణి మాత్రం రాబోవు తరాలకి చేటు తెస్తుంది. ఇది సమాజానికి ఎంతో నష్టం.

-వి. కనకమ్మ, విశాఖజిల్లా

### తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం

తెలంగాణ రాష్ట్రంలోని 119 నియోజకవర్గాలకు ఈ నెల 30వ తేదీన జరిగే ఎన్నికలకు జాతీయపార్టీలు, ప్రాంతీయ పార్టీలు కొన్ని మేనిఫెస్టోలను సిద్ధం చేశాయి. తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం కోసం తమతమ రాజకీయ పార్టీలలో వారి సంక్షేమం కోసం, వారి జీవన విధానం కోసం ఆర్థిక, సామాజిక రాజకీయ అంశాలను క్షుణ్ణంగా పరిక్షించి తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం చేయాలని, వారి జీవితాలను మెరుగుపరచాలని ప్రతి తెలంగాణ ఉద్యమకారుడు కోరుకుంటున్నాడు.

-రాపాక రవీందర్, జనగాం

### రెడ్లు, కమ్మలు బిసిలే!

ఇటీవల కాలంలో మనదేశంలో కులాల కుమ్ములాటలు పెరిగిపోతున్నాయి. మన రెండు తెలుగు రాష్ట్రాల్లో అదే పరిస్థితి. ప్రాచీన కాలంలో మనదేశంలో వర్ణాలు నాలుగు మాత్రమే. బ్రాహ్మణ, వైశ్య, క్షత్రియ, శూద్ర కులాలు. అప్పటి పరిస్థితుల్లో శూద్రకులాలపై అగ్రవర్ణాల వారికి సేవలు చేయడం. కాని వారి దాష్టికం భరించలేక శూద్రకులాల నుంచి అగ్రవర్ణాల వారి ఆధిపత్యాన్నికి ఎదురు తిరిగిన కులాలు రెడ్లు, కమ్మలు. శూద్ర కులాలలో అనేక ఉపకులాలు ఉన్నాయి. ఆర్థికంగా ఎదిగిన బిసిలే రెడ్లు,కమ్మలు. ఈ రెండు కులాలు మన తెలుగు రాష్ట్రాల్లోనే ఉంటాయి. పూర్వకాలంలో గ్రామపెద్దను రెడ్డి అని పిలిచేవారు. కాలక్రమేణా అది కులంగా రూపాంతరం చెందింది. ఉత్తరప్రదేశ్‌లో యాదవులు అగ్రవర్ణాలవారు. మనరాష్ట్రంలో బిసిలు. అందువలన కులాల కుమ్ములాటలు వద్దు.

-సరికొండ రవిప్రకాశరాజు, సూర్యాపేట జిల్లా

### బస్ సౌకర్యం కల్పించాలి

మహబుబాబాద్ జిల్లా నూతనంగా ఏర్పడిన ఇనుగుర్తి మండల కేంద్ర పరిధిలో ఉన్న కోమటిపల్లి, చుట్టుపక్కల గిరిజన తండాలకు బస్ సౌకర్యం లేకపోవడంతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. అత్యవసర సమయాల్లో ప్రతి పనికి కేసముద్రం, మహాబూబాబాద్ లాంటి టౌన్‌లకు వెళ్లాలంటే ఏకైక రవాణా సాధనం ప్రైవేట్ ఆటోలే శరణ్యం. ఈ ఆటోలో ప్రయాణించడం అంటే అరచేతిలో ప్రాణాలు పెట్టుకోవడం. ఓవర్‌లోడ్ వల్ల చాలాసార్లు రోడ్డు ప్రమాదాలు జరిగాయి. కావున రవాణా శాఖ అధికారులు వెంటనే బస్ సౌకర్యం కల్పించాలి.

-ఆళవందార్ వేణుమాధవ్, హైదరాబాద్

### ప్రజా సమస్యలపై స్పందించాలి

ఎలక్ట్రానిక్ మీడియా రంగంకాని, ప్రింట్ మీడియా రంగం కాని దశాబ్దాల కాలంక్రితం నాటితోపోలిస్తే ప్రస్తుతం చాలా వేగవంతంగా సమాచారాన్ని సేకరించగలుగుతోంది. ఒక పాతిక సంవత్సరాలక్రితం సమాచార వ్యవస్థ విస్తరించడానికి టెక్నాలజీ అందుబాటులో లేక చాలా అవరోధాలు ఉండేవి. కానీ నేడు టెక్నాలజీ పెరిగి అన్నిరంగాలతోపాటు సోషల్‌మీడియా విస్తృతంగా వాడకం పెరిగాక క్షణాల్లో ప్రపంచంలో ఎక్కడ ఏం జరిగినా వెంటనే మీడియాకు అందుతోంది. కానీ ప్రస్తుతం గ్రామాల్లోను, చిన్న పట్టణాల్లోనూ జరుగుతున్న కష్టనష్టాలు, రైతులు, మహిళలు, విద్యార్థులు,ఎదుర్కొంటున్న ఎన్నో సమస్యలు వెలుగులోకి రావడం లేదని ప్రజల భావన.

-జి.వేణుగోపాల్, హైదరాబాద్

# విద్యావాక్కు పరిరక్షణ అందరి బాధ్యత

**ఎస్.రామకిష్టయ్య**

ప్రతి సంవత్సరం నవంబరు 11న దేశవ్యాప్తంగా జాతీయ విద్యా దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం. దీన్నే రాష్ట్రీయ శిక్షా దివస్ అని కూడా పిలుస్తారు. దేశంలో విద్యాభివృద్ధికి విశేష కృషి చేసిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ పుట్టిన రోజును జాతీయ విద్యా దినోత్సవంగా పాటిస్తున్నారు. స్వాతంత్ర్యం వచ్చాక మనదేశానికి మొదటి విద్యాశాఖ మంత్రిగా ఆజాద్ పని చేశారు. 1947 నుంచి 1958 వరకు తన బాధ్యతల్ని సమర్థంగా నిర్వహించారు. భారతదేశానికి మొదటి ఉపరాష్ట్రపతిగా కూడా ఆయన సేవలందించారు. జాతీయ విద్యా దినోత్సవాన్ని 2008 నుంచి కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తోంది. విద్యను ప్రాథమిక హక్కుగా చేశారు. విద్యాహక్కు చట్టం హామీ ఇచ్చిన విధంగా పిల్లలను వాళ్ల వయసుకు తగిన తరగతిలో చేర్పించి విద్యనందించడము ఒక సవాలే. యునిసెఫ్ ప్రకారం దాదాపు సగం మంది, ప్రణాళిక సంఘం అంచనా ప్రకారం సుమారు 43 శాతం మంది బాలబాలికలు ఎనిమిదో తరగతిలోపే బడి మాని వేస్తున్నారు. షెడ్యూల్డ్ కులాల్లో ఇది 55 శాతం, షెడ్యూల్డ్ తెగల్లో 63 శాతం దాకా ఉందని అంచనా. విద్యను పొందడం మాత్రమే హక్కు కాదు. సరైన ఉపాధ్యాయుడి వద్ద విద్యను అభ్యసించడం కూడా హక్కే. కాలం ఎంతగా మారినా మన సమాజం ఉత్తమ ఉపాధ్యాయులను అధికంగా తయారు చేయలేకపోతుందనేది సత్యం. సాధారణ ఉపాధ్యాయుడు పాఠాల్ని బోధిస్తాడు. మంచి ఉపాధ్యాయుడు వాటిని వివరిస్తాడు. ఉత్తమ ఉపాధ్యాయుడు విశదీకరిస్తాడు. గొప్ప ఉపాధ్యాయుడు స్ఫూర్తిని అందిస్తాడు. గురువుల బోధనతోనే విద్యార్థులు ప్రపంచాన్ని తెలుసు కుంటారు. ఉన్నత వ్యక్తులుగా ఎదుగుతారు. ప్రపంచంలో సుమారు 80కోట్ల మంది నిరక్షరాస్యులు ఉండగా అందులో 23.8 కోట్ల మంది మనదేశంలోనే ఉన్నట్లు వెల్లడైంది. నాణ్యమైన విద్యనందించడం ద్వారా ప్రతి ఒక్కరూ అవసరమైన స్థాయిల్లో చదువు నేర్చుకుని, తర్వాతి తరగతిలోకి ప్రవేశించగలిగేలా చేయాల్సిన బాధ్యత పాఠశాలపై ఉంటుందనీ చట్టం పేర్కొంటోంది. న్యూటన్, పైథాగరస్, సర్వేపల్లి రాధాకృష్ణన్ మొదలైనవారు ఆదర్శంగా నిలిచారు. విశ్వామిత్రుడు, సాందీపుడు, పరశురాముడు, ఆదిశంకరాచార్యులు, ద్రోణాచార్యులు, పరమహంసమొదలైన వారంతా పేరొందిన గురువులు.



విద్య అనే ఆస్తిని సమానంగా పంచగల శక్తి ఒక ఉపాధ్యాయుడికే ఉంది. ప్రజాదరణ,అపారమైన గౌరవం ఉన్న కారణంగానే ఎంతో మంది ఉపాధ్యాయులు నాయకులయ్యారు. వీరిలో ముఖ్యంగా చెప్పుకోవాల్సిన వారు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్. ఒక అధ్యాపకుడు భారతదేశానికి రాష్ట్రపతిగా పనిచేసిన ఘనత ఆయనకే చెల్లింది. ఆయన పుట్టిన రోజును మనదేశంలో ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటాం. ప్రఖ్యాత శాస్త్రవేత్త అబ్దుల్ కలాం రాష్ట్రపతిగా పదవీకాలం ముగియగానే చెన్నైలోని అన్నా విశ్వవిద్యాలయంలో అధ్యాపకుడిగా చేరారు. బోధన చేస్తూనే ఆయన తుదిశ్వాస విడిచారు. యావత్ ప్రపంచానికి ఆయన గొప్ప సందేశాన్ని అందించారు. జ్ఞానసముపార్జన గురువు బోధన వలనే సంపూర్ణంగా సిద్ధిస్తుంది. నీతివంతమైన జీవనానికి అలవాటుపడే విద్యార్థులను ఉపాధ్యాయులు తీర్చిదిద్దగలగాలి. సమాజాలు మారొచ్చు. సిద్ధాంతాలు మారొచ్చు. కానీ విద్యార్థి, ఉపాధ్యాయుల మధ్య సంబంధం శాశ్వతమైనది. ఈ విషయాన్ని యువ ఉపాధ్యాయులు గుర్తుంచుకోవాలి. విద్యార్థుల భవిష్యత్‌పైనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది. సమాచారం అందివ్వడంతోనే ఉపాధ్యాయుడి పాత్ర ముగియదని నిజానికి ఉపాధ్యాయుడు రకరకాల నైపుణ్యాల్ని విద్యార్థులకు అందించవలసి ఉంటుందని కొఠారి కమిషన్ పేర్కొంది. జాతి నిర్మాణంలో తల్లిదండ్రుల తర్వాత కీలకపాత్ర పోషించేది గురువే అవుతాడు. అనేక మంది గురువులు విద్యార్థుల మదిలో ప్రముఖస్థానాన్ని ఏర్పరుచుకున్నారు. ఉపాధ్యాయ వృత్తిలో అడుగుపెట్టేవారు తమ వృత్తిని ప్రేమించే లక్షణం కలిగి ఉండాలి. తాము భావి పౌరులను తీర్చిదిద్దుతు న్నామనే భావన ఉండాలి. విద్యార్థి ఎగిరే గాలిపటం అయితే దానికి ఆధారమైన దారం గురువు. ఉపాధ్యాయులు తమ మేధో సంపత్తిని పెంపొందించుకోవాలి. తమ జీవితకాలంలో కనీసం నాలుగు తరాల భవిష్యత్తు ఆధారపడి ఉంటుందనే విషయాన్ని గమనించాలి. వృత్తినైపుణ్యాల పెంపు, కంప్యూటర్ వినియోగం, డిజిటల్ లిటరసీ కార్యక్రమాలను నిర్వహించాలి. బాలబాలికల్లో విద్యాప్రమాణాలు మెరుగుపరిచేందుకు కృషి చేయాలి. ఉపాధ్యాయ లోకం రిమోట్ లెర్నింగ్ అందించడానికి, వెనకబడుతున్న విద్యార్థులకు మద్దతు ఇవ్వడానికి, అభ్యాస అంతరాలను తగ్గించేలా ఉపాధ్యాయులు కృషిపరంగా ఇది చాలా కీలక సమయం. ఉపాధ్యాయుడు తన బోధనాపద్ధతుల్ని పునఃసమీక్షించుకొని తదనుగుణంగా విద్యార్థులను నవ సమాజానికి అందించాలి. ఒకప్పుడు గుమాస్తాలను తయారు చేసే విధంగా విద్యా లక్ష్యం ఉండేది. నేడు సామాజిక ప్రాధాన్యతలు మారిపోయాయి. దేశానికి పరిశోధకులు కావాలి. వ్యక్తుల స్వభావాన్ని, సామర్థ్యాన్ని, వారి భవిష్యత్తును తీర్చిదిద్దే పవిత్రమైన వృత్తి ఉపాధ్యాయ వృత్తి అని ప్రవచించిన అబ్దుల్ కలాం పలుకులకు సార్థకత చేకూర్చాలి. నేటి యువ ఉపాధ్యాయులు అందరు కంకణబద్ధులై వృత్తిని నిబద్ధతతో నిర్వర్తించాలి. ●

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఉత్తర గాజాలో భీకరంగా భూతల పోరు


**ఖాన్ యూనిస్, నవంబరు 10:** భూతల పోరులో కీలక దశకు చేరుకున్నామని ప్రకటించిన ఇజ్రాయెల్ దళాలు గాజా నగరంలో తీవ్ర పోరు సాగిస్తున్నాయి. ఈ క్రమంలోనే ఉత్తర గాజాలో తమ గ్రౌండ్ ఫోర్సెస్ అనేక మంది హమాస్ ఉగ్రవాదులను మట్టుబెట్టినట్లు ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ (ఐడిఎఫ్) వెల్లడించింది. ఇందులో ఆ ముఠాకు చెందిన నఖ్బా విభాగంలో కీలక కమాండర్లు కూడా హతమైనట్లు తెలిపింది. గత నెల 7న ఇజ్రాయెల్‌పై హమాస్ జరిపిన నరమేధంలో ఈ నఖ్బా దళాలు కీలకంగా పాల్గొన్నాయి. ఈ నేపథ్యంలో భూతల దాడుల్లో ఈ విభాగంపై ఐడిఎఫ్ నిఘా పెట్టింది. షిన్‌బెట్ సెక్యూరిటీ ఏజెన్సీ ఇచ్చిన నిఘా సమాచారంతో జబాలియా ప్రాంతంలో ఐడిఎఫ్ దళాలు భీకర దాడులు చేపట్టాయి. ఈ దాడుల్లో నఖ్బా కీలక కమాండర్లు అహ్మద్ మౌసా, అమర్ అల్హంది హతమైనట్లు ఐడిఎఫ్ వెల్లడించింది. అక్టోబరు 7న ఇజ్రాయెల్ ఆర్మీ పోస్ట్, జికిమ్ బేస్‌పై దాడికి మౌసా నాయకత్వం వహించినట్లు ఐడిఎఫ్ తెలిపింది. మరోవైపు, ఉత్తర గాజాలో చాలా దూరం చొచ్చుకొచ్చిన ఐడిఎఫ్ దళాలు.. అతిపెద్ద అల్ షిఫా ఆస్పత్రి సమీపంలోకి చేరుకున్నాయి. ఈ ఆస్పత్రి కింద.. హమాస్ ప్రధాన కమాండ్ సెంటర్ ఉందని, దానిని గుర్తించామని ఇజ్రాయెల్ సైన్యం వెల్లడించింది. ప్రస్తుతం అక్కడ హమాస్ దళాలతో తీవ్రపోరు జరుగుతోందని తెలిపింది. ఈ పోరులో పలువురు ఉగ్రవాదులను మట్టుబెట్టినట్లు తెలిపింది. మరోవైపు, ఈ ఆస్పత్రిపై ఇజ్రాయెల్ జరిపిన బాంబు దాడిలో 13 మృతి చెందినట్లు గాజా ఆరోగ్య శాఖ వెల్లడించింది.

**యుద్ధం విస్తరణ అనివార్యమే: ఇరాన్**

ఇదిలా ఉండగా.. గాజాలో ఇజ్రాయెల్ దాడులను ఇరాన్ మరోసారి తీవ్రంగా ఖండించింది. ఈ దాడుల కారణంగా గాజాలో పౌరుల మరణాలు పెరుగుతున్నాయని, ఈ పరిస్థితులు చూస్తుంటే.. యుద్ధం మరిన్ని ప్రాంతాలకు విస్తరించడం ఖాయంగానే కన్పిస్తోందని ఇరాన్ విదేశాంత మంత్రి హోస్సేన్ అమిరబ్దుల్లా హెచ్చరించారు. 'గాజాలో పౌరుల నివాసాలపై ఇజ్రాయెల్ తమ దాడులను నానాటికీ విస్తరిస్తోంది. అటు అమెరికా దౌత్య ప్రయత్నాలు చేస్తూనే.. తమ నౌకాదళాన్ని తూర్పు మధ్యధరా సముద్రంలో మోహరిస్తోంది. ఇవన్నీ చూస్తుంటే యుద్ధం మరిన్ని ప్రాంతాలకు విస్తరించడం అనివార్యంగా కన్పిస్తోంది' అని ఇరాన్ మంత్రి వ్యాఖ్యానించారు.

## హమాస్ కీలక కమాండర్లు హతం : ఐడిఎఫ్





## కాల్పుల విరమణ అంటే హమాస్‌కు లొంగిపోవడమే

### ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు

**జెరూసలేం, నవంబరు 10:** తమ దేశంపై ఉగ్రదాడికి పాల్పడిన హమాస్ సంస్థను అంతమొందించే లక్ష్యంతో గాజాపై ఇజ్రాయెల్ భీకర దాడులు చేస్తోంది. ఈ సమయంలో కాల్పుల విరమణ అంటే హమాస్‌కు లొంగిపోవడమే అవుతుందని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు అన్నారు. తమ సైనిక ఘర్షణకు ఎటువంటి టైంటేబుల్ లేదని అంతర్జాతీయ మీడియా సంస్థతో మాట్లాడుతూ వెల్లడించారు. అలాగే అమెరికా అధ్యక్షుడు బైడెన్‌కు, తనకూ మధ్య ఎలాంటి విభేదాలు లేవని చెప్పారు. అయితే..యుద్ధంలో మానవతా విరామం ఇచ్చేందుకు ఆయన అనుకున్న దానికంటే ఆలస్యమైందన్నారు. మానవతా కారిడార్ల ద్వారా ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లడానికి, బందీల విడుదలకు ఉత్తర గాజాలో జరుపుతోన్న పోరుకు రోజూ నాలుగు గంటలు విరామం ఇవ్వడానికి ఇజ్రాయెల్ అంగీకరించింది. ఇదొక కీలక అడుగు అని శ్వేతసౌధ ప్రతినిధి జాన్ కిర్బీ అభివర్ణించారు. అయితే కాల్పుల విరమణకు మాత్రం ఇజ్రాయెల్ ససేమిరా అంది. 'హమాస్‌తో కాల్పుల విరమణ అంటే లొంగిపోడమే. సైన్యం యుద్ధంలో దూసుకుపోతోందని భావిస్తున్నారు. ఈ యుద్ధానికి ఎంత సమయం పట్టినా.. మా పని కొనసాగిస్తాం. అలాగే ఘర్షణ విషయంలో ఎలాంటి టైమ్‌టేబుల్ లేదు' అని బెంజమిన్ వెల్లడించారు. అలాగే గాజాలో సుదీర్ఘకాలం ఉండే ప్రణాళిక ఏదీ తమ వద్ద లేదని చెప్పారు. 'మేం గాజాను పాలించాలని అనుకోవడవం లేదు. దానికి ఆక్రమించుకోవాలని అనుకోవట్లేదు. ఎవరినీ తరలించం. కానీ ఆ ప్రాంతానికి మెరుగైన భవి ష్యత్తు ఇవ్వాలని కోరుకుంటున్నాం. పేదరికంలో ఉన్న ఆ నగరాన్ని పునర్నిర్మించాలి. అక్కడ ప్రజా ప్రభుత్వం రావాలి' అని తన ఆలోచనను తెలి పారు. అలాగే హంతకులను అంతమొందించేందుకు సైన్యం సిద్ధంగా ఉండాలన్నారు. దానివల్ల హమాస్ వంటి సంస్థలు తిరిగి పుట్టు కురాకుండా నిరోధించడం వీలవుతుందని చెప్పారు. గత నెల 7న ఇజ్రాయెల్‌పై హమాస్ సృష్టించిన నరమేధంలో సుమారు 1400 మంది మృతిచెందారు. దానికి ప్రతీకారంగా గాజాపై జరుపు తోన్న దాడుల్లో ఇప్పటిదాకా 10,500 మంది పౌరులు మరణించారని గాజా ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది.



## చెత్తకుప్పలో లభ్యమైన నకిలీ రూ.25కోట్లు

**బెంగళూరు,నవంబరు10:** ఓ చెత్తకుప్పలో లభ్యమైన రూ.25కోట్ల విలువైన అమెరికన్ కరెన్సీ నోట్లు నకిలేవని పోలీసులు వెల్లడించారు. కర్నాటక రాజధాని బెంగళూరు శివారులో చెత్త ఎరుకునే వ్యక్తికి అక్కడి చెత్తకుప్పలో రూ.25కోట్ల విలువైన అమెరికన్ డాలర్లు లభ్యమైందన్న విషయం తెలిసిందే. వాటిని క్షణ్ణంగా పరిశీలించగా ఆ నోట్లు నకిలీవిగా తేలాయి. పోలీసులు ఈ విషయాన్ని వెల్లడించారు. వాటిని రిజర్వ్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్‌బిఐకి పంపగా ఆనోట్లు ఫోటోకాపీ లేదా ప్రింట్ తీసినవిగా అధికారులు తెలిపారన్నారు. సల్మాన్ షేక్ అనే ఇటీవల బెంగళూరు శివారులో చెత్త ఏరుకుంటుండగా అమెరికన్ డాలర్లు కట్టలు 23 కనిపించాయి. అతడి యజమానికి సామాజిక కార్యకర్త ద్వారా ఈ వ్యవహారం బెంగళూరు పోలీసులవద్దకు చేరింది. ఈ మొత్తం 25కోట్లు ఉంటుందని పోలీసులు అంచనా వేశారు. ఈ నోట్లపై కొన్ని రకాల రసాయనాలను పూసినట్లు గుర్తించారు. బ్లాక్ డాలర్ స్కామ్‌కు పాల్పడుతున్న ముఠాకి చెందిన వారు ఈ కరెన్సీ నోట్లను అక్కడ వదిలేసి వెళ్లిపోయి ఉంటారని అనుమానించారు. డబ్బుతోపాటు ఐరాస ముద్రతో కూడిన ఓ లేఖ కూడా షేక్‌కు లభించింది. దక్షిణ సూడాన్‌లోని ఐరాస శాంతి పరిరక్షణ దళాలకు సాయం కోసం ఐరాస భద్రతామండలి ఆమోదంతో ఎకనామిక్‌ఫైనాన్షియల్ కమిటీ ప్రకటించి ప్రత్యేక నిధి అని రాసి ఉంది. ఈ క్రమంలోనే అవి నిజమైన డాలర్లేనా? నకిలీవా? అని గుర్తించేందుకు వాటిని ఆర్బీఐకు పంపగా చివరకు నకిలీవిగా తేలాయి. ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.



### కృత్రిమ వర్షానికి ముందే మోస్తరు వాన ..

## ఢిల్లీ వాసులకు కాలుష్యం నుంచి స్వల్పఊరట

**న్యూఢిల్లీ,నవంబరు10 :** అర్ధరాత్రి కురిసిన వర్షంతో ఢిల్లీవాసులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఉదయం కాలుష్యం కాస్త తగ్గి గాలి నాణ్యత మెరుగుపడింది. తీవ్రవాయుకాలుష్యంతో అల్లాడిపోతున్న దేశ రాజధాని ఢిల్లీ వాసులకు శుక్రవారం కాస్త ఊరట లభించింది. గురువారం అర్ధరాత్రి నుంచి కురిసిన ఓమోస్తరు వర్షంతో ఈ ఉదయం వాయు నాణ్యత స్వల్పంగా మెరుగుపడింది. నేడు కూడా వర్షం పడే అవకాశమున్నట్లు వాతావరణశాఖ అంచనావేయడంతో ఢిల్లీ ప్రజలకు కాస్త ఊపిరి పీల్చుకుంటున్నారు. పశ్చిమ గాలులు దిశవ మార్చుకోవడంతో వాయు భారతంలో కొన్ని చోట్ల వర్షాలు కురుస్తున్నాయి. ఢిల్లీ ఎన్‌సీఆర్ ప్రాంతంలో కూడా నిన్నఅర్ధరాత్రి నుంచి మోస్తరు వర్షం కురిసింది. దీంతో శుక్రవారం ఉదయం 7గంటల ప్రాంతంలో ఢిల్లీ సగటు గాలి నాణ్యత సూచీ 408కి తగ్గింది. నిన్న సాయంత్రం ఇది 437గా నమోదైంది. శుక్ర, శనివారాల్లో కూడా ఢిల్లీ ఎన్‌సీఆర్ ప్రాంతంలో వర్షం కురిసే అవకాశముందని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. దీంతో దీపావళి నాటికి ఢిల్లీలో వాయు కాలుష్యం మరింత తగ్గే అవకాశం ముందుందని ఐఎండీ పేర్కొంది. ఢిల్లీలో గత వారం రోజులుగా వాయునాణ్యత విపరీతంగా క్షీణించి ప్రమాదస్థాయికి పడిపోయింది. అంతటా విషపూరిత పొగమంచు కమ్మేసింది. ఈ నేపథ్యంలో కాలుష్యనియంత్రణకు చర్యలు చేపట్టిన ప్రభుత్వం ఈ నెల 20నకృత్రిమ వర్షం కురిపించాలని యోచించింది. ఐఐటీ కాన్పూర్‌తో కలసి మేఘమధనం జరిపే అంశాన్ని కేంద్రం దృష్టికితీసుకెళ్లింది. ఈ లోగా వర్షం కురుస్తుండంతో కాస్త ఉపశమనం కల్పించింది. సరి-బేసితో రద్దీ తగ్గుతుంది. ఢిల్లీ వాయు కాలుష్యంపై తీవ్ర విచారం వ్యక్తం చేసిన సుప్రీం కోర్టు కాలుష్యనివారణకు చర్యలు చేపట్టాలని పొరుగురాష్ట్రాలను ఆదేశించింది. దీనిపై ఆప్ సర్కారు న్యాయస్థానానికి అపడవిట్ దాఖలు చేసింది. సరి-బేసివిధానం వల్ల రహదారులపై రద్దీ తగ్గుతుందని ఢిల్లీ ప్రభుత్వం పేర్కొంది. దీని ద్వారా రవాణా పెరగడంతోపాటు 15శాతం ఇంధనం తుగ్గతుంది. రోడ్లపై వాయుకాలుష్యం నియంత్రణ ఉంటుంది అని కోర్టుకు తెలియజేసింది.

# సంకీర్ణ దళాలపై నాలుగుసార్లు దాడులు!



**సిరియా,నవంబరు 10 :** పశ్చిమాసియాలో పరిస్థితి ఉద్రిక్తంగా మారుతోంది. తాజాగా అమెరికా, సంకీర్ణ దళాలపై దాడులు జరిగాయి. పశ్చిమాసియాలో ఉన్న అమెరికా దళాలపై బుధవారం సాయంత్రం నాలుగుసార్లు దాడులు జరిగాయి. సిరియాలోని ఇరాన్‌కు చెందిన ఐఆర్‌జీసీ ఆయుధగారాన్ని అమెరికా పేల్చేసినప్పటి నుంచి ఈ దాడులు మొదలయ్యాయి. బుధవారం సాయంత్రం తూర్పు సిరియాలోని గ్రీన్ విలేజ్ వద్ద ఒమర్ చమరు క్షేత్రం సమీపంలోని అమెరికా సైనికులు గాయపడ్డారని పెంటగాన్ ప్రతినిధి సబ్రీనా సింగ్ గురువారం వెల్లడించారు. ఇక గురువారం ఇరాన్‌లోని ఆల్-అసద్ ఎయిర్ బేస్ వద్ద తమదళాలపై ఒక డ్రోన్ దాడికిదిగిందని చెప్పారు. అక్టోబర్ 17వ తేదీ నుంచి అమెరికా, సంకీర్ణ దళాలప ఇప్పటి వరకు మొత్తం 46సార్లు దాడులు జరిగాయి. వీటిలోలన మొత్తం 56 మంది సైనికులు గాయపడ్డారని సింగ్ వెల్లడించారు. ఇరాన్‌కు చెందిన ఐఆర్‌జీసీ బలగాలపై అమెరికా బుధవారం రెండోసారి గగనతల దాడులు నిర్వహించింది. ఈ దాడుల్లో తొమ్మిది మంది మృతి చెందినట్లు సిరియన్ అబ్జర్వేటరీ ఫర్ హ్యూమన్ రైట్స చీఫ్‌రమీ అబ్దెల్ రెహమాన్ వెల్లడించారు. ఇరాక్, సిరియాలోని అమెరికా సైనిక స్థావరాలపై ఇరాన్ మదద్దతున్న సాయుధ బలగాలు గత కొన్ని రోజుల్లో12సార్లు దాడి చేశాయి. వాటి ప్రతీకారంగానే అమెరికా ఈ దాడులు చేస్తోంది. ఇజ్రాయెల్‌లోని ఇలాట్ ప్రాంతంలో ఓ పాఠశాలపైశుక్రవారం డ్రోన్ దాడి చేసింది. దీనిని సిరియా నంఉచి ప్రయోగించినట్లు గుర్తించారు. దీంతో డ్రోన్ ప్రయోగించిన వారిపై తమ దళాలు ఎదురు దాడి చేసినట్లుఐడీఎఫ్ ఒక ప్రటటనలో వెల్లడించింది.

కాకపోతే ఈ ఘటన వెను ఎవరున్నారో మాత్రం వెల్లడించలేదు. వీటికి ఐడీఎఫ్ తీవ్రంగా ప్రతిస్పందిస్తుందని హెచ్చరించింది. దాడి జరిగిన సమయంలో ఆ పాఠశాలలో 40 మంది విద్యార్థులున్నట్లు సమాచారం.



## బరితెగించిన పాక్ రేంజర్స్

**శ్రీనగర్,నవంబరు10:** కాల్పుల విరమణ ఒప్పందానికి తూట్లు పొడుస్తూ పాకిస్తాన్ రేంజర్స్ జరిపిన కాల్పుల్లో సరిహద్దు భద్రతాదళం (బీఎస్‌ఎఫ్) హెడ్ కానిస్టేబుల్ ప్రాణాలు కోల్పోయారు. జమ్మూకశ్మీర్‌లోని సాంబా జిల్లాలోని రామ్‌గఢ్‌సెక్టార్‌లో భారత్-పాక్ సరిహద్దువెంట గురువారం ఈ ఘటన జరిగింది. సరిహద్దు ఔట్‌పోస్టువద్ద ఉన్న 50ఏళ్ల లాల్ ఫామ్ కీమాపై కాల్పులు జరపడంతో రక్తమోడుతున్న ఆయనను వెంటనే స్థానిక ఆస్పత్రికి, మెరుగైన చికిత్సకోసం జమ్మూలోని జీఎంసీ ఆస్పత్రికి తరలించినా ప్రాణాలు దక్కలేదని ఆర్మీ అధికారులు వెల్లడించారు. పాక్‌రేంజర్ల కాల్పులకు ధీటుగా బీఎస్‌ఎఫ్ బలగాలు కాల్పులమోత మోగించాయి. సమీపంలోని జెర్దా గ్రామంపైనా పాక్ రేంజర్లు కాల్పులు జరపారని ఆర్మీ ఒక ప్రకటనలో పేర్కొంది.

# విద్యుత్ తీగలు తెగి 20 మంది భక్తులకు షాక్!

## కర్ణాటకలోని హసనాంబ ఆలయంలో తొక్కిసలాట

**బెంగళూరు, నవంబరు 10:** కర్ణాటకలోని హసన్ జిల్లాలో ఉన్న ప్రఖ్యాత హసనాంబ ఆలయం వద్ద తొక్కిసలాట చోటుచేసుకుంది. విద్యుత్ తీగ తెగిపడటంతో కొంతమంది భక్తులు కరెంట్ షాక్‌కు గురయ్యారు. దీంతో అక్కడే ఉన్న ఇతర భక్తులు ఒక్కసారిగా భయాందోళనకు గురై పరుగులు పెట్టారు. ఈ క్రమంలో అక్కడ తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో కొందరికి తీవ్ర గాయాలయ్యాయి. హసనాంబ ఆలయం ఏడాదిలో వారం రోజుల మాత్రమే తెరిచి ఉంటుంది. ఏటా దీపావళికి ఏడు రోజులు ముందు ఆలయాన్ని తెరుస్తారు. ఈ సందర్భంగా అక్కడ ఉత్సవాలను నిర్వహిస్తారు. ఏటాలాగే ఈ యేడా కూడా ఆలయంలో నవంబర్ 2 నుంచి వార్షిక హసనాంబ జాతర మహోత్సవం జరుగుతోంది. ఈ ఉత్సవం నవంబర్ 14తో ముగియనుంది. దీంతో రాష్ట్ర నలుమూలల నుంచి వేల సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివస్తున్నారు. శుక్రవారం కూడా పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయ సందర్శనకు పోటెత్తారు. అమ్మవారి దర్శనం కోసం మధ్యాహ్నం క్యూలో నిల్చున్న సమయంలో విద్యుత్‌తీగ తెగి పడటంతో 20 మంది భక్తులు కరెంట్ షాక్‌కు గురయ్యారు. దీంతో భయాందోళనకు గురైన భక్తులు క్యూ నుంచి బయటకు వచ్చేందుకు పరుగులు తీశారు. ఈ క్రమంలో అక్కడ తొక్కిసలాటచోటుచేసుకుంది. ఈ ఘటనలో కొందరికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే స్పందించిన ఆలయ నిర్వాహకులు స్థానిక పోలీసులు క్షతగాత్రులను చికిత్సనిమిత్తం ఆసుపత్రికి తరలించారు. వారికి ఎలాంటి ప్రాణాపాయంలేదని హసన్ ఎస్పీ మహ్మద్ సుజిత తెలిపారు. ఈ హసనాంబ ఆలయానికి ఓ ప్రత్యేకత ఉంది. సంవత్సరం పొడవునా ఈ ఆలయం తెరిచి ఉండదు. యేడాదిలో వారంరోజులు మాత్రమే ఆలయం భక్తులకు అందుబాటులో ఉంటుంది. దీపావళికి ఏడు రోజుల ముందు ఈ దేవాలయం తలుపులను తీస్తారు. దీపావళి రోజున ఆలయాన్ని మూసివేస్తారు. ఆ సమయంలో అమ్మవారిని ఉదయం 7గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు సందర్శించుకోవచ్చు. ఆలయాన్ని మూసే ముందు నెయ్యితో దీపం వెలిగిస్తారు. రెండు బస్తాల బియ్యం, నీరు పెట్టి ఆలయ తలుపుల్ని వేసేస్తారు. ఆ నెయ్యి దీపం తిరిగి ఆలయ తలుపులు తెరిచే వరకు వెలుగుతూనే ఉంటుందట. పువ్వుల కూడా వాడిపోవని, దేవత ముందు పెట్టిన రెండు బస్తాల అన్నం కూడా వేడిగానే ఉంటుందని స్థానికులు చెబుతారు. అది కూడా తినడానికి అనుకూలంగానే ఉంటుందని, ఆలయ తలుపులు తెరిచిన తర్వాత ఆ అన్నాన్ని భక్తులు ప్రసాదంగా తీసుకుంటారని చెబుతారు.




## ప్రపంచంలోనే మొట్టమొదటి చికన్‌గున్యా టీకాకు అమెరికా అనుమతి!



**న్యూఢిల్లీ, నవంబరు 10:** ప్రపంచంలోనే మొట్టమొదటి సారి చికున్‌గన్యా జ్వరాల నివారణకు తయారు చేసిన టీకాకు అమెరికా ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ ఆమోదముద్ర వేసింది. దోమల కారణంగా వ్యాపించే ఈ వ్యాధితో జ్వరం, తీవ్రమైన కీళ్ల నొప్పులు వస్తాయి. శిశువులు ప్రాణాలు కోల్పోయే ప్రమాదం కూడా ఉంది. ఇటీవల కాలంలో దీని వ్యాప్తి కూడా తీవ్రమవుతోంది. ఈ నేపథ్యంలో టీకాకు ఎఫ్‌డిఎ అనుమతులు రావడంతో ప్రపంచ వ్యాప్తంగా దీనిని విడుదల చేయడానికి మార్గం సుగమమైంది. ఈ వ్యాక్సిన్‌కు ఇక్స్‌చిక్ అనే పేరు పెట్టారు. ఐరోపా కంపెనీ వాల్నెవా దీనిని తయారు చేసింది. దీనిని 18 ఏళ్లు ఆ పై వయసు వారు తీసుకోవాలి. సింగిల్ షాట్ అవసరమవుతుంది. ముఖ్యంగా ఈ గ్రూపు వయస్సు వారే గన్యా జ్వరాలకు గురవుతుంటారు. గన్యా తీవ్రమైన దీర్ఘకాల ఆరోగ్య సమస్యలకు కారణమవుతుంది. ముఖ్యంగా పెద్దలు, తీవ్ర అనారోగ్యంతో ఉన్నవారిలో ఇది ఎక్కువ సమస్యలు సృష్టిస్తుంది అని ఎఫ్‌డిఎ సీనియర్ అధికారి పీటర్ మార్క్స్ అన్నారు. ప్రస్తుతం ఈ వ్యాధి చికిత్సకు ఖచ్చితమైన ఔషధాలు లేవు. ముఖ్యంగా తేమ వాతావరణం ఎక్కువగా ఉండే దక్షిణ అమెరికా, ఆఫ్రికా, దక్షిణా సియా దేశాల్లో గన్యా జ్వరాల వ్యాప్తి తీవ్రంగా ఉంది. ఈ ప్రాంతంలో వైరస్ వ్యాప్తి ఆధారంగా అంతం చేయలేని వ్యాధిగా మారింది. గత 15 ఏళ్లలో ప్రపంచ వ్యాప్తంగా ఈ వ్యాధి 50 లక్షల మందికి సోకి ఉంటుందని అంచనా. ముఖ్యంగా దురదలు, తల, కండరాల నొప్పులు, కొందరికి కీళ్ల నొప్పులు తీవ్రంగావస్తాయి. కీళ్లనొప్పులు తగ్గేందుకు నెలల నుంచి సంవత్సరాలు పట్టవచ్చని అమెరికా ఎఫ్‌డిఎ వెబ్‌సైట్ చెబుతోంది. రోగి సాధ్యమైనంత విశ్రాంతి నివ్వడం, ద్రవాలు ఎక్కించడం, ఒళ్లునొప్పులు, జ్వరానికి మందులు వాడతారు.

## కేజ్రీవాల్‌పై కాషాయ పాలకుల భారీ కుట్ర: ఆప్ నేత సంజయ్ సింగ్



**న్యూఢిల్లీ, నవంబరు 10:** ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్‌ను మద్యం కుంభకోణంలో ఇరికించేందుకు భారీ కుట్రకు కాషాయ పాలకులు తెరలేపారని ప్రస్తుతం జైలులో ఉన్న ఆప్ నేత సంజయ్ సింగ్ ఆరోపించారు. ఎక్సైజ్ పాలసీ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న సంజయ్‌సింగ్‌ను ఢిల్లీలోని రోజ్ అవెన్యూ కోర్టులో హాజరు పరిచిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ వీడియోను ఆప్ ట్విట్టర్‌లో షేర్ చేసింది. కేజ్రీవాల్‌ను ఇరికించేందుకు భారీ కుట్ర జరుగుతోంది. ఆయనను అరెస్ట్ చేయడమే కాదు కాషాయ పాలకులు ఆయనకు హాని తలపెట్టేందుకు పెద్ద స్కెచ్ వేస్తున్నారని సింగ్ ఈ వీడియోలో పేర్కొన్నారు. మద్యం స్కామ్‌కు సంబంధించి గత నెలలో ఇడి సంజయ్‌సింగ్‌ను ఆయన నివాసంలో సుదీర్ఘంగా ప్రశ్నించిన అనంతరం అదుపులోకి తీసుకుంది.

లిక్కర్ స్కామ్‌కు సంబంధించి మనీల్యాండరింగ్ కేసులో ప్రశ్నించేందుకు ఇడి కేజ్రీవాల్‌కు ఇటీవల సమన్లు జారీ చేసిన నేపథ్యంలో సంజయ్‌సింగ్ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. బిజెపి కన్నుసన్నల్లోనే ఇడి తనకు సమన్లు జారీ చేసిందని కేజ్రీవాల్ ఆరోపించారు. కాగా ఇదే కేసులో అరవింద్ కేజ్రీవాల్ సహచరులు మనీష్‌సిసోడియా, సంజయ్‌సింగ్‌లు ఇడి కస్టడీలో ఉన్నారు.



## పూరీ ఆలయంలో తొక్కిసలాట, 10 మంది భక్తులకు గాయాలు

**భువనేశ్వర్, నవంబరు 10:** ఒడిశాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పూరీజగన్నాథ ఆలయంలో తొక్కిసలాట చోటు చేసుకుంది. ఈ ఘటనలో సుమారు 10 మంది భక్తులు తీవ్రంగా గాయపడ్డారు. పూరీ శ్రీమందిర్‌లో మంగళ హారతి సందర్భంగా ఈ తొక్కసలాట చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. ఒడిశాలో గత పౌర్ణమినుంచి కార్తీక మాసం ప్రారంభమయింది. ఈ నేపథ్యంలో కార్తీకమాసం శుక్రవారాన్ని పురస్కరించుకుని నేడు భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయ సందర్శనకు వెళ్లారు. ఈ క్రమంలో ఉదయం ఆలయంలో మంగళహారతి నిర్వహించారు. అనంతరం భక్తులకు స్వామివారి దర్శనానికి అనుమతించారు. దీంతో ఒక్కసారిగా పెద్ద సంఖ్యలో భక్తులుఆలయంలోకి నెట్టుకుంటూ వెళ్లడంతో తొక్కిసలాట చోటు చేసుకుంది. ఈ ఘటనలో సుమారు 10మంది భక్తులకు తీవ్రగాయాలయ్యాయి. వారందరినీ పూరీ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

## రాజస్థాన్‌లో అతి చిన్న పోలింగ్ బూత్

### ఒకే కుటుంబంలో 35 మంది ఓటర్లు




**జైపూర్, నవంబరు 10:** రాజస్థాన్‌లో అతి చిన్న పోలింగ్ బూత్‌ను ఎన్నికల సంఘం ఏర్పాటు చేసింది. ఒకే కుటుంబానికి చెందిన 35మంది ఉన్న ఆ మారుమూల గ్రామంలో ఈ మేరకు ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. పాకిస్థాన్, భారత్ సరి హద్దు ప్రాంతమైన బార్మర్ జిల్లాలోని బాద్మేర్ కాపార్‌లో ఒకే ఒక కుటుంబం నివసిస్తున్నది. 35మంది కుటుంబసభ్యులే ఆగ్రామ జనాభా. వీరిలో 18 మంది పురుషులు కాగా 17 మంది మహిళలు. ప్రతి ఎన్నికలపుడు ఓటు వేసేందుకు సుమారు 20 కిలోమీటర్ల దూరం ప్రయాణించాల్సి వచ్చేది. దీంతో కేవలం మగవారు మాత్రమే అతి కష్టంమీద కాలినడకన లేదా ఒంటెలపై ఆ పోలింగ్ బూత్‌కు వెళ్లి ఓటు వేసేవారు. మహిళలు, వృద్ధులు ఓటు హక్కు వినియోగించుకునేవారు కాదు. కాగా, ఈసారి బాద్మేర్ కాపార్ గ్రామస్తుల కష్టాలు తీరనున్నాయి. ఒకే కుటుంబానికి చెందిన 35 మంది ఓటర్ల కోసం ఈ గ్రామంలో ప్రత్యేకంగా పోలింగ్ బూత్‌ను ఇసి ఏర్పాటు చేసింది. దీంతో గ్రామంలోని 35 మందితో కూడిన ఒకే ఒక కుటుంబం హర్షం వ్యక్తం చేసింది. ఈసారి ఎన్నికల్లో ఓటు వేసేందుకు మగవారితో పాటు మహిళలు, వృద్ధులు కూడా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

11-11Pg5:Layout 1 11/11/23 11:47 PM Page 1

# వైకుంఠద్వార దర్శన టిక్కెట్లకు అనూహ్యస్పందన

## 21నిమిషాల్లోనే 2.25లక్షలు ఎస్ఇడి టిక్కెట్లు బుకింగ్

## 20వేల శ్రీవాణి టిక్కెట్లకు అదే స్పందన

**తిరుమల,నవంబర్ 10ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ఎంతో పవిత్రమైన మోక్షమార్గం వైకుంఠద్వార దర్శనమ్ కోసం తిరుమల తిరుపతి దేవస్థానం ఆన్‌లైన్‌లో విడుదల చేసిన 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శన టిక్కెట్ల బుకింగ్‌కు భక్తుల నుండి అనూహ్యస్పందన లభించింది. శుక్రవారం ఉదయం 10గంటలకు విడుదలచేసిన పదిరోజుల(డిసెంబర్ 23నుండి 2024జనవరి 1వరకు) వైకుంఠద్వారదర్శనాలకు 2.25లక్షల టిక్కెట్లను 21నిమిషాల్లోనే దేశవిదేశాల్లోని భక్తులు బుక్‌చేసుకున్నారు. ఆన్‌లైన్‌లో ప్రత్యేక ప్రవేశ దర్శన టిక్కెట్లు ఐటి విభాగం విడుదల చేసిన వెంటనే 14 నిమిషాల్లోనే 80శాతం టిక్కెట్లు బుక్‌చేసుకోవడం విశేషం. ఈ టిక్కెట్ల ద్వారా టిటిడికి 6.75కోట్ల రూపాయలు ఆదాయం చేకూరింది. టిక్కెట్ల విక్రయాల సమయంలో పేమెంట్ గేట్‌వేలో రికార్డు స్థాయిలోలావాదేవీలు నమోదైంది. నిమిషానికి 2వేలుగా నమోదయ్యాయి. ఇప్పటివరకు జియో రూటర్లో నమోదైన అత్యధిక లావాదేవీలుగా ఐటి ఇంజనీర్లు పేర్కొన్నారు. ఇక మధ్యాహ్నం 3గంటలకు విడుదల చేసిన శ్రీవాణి ట్రస్ట్ బ్రేక్ దర్శనాలకు (వైకుంఠద్వారదర్శనం)కూడాఇదే రీతిలో భక్తుల నుండి స్పందన రావడం విశేషం. రోజుకు 2వేల టిక్కెట్లు లెక్కన పదిరోజులకు 20వేల టిక్కెట్లు ఆన్‌లైన్‌లో విడుదల చేయడంతో దాతల నుంచి ముందస్తుగా బుకింగ్ చేసుకున్నారు. ఈ ఏడాది డిసెంబర్ 23వతేదీ శనివారం నుండి 2024జనవరి 1సోమవారం వరకు పదిరోజులపాటు తిరుమల ఆలయంలో వైకుంఠద్వారాలు తెరచి ఉంచి భక్తులకు దర్శనం కల్పించనున్నారు. ఈ దర్శనాలకు గాను ఆన్‌లైన్‌లో శుక్రవారం విడుదల చేసిన టిక్కెట్లకు దేశవిదేశాల్లోని భక్తుల్లో విశేష స్పందన కనిపించింది. ఇప్పటికే తిరుమల ఆలయంలో డిసెంబర్ 23నుండి వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేపడుతున్నారు.



**-వైకుంఠద్వారదర్శనానికి విశేష ప్రాధాన్యత:** శేషాచలంకొండల్లోని సప్తగిరులపై అర్చనామూర్తిగా ఆవిర్భవించిన శ్రీవేంకటేశ్వరస్వామి సాక్షాత్తు దేవలోకంలోని వైకుంఠంలో శ్రీమహావిష్ణువు ప్రతిరూపమేనని పురాణాల కథనం. ఈ నేపథ్యంలో ఏడుకొండలపై అడుగుపెట్టిన స్వామివారు కొలువైన ఆలయంలో వైకుంఠ ద్వారాలను కూడా ఏర్పాటుచేసుకున్నారు. ప్రతి ఏడాది ధనుర్మాసంలో వచ్చే వైకుంఠ ఏకాదశి, ద్వాదవి ఘడియలకు అత్యంత పవిత్రత ఉంది. ఈ రోజుల్లో విష్ణుమూర్తిఅవతారమైన శ్రీవేంకటేశ్వరుని దర్శించుకుంటే కష్టాలు తొలగిపోయి మోక్షం కలుగుతుందని హిందూ భక్తుల విశ్వాసం. ఇదే నేపథ్యంలోనే వైష్ణవాలయాలలో వైకుంఠద్వారాలకు, ఉత్తర వైకుంఠద్వారాలకు అత్యంత పవిత్రత ఉంది. తిరుమలేశుని ఆలయంలో స్వామివారికి కుడివైపున వైకుంఠద్వారాలు ఉన్నాయి. అప్పట్లో వైకుంఠ ఏకాదశి,ద్వాదశి ఘడియల్లోమాత్రమే ఆలయంలో ఈ వైకుంఠద్వారాలు 48గంటలు పాటు (రెండు రోజులు మాత్రమే)తెరచివుంచి భక్తులకు దర్శనం కల్పించేవారు. ఆ తరువాత భక్తుల నుండి వస్తున్న అనూహ్యస్పందనతో శ్రీరంగంలోని రంగనాథస్వామి ఆలయం తరహాలో పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలు తెరచి ఉంచి సామాన్యభక్తులకు మోక్షం కల్పిస్తున్నారు. ఈ ఏడాది కూడా డిసెంబర్ 23నుండి 2024 జనవరి 1వరకు ఈ వైకుంఠద్వారాలు తెరచి భక్తులకు దర్శనం కల్పించనున్నారు. ఇందుకు తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆలయ వర్గాలు కృతనిశ్చయంతో ఉన్నారు.

# పగిలిన తాటిపూడి పైప్‌లైన్

## గ్యాలన్ల కొద్ది త్రాగు నీరు వృధా

## లోతట్టు ప్రాంతాలు జలమయం



**విశాఖపట్నం, నవంబరు 10:** నగరానికి త్రాగునీరందించే తాటిపూడి పైపులైను మరో మారు పగిలిపోయింది. వందల కొద్దీ గ్యాలన్ల నీరు వృధాగా మారింది. దిగువ ప్రాంతాలలోని వుడాకాలనీ, రైతుబజారు, ప్రభుత్వాసుపత్రి ప్రాంతాలు జలమయమయ్యాయి. పైపులైనుపై వెలసిన ఆక్రమణల వల్లే తరచూ ప్రమాదాలు సంభవిస్తున్నా తూతూ మంత్రపు పనులతో సరిపెడుతున్న వైనంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇక్కడి పెట్రోల్‌బంకు దరి ప్రధాన రహదారిని ఆనుకుని వున్న తాటిపూడి పైపులైను శుక్రవారం రాత్రి 9 గంటల ప్రాంతంలో పగిలిపోయింది. నగరంలోని టిఎస్ఆర్ కాంప్లెక్స్ వద్ద నున్న జివిఎంసి సరఫరా కేంద్రానికి త్రాగునీటిని సరఫరా చేసే పైపులైను భారీగా దెబ్బతినడంతో వందల కొద్దీ గ్యాలన్ల నీరు వృధాగా ఏరులైపారింది. దిగువ ప్రాంతంలోని బిఎస్ఎన్ఎల్ కార్యాలయం, వుడాకాలనీ, రైతుబజారు, 30 పడకల ప్రభుత్వాసుపత్రిలో త్రాగునీరు సరస్సును తలపించే రీతిన పేరుకుపోయింది. పెద్ద శబ్దంతో ఆ పైపులైను ఒక్కసారిగా పగిలిపోవడంతో ఆ ప్రాంతంలో వున్న జనం భీతావాహులయ్యారు. ఏం జరుగిందో తెలుసుకునే లోగానే ఒక్క ఉదుటున నీరు పొంగిపొర్లింది. స్థానికులు సంబంధిత అధికారులకు సమాచారమందించడంతో నీటి సరఫరాను నిలిపివేయడంతో పెనుప్రమాదం తప్పింది.

**తరచూ ఇదే తరహా సంఘటనలు:** ఈ ప్రాంతంలో తరచూ ఇదే తరహా సంఘటనలు చోటుచేసుకుంటున్నాయి. గతంలో అనేక మార్లు తాటిపూడి పైపులైను పగిలిపోయి గ్యాలన్ల కొద్దీ త్రాగు నీరు వృధాగా మారింది. దిగువ ప్రాంతాలలోని అపార్ట్‌మెంట్ల సెల్లార్లలో నీరు చేరిపోయిన సంఘటనలు అనేకం. ఇక్కడి టెలికాం గోడ కూలిన ప్రమాదంలో ఒక కారు పూర్తిగా దెబ్బతినడం, సంబంధిత యాజమాని తృటిలో ప్రాణాపాయం నుంచి తప్పించుకోవడం వంటి దుర్ఘటనలు మరువక ముందే మరలా పైపులైను పగిలిపోవడం గమనార్హం.

**ఒత్తిడే కారణం:** నగరంలో ఎక్కడా లేని విధంగా గోపాలపట్నం పెట్రోల్‌బంకు ప్రాంతంలో తాటిపూడి పైపులైను పగిలిపోతుండడం బట్టి ఇక్కడ వెలిసిన ఆక్రమణలే కారణమన్నది స్పష్టమవుతుంది. సాధారణంగా ప్రభుత్వ పైపులైనుకు ప్రత్యేకంగా 20 అడుగుల వెడల్పున పైపులైను వున్నంత పొడవు మేరకు స్థలాన్ని ఖచ్చితంగా విడిచిపెట్టాల్సి వుంది. కనీసం రహదారిని కూడా నిర్మించకూడదు. అటువంటిది ఈ ప్రాంతంలో పైపులైను పైనే వాణిజ్య సముదాయాలు వెలిసాయి. వీటికి తోడు బోర్లను, మరుగుదొడ్లను నిర్మించడం గమనార్హం. ఇప్పుడు వీటి ఒత్తిడే పైపులైను తరచూ పగిలిపోవడానికి కారణం.

**భయం గుప్పిట్లో దిగువ ప్రాంతాలు:** కాగా తరచూ పైపులైను పగలిపోవడం, జాయింట్లు లీకవడం వంటి కారణాల వల్ల దిగువ ప్రాంతాల భూమి పొరల్లో నీరు ధారాలంగా వచ్చే పరిస్థితి వుంది. దీంతో తమ భవనాల పునాదులకు ఎటువంటి ప్రమాదం జరుగుతుందోనని ముఖ్యంగా వుడాకాలనీ ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఏ నిమిషంలో ఏం ప్రమాదం ముంచుకొస్తుందోనన్న ఆందోళన చెందుతున్నారు.

**ఆక్రమణలపై చర్యలు శూన్యం:** గతంలో పైపులైను ఆక్రమణలను తొలగించి మొత్తం స్థలాన్ని చదును చేసారు. ఆక్రమణదారులందరికి మానవతాధృక్పధంతో పద్మనాభనగర్‌లో స్థలాలను కూడా కేటాయించారు. అయితే రాజకీయ అండదండలతో మరలా అదే ఆక్రమణదారులు బరితెగించి పైపులైను స్థలాన్ని కబ్జా చేసి రెండు, మూడు అంతస్తుల భవనాలను నిర్మించేసి లక్షలాది రూపాయలకు అద్దెలకు ఇచ్చుకుని రెండు చేతులా ఆర్జించేస్తున్నారు. ఈ అక్రమ నిర్మాణాలపై కొరడా ఝుళిపించాలని, పైపులైనుపై ఒత్తిడి పూర్తిగా తొలగేలా చర్యలు చేపట్టాలని, సదరు ప్రాంతాన్ని పార్కింగ్‌కు వినియోగించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# తాళ్లూరు పుష్కరలిఫ్ట్‌కు శాశ్వత పరిష్కారం

## - అర్హులందరికీ ఇళ్ల పట్టాలు పంపిణీ చేయిస్తా

## - మాజీ మంత్రి తోట నరసింహం



**గండేపల్లి, నవంబర్ 10, ప్రభాతవార్త :** 2024లో జరిగే ఎన్నికల్లో మరోసారి వైఎస్ రాజశేఖరరెడ్డి తనయుడు వైఎస్ జగన్మోహనరెడ్డి ని రాష్ట్ర ముఖ్యమంత్రిగా చేయాల్సిన ఆవశ్యకత ప్రతీ ఒక్కరిపై ఉందని మాజీమంత్రి తోట నరసింహం అన్నారు. కాకినాడ జిల్లా గండేపల్లి మండలం మల్లేపల్లిలో రామకుర్తి బ్రహ్మాజీ ఇంటి వద్ద ఏరా ్పటు చేసిన ఆత్మీయ సమావేశానికి మాజీ మంత్రి తోట నరసింహం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాటా ్లడుతూ తాను నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా, మంత్రిగా ఉన్నప్పుడు ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేయడం జరిగిందని దివంగత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి నేతృత్వంలో మెట్ట ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయాలనే లక్ష్యంతో తోట వెంకటచలం పుష్కర ఎత్తిపోతల పథకంపై తాళ్లూరు లిఫ్ట్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ప్రస్తుతం ఆ లిఫ్ట్ సక్రమంగా పనిచేయక రైతులకు నీరందక పంట పొలాలు ఎండిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి శాశ్వత పరిష్కారం తీసుకు వస్తామని నరసింహం హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో పలు గ్రామాల్లో జగనన్న ఇళ్ల స్థలాలు పట్టాలు అందినా ఇళ్ల నిర్మాణానికి వీలుకాని ప్రదేశాల్లో స్థలాలు ఇవ్వడం వల్ల ఇళ్లు నిర్మించుకోలేదని ఈ విషయమై జగనన్నతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తానని నరసంహం హామీ ఇచ్చారు.

ఈ సమావేశంలో తోట రాంజీ, అత్తులూరి సాయిబాబు, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఎస్సీ సెల్ వైఎస్సార్‌సిపి కోఆర్డి ్నేటర్ గుల్లా ఏడుకొండలు, రామకుర్తి మూర్తి, తోట అయ్యన్న, కోర్పు దుర్గాప్రసాద్, ఒబిణ్ణి సత్యనారాయణ, గఫూర్, తులా రాము, తదితర వైఎస్సార్ పార్టీ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

# ధన త్రయోదశి సందర్భంగా మహాలక్ష్మియాగం

## దుర్గమ్మకు కళాకారిణుల నృత్యనీరాజనం

**ఇంద్రకీలాద్రి, నవంబర్ 10, ప్రభాతువార్త' :** బెజవాడ దుర్గమ్మ ఆలయంలో ఈనెల 11న ధన త్రయోదశి తిథి సందర్భంగా శనివారం ఉదయం 8.30 గంటలకు శ్రీ మహాలక్ష్మి యాగం నిర్వహిస్తున్నట్లు ఇఓ కెఎస్ రామారావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

**- కనకదుర్గప్రభ భక్తులకు మరింత చేరువ:** శ్రీ దుర్గామల్లేశ్వర దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ కనకదుర్గ ప్రభను ఆధునిక సాంకేతికను ఉపయోగించి భక్తులకు మరింత చేరువ చేయాలని ఇఓ కెఎస్ రామారావు అధికారులకు సూచించారు. శుక్రవారం ఆయన మాసపత్రిక కార్యాలయాన్ని సందర్శించి కనకదుర్గప్రభ కు సంబంధించిన పూర్తి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన పలు సూచనలు చేస్తూ ప్రపంచంలోని భక్తులందరికి కనకదుర్గ ప్రభను మరింత చేరువచేసేలా ఏర్పాట్లు చేయాలన్నారు. తదుపరి ఇఓ భక్తులు మొక్కులు తీర్చుకునే పాత మెట్ల మార్గాన్ని పరిశీలించారు. ఆ మార్గంలో భక్తులకు ఇబ్బందులు తొలగించి ఎటువంటి అసౌకర్యాన్ని లేకుండా చేసేలా సిబ్బందికి పలు సూచనలు చేశారు.

**- దిగ్విజయంగా ఉచిత వైద్య శిబిరం:** దుర్గమ్మ ఆలయంలో ఆయుర్వేద వైద్యులు డా రాజేశ్వరి నేతృత్వంలో భక్తులకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. విశ్వ ఆయుర్వేద పరిషత్, సురక్ష ఆయుర్వేద చికిత్సాలయం సంయుక్తంగా ఉచితంగా భక్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులందజేశారు. ముందుగా ధన్వంతరి హోమాన్ని ఆలయ స్థానాచార్యులు విష్ణుబొట్ల శివప్రసాద్ శర్మ, వైదిక సిబ్బంది వేదమంత్రాల నడుమ నిర్వహించారు. అనంతరం దీప ప్రజ్వలన చేసి ఆయుర్వేద వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఇఓ, చైర్మన్, ఇంజనీర్లు కెవిఎస్ కోటేశ్వరరావు, లింగం రమాదేవి, ఎఇఓలు, ఆయుర్వేద వైద్య నిపుణులు డా సాహితి, డా భరణి కుమార్, డా సత్య ప్రశాంత్ లతో పాటు 10 మంది వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



మహాగణపతిం... మనసా స్మరామి అంటూ మొదలైన నృత్యనీరాజనం ఆద్యంతం భక్తిపాం ్వశ్యంతో భక్తులను ఓలలాడించింది. ధర్మపథంలో భాగంగా శుక్రవారం దుర్గమ్మ ఆలయంలో శ్రీ నాట్యతరంగిణి డ్యాన్స్ ఇన్సిట్యూట్‌కు చెందిన పలువురు కళాకారులు పలు కీర్తనలకు అనుగుణంగా నృత్యరీతులు ప్రదర్శిస్తూ వీక్షకులను ఔరా అనిపించారు.

బ్రహ్మాంజలి, కృష్ణం కలయసః సుందరం, ముద్దుగారే యశోదా, కొలువైతివా, నారాయణా చ్యుత, జయజనార్ధన, కొండలలో, చక్కని తల్లికి చాంగుభళా అంటూ సాగిన భక్తిరస కీర్తనలకు రిత్విక, జాత్య, చందన, మన్విత, అనిసక, శరణ్య, హర్షిత, హారిణి, రిషిక, భవ్యంజలి, దీక్షిత, వర్షిత, హిమహారిక లు నర్తిస్తూ దుర్గమ్మకు నీరాజనాలు సమర్పించారు.

# మీరందించిన మనోధైర్యంతోనే ముఖ్యమంత్రిగా మీముందు నిలిచాను

## సిఎం జగన్

**వేంపల్లె, నవంబర్ 10, ప్రభాతవార్త :** దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చనిపోయాక, మీరంతా అందించిన ప్రోత్సాహం, సహకారం, మనధైర్యంతో ఈరోజు రాష్ట్ర ముఖ్యమంత్రిగా మీ ముందు నిలిచి మీ అందరి మేలు కోసం పాటుపడుతున్నానని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా జిల్లాకు వచ్చిన ఆయన శుక్రవారం ఇడుపులపాయలో పోలీసుస్టేషన్‌ను ప్రారంభించారు. అనంతరం నెమళ్ల పార్కు సమీపంలోని ప్రేయర్‌హాల్‌లో వేముల మండల ప్రజాప్రతినిధులు, నాయకులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పులివెందుల నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు కోసం అలుపెరగకుండా శ్రమిస్తున్న వేముల మండల ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులకు, ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా సహకారం అందిస్తున్న ప్రజలకు సీఎం ధన్యవాదాలు తెలిపారు. సొంత నియోజకవర్గ ప్రజలపై ఉన్న మమకారం, స్థానిక బంధువులు,స్నేహితులు, సన్నిహితులను ఒకేరోజు కలిసిన ఆనందంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నియోజకవర్గ నాయకులను పేరుపేరునా ఆప్యాయంగా పలకరించారు. పాడా అభివృద్ధి పనుల పురోగతిపై రాష్ట్ర ముఖ్యమంత్రికి జిల్లా కలెక్టరు వి.విజయ్‌రామాజు క్లుప్తంగా వివరించారు. అనంతరం పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అభివృద్ధి పనుల పురోగతిపై ఓఎస్డీ అనీల్‌కుమార్‌రెడ్డి వివరించారు. మండలాభివృద్ధికి చేపట్టాల్సిన అంశాలపై పలువురు నాయకులు సలహాలు ఇవ్వగా, పలువురు వినతులు ఇచ్చారు. నాలుగున్నరేళ్ల కాలంలో వేముల మండల పరిధిలోని రోడ్లు, డ్రైనేజీల పనులు పూర్తయ్యాయని, నల్లచెరువుపల్లె దగ్గర బ్రిడ్జి పనులు త్వరితగతిన జరుగుతున్నాయని తెలిపారు. పెర్నపాడు దగ్గర వేర్‌హౌస్, ఐటీఐ, జూనియర్ కాలేజీలు నూతనంగా నిర్మించడం జరిగిందని ఆనందం వ్యక్తం చేశారు. వేములలోని తిరునాలగుట్ట బాగా అభివృద్ధి చెందిందని, 9 సచివాలయాలకు గాను 5 సచివాలయాలు పూర్తయ్యాయని, మిగతా అభివృద్ధి దశలో ఉన్నాయని తెలిపరారు. పీబీసీ కాలువలో మొక్కలు పెరిగాయని, డిస్ట్రిబ్యూటరీలను క్లీన్ చేయించాలని, సిమెంటు లైన్ నిర్మించాలని కోరారు. నల్లచెరువుపల్లె గ్రామం పరిధిలో 1600 ఎకరాలు ఉన్నాయని, అవి పైతట్టు ప్రాంతంలో ఉండడం వలన నీరు అందడం లేదని, లిఫ్ట్ చేయించాలని కోరారు. మండలంలో 76సంపులలో ఐదు శాతం పూర్తయ్యాయని, మొత్తం అభి వృద్ధి చేస్తే 15వేల ఎకరాలను సాగునీటిని అను కూలంగా ఉంటుందన్నారు. పెండ్లూరు చెరువుకు కుడి, ఎడమ కాలువను ఏర్పాటు చేస్తే 1100 ఎకరాలు ఆయకట్టు కిందకు వస్తాయని కోరారు. అలాగే గాలేరు-నగరి కాలువ నుండి నారేపల్లె చెరువుకు నీటిని లిఫ్ట్ చేస్తే మరికొన్ని ఎకరాలు సాగు చేయవచ్చని తెలిపారు. వేముల సమీపంలో మినరల్స్ ఉన్నాయని, బైరటీస్, లైమ్‌స్టోన్ వంటి ఖనిజాలకు సంబంధించి ఫ్యాక్ట రీలు ఏర్పాటు చేస్తే స్థానికంగా ఉపాధి లభిస్తుందన్నారు.





సమావేశంలో మాట్లాడుతున్న సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



# శాంతిభద్రతలను గాలికొదిలేసిన సిఎం

## రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ధ్వజం

**అమరావతి, నవంబర్ 10, ప్రభాతవార్త ప్రతినిధి:** చంద్రగిరి మండలం, భీమవరం గ్రామ టిడిపి అధ్యక్షుడు మునిరత్నం నాయుడుపై వైకాపా శ్రేణులు గూండాలమాదిరిగా దాడిచేశారని రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ఖండించారు.. మద్యం, గంజాయి మత్తులో చెవిరెడినడ అనుచరులు కొటాల చంద్రశేఖర్‌రెడ్డి, నవీన్‌రెడ్డి తన అనుచరులతో ఇష్టానుసారంగా దాడికి పాల్పడ్డారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, మోహిత్‌రెడ్డి తన చెంచాలను అందుపులో పెట్టుకోవాలని హెచ్చరించారు. ఓటమి అంచున వైకాపా వేలాడుతున్నందుకే దాడులకు పాల్పడతున్నారని మండిపడ్డారు. సిఎం గాల్లో తిరుగుతూ, శాంతి భద్రతలను గాలికొదిలేశారని , ఎన్ని దాడులు, బెదిరింపులకు దిగినా టిడిపి వెనుకడుగు వేయదనే విషయాని వైకాపానేతలు గుర్తుచుకోవాలన్నారు. పవిత్రమైన తిరుపతి పరిసర ప్రాంతాల్లో అలజడి సృష్టిస్తున్నారని ధ్వజమెత్తారు. . మునిరత్నం నాయుడుపై దాడి చేసి నగదు, బంగారం కూడ లాక్కెళ్లి బందిపోటు ముఠాను తలపించారని అచ్చెన్నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. దాడిచేసిన వైకాపా నేతలపై ఎస్పీ పరమేశ్వరరెడ్డి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.. వైకాపా దాడిలోమునిరత్నం తీవ్రంగా గాయపడ్డారని, మునిరత్నం కుటుంబానికి టిడిపి అండగా ఉంటుందని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

# నేటి నుంచి దీపావళి ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, నవంబర్ 10 ప్రభాతవార్త** దీపావళి పండుగను పురస్కరించుకుని ప్రయాణికుల సౌకర్యార్థం రైల్వే శాఖ పండుగ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ఈ నెల 11న శనివారం బీదర్ నుంచి యశ్వంతపూర్‌కుబయల్దేరే నెంబర్ 06506 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ వనివారం మధ్యాహ్నం 2:30 గంటలకు బీదర్ నుంచి బయల్దేరి ఆదివారం తెల్లవారుజామున 4:00 గంటలకు యశ్వంతపూర్ చేరుకుంటుంది. **యశ్వంతపూర్- బీదర్- యశ్వంతపూర్ మధ్య మరో రెండు సర్వీసులు :** యశ్వంతపూర్ నుంచి బీదర్ వెళ్లే నెంబర్ 06507 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 13న సోమవారం రాత్రి 11:15 గంటలకు యశ్వంతపూర్ నుంచి బయల్దేరి, మరుసటి రోజు మధ్యాహ్నం 12:15 గంటలకు బీదర్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో బీదర్ నుంచి యశ్వంతపూర్‌కు బయల్దేరే నెంబర్ 06508 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసు ఈ నెల 14న మంగళవారం మధ్యాహ్నం 2:30 గంటలకు బీదర్ నుంచి బయల్దేరి, మరుసటి రోజు తెల్లవారుజామున 4:00 గంటలకు యశ్వంతపూర్ చేరుకుంటుంది. ఈ రైళ్ల మార్గ మధ్యంలో హోమ్నాబాద్ కమలాపూర్, గుల్బర్గా, షహాబాద్, వాడి, యాద్గిర్, రాయచూర్ మంత్రాలయం రోడ్, గుంతకల్లు, అనంతపురం, ధర్మవరం, హిందూపురం, గౌరిబిదనూరు, యలహంక రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి.

# అయిదేళ్ల అనుభవం ఉన్న అక్రెడిటెడ్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు

**విజయవాడ,నవంబరు10,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో జర్నలిస్టుకు ఇళ్ళ స్థలాలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది.ఇందుకు సంబంధించిన కొన్ని నియమనిబంధనలతో ఉత్తర్వులు జారీ చేసింది.ఏపీలో ప్రతి జర్నలిస్టుకు 3సెంట్లు ఇళ్ళ స్థలం ఇచ్చేందుకు సిద్ధమైంది.ఉత్తర్వుల సమగ్ర పాఠం వెలువడాల్సి వుంది.అందుబాటులోకి వచ్చిన సమాచారం.అంటే 60:40శాతం చెల్లింపు పద్ధతిలో ఇళ్ళ స్థల కేటాయింపు ఉంటుందని ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది.కనీసం అయిదేళ్ళ సర్వీసు కలిగి అక్రిడేషన్ నిబంధనలకు అనుగుణంగా అక్రిడేషన్ ఉన్న జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాల కేటాయింపుఉ జిల్లా ఇంచార్జీ మంత్రి నేతృత్వంలో జర్నలిస్టుల ఇళ్ళ స్థలాల కేటాయింపునకు కమిటీలు ఏర్పాటు చెయాలని ప్రభుత్వ నిర్ణయించింది.

ఈ కమిటీలో జర్నలిస్టుల సభ్యులుగా అవకాశం కల్పించనుంది. జర్నలిస్టులు ఇళ్ళ స్థలాల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేయాల్సి ఉంటుంది. ఇందు కోసం ప్రతే ్యక వెబ్‌సైట్‌ను రూపొందించింది. 45 రోజుల్లోగా దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను పూర్తి చేయాలని ఉత్త ర్వుల్లో పేర్కొంది.

# త్వరలో బిఆర్ఎస్ పార్టీని అంతమొందిస్తాం : ఈటల

**నర్సాపూర్, నవంబరు 10, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి కెసిఆర్ మాటలకు చేతలకు పొంతన లేకుండా మాట్లాడుతున్నాడని త్వరలో బిఆర్ఎస్ పార్టీని లంతమొందిస్తామని బిజెపి పార్టీ చేరికల కమిటీ చైర్మన్,హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజెందర్ అన్నారు. శుక్రవారం నర్సా పూర్ బిజెపి ఎమ్మెల్యేఅభ్యర్థి ఎర్రగొల్ల మురళీయాదవ్ నామినేషన్‌లో బాగంగా నర్సా పూర్ పట్టణంలో బిజెపి పార్టీ అధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించగా ఈర్యాలీకి హుజూరా బాద్ ఎమ్మెల్యే ఈటెల రాజెందర్, బిజెపి జాతీయ నాయకులు, అల్ఇండియా ఆర్యవైశ్య ఫెడరేషన్ జాతీయ కార్యదర్శి కైలాస్‌రాంచందర్ లు హాజరయ్యారు ఈసందర్భంగా ఈటెల రాజెందర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ మాటలకు చేతలకు పొంతన లేదన్నారు. ఇప్పటి నుండి నీ ఆటలు చెల్లవని త్వరలో ఈఎన్నికల్లో ఓట్ల తో కెసిఆర్‌కు ప్రజలే తగిన బుద్ధి చెబుతారని ఆయన మండి పడ్డారు.

# ఇచ్ఛంపల్లి కేంద్రంగా గోదావరి కావేరి అనుసంధానం

## టాస్క్‌ఫోర్స్ కమిటీ సమావేశంలో కీలక నిర్ణయం

**హైదరాబాద్, నవంబరు 11, ప్రభాతవార్త:** గోదావరి ఎగువ రాష్ట్రాలు ఇచ్ఛంపల్లి కేంద్రంగా కావేరి నదితో అనుసంధానం చేసేందుకు చేసేందుకు ఎగువ రాష్ట్రాలు సమ్మతి తెలి పాయి. జాతీయ నదుల అనుసంధానం టాస్క్ ఫోర్స్ కమిటీ చైర్మన్ వెదిర శ్రీరామ్ అధ్యక్షతన శుక్రవారం హైదరాబాద్ జలసౌధాలో సమావేశం జరిగింది. గోదావరి పరివాహక ప్రాంతాల రాష్ట్రాలు కావేరికి గోదావరి నది నీటిని తరలించేందుకు సుముఖతను వ్యక్తం చేశాయి. గోదావరి కావేరి నదుల అనుసం ధానంకు హైద రాబాద్ గడ్డపై నుంచి ఒక కీలక అడుగుపడింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, కెరళ సహా భాగస్వామ్య రాష్ట్రాలు సమావేశంలో పాల్గొన్నాయి. గోదావరి నదిపై ఇచ్చంపల్లినుంచి నీటిని నాగార్జున సాగర్, సోమశిల,గ్రాండ్ అనికట్‌ద్వారా కావేరి నదికి తరలించే అంశంపై చర్చించారు. గత సమావేశంలో ఆయా రాష్ట్రాలు లేవనెత్తిన అభ్యంతరాలు అంశాలను టాస్క్‌ఫోర్స్ జాతీయ జల వనరుల అభివృద్ధి సంస్థ నివృత్తి చేసింది. ముసాయిదా ఒప్పం దంను అన్ని రాష్ట్రాలు సూత్రపాయంగా ఒప్పుకొన్నాయి. రానున్న 15,20రోజులలో మరింత ముందుకు వెళ్తామని వెదిర శ్రీరామ్ తెలిపారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
శనివారం, 11 నవంబర్, 2023


## దీపావళి శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్



విశాఖపట్నం, నవంబర్ 10, ప్రభాతవార్త

విశాఖ జిల్లా ప్రజలందరికీ కలెక్టర్ డా. ఎ మల్లికార్జున దీపావళి శుభాకాంక్షలు తెలియజేస్తూ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. చీకటిపై వెలుగు, చెడుపై మంచి, అజ్ఞానంపై జ్ఞానం, దుష్టశక్తులపై దైవశక్తి సాధించిన విజయాలకు ప్రతీకగా దీపావళి పండుగను జరుపుకుంటారని తెలిపారు. ఈ పండుగతో ప్రజల జీవితాల్లో ఆనంద కాంతులు వెల్లివిరి యాలని ఆకాంక్షించారు. ప్రజలందరికీ శుభాలు సంపదలు, సౌభాగ్యాలు, విజయాలు కలగాలని దివ్వెల వెలుగులలో ప్రతి కుటుంబం సుఖ సంతోషాలతో విరాజిల్లాలని ఆ ప్రకటనలో ఆకాంక్షించారు. ప్రతిఒక్కరూ బాణసంచా కాల్చే సమయంలో తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

## కెవిఆర్ ఎస్టేట్‌కి వై.వి.సుబ్బారెడ్డిని ఆహ్వానించిన కాయల



విశాఖపట్నం, నవంబర్ 10, ప్రభాతవార్త

పార్వతీపురం మన్యం జిల్లాలో జరుగుతున్న సామాజిక సాధికార బస్సు యాత్రలో భాగంగా శుక్ర వారం ప్రాంతీయ సమన్వయకర్త డాక్టర్ వై.వి.సుబ్బారెడ్డి పాల్గొనడం జరిగింది. యాత్ర మధ్యలో విజనగరం కెవిఆర్ ఏస్టేట్స్ వద్ద ఆగి అల్పాహారం తీసికోవడం జరి గింది. ఈనేపథ్యంలో కెవిఆర్ ఎస్టేట్స్ మేనేజింగ్ డైరెక్టర్, ఏపీ మారిటైమ్ బోర్డు చైర్మన్ కాయల వెం కటరెడ్డి వైవి సుబ్బారెడ్డిని శాలువాతో సత్కరించి ఆహ్వా నం పలికారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకు ముఖ్యనేతలు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## ప్రజల తెలివితేటలపై
# పురందేశ్వరికి చులకన భావం

### -ఎంపి విజయసాయిరెడ్డి



జగదాంబ, నవంబర్ 10, ప్రభాతవార్త

పురందేశ్వరి ఏం చదువుకున్నారో గానీ, ప్రజల తెలివితేటలపై ఆమెకు చాలా చులకన భావం ఉందని రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి ట్విట్టర్‌లో పేర్కొన్నారు. అందుకే రాష్ట్రంలో మద్యం మృతులు 50 లక్షల మంది అంటు దిగ్భ్రాంతి కలిగించే అబద్దాన్ని అవలీలగా వదిలారు. కంటి శుక్లం ఆపరేషన్ చేయించుకుని కుడికంటికి కట్టుకట్టుకున్న వగారి ఎడమ కంటిలో ఆనందం చూడటం కోసమే ఆమె ఇలాంటి అసత్యాలు వల్లిస్తున్నారని ఎంపి విజయసాయిరెడ్డి ట్విట్టర్‌లో పేర్కొన్నారు.

# 'తాటిపూడి' పైపులైను పగిలిపోయింది

-గ్యాలన్ల కొద్ది తాగు నీరు వృథా
- లోతట్టు ప్రాంతాలు జలమయం
-ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకోని వైనం -ఆక్రమణల ఒత్తిడే ప్రమాదాలకు కారణం!

11లో





# డ్రంకన్ డ్రైవ్‌పై కొరడా

-ముగ్గురికి జైలు - 130 మందికి రూ.3.59.000 జరిమానా




11లో

## 13న జగనన్నకు చెబుదాం
# (స్పందన) రద్దు : కలెక్టర్



విశాఖపట్నం, నవంబర్ 10, ప్రభాతవార్త

ఈనెల 13వ తేదీ సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జరగాల్సిన జగనన్నకు చెబుదాం (స్పందన) కార్యక్రమం నిర్వహించబడదని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ. మల్లికార్జున ఒక ప్రకటనలో తెలిపారు. ఈమేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన జారీ చేశారు. దీపావళి పర్వదినం సందర్భంగా సోమవారం సెలవు దినంగా ప్రభుత్వం ప్రకటించిన సంగతి విధితమే. కావునా అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి జిల్లా ప్రధాన కేంద్రానికి రావద్దని ఆయన ఒక ప్రకటనలో కోరారు.

# నగరంలో భారీగా ఎస్ఐల బదిలీ



11లో

## పల్లెపల్లెకు అభివృద్ధికి.. సీఎంగా మళ్లీ జగనే కావాలి

### -పాల్గొన్న డిప్యూటీ సీఎం ముత్యాలనాయుడు



విశాఖపట్నం, నవంబర్ 10, ప్రభాతవార్త

ఏపీకి జగన్ ఎందుకు కావాలంటే అనే కార్యక్రమాన్ని మండల అధ్యక్షులు జేసిఎస్ కన్వీనర్లు వాలంటీర్లు సమక్షంలో వాకపల్లిలో నిర్వహించారు. ముందుగా డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు వైఎస్ఆర్సీపీ జెండాను ఆవిష్కరించారు పలు గృహాలను సందర్శించి మళ్లీ సీఎం గా జగన్ ఎందుకు కావాలో అర్ధవంతంగా వివరించాడు. కరపత్రాలు రశీదు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు కిలపర్తి భాస్కరరావు, జెడ్పీటీసీ కర్రి సత్యం, మండల అధ్యక్షులు బూరె బాబురావు, కన్వీనర్ కె వి రమణ, యువ నాయకులు కర్రి సూరినాయుడు, స్థానిక నాయకులు, గృహసారథులు, వాలంటీర్లు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# జగన్ ప్రభుత్వంలో ప్రజలకు జరిగిన మేలును తెలియజేయాలి

-ఏపీకి జగనే ఎందుకు కావాలి కార్యక్రమంలో ఆడారి ఆనంద్‌కుమార్



11లో



# జగనన్న పాలన.. ఓ నూతన అధ్యాయానికి శ్రీకారం

-ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు



11లో



# బాలికపై లైంగిక దాడి

- నిందితుడికి 25 ఏళ్ల జైలు




11లో

# పాన్‌షాపులో మద్యం బాటిళ్లు



11లో

## రోడ్డు ప్రమాదంలో
# ఇద్దరికి తీవ్ర గాయాలు





11లో

# అక్రమంగా గంజాయి రవాణా

-ఆరుగురు వ్యక్తుల అరెస్టు



11లో

# కూనవరం ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో

**చర్మవ్యాధుల వైద్యసేవలు మరియు వివిధ వైద్య పరీక్షలు**

**- సూపరింటెండెంట్ డాక్టర్ శేషారెడ్డి**



కూనవరం, నవంబర్ 10, ప్రభాతవార్త :

కూనవరం మండలం కోతులగుట్ట వద్ద నున్న కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో చర్మ వ్యాధులకు సంబంధించిన వైద్య సేవలు ప్రతిరోజు అందుబాటులో ఉంటాయని, అలాగే అన్ని రకాల వైద్య పరీక్షలు అందుబాటులో ఉన్నాయని సూపరింటెండెంట్ డాక్టర్ టివి శేషారెడ్డి అన్నారు. ఈ అవకాశాలను ప్రజలు సద్వినియోగ పర్చుకోవాలని కూడా సూచించారు. జనరల్ సర్జరీలు చేసేందుకు అందుకు తగ్గ వైద్యులు డాక్టర్ కె.మహేష్‌బాబును వైద్య ఆరోగ్య శాఖ అధికారులు నియమించడం జరిగిందని అన్నారు. ఆసుపత్రిలో ఎక్స్‌రే, స్కానింగ్ పరీక్షలు ఉన్నాయని తెలిపారు. ప్లేట్‌లెట్ సెల్ కౌంటర్ అందుబాటులో ఉన్నట్లు వివరించారు. ఈ ఆసుపత్రిలో రెండు రోజులకు ఒకసారి కుటుంబ నియంత్రణ ఆపరేషన్‌లు చేస్తున్నట్లు తెలిపారు. మెరుగైన వైద్య సేవలు ప్రజలు పొందవచ్చునని తెలిపారు.

# 13న జగనన్నకు చెబుదాం (స్పందన) నిర్వహించబడదు

**జిల్లాకలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున**

విశాఖసిటీ నవంబర్ 10, ప్రభాతవార్త

కలెక్టర్ కార్యాలయంలో ఈనెల 13వ తేదీ సోమవారం జరగాల్సిన జగనన్నకు చెబుదాం(స్పందన ) కార్యక్రమం నిర్వహించబడదని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన జారీ చేశారు.దీపావళి పర్వదిన సందర్భంగా సోమవారం సెలవు దినంగా ప్రభుత్వం ప్రకటించిన సంగతి తెలిసిందే. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి జిల్లా ప్రధాన కేంద్రానికి రావద్దని ఆయన ఒక ప్రకటనలో కోరారు.

# క్రైస్తవులకు మేలు చేసే విధంగా తన కార్యాచరణ

జగదాంబ, నవంబర్ 10, ప్రభాతవార్త



తాడేపల్లిలో ఈరోజు ఆంధ్రప్రదేశ్ స్టేట్ క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ బిల్లవరపు నోవెల్ రెండోసారి నియమితులై మొదటిసారిగా క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ బోర్డు మీటింగ్‌కి అధ్యక్షతవహించి సమావేశం నిర్వహించిన సందర్భంగా సంస్థ ఎండి, బోర్డు డైరెక్టర్లు, మైనార్టీ వెల్ఫేర్ శాఖ అధికారులు జాన్‌వెస్లీని అభినందించి శాలువ,బొకే ఇచ్చి సత్కరించారు. బోర్డు మీటింగ్ అనంతరం జాన్‌వెస్లీ మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. సిఎం నాపై ఉంచిన నమ్మకాన్ని నిజం చేసేవిధంగానాను రెండు సంవత్సరాలు క్రైస్తవులకు మేలు చేసేవిధంగా తన కార్యాచరణ ఉంటుందని డా.జాన్‌వెస్లీ తెలిపారు.

# అటవీ అమరుల త్యాగాలు చిరస్మరణీయం

**అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో.. జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**

పాడేరు, నవంబర్10,ప్రభాతవార్త:



మానవ మనుగడకు ప్రాణాధారమైన అడవుల సంరక్షణ అభివృద్ధికి ప్రాణాలు అర్పించిన అటవీ అమరుల త్యాగాలు చిరస్మరణీయమని అల్లూరి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అన్నారు.శుక్రవారం పాడేరు డివిజనల్ అటవీశాఖ కార్యాలయంలో పాడేరు డిఎఫ్ఓ వినోద్‌కుమార్ ఆధ్వర్యంలో అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా అటవీ అమరవీరుల స్థూపాన్ని ఏర్పాటు చేసారు.ఈ కార్యక్రమానికి హాజరైన అల్లూరి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్,పాడేరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్,పాడేరు డిఎఫ్ఓ వినోద్‌కుమార్ అమరుల స్థూపం వద్ద పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ప్రాణాలు సైతం లెక్కచేయకుండా అడవుల రక్షణలో ప్రాణాలు కోల్పోయిన అటవీ అమరవీరుల త్యాగాలు మరువరానివని వీరిని ఆదర్శంగా తీసుకుని అడవులను సంరక్షించడానికి సిబ్బంది కృషి చేయాలని కలెక్టర్ సుమిత్ కుమార్,ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి అభిషేక్ పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో పాడేరు డిఎఫ్ఓ వినోద్‌కుమార్ మాట్లాడుతూ అమరుల కుటుంబాలకు అందరూ అండగా నిలవాలన్నారు.సమాజానికి,ప్రకృతికి మేలు చేకూర్చే అటవీ సంపదను రక్షించడంలో ప్రాణాలర్పించిన వారి త్యాగాలు వెలకట్టలేనివని అడవుల నిర్వహణలో ప్రాణత్యాగాలు చేసిన వారికి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో పాడేరు రేంజర్ శ్రీనివాసరావు,పెదబయలు రేంజర్ బి.చంద్రశేఖర్‌రావు,అరకు రేంజర్ దుర్గాప్రసాద్,అటవీశాఖ సిబ్బంది పాల్గొన్నారు.అనంతరం పాడేరు డిఎఫ్ఓ కార్యాలయం నుండి అంబేద్కర్‌జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించి జోహార్లు అమరులకు అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు.

# రాష్ట్ర అటవీ అమరవీరుల దినోత్సవ కార్యక్రమం : ర్యాలీ



రాజవొమ్మంగి, నవంబరు 10, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగిలో అటవీశాఖ కార్యాలయం వద్ద శుక్రవారం రాష్ట్ర అటవీ అమరవీరుల దినోత్సవ కార్యక్రమాన్ని రేంజర్ అబ్బాయిదొర ఆధ్వర్యంలో నిర్వహించారు. విధులను నిర్వహిస్తూ అమరులైన వందిక్షలపల్లి శ్రీనివాస్ చిత్రపటానికి రేంజర్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం రాజవొమ్మంగి ప్రధాన వీధులగుండా ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో రేంజర్ మడకం అబ్బాయిదొర, సెక్షన్ ఆఫీసర్లు డి.యస్.యన్.రాజు, బాలాజీ, అర్జున్, సుబ్బయ్యమ్మ, రైటర్ మధు, ప్రసాద్, రామకృష్ణ, బాపిరాజు, బేస్ క్యాంప్ సిబ్బంది పాల్గొన్నారు.

# 10 జిల్లాల్లో దుర్గామల్లేశ్వరస్వామి రథయాత్రకు సర్వే

రాజవొమ్మంగి, నవంబరు 10, ప్రభాతవార్త



విజయవాడ దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానం వారి ఆధ్వర్యంలో దుర్గాదేవి రథయాత్ర కార్యక్రమాన్ని రాష్ట్రంలో 10 జిల్లాల్లో నిర్వహించే ఏర్పాట్లలో భాగంగా అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం జడ్డంగి గ్రామంలో గురుభవాని తోట సూరిబాబును దేవస్థాన ముఖ్యఅర్చకులు శుక్రవారం కలిసి మండలంలో రథయాత్ర ప్రాంతాల వివరాలను నమోదు చేసుకున్నారు. ఈసందర్భంగా ఉమాకాంతశర్మ మాట్లాడుతూ మండలదీక్షలు ఈనెల నవంబరు 23 తేదీ నుండి 27 తేదీ వరకు జరుగుతాయన్నారు. దీక్ష విరమణ జనవరి మూడో తేదీ 2024నుండి ఏడో తేదీ వరకు జరుగుతాయన్నారు. మండల దీక్షాసమయంలో చేపట్టే రథయాత్ర పలు భవానీలకు అమ్మవారి దర్శనం, భవానీ దీక్ష గొప్పతనాన్ని తెలియ జేయడానికి యాత్ర లక్ష్యమన్నారు. అనంతపురం, చిత్తూరు, కర్నూలు, విశాఖ, శ్రీకాకుళం, విజయనగరం, అనకాపల్లి, తూర్పుగోదావరి, అల్లూరి జిల్లాల్లో రథయాత్ర జరుగుతుందని రూట్ మ్యాప్‌ను నమోదు చేస్తున్నామన్నారు. రథయాత్ర, కుంకుమపూజలు కూడా నిర్వహించడం జరుగుతుందని మార్తి యజ్ఞనారాయణమూర్తి, ఉప్పల మురళీధరశాస్త్రి తెలిపారు. జగ్గంపేట, కొత్తపల్లి, గోకవరం, గంగవరం, అడ్డతీగల, మీదుగా రాజవొమ్మంగి మండలానికి రథయాత్ర చేరుకోనున్నదని ఉమాకాంతశర్మ అన్నారు. రాజవొమ్మంగి మండలంలో మూడు రోజులు పాటు రథయాత్ర జరిగే గ్రామాల వివరాలను నమోదు చేసుకుని దేవస్థాన అనుమతికి పంపుతామన్నారు. ఈకార్యక్రమంలో గురుభవాని, సిద్ధాంతి కాళ్ళ కూరి రాంబాబు, దేవస్థాన ముఖ్యఅర్చకులు మార్తి యజ్ఞనారాయణశర్మ, ఉమాకాంతశర్మ, ఉప్పల మురళీధరశాస్త్రి పాల్గొన్నారు.

# రాజవొమ్మంగి ఎస్ఐగా ఎస్.వెంకయ్య

రాజవొమ్మంగినవంబరు 10, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి పోలీస్‌స్టేషన్ ఎస్ఐగా ఎస్.వెంకయ్య శుక్రవారం రాత్రి విధుల్లోకి చేరారు. ఇప్పటివరకూ ఎస్ఐగా పనిచేసిన తొర్లపాటి గోపి నరేంద్రప్రసాద్ సిఐగా పదోన్నతి పొంది, రాజవొమ్మంగి ఎస్.హెచ్.ఓగా ఇప్పటివరకూ విధులను నిర్వహించారు. ఎస్ఐ చిన్నయ్య ప్రభాతవార్తతో మాట్లాడుతూ తాను తూర్పుగోదావరిజిల్లా బొమ్మూరు పోలీస్‌స్టేషన్ నుండి బదిలీపై రావడం జరిగిందన్నారు. రాజవొమ్మంగి పోలీస్‌స్టేషన్ 18వ ఎస్ఐగా విధుల్లోకి చేరిన వెంకయ్యను కానిస్టేబుల్‌లు చందు, రమణ, ప్రకాష్, మున్షీపాలు పరిచయం చేసుకోవడం జరిగింది.

# జనరంజక పాలన దిశగా ప్రజా ప్రభుత్వం ఏర్పాటుకు కృషి

**పార్టీ శ్రేణులు ఎన్నికల్లో అధికారం కోసం కృషి చేయాలి - ఉమ్మడి విశాఖజిల్లా జనసేనపార్టీ - రూరల్ జిల్లాఅధ్యక్షులు పంచకర్ల రేష్‌బాబు**

**పాడేరు జనసేన విస్తృత స్థాయి సమావేశం**



పాడేరు,నవంబర్ 10,ప్రభాతవార్త:

రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం మారాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఉమ్మడి జనసేన-టిడిపి ప్రభుత్వం ఏర్పాటు చేసి జనరంజక పాలన అందించడానికి కార్యచరణ ప్రణాళికలతో ఎన్నికల్లోకి వెళుతున్నామని రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటు అవశ్యగతపై జనసేన పార్టీ నాయకులు, వీరమహిళలు,జనసైనికులు గ్రామాల్లోకి వెళ్లి విస్తృతంగా ప్రచారం చేయాలని విశాఖ ఉమ్మడి జిల్లా జనసేన పార్టీ రూరల్ అధ్యక్షులు పంచకర్ల రమేష్‌బాబు పిలుపు నిచ్చారు.శుక్రవారం పాడేరు విఆర్ ఫంక్షన్ హాలులో అరకు పార్లమెంట్ ఇన్‌చార్జి డాక్టర్ వంపూరు గంగులయ్య ఆధ్వర్యంలో పాడేరు అసెంబ్లీ నియోజకవర్గ జనసేన పార్టీ కార్యకర్త విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిదిగా హాజరైన రూరల్ జిల్లా అధ్యక్షులు పంచకర్ల రమేష్‌బాబు పార్టీ శ్రేణులను ఉద్దేశించి ప్రసంగించారు. జనసేన-తెలుగుదేశం పార్టీ పొత్తు అవశ్యగతను పార్టీ శ్రేణులకు వివరించాలనే ఉద్దేశ్యంతో రాష్ట్రంలో ఉన్న అన్ని నియోజకవర్గాల్లో జనసేన విస్తృత స్థాయి సమావేశాలు నిర్వహిస్తున్నామని ఇందులో భాగంగా పాడేరులో ఈ సమావేశం ఇన్‌చార్జి గంగులయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.రాష్ట్రాన్ని సిఎం వైఎస్ జగన్ సర్వనాశంచేసారని వైసిపి ప్రభుత్వాన్ని సాగనంపి ఉమ్మడి జనసేన-టిడిపి ప్రభుత్వం రావడానికి పార్టీ శ్రేణులు ఐఖ్యంగా కృషి చేయాలన్నారు.పాడేరు,అరకు నియోజకవర్గాల్లో జనసేన పార్టీ బలోపేతానికి అందరూ కృషి చేయాల్సిన అవసర ఉందన్నారు.రానున్న రోజుల్లో ఉమ్మడి ప్రభుత్వం వస్తే ఏం చేస్తామో ప్రజల్లోకి తీసుకువెళ్లి రెండు పార్టీలు చేపట్టనున్న కార్యచరణపై వివరించి ప్రజల్లో చైతన్యం తీసుకురావాలన్నారు.విజయవాడలో ఈనెల 14,15 తేదీల్లో ఉమ్మడి పార్టీలతో సమావేశం నిర్వహించి కార్యచరణ ప్రణాళికలు రూపొందించనున్నామన్నారు. పెందుర్తి, చోడవరం, వడ్డాది మాడుగుల నియోజక వర్గాల్లోలతో పాటు రాష్ట్రంలో ఉన్నఅన్ని నియోజవర్గాల్లో రోడ్లు ఎంతో అధ్వాన్నంగా ఉన్నాయని ఈ రోడ్లు అధ్వాన్నంగా ఉండటంతో రాష్ట్రంలో ఉన్న 175 నియోజకవర్గాల్లో రోడ్లుపై జనసేన-టిడిపి పార్టీలు ఉమ్మడిగా పెద్ద ఎత్తున రోడ్లుపై ఈనెల 17,18 తేదీల్లో నిర్వహించనున్నామని రూరల్ జిల్లా అధ్యక్షులు పంచకర్ల రమేష్‌బాబు వెల్లడించారు.ఈ కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులు విజయవంతం చేయాలన్నారు.ఈ రోడ్లు చూస్తుంటూ అసలు ప్రభుత్వం ఉంధా అంటూ ప్రశ్నించారు.ఎప్పుడు చూడలేని ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రజలు చూస్తున్నారని ఒక్క అవకాశం ఇవ్వాలంటూ రాష్ట్రాన్ని 20,25 స ంవత్సరాలు అబివృద్ధిలో వెనక్కితీసుకువెళ్లిన ఘనత సిఎం వైఎస్ జగన్‌కే దక్కిందని తీవ్ర స్థాయిలో విమర్శించారు.రాష్ట్రంలో నాలుగున్నర సంవత్స రాల్లో వైసిపి ప్రభుత్వంలో అబివృద్ధి శూణ్యమని కేవలం స్కీములు పేరిట అప్పులు చేసి ప్రజల నెత్తిన లక్షలాది రూపాయలు రుణబారం పెంచారని రమేష్‌బాబు విమర్శించారు.ఆంధ్ర రాష్ట్రంలోప్రభుత్వం మారకపోతే పిల్లలకు భవిష్యత్,రాష్ట్ర భవిష్యత్ ఉండదన్నారు.వైసిపి ప్రభుత్వం పోలీస్ వ్యవస్థను సొంత కార్యకర్తలగా వాడుకుంటున్నారని ఆయన ఆరోపించారు.చంద్రబాబునాయుడుపై పసలేని కేసి పెట్టారని దాదాపు రెండు నెలలు జైలులో పెట్టి సాక్షాలను ఇవ్వకుండా ఉన్నారని కేవలం చంద్రబాబుపై ఖైదీ అనే ముద్రవేయడానికే ఈ కేసు ప్రభుత్వం పెట్టిందని మరికొన్నికేసులు పెడుతున్నారని జనసేన రూరల్‌జిల్లా అధ్యక్షులు పంచకర్ల రమేష్ ఆరోపించారు.జనసేన పార్టీ అధినేత పవన్‌కల్యాణ్ ఆంధ్రాకు రావడానికి అడ్డంకులు సృష్టించి విశాఖలో జణవాణికి వస్తే హోటల్ నిర్బందించారన్నారు.ప్రజా ప్రభుత్వం తీసుకురావడానికి జనసేన-టిడిపి ఉమ ్మడిగా ఎన్నికల్లో వెళ్లి ఉమ్మడి ప్రభుత్వం ఏర్పాటు చేసి జనరంజక పాలన పవన్‌కళ్యాణ్ అందించేలా చర్యలు తీసుకుంటామని పంచకర్ల అన్నారు.ఈ సభకు అధ్యక్షత వహించిన జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ వంపూరు గంగులయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన అంతం చేయడానికే జనసేన-టిడిపి పొత్తుతో ఉమ్మడి కార్యచరణతో ఎన్నికల్లోకి వెళుతున్నామన్నారు. రాష్ట్రంలో రాజ్యాంగ విరుద్ధమైన పాలన రాష్ట్రంలో జరుగుతుందన్నారు.మార్పుదిశగా గిరిజన ప్రాంతంలో ఉన్న ప్రజలు జనసేనకు మద్దతుతెలుపు తున్నారన్నారు. జనసేన ఆలోచన విదానాలకు సిద్ధాంతాలకు లోబడి పనిచేస్తుందని రానున్నా ఎన్నికల్లో ఉమ్మడిగా వైసిపిని ఎదుర్కోడానికి పార్టీ శ్రేణులు సిద్దంగా ఉండాలని గంగులయ్య పిలుపు నిచ్చారు.పవన్ కళ్యాన్‌ను సిఎంగా చూడటానికి గెలుపే లక్ష్యంగా శ్రేణులు కృషి చేయాలని గంగులయ్య పిలుపు నిచ్చారు.ఈ సమావేశంలో జనసేన నాయకులు బలరామ్,సురేఖ,మాజీ కార్పోరేటర్ బి.రామనాయుడు, ఉల్లి సీతారామ్, కిట్లంగి పద్మ,నందోలి మురళీ కృష్ణ,అశోక్ సాలేబు,కిల్లో రాజన్,బొంకిన దివ్యలత, మాసాడి బీమన్న, దేపూరి రాజు,బాలరాజు కొయ్యం,వంతల బుజ్జిబాబు,అంకిత్,లక్ష్మణ్ గూడెపు పార్టీ నియోజకవర్గంలో ఉన్న జనసేన నాయకులు,వీరమహిళలు,జనసైనికులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. సమావేశానికి ముందు భారీ ఎత్తున జనసైనికులతో పాడేరు పట్టణంలో భారీఅ ర్యాలీ నిర్వహించారు.

# జాతీయ బాలల ఉత్సవానికి ఎస్.ఎఫ్.ఎస్.స్కూల్ విద్యార్థులు



విశాఖపట్నం, నవంబర్ 10, ప్రభాతవార్త

కేంద్ర మానవనుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఈనెల 17వ తేదీ నుంచి మూడు రోజులు పాటు న్యూఢిల్లీలో జరిగే జాతీయ బాలల ఉత్సవానికి సీతమ్మధార ఎస్ ఎఫ్ ఎస్ స్కూల్ విద్యార్థులు హాజరవుతున్నారు. ఈ మేరకు శుక్రవారం ఉదయం స్కూల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో స్కూల్ ప్రిన్సిపల్ రెవరెండ్ ఫాదర్ మనోజ్ పాల్గొని మాట్లాడుతూ న్యూఢిల్లీ లో బలభవన్ సొసైటీ ఆఫ్ ఇండియా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో తమ పాఠశాలకు చెందిన బి.పూజిత చందన, వి.కమిలిని, శ్రీవర్ష బి అనురాధ, (స్కూల్ ఆఫ్ థియేటర్ ఆర్ట్స్) హాజరవుతున్నారన్నారు. గతంలో కూడా తమ పాఠశాలకు చెందిన విద్యార్థులు కొరియోగ్రాఫర్ నాగరాజు పట్నాయక్ రూపొం దించిన బహుభాషా జానపద నృత్యాలను థాయిలాండ్, ఇండోనేషియా, కర్ణాటక, ఒడిస్సా, ఉత్తరా ప్రదేశ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో జరిగిన ప్రముఖ కార్యక్రమాల్లో ప్రదర్శించారన్నారు. కొరియోగ్రాఫర్ నాగరాజుపట్నాయక్ మాట్లాడుతూ సుమారు 180మంది ప్రతిభావంతులైన బాల కళాకారులు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి ఈ కార్యక్రమానికి హాజరవుతున్నారన్నారు విశాఖ నుంచి హాజరవుతున్న బాల కళాకారులు 17వ తేదీన జాతీయ సమైక్యతను చాటి చెప్పే నృత్యాన్ని అదేవిధంగా 18వ తేదీన బెంగాలి జానపద నృత్యం దేశ ప్రముఖుల సమక్షంలో ప్రదర్శిస్తారన్నారు. ఈ బృందానికి మేనేజర్ గా వి సి ఎస్ పి బాలభవన చెందిన కల్పనా సంఘవి వ్యవహరిస్తారన్నారు. ఎంపికైన ఈ బాలలకు నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి పి సి ఎస్ పి బాలభవన్ చైర్మన్ ప్రొఫెసర్ కె వి రమణ, జి వెంకట్, గాంధీలు అభినందనలు తెలిపారు.

# విద్యార్థులు మేథో శక్తిని పెంపొందించుకోవాలి

జగదాంబ, నవంబర్ 10, ప్రభాతవార్త



భారత్ వికాస్ పరిషత్ విశాఖపట్నం శాఖ ఆధ్వర్యంలో ద్వారకానగర్ శ్రీకృష్ణ విద్యామందిరంలో 'భారత్‌కో జానో' క్విజ్‌పోటీలు విశాఖపట్నం శాఖ అధ్యక్షులు పంపాన వెంకటేశ్వరరావు సారథ్యంలో ఘనంగా జరిగాయి.వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని భారత్ వికాష్ పరిషత్ ప్రాంత అధ్యక్షులు వంకాయల సన్యాసిరాజు జ్యోతి వెలిగించిప్రారంభించారు. బహుమతిప్రధానోత్సవ సభాకార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన ఆచార్య కె.విశ్వనాథ్ విద్యార్థులను ప్రసంగిస్తూ విద్యార్థి దశలోనే మేధోశక్తిని పెంపొందించుకోవాలన్నారు. గౌరవ అతిధిగా వై.సత్యారావు మాట్లాడుతూ విద్యార్థులకోసం భారత్‌వికాస్ పరిషత్ చేపడుతున్న సేవలను ప్రశంసించారు.ప్రత్యేక ఆహ్వానితులుగా భారత్‌వికాష్‌పరిషత్ జాతీయస్థాయి ప్రతినిధి రమేష్‌చంద్‌జైన్, రాష్ట్ర సంస్కార్ ప్రముఖ్ ఆధ్యాత్మికవేత్త ఎంవి.రాజశేఖర్ పాల్గొన్నారు. క్విజ్‌పోటీలకు సంధానకర్తగా ఎం.జగదీష్‌ప్రసాద్ వ్యవహరించారు. సంస్థ కార్యదర్శి పి.భాస్కరరావు, కోశాధికారి జిఎస్‌వి.మాణిక్యాల రావు, ప్రోగ్రాం కన్వీనర్ టివి.నాగేశ్వరరావు, సీనియర్‌సభ్యులు సిహెచ్‌వి సత్యనారాయణ, ఘువీర్, స్.గ్రపభాకర్ తదితరులు పాల్గొన్నారు. క్విజ్ పోటీల్లో విజేతలకు అతిధుల చేతుల దుగా బహుమతులు అందచేసారు.

# సమస్యల సత్వరపరిష్కారానికే మండలస్థాయి 'స్పందన'

**విశేష'స్పందన'-318 వినతులు స్వీకరణ-జిల్లాకలెక్టర్ సుమిత్‌కుమార్**



కొయ్యూరు, నవంబర్10, ప్రభాతవార్త

ప్రజా సమస్యల సత్వర పరిష్కారమే మండలస్థాయిలో జగనన్నకు చెబుదాం'స్పందన' కార్యక్రమాల నిర్వహణ లక్ష్యమని జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ తెలిపారు. శుక్రవారం మండలకేంద్రంలో నిర్వహించిన జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమానికి ప్రజలనుండి విశేషస్పందన కనబడింది. జిల్లాకలెక్టర్, జెసి, ఐటిడిఎపిఒలకు ప్రజలనుండి 318 వినతులు అందాయి. కలెక్టర్ ఆదేశాలమేరకు సంయుక్త కలెక్టర్, ఐటిడిఎపిఒలతో సహా జిల్లాస్థాయి అధికారులంతా హాజరుకావడంతో ప్రజలు పెద్దఎత్తున హాజరై తమతమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఇందులో అధికశాతం ఎన్‌హెచ్516ఇ రహదారి నిర్మాణానికి , డిఆర్‌డిఎ, పంచాయితీరాజ్, ఆర్‌డబ్ల్యుఎస్, రెవెన్యూశాఖలకు చెందిన ధర ఖాస్తులు ఉన్నాయి. ఈ సంధర్భంగా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ-ప్రజలకు మరింత చేరువై, వారి సమస్యలను దగ్గరుండి పరిశీలించి, సత్వరమే పరిష్కరించేదిశగా మండలస్థాయిలో కూడా స్పందన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు వివరించారు. జిల్లాఅధికారులంతా హాజరైనందున తమ సమస్యకు పరిష్కారం దొరుకుతుందనే నమ్మకంతో ప్రజలు వచ్చారని, వారి నమ్మకాన్ని వమ్ముచేయకుండా జిల్లాఅధికారయంత్రాంగమంతా సమస్యలను పరిష్కరించేదిశగా కృషిచేయాలని సూచించారు. ప్రతిసమస్యపై ఒక విచారణాధికారిని నియమించి తద్వారా సమస్య సకాలపరిష్కారానికి కృషిచేయాల న్నారు. అలాగే జగనన్నకు చెబుదాం పోర్టల్‌లో నమోదైన ఫిర్యాదులను కూడా అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలన్నారు.

**ప్రజలను పదేపదేతిప్పించుకోవద్దు: ఐటిడిఎపిఒ అభిషేక్**

సమస్యల పరిస్కారంకై వస్తున్న ప్రజలను పదేపదే చుట్టూ తిప్పించుకోకుండా, సత్వరపరిష్కారానికై కృషిచేయాలని అధికారులకు పాడేరు ఐటిడిఎపిఒ అభిషేక్ సూచించారు. ప్రజలకు అధికారుల తీరుపట్ల నమ్మకం కలిగేటట్టు వ్యవహరించాలన్నారు. కాగా ఈ స్పందన కార్యక్రమంలో జెసి జె.శ్రీనివాస్, ఎంపిడిఒ లాలంసీతయ్య, తహశీల్దార్ సిహెచ్,తిరుమలరావు, ఎంపిపి బడుగురమేష్, పలువురు జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

## స్పందనలో అందిన ముఖ్యసమస్యలు

కాగా శుక్రవారం మండలకేంద్రంలో జరిగిన స్పందనలో వాతంగి గ్రామంలోగల భీమిరెడ్డి ఇంటిపేరుగల రాజవొమ్మంగిమండలంలో ఒసి కాపు అయినప్పటికీ,వారు ఎస్టీ కొండరెడ్డి కులస్థులుగా చలామణి అవుటపై చర్యలు తీసుకోవాలని వాతంగి గ్రామస్థులు కోరారు. ఆడాకుల గ్రామంలో 30ఏళ్ల క్రితం నిర్మించిన ఆయుర్వే ఆసుపత్రి శిధిలావస్థలో ఉన్నందున కొత్తభవనం నిర్మించాలని సర్పంచ్ కురుపల్లి అప్పా రావు కోరారు. ఆదర్శగ్రామంగా ఎంపికైన కొయ్యూరులో ఏడు అభివృద్ధిపనులు ఎంపికచేసామని, వాటికి అనుమతులు మంజూరు చేయాలని సర్పంచ్ మాకాడబాలరాజు కోరారు. ఏలేశ్వరం నుండి రేవళ్ల వస్తున్న ఆర్టీసి బస్సును దాకోడు వరకు పొడిగించాలని గ్రామస్థులు విన్నవించారు.మంపలో ఉన్న బిఎస్‌ఎన్‌ఎల్ సెల్‌టవర్ సిగ్నల్ లేక ఇబ్బంది పడుతున్నామని, 4జిగా మార్పు చేయించాలని గ్రామస్థుడు సూర్యచంద్రపడాల్ విన్నవించారు. ఇలా సామాజిక,వ్యక్తిగత సమస్యలపై ప్రజలనుండి అధికారులకు వినతులు అందాయి.

# వినికిడి,దృష్టిలోప విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ

**అల్లూరిజిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్**

కొయ్యూరు, నవంబర్10, ప్రభాతవార్త



జిల్లాలో వినికిడి,దృష్టిలోపంగల 6నుండి10 తరగతుల విద్యార్థులకు ట్యాబుల పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ ప్రారంభించారు. శుక్రవారం మండలకేంద్రంలో నిర్వహించిన జగన న్నకు చెబుదాం స్పందన కార్యక్రమానికి విచ్చేసిన జిల్లాకలెక్టర్ ఒకప్రత్యేకకార్యక్రమంలో విద్యార్థులకు ట్యాబుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ ఇలా అన్నారు. వినికిడి,దృష్టిలోపంగల విద్యార్థులకు ట్యాబులు చాలా ఉపయోగకరమన్నారు.ఈ సదుపాయాన్ని విద్యార్థులు సద్వినియోపర్చుకుని ఉన్నత చదువులు చవిది, విజ్ఞానం పెంపొందించుకోవాలన్నారు. పమగ్ర సర్వశిక్ష అభియాన్ క్రింద జిల్లాకు 62ట్యాబులు సరఫరా అయ్యాయనిచ అర్హులైన విద్యార్థులకు వాటిని అందించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్షసహిత కోఆర్డినేటర్ కె,భాస్కర్రావు, ఎంపిడిఒ లాలంసీతయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సెల్లార్ సెలబ్రేషన్‌గా అమెజాన్‌గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్

జగదాంబ, నవంబర్ 10, ప్రభాతవార్త

అమెజాన్ ఈరోజు తన నెలరోజుల గ్రేట్ ఇండియన్‌ఫెస్టివల్-2023 దేశంలో ఆ చివరి నుంచి ఈ చివరి వరకు ఉన్న తన కస్టమర్‌లు, విక్రేతలు, బ్రాండ్ భాగస్వాములకోసం మునుపెన్నడూ లేనంత అత్యుత్తమ షాపింగ్ వేడుకలను చూసిందని ప్రకటించింది. అమెజాన్ గ్రేట్ ఇండియన్‌ఫెస్టివల్ 2023 అక్టోబర్ 8 నుండిప్రారంభమయ్యింది. 24 గంటల ప్రైమ్ ముందస్తు యాక్సెస్‌తో, స్మార్ట్‌ఫోన్‌లు, ప్రీమియం ఎలక్ట్రానిక్స్, హై-క్వాలిటీ టివిలు, ఆకర్షణీయమైన పుస్తకాలు, ఆరోగ్యం, వ్యక్తిగ సంరక్షణ అవసరాలు, ఫ్యాషన్ వస్తువులు మన్నికైన లగేజ్, గృహాలంకరణ ఫిట్‌నెస్ గేర్స్ ఆకర్షణీయమైన ఆఫర్‌లతో టాప్ బ్రాండ్‌ల నుండి5 వేలు కంటే ఎక్కువ కొత్త లాంచ్‌లకు కస్టమర్‌లకు యాక్సెస్ ఇస్తుంది.

# ల్లాకలెక్టర్ 'స్పందన' తీరు ఎంతోఅభినందనీయం

**మండలసమస్యలను ఏకరువుపెట్టిన ఎంపిపి బడుగురమేష్**

కొయ్యూరు, నవంబర్10, ప్రభాతవార్త



ప్రజాసమస్యల పరిష్కారంపట్ల ఎంతో చిత్తశుద్ధి కలిగి, ప్రజలసమస్యలను ఓపిగ్గా స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ 'స్పందన'తీరు ఎంతో అభినం దనీయమని ఎంపిపి బడుగురమేష్ హర్షం వ్యక్తం చేసారు. శుక్రవారం మండల కేంద్రం లో నిర్వహిం చిన జగనన్నకుచెబుదాం స్పందన కార్యక్రమానికి విచ్చేసిన జిల్లాకలెక్టర్ సుమిత్ కుమార్, కార్యక్రమం ప్రారంభం నుండి చివరివరకు అదే ఓపిక, సహనంతో ప్రజాసమస్యలను వినడం, ప్రజలకు తగిన వివరణలివ్వడం ఆశ్చర్యం కలిగించిందన్నారు. ఇటువంటి ఉన్నతాధికారి జిల్లాకు కలెక్టర్‌గా విచ్చేయడం జిల్లాప్రజల అదృష్టమని ఆయన అభివర్ణిం చారు. కాగా మండలకేంద్రంలో ప్రభుత్వజూనియర్ కళాశాల, ఐటిఐ ఏర్పాటుచేయాలని, కాకరపాడు నుండి శింగవరం మద్య గల రెండువంతెనలు ఆధునీకరించాలని, కాకరపాడు నుండి కొయ్యూరు వరకు డబుల్‌రోడ్డుగా విస్తరించాలని, రేవళ్లకు ప్రభుత్వప్రాథమికపాఠశాల మంజూరు చేయాలని, అలాగే మంప పంచాయితీలో తుమ్మలబంద నుండి పైడిపనుకుల వరకు రోడ్డు నిర్మించాలని తదితర సమస్యలను జిల్లాకలెక్టర్ సుమిత్‌కుమార్ దృష్టికి ఎంపిపి బడుగురమేష్ తీసుకెళ్లి, పరిష్కరించాలని అభ్యర్థించారు.

# పాడేరు శ్రీ మోదకొండమ్మఅమ్మవారిని దర్శించుకున్న జనసేన

**విశాఖ ఉమ్మడి జిల్లా అధ్యక్షులుపంచకర్ల రమేష్‌బాబు:**

పాడేరు,నవంబర్ 10,ప్రభాతవార్త:



ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్యదేవత,మన్య ప్రజల ఇలవేల్పు పాడేరు శ్రీ మోదకొండమ్మఅమ్మవారిని జనసేన పార్టీ విశాఖ జిల్లా ఉమ్మడి రూరల్ జిల్లా అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు శుక్రవారం దర్శించుకున్నారు.గర్భగుడిలోకి రమేష్‌బాబును ఆహ్వానించి ఆయన పేరిట ప్రధాన అర్చకులు సుబ్రమణ్యం శర్మ ప్రత్యేక పూజలునిర్వహించి తీర్థ ప్రసాదాన్ని అందజేసారు.అనంతరం జనసేన జిల్లా అధ్యక్షులు పంచకర్లరమేష్ బాబుకు అమ్మవారి చిత్రపటాన్ని అందజేసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో జనసేన ఇన్‌చారి డాక్టర్ వంపూరు గంగులయ్య,కిట్లంగి పద్మ,బొంకుల దివ్యలత,పార్టీ నాయకులు,జనసేనకులు,వీరమహిళలు పాల్గోన్నారు.

# వెర్షన్ మార్పుచేసిన హార్పిక్ పవర్‌ప్లస్

జగదాంబ, నవంబర్ 10, ప్రభాతవార్త

భారతదేశపు ప్రముఖ లావెటరీ సంరక్షణ బ్రాండ్ హార్పిక్ కొత్త హార్పిక్ ఒరిజినల్ ఫ్రెష్‌ను, తమ పవర్‌ప్లష్ శ్రేణికింద, ఇంతకు ముందు లేని ఉత్తమమైన సూత్రీకరణతో విడుదల చేసింది. ఇది కేవలం అయిదు నిమిషాల్లో టాయ్‌లెట్‌ను మచ్చలరహితం చేస్తుందని రెకిట్, దక్షణాసియా-హైజీన్ ప్రాంతీయ డైరెక్టర్ సౌరబ్‌జైన్ తెలిపారు. దీర్ఘకాలం పరిమళం తాజాదనంతో గొప్ప క్లీనింగ్‌ను ఈ కొత్త సూత్రీకరణ నిరారిస్తుందన్నారు. పవర్ ప్లస్ శ్రేణి మూడు అదనపు పరిమళాలు-సార్మింగ్ లెమన్, రిఫ్రెషింగ్ మెరైన్, జాయ్‌ఫుల్ జాస్మిన్‌లో లభిస్తుందన్నారు. గొప్ప రిమళంగా ఉండాలని కోరుకునే వినియాగ దారుల అభివృద్ధ్ చెందే డిమాండ్స్‌ను తీర్చడానికి కొత్త హార్ ్పిక్ ఒరిజినల్ ఫ్రెష్ అభివృదిలి చేయబడిందని ప్రాంతీయ డైరెక్టర్ సౌరబ్‌జైన్ తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**- బండి అదుపుతప్పి చెరువులోకి దూసుకువెళ్లిన వైనం**

కూనవరం, నవంబర్ 10, ప్రభాతవార్త :



సంతకి వెళ్లి ద్విచక్ర వాహనంపై వస్తూ బండి అదుపుతప్పి చెరువులోకి దూసుకుపోయిన వైనమిది. ఈ ఘటనలో యువకుడు మృతిచెందాడు. ఈ సంఘటన కూనవరం మండలం లింగాపురం గ్రామ సమీపంలో శుక్రవారం సాయంత్రం జరిగింది. కూనవరం ఎస్సై వెంకటేష్, గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. విఆర్‌పురం మండలం రేఖపల్లి గ్రామానికి చెందిన పొద్దుల దుర్గా ప్రసాద్ (23) తండ్రి రాంబాబుతో కలిసి ఉదయం చింతూరు మండలం ఎడుగురాళ్ళపల్లి సంతకి వెళ్లారు. వెదురు అల్లికలు అమ్మి తిరుగు ప్రయాణంలో తండ్రి రాంబాబును ఆటో ఎక్కించి దుర్గాప్రసాద్ ఒక్కడే ద్విచక్ర వాహనంపై ఇంటికి తిరుగు ప్రయాణం చేస్తుండగా బండి కాస్త అదుపుతప్పి చెరువులోకి దూసుకెళ్లింది. కొంత సమయం తర్వాత బాటసారులు వెదురు అల్లికలు చెరువు సమీపంలో ఉండటం గమనించి గ్రామస్థులంతా కలిసి ద్విచక్ర వాహనంను, చెరువులో మునిగి మృతి చెందిన దుర్గా ప్రసాద్‌ని బయటకు వెలికితీశారు. పోలీసులకు సమాచారం అందడంతో ఎస్సైవెంకటేష్ సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని కూనవరం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. రాంబాబుకు ముగ్గురు సంతానం కాగా మృతిచెందిన దుర్గాప్రసాద్ మొదటి సంతానం. మిగతా ఇద్దరూ చిన్నవారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# రాష్ట్రానికి జగన్ అవసరంలేదు

**గండి బాజ్జి**



విశాఖసిటీ నవంబర్ 10, ప్రభాతవార్త

వైసీపీ ప్రభుత్వం ఏర్పాటై 52 నెలలు కావస్తూందని, ఎన్నికల ముందు అధికారంలోకి వచ్చిన 6నెలలో దేశంలో నే తిరుగులేని ముఖ్యమంత్రిగా పేరుతెచ్చుకుంటానని చెప్పిన వ్యక్తి పాలన ఏవిధంగా ఉందో చిన్నపిల్లవాడిని అడిగినా తెలుస్తూందని శాసనసభ మాజీ సభ్యులు తెలుగుదేశం పార్టీ దక్షిణ నియోజకవర్గం ఇన్చార్జ్ గండి బాజ్జి అన్నారు. శుక్రవారం ఎన్‌టీఆర్ భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రానికి జగన్ ఎందుకు అని కొత్త నినాధాన్ని తీసుకొని వచ్చారని ప్రజలు కూడా అదే అనుకుంటున్నారని రాష్ట్రనికి జగన్ అసలు ఎందుకు అని ఆలోచిస్తూన్నారని ఆయన చెప్పారు. పది లక్షల కోట్లు వరకు అప్పులు చేసినందుకా అని జగన్ కావాలా అని ఆయన ఎద్దేవా చేసారు. రాష్ట్రాన్ని దోచేసి తాడేపల్లి ప్యాలస్‌లో దాచుకుంటూన్నరని వీటితో పాటు మద్యం నుండి కూడా కోట్లు దోచేస్తూన్నారని ఆయన ఆరోపించారు. ఈ నాశిరకం మందు త్రాగి అనేకమంది మృతి చెందుతూ న్నరని ,మరి కొంత మంది లివర్ పాడై ఆసుపత్రి పాలైపోయా రని ఆయన చెప్పారు. మద్యంనిషేదం చేస్తామని చెప్పి మద్యం త్రాగాలంటే పెద్ద హోటల్‌లో మాత్రమే దొరుకుతాదని చెప్పి ఇప్పుడు ప్రతీ గల్లీలో కూడా దొరుకుతుందని ఆయన తెలిపారు. మంత్రి బొత్స సత్యనారాయణ ప్రజా సేవచేయలేకపోతున్నాడని మద్యం త్రాగేవారు ఒళ్ళు బలిసి మద్యం సేవిస్తూన్నారని అనడం పై ఆయన తప్పు పట్టారు. సుమారు 2 లక్షల కోట్లు రైతులకు నష్టం వచ్చిందని కరువు బారిన పడిన వారికి ఇన్‌పుట్ సబ్సీడీ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేసారు. మూడు రాజధానులు అంటూన్న జగన్ ఎక్కడైనా ఒక బిల్డింగ్ కట్టారా అని ఆయన ప్రశ్నించారు.


**రిపోర్టర్లు కావలెను**

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు పాత్రికేయులు కావలెను.

**అభ్యర్థులకు కావలసిన అర్హతలు**

- 35 ఏళ్ళ లోపు వయస్సు
- స్థానికంగా నివాసం
- ఇంటర్ లేదా డిగ్రీ
- ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

**రిపోర్టర్లు కావలసిన కేంద్రాలు**

అల్లూరి జిల్లా పరిధిలో ఖాళీగా ఉన్న మండల కేంద్రాల వివరాలు జి.మాడుగుల, డుంబ్రిగుడ, దేవీపట్నం, గంగవరం,వై.రామవరం,మారేడుమిల్లి

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 10-11-2023 శుక్రవారం ఉదయం 10 గంటలకు వార్త కార్యాలయంలో ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

**'వార్త' కార్యాలయము**

సంప్రదించాల్సిన ఫోన్ నెం. 9440084974

# బ్రహ్మకుమారీల దీపావళి పండుగ వేడుకలు

**-జర్నలిస్టుల జీవితాల్లో వెలుగులు చిందించాలి**

**-బాలకాకారులకు అభినందనలు తెలిపిన మేయర్ గొలగాని**



విశాఖపట్నం, నవంబర్ 10, ప్రభాతవార్త

సామాజిక ఆరోగ్యం సమాజ చైతన్యానికి వారధులుగా పనిచేసే జర్నలిస్టుల జీవితాల్లో నిత్యం వెలుగులు చిందించాలని విశాఖ నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి పేర్కొన్నారు. ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వ విద్యాలయం ఆధ్వర్యంలో శుక్రవారం విజెఎఫ్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన దీపావళి వేడుకలో ఆమె పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ జర్నలిస్టుల కుటుంబ సభ్యులు జరుపుకోవాలన్నారు. విశ్వభారతి స్వచ్ఛంద సేవా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ బి రమేష్ మాట్లాడుతూ విశాఖ నుంచి రాష్ట్ర బృందంగా న్యూఢిల్లీ బాలోత్సవానికి హాజరవుతున్న బాల కళాకారులను అభినందించారు. మన సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించే దీపావళి సంక్రాంతి పండుగలను అభినందించారు. బ్రహ్మకుమారీ రామేశ్వరి మాట్లాడుతూ సనాతన సంప్రదాయాలు ఆచారాలు పండుగల రూపంలో మేళవించి జరుపుకుంటున్నాం అని అన్నారు. ఈకార్యక్రమంలో సింహాచలం ట్రస్ట్ బోర్డు సభ్యుడు గంట్ల శ్రీనుబాబు, సీనియర్ ఫోటోగ్రాఫర్ ఆర్ నాగరాజుపట్నా యక్, సంఘమిత్ర సేవా సంస్థ సారధి సూరిబాబు, కళాసంస్థల ప్రతినిధులు బాదంగీరసాయి నాంచారయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డా.గణపతి అచ్యుతరామరాజు శతజయంతోత్సవ వేడుకలు



జగదాంబ, నవంబర్ 10, ప్రభాతవార్త

ద్వారకానగర్ పౌరగ్రంథాలయంలో కళాప్రపూర్ణ గణపతిరాజు అచ్యుతరామరాజు శతజయం తోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సెంచూరియన్ యూనివర్సిటీ వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ జిఎస్ఎన్‌రాజు పాల్గొన్నారు.ప్రముఖ రచయిత, విశాఖసాహితీ ఉపాధ్యక్షులు డా.డి.వి. సూర్యారావు, విశిష్ట అతిథిగా రచయిత్రి, యత్రి, విశ్రాంత ఉపాధ్యాయిని దామరాజు విశాలాక్షి, ఆత్మీయ అతిథిగా మేడా మస్తాన్‌రెడ్డి క్రియేటివ్ కామెడీక్లబ్, ప్రధానకార్యదర్శి తదితరులు పాల్గొని డా.గణపతిరాజు అచ్యుతరామరాజు జీవిత విశేషాలను,ఆయన కళారంగానికి చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమాన్ని పెన్మత్స లలితా వాశిష్ట సభాధ్యక్షురాలిగా వ్యవహరించారు.

# స్కౌట్స అండ్ గైడ్స్ విద్యార్థుల సేవలు దశదిశలా విస్తరించాలి

జగదాంబ, నవంబర్ 10 ప్రభాతవార్త



సౌట్స్ అండ్ గైడ్స్ విద్యనభ్యసించే విద్యార్థులు సేవలు దవ దిశలా విస్తరించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని విశాఖ జిల్లా జాయింట్‌కలెక్టర్ జె.విశ్వనాథర్, ఆంధ్రప్రదేశ్ రాజుష్ట బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొందుసీతారాంలు అన్నారు. భారత్ స్కౌట్స్, గైడ్స్ జాతీయ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించే వారోత్సవాల్లో భాగంగాశుక్రవారం జిల్లా జాయింట్ కలెక్టర్ చాంబర్‌లో విద్యార్థులు విశ్వనాథన్, సీతారాంలకు ఆవిర్భావ బ్యాడ్జిలను జేబులకు అతికించి అభినంద నలు తెలిపారు.ఈ విభాగంలో ఈ ఏడాది ప్రతిభ కనబరిచిన వారికి వీరిరువురు చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు అందచేసారు. అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ విశ్వనాథన్‌మాట్లాడుతూ విద్యతోపాటు స్కౌట్స్ ,గైడ్స్ లక్ష్యాలు, ఆశయాలను చేరువయేయందుకు ప్రతీ విద్యార్థి ప్రతినబూనాలని పిలుపునిచ్చారు.సామాజిక సేవా దృక్పదం ప్రతి విద్యార్థి అలవర్చుకోవాని పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొందుసీతారాం మాట్లాడుతూ క్రమశిక్షణ, ఆకుంఠిత దీక్షకు మారుపేరైన స్కౌట్స్, గైడ్స్ రంగంపై విద్యార్థులను ప్రబావితంచేయాల్సిన గురుతర భాధ్యత తల్లిదండ్రులదేనన్నారు. ఈ కార్యక్రమంలో స్కౌట్స అండ్ గైడ్స్ స్టేట్ యూత్‌కమిటి చైర్ పర్సన్ ఎం.హరీషకుమార్,ఎఎస్‌ఒసి షరీఫ్, చైల్డ్‌రైట్స్ప్రొటెక్షన్ ఫోరమ్ విశాఖ జిల్లా కన్వీనర్ కె.ఎల్లయ్య, గైడ్‌కెప్టెన్ సుజాత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య యువజన సంఘం కార్తీక వనసమారాధన

**-పోస్టర్ ఆవిష్కరించిన నాయకులు**



జగదాంబ, నవంబర్ 10, ప్రభాతవార్త

ఆర్యవైశ్య యువజన సంఘం విశాఖపట్నం ఈనెల 19వ తేదీన పోతినమల్లయ్యపాలెం ప్రాంతంలో సాంకేతిక ఇంజనీరింగ్ కాలేజీ మైదాన ప్రాంగణంలో కార్తీక వనసమారాధన ఏర్పాటు చేసినట్టు సంఘం అధ్యక్షులు నల్లూరినూకరాజు, కార్యదర్శి పూసర్లసురేష్‌కుమార్ తెలిపారు.స్థానిక వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ వద్దగల వాసవి భవన్‌లో జరిగిన కార్యకర్తల సమావేశంలో కార్తీక వనసమారాధనకు సంబంధించిన కరపత్రములు, ప్రవేశిక (బ్యాడ్జ)లను కార్తీక వనసమారాధన కార్యక్రమం చైర్‌పర్సన్స్ పెన్నం వశీధర్, కందుల సోమసుందర్‌లు విడుదలచేసారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ కార్తీక వనసమారాధనలో పిల్లలకు ఆటపాటలు, నృత్య ప్రదర్శనలు, మహిళలు పురుషులను ఉత్సాహపరిచే వివిధ రకాల గేమ్స్, తంబొలా, లక్కీడ్రాలు, పెద్దలకు ఆధ్యాత్మిక కార్యక్రమాలుంటాయని తెలిపారు. ఆర్యవైశ్యులందరూ కార్తీక వనసమారాధనలో పాల్గొనేవారు ముందుగా నామమాత్రపు రుసుము చెల్లించి ప్రవేశిక(బ్యాడ్జీ)లను పొందాలన్నారు.ఆర్యవైశ్య సంఘంలోస్వయంగా గాని, చరవాణి 9246800766లో సంప్రదించాలన్నారు.కార్యక్రమంలో ఆర్యవైశ్య యువజన సంఘంకోశాధికారి గ్రంధి దుర్గాప్రసాద్ , వివిధ విభాగాల ఉపాధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైసీపీ ప్రభుత్వంలో కార్యక్రమాలు అబాసపాలు

**ఎమ్మెల్యే వాసుపల్లి కి ప్రజల గోడు పట్టడంలేదు - మహమ్మద్ నజీర్**



విశాఖసిటీ నవంబర్ 10, ప్రభాతవార్త

గతంలో వైసీపీ ప్రభుత్వంలో అనేక కార్యక్రమాలు పెట్టి అబాసపాలైయ్యారని గడపగడపకు కూడా పూర్తిగా విఫలమైయ్యారని సామాజిక బస్సుయాత్ర తుస్సుయాత్రగా మారిందని టీడీపీ రాష్ట్రప్రధాన కార్యదర్శి మహమ్మద్ నజీర్ మాట్లాడుతూ ఆం ధ్రప్రదేశ్‌కు జగన్ అసలు ఎదుకని ఆయన ప్రశ్నించారు. అసలు జగన్‌ను ఎవరూ కోరుకోవటం లేదని రాష్ట్రాన్ని అప్పులు పాలు చేసినందుకా అని అయన ప్రశ్నించారు. గత 70 సంత్సరాలలో మూడున్నర లక్షల కోట్లు అప్పులు ఉంటే జగన్ ప్రభుత్వం వచ్చినతరువాత ఏడున్నర లక్షల కోట్లు అప్పులు చేసినందుకా అని ప్రశ్నించారు. గత ప్రభుత్వాలు అప్పులు చేసినా అభివృద్ధి పనులు చేసేవారని ఇప్పుడు చేసిన అప్పులు దోచేసారని ఆయన తెలిపారు. వైసీపీ ప్రభుత్వంలో ఎక్కడ అభివృద్ధి చేసారో చెప్పాలని ఆయన సవాలు విసిరారు. జగన్ సాగునీటి ప్రాజెక్టులను పూర్తిగా గాలికి వదిలేశారని ఆంధ్రప్రజల జీవనాడి పోలవరం ను జగన్ నాశినం చేసారని ఆయన దుయ్యబట్టారు. రాష్ట్రానికి రాజధాని కూడా లేకుండా చేసారని అమరావతిని కూడా నాశనం చేసారని ఆయన దుయ్యబట్టారు,మైనారిటీలు పై దాడులు జరుగుతుంటే మైనారిటీ మంత్రి ఎందుకు స్పందించడం లేదని ఋషికొండ ను బోడిగుండు చేసారని ఆయన తెలిపారు. 38 కేసులు ఉన్న వ్యక్తి ముఖ్యమంత్రిగా రాష్ట్రానికి అవస రమా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో అభివృద్ధి లేదని సంక్షేమము అసలు కనిపించడంలేదని ఆయన ఎద్దేవా చేసారు. ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ కారు చౌకగా ప్రభుత్వ భూములను ఏడున్నర ఎకరాలు కొట్టేయడానకి ప్రయ త్నిస్తున్నారని ప్రజల కోసం పార్టీ మారానని చెప్పి వాసుపల్లి ప్రజలకు ఏమి చేసారో చెప్పాలని ఆయన సవాళ్ళు విసిరారు. నియోజకవర్గంలో ప్రజల సమస్యలు ప్రక్కన పెట్టి సొంత ప్రయోజనాలు చూసుకుంటున్నారని ఆయన ఆరోపించారు. రాష్ట్రం బాగుపడాలంటే బాబు రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ నజీర్, ముస్లిం మైనార్టీ సెల్ అబ్దుల్ చినరహ్మాన్ , అధ్యక్షులు షేక్‌రామ్‌తుల్లా, గొంపగిరిధర్, పొడుగు కుమార్, చింతపల్లి పోలరాజు, మహమ్మద్ గౌస్ ,కొండా4 సత్యరాజు తదితరులు పాల్గొన్నారు.


**రిపోర్టర్లు కావలెను**

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు అనకాపల్లి జిల్లాలో అనకాపల్లి, అనకాపల్లి టౌన్, అచ్చుతాపురం, రోలుగుంట, దేవరాపల్లి, చీడికాడ, రావికమతం, రాంబిల్లి, బుచ్చియ్యపేట, కె.కోటపాడు, సబ్బవరం, పెందుర్తి, నాతవరం, పాయకరావుపేట టౌన్, రూరల్ విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది.

**అభ్యర్థులకు కావలసిన అర్హతలు**

- 35 ఏళ్ళ లోపు వయస్సు
- ఇంటర్ లేదా డిగ్రీ
- స్థానికంగా నివాసం
- ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫొటోలతో 10-11-2023 శుక్రవారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయంలో ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

**'వార్త' కార్యాలయము**

ఎన్ఆర్ఐ వెనుక, సీతమ్మధార, విశాఖపట్నం

ఫోన్ నెంబర్ 9052142215, 94906 60993


# పోలింగ్ బూత్ ఏజెంట్ లతో సమావేశం నిర్వహించిన కె కె రాజు

విశాఖపట్నం, నవంబర్ 10, ప్రభాతవార్త



విశాఖ ఉత్తర నియోజకవర్గం పార్టీ కార్యాలయంలో విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు 24 అండ 46వార్డులకు సంబంధించిన పోలింగ్ బూత్ ఏజెంట్లు తో సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ మేయర్ పార్టీ మండల అధ్యక్షులు కటుమూరి సతీస్, ఫ్లోర్ లీడర్ పార్టీ మం డల అధ్యక్షులు బాణాల శ్రీనివాసరావు 24వ వార్డు కార్పొరేటర్ సాడి పద్మారెడ్డి పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా గ్రీవెన్స్ నిర్వహించిన కె కె రాజు

విశాఖపట్నం, నవంబర్ 10, ప్రభాతవార్త



విశాఖ ఉత్తర నియోజకవర్గం లో ప్రజల సమస్యలు పరిష్క రించే దిశగా విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కెరాజు శుక్రవారం నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు పార్టీ కార్యాలయంలో గ్రీవెన్స్ నిర్వహిం చారు. ఈసందర్భంగా నియోజ కవర్గం నుంచి పలువురు కార్యాలయం కు విచ్చేసి తమ సమస్యలను కె కె రాజు కి స్వయంగా వచ్చి విన్నవించారు. వారి వద్ద నుంచి సంబం ధిత వినతి పత్రాలు దరఖాస్తులు తీసుకుని అధికారులతో మా ట్లాడి కొన్ని వెంటనే పరిష్కరించారు. మరికొన్ని సంబందిత అధికారులకు రిఫర్ చేసి త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

# ఘనంగా కృష్ణా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చిరుధాన్యాల సంవత్సరం

విశాఖపట్నం, నవంబర్ 10, ప్రభాతవార్త



డాక్టర్ వి ఎస్ కృష్ణ ప్రభుత్వ కళాశాలలో అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరం 2023 వేడుకలు ఘనంగా జరిగాయి. మైక్రోబయాలజీ బయోకెమిస్ట్రీ బోటనీ బయోటెక్నాలజీ విభాగం ఆధ్వర్యంలో డాక్టర్ వి ఎస్ కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో శుక్రవారం మిల్లెట్స ఫియాస్టా 2కే 23 ఉత్సవాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఐ విజయబాబు ప్రత్యేక ఆహ్వానితుడు ప్రజ్ఞానంద్ (మిల్లీ బాక్స్ యోగ విలేజ్ ఫౌండర్,) గౌరవ అతిధి లావణ్య (దువ్వాడలోని లీ ఫార్మా లిమిటెడ్ న్యూట్రిషనిస్ట్) వైస్ ప్రిన్సిపాల్ డాక్టర పి జయ, ఐక్యూఏసీ కోఆర్డినేటర డాక్టర్ కె రవిబాబు, మైక్రోబయాలజీ విభాగాధిపతి డాక్టర్ సిహెచ్ శాంతిదేవి వృక్షశాస్త్రం విభాగాధిపతి డాక్టర్ బి చంద్రమౌళి, బయోటెక్నాలజీ విభాగాధిపతి డాక్టర కె రేఖ, పెద్ద సంఖ్యలో అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. చిరుధాన్యాలు లడ్డూలు, చిరుధా న్యాలు లెమన్ రైస్, చిరుధాన్యాలు పానీ పూరీ, చిరుధాన్యాలు సూప్ వంటి చిరుధాన్యాలతో చేసిన వంటకాలను ప్రదర్శించే ఆహార ప్రదర్శన జరిపారు. పెద్ద సంఖ్యలో అధ్యాపకులు విద్యార్థులకు ఫుడ్ ఎగ్జిబిషన్లను సందర్శించి విద్యార్థులు తయారు చేసిన వంటకాలను ఆస్వాదించారు. విద్యార్థుల సృజనాత్మకత, కృషిని ప్రిన్సిపాల్, ప్రత్యేక ఆహ్వానితులు అధ్యాపకులు అభినందించారు.చిరుధాన్యాల సాధారణ వంటకాలు, చిరుధాన్యాలు ఆరోగ్య సమాచారంతో కూడిన పుస్తకాన్ని ప్రిన్సిపాల్ ఆహ్వానితులు ఆవిష్కరించారు. ఈపుస్తకాన్ని మైక్రోబయాలజీ విభాగం అధ్యాపకులు పర్యవేక్షణలో విద్యార్థులు సంకలనం చేశారు.

# 22న అగనంపూడి హార్టికల్చర్ కోపరేటివ్ సొసైటీ ఎన్నికలు

అగనంపూడి, నవంబర్ 10, ప్రభాతవార్త

అగనంపూడి ఆర్టికల్చర్ కోపరేటివ్ సొసైటీ ఎన్నికలు ఈనెల 22న నిర్వహిస్తున్నట్లు ఏపీ కోఆపరేటివ్ సీనియర్ ఇన్స్పెక్టర్ బి శ్రీనివాసరావు తెలియజేశారు. నవంబర్ 14న నామినేషన్ వెయ్యటకు 16న ఉపసంహరణకు 22 తారీకు ఎన్నికల నిర్వహి స్తున్నట్లు ఆయన తెలిపారు. అగనంపూడి సిడబ్ల్యూ సిలో నిర్వహిస్తున్నామని ఎన్నికలలో సొసైటీ సభ్యులు అందరూ పాల్గొనా లని ఆయన కోరారు. ఎన్నికల రోజు పూర్తి ఫలితాలు విడుదల చేస్తామని తెలియజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు నెల్లి శ్రీనివాస రావు కార్య దర్శి విందుల ఈశ్వరరావు, కోశాధికారి మింది కన్నారావు, సభ్యులు ఈ యొక్క ఎన్నికల పాల్గొనాలని కోరారు.

# గీతం విద్యార్థులకు ఫెడరల్ బ్యాంక్ బంపర్ ఆఫర్

విశాఖపట్నం, నవంబర్ 10, ప్రభాతవార్త



గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం లో జరుగుతున్న ప్రాంగణ నియామకాలలో శుక్రవారం ప్రముఖ ప్రైవేట్ బ్యాంక్ ఫెడరల్ బ్యాంక్ గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ విద్యార్థులను బంపర్ ఆఫర్‌గా భారీ వేతనంతో ఎంపిక చేసుకుంది. గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ లో ఎంబిఎ ఆఖరి సంవత్సరం చదువుతున్న 10మంది విద్యార్థులకు ఫెడరల్ బ్యాంక్ రూ. 14.38 లక్షల వార్షిక వేతనాన్ని ఆఫర్ చేసిందని గీతం కెరీర్ గైడెన్స్ సెంటర్ డైరెక్టర్ వంశీకిరణ్ సోమయాజులు తెలిపారు. అలాగే డెలాయిట్ రిలయన్స్ బిపి మొబిలిటి, లిమిటెడ్ ఏషియన్ పెయింట్స్ టాటా, ఎఐజి, బెర్కాడియా బిఎన్‌ఎమ్ సొల్యుషన్స్ డేటా లింక్ సాఫ్ట్‌వేర్ ఆక్సెన్ పార్టనర్స్ సంస్థలు నిర్వహించిన ప్రాంగణ నియామకాలలో మరో 27మంది విద్యార్థులు ఎంపికయ్యారని తెలిపారు. రానున్న రోజులలో ప్రముఖ కంపెనీలు నెస్లే కాల్గేట్ పామోలివ్, కెపిఎమ్‌జి ప్రైస్ వాటర్ కూపర్, హిందుస్థాన్ యూనిలీవర్ ప్రాంగన నియామకాలను జరపనున్నాయని తెలిపారు.విద్యార్థులు విజయం సాధించడానికి ఉపయోగపడిందన్నారు. కాగా విద్యార్థులను గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ డీన్ ప్రొఫెసర్ రాజా, పి పప్పు అభినందించారు.

# ఫీల్ గుడ్ మూవీ ఆన్వేషి



**-హీరో విజయ్ ధరన్ -డైరెక్టర్ వి.జె.ఖన్నా**

విశాఖపట్నం, నవంబర్ 10, ప్రభాతవార్త

విశాఖలో అన్వేషి సినిమా చిత్ర యూనిట్ సందడి చేసింది చిత్ర ప్రమోషన్ టూర్‌లో భాగంగా వారు శుక్రవారం విశాఖ వచ్చారు ఈమేరకు విశాఖలోని ఒక హోటల్ లో మీడియా సమావేశం నిర్వహించారు. చిత్ర హీరో విజయ్‌దరన్ మాట్లాడుతూ అన్వేసి సినిమా ఫీల్ గుడ్ మూవీ లా వుంటుంది అన్నారు. రాజమండ్రి విజయవాడ, గుంటూరు, అమలాపురం నగరాల్లో కూడా చిత్ర ప్రమోషన్ నిర్వహిస్తున్నామని తెలిపారు. కొత్త నటులు మీద నిర్మాత దైర్యంగా భారీ బడ్జెట్ తో చిత్రం నిర్మించారు. సినిమా డైరెక్టర్ వి జె ఖన్నా మాట్లాడుతూ అన్వేషి సినిమా ఈనెల 17వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ అవుతుందని తెలిపారు. అన్వేషి సినిమా మ్యూజిక్ కు ఇప్పటికే మంచి ఆదరణ లభిస్తోందని అన్నారు. ఆర్ ఎక్స్-100 మహాసముద్రం చిత్రాల సంగీత దర్శకుడు చైతన్య భరద్వాజ అద్భుతమైన సంగీతం అందించారన్నారు. హీరోయిన్ సిమ్రాన్ గుప్తా మాట్లాడుతూ అన్వేషి విభిన్నమైన సినిమా అని అన్నారు. సినిమాలో అవకాశం కల్పించినందుకు ఆమె నిర్మత, దర్శకులకు ధన్యవాదాలు తెలిపారు. ఇది కల్ట్ మూవీ అన్నారు. చిత్ర నిరా ్మత గణపతి రెడ్డి మాట్లాడుతూ అరుణ శ్రీ ఎంటర్టైన్మెంట్ బేనర్ పై తీసిన మొదటి సినిమా అన్వేషి అని తెలిపారు. కార్ వ్యాన్లు సైతం వెళ్లలేని క్లిష్టమైన లోకేషన్లలో 47రోజుల్లో చిత్రీకరణ పూర్తి చేశాము అని పేర్కొన్నారు. అనంతరం జబర్దస్త్ నాగ్ మాట్లాడుతూ ఈ సినిమా కచ్చితంగా ప్రేక్షకులను ఆకట్టుకుంటుందని అన్నారు ఇది మంచి కామెడీ, హారర్ థ్రిల్లర్ కథాంశంతో తెరకెక్కిన చిత్రం అని అభివర్ణించారు.

# జిల్లా గౌడ సంఘం నూతన కార్యవర్గ సభ్యులు ప్రమాణస్వీకారం

**-ఏపీ రాష్ట్ర గౌడ సంఘ ప్రెసిడెంట్ కామన వెంకట సుబ్బారావు**

**-పాల్గొన్న వివిధ గౌడ సంఘ కార్పొరేషన్ డైరెక్టర్స్**



విశాఖపట్నం నవంబర్ 10, ప్రభాతవార్త

విశాఖ గౌడ సంఘం ఆఫీసులో విశాఖపట్నం జిల్లా గౌడ సంఘం నూతన కార్యవర్గ సభ్యులు ఉత్తరాంధ్ర గౌడ్ సంఘాల కార్యవర్గ సభ్యులు చే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌడ సంఘం తరపున కామన వెంకట సుబ్బారావు గౌడ్ రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ ఆంధ్రప్రదేశ్ గౌడ సంఘం కన్వీనర్ ఉత్తరాంధ్ర గౌడ సంఘం చేతుల మీదుగా ప్రమాణస్వీకారం చేయించారు. ఈసంద ర్భంగా విశాఖ గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ బి భారత లక్ష్మి ముఖ్య అతిధిగ పాల్గొన్నారు. విజయనగరం గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ వై.భవానీ, ఎం ఉమశ్రీ, ఎం చిన్నబాబు, ఈ మధుసూదనరావు లు పాల్గొన్నారు. విశాఖపట్నం జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు మార్గాన రామారావు గౌడ్ జనరల్ సెక్రటరీ దీవి నారాయణరావు గౌడ్ ఏవిఎస్ఎన్ మూర్తి గౌడ్, మట్టా ఆనందరావు గౌడ్ యేకులమధుగౌడ్, మార్గాన చినబాబు, రేలంగి పెద బాబు, రేలంగి చినబాబు గౌడ్, మట్టానాని గౌడ్ మార్గన విజయకుమార్‌గౌడ్ మార్గన చిన్నయ్య గౌడ్ కొయ్యి సత్యనారాయణ గౌడ్ చలమోలు శ్రీనివాసరావుగౌడ్, యరకల భవానీగౌడ్ మార్గన ఉమశ్రీ గౌడ్ నారగాని రా మకృష్ణగౌడ్, పరిదలుశ్రీని వాసరావు, గౌడ్ దాలయ్య గౌడ్, వగైరా గౌడ్ సంఘం నాయకలు హాజరయ్యారు.

# రేషన్ సరుకులు పంపిణీలో అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు

**రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు ఈ.లక్ష్మిరెడ్డి**



విశాఖసిటీ నవంబర్ 10, ప్రభాతవార్త

చౌకధరల దుకాణాలలో,ఇంటింటికి రేషన్ పంపిణీ వాహనాలలో సరుకుల పంపిణీలో పొరపాట్లు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటా మని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు ఈ.లక్ష్మిరెడ్డి అన్నారు. శుక్రవారం ఉదయం జిల్లా పౌరసరఫరాల అధికారి సూర్యప్రకాష్‌రావు కలిసి ఆహార కమిషన్ సభ్యులు ఈ.లక్ష్మిరెడ్డి నగరంలో పలు రేషన్‌డిపోలను రేషన్ పంపిణీ వాహనాలను తనిఖీ చేసారు. ముందుగా కంచరపాలెం ఏరియాలో రేషన్‌పంపిణీ వాహనాన్ని తనిఖీ చేసారు. బియ్యం స్టాక్ ఎంత వచ్చింది ఎంత పంపిణీ చేసారు. ఎంత మంది కార్డ్ హోల్డర్స్ ఉన్నారు. రైస్ కార్డులు ఎన్ని ఉన్నాయి. తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా కార్డ్ హోల్డర్స్‌తో మాట్లాడి రేషన్ పంపిణీలో పంపిణీలో ఏమైనా ఇబ్బందులు ఉంటే వెంటనే ఫిర్యాదు చేయాలని తక్షణచర్యలు చేపడతామన్నారు. అనంతరం శీలానగర్ చౌకధర దుకాణం నెం 0383324 తనిఖీ నిర్వహించి సంతృప్తి వ్యక్తం చేసారు. తదుపరి గాజువాకలో మింది దగ్గర ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్నం భోజన పథకం ,కోడిగుడ్లు రిజిస్టర్ పరిశీలించి ,విద్యార్థులతో భోజనం ఎలా ఉంది అనే సమాచారం అడిగి తెలుసుకున్నారు.

# మిలీనియం సాఫ్ట్వేర్ సొల్యూషన్ లో ముందస్తు దీపావళి వేడుకలు







విశాఖపట్నం, నవంబర్ 10, ప్రభాతవార్త

మిలీనియం సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ ఆధ్వర్యంలో ముందస్తు దీపావళి వేడుకలు శుక్రవారం నిర్వహిం చారు. విశాఖపట్నంలో ని గీతం కా ్యంపస్‌లోని ఫెసిలిటీ సెంటర్ లో నిర్వహించిన దీపావళి వేడుక లను గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ అసోసియేషన్ డైరెక్టర ప్రొఫెసర్ జివిఎస్ రాజ్‌కుమార్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. మిలీనియం సాఫ్ట్వేర్ సొల్యూషన్స్ ఆధ్వర్యంలో ప్రతి ఏడాది నిర్వహిస్తున్న అన్ని రకాల వేడుకలకు మంచి ఆదరణ వస్తుందని కొనియాడారు. అనంతరం గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ సిఎస్ఈ విభాగ హెచ్‌ఒడి ప్రొ.డాక్టర్ శిరీష మాట్లాడి మిఠాయిలు పంచి దీపావళి సామగ్రి ని అందజేశారు. ఈకార్యక్రమంలో మిలీనియం సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ సెంట్రల్ మేనేజర్ వరద రవికుమార్ బి డి ఈ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జరిగిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 105వ వార్షికోత్సవం

అగనంపూడి, నవంబర్ 10, ప్రభాతవార్త



అగనంపూడి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖలో 105వ వార్షికోత్సవం సంద ర్భంగా బ్యాంకు మేనేజర్ ఎన్ శ్యాంప్రసాద్ ముఖ్య అతిథి ఏ డిసి చైర్మన్ బలిరెడ్డి సత్యనా రాయణ కేక్ కటింగ్ చేసి ఖాతాదారులకు పంపిణీ చేశారు. ఎన్ శ్యాంప్రసాద్ మాట్లాడు తూ ఖాతాదారులు సహాయ సహకారాలతో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రగతి పథంలో నడుస్తుందని అన్నారు. నవంబర్ 1919 బ్రాంచ్ లో ఉన్నాయని 12వేల 808ఏటీఎం కేంద్రాలు ఉన్నాయని అగనంపూడి బ్రాంచ్లో 12,000మంది ఖాతాదారులు 103కోట్ల 50లక్షల రూపాయల టర్నర్ లో ఉన్నదని 53కోట్లు డిపాజిట్లు 50కోట్లు రుణాలు ఇవ్వడం జరిగిందని ఖాతాదారాలు ఇదే స్ఫూర్తితో సహాయ సహకారాలు అందించాలని కోరారు. బలరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ బ్యాంకు ఖాతాదారులకు మెరుగైన సేవలు అందిస్తున్నందుకు అభినందించారు. స్వయం సమాయ సంఘాలకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే పథకాలును అందించాలని ఆంధ్ర బ్యాంకు కార్పొరేషన్ బ్యాంకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లో వీలైన్నమై మూడు సంవత్సరాల్లో ఖాతాదారులకు సమన్వయం చేసుకొని ప్రగతి పథంలో నడిపిస్తుందుకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధికారులకు అభినందనలు తెలిపారు. ఈసందర్భంగా బ్యాంక్ స్టాఫ్ కి ఖాతాదారులు శుభాకంక్షలు తెలిపారు. వార్షికోత్సవం సందర్భంగా ఖాతాదారులకు మెరుగైన సేవలు అందిస్తున్న బ్యాంక్ మేనేజర్ ఎన్ శ్యాంప్రసాద్ అసిస్టెంట్ మేనేజర్ ఎల్ శృతిని ఎడిసి చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ స్వయం సేవక సంఘం ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ బి సుదర్శన్ రావు సభ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అగనంపూడి ఆర్టికల్చర్ సొసైటీ అధ్యక్షులు నెల్లి శ్రీనివాసరావు లీలావతి మెడికల్ షాప్ యాజమాని కసిపల్లి శ్రీనివాసరావు స్వయం సహాయక ప్రతినిధులు లీలాకుమారి, శ్రీదేవి, జలావతి బ్యాంక్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**యూనియన్ బ్యాంక్ — తగరపువలస బ్రాంచ్**

ప్లాట్ నెం.36, దుర్గా ప్యాలెస్, సంతపేట, భీమిలి రోడ్డు, తగరపువలస, విశాఖపట్నం-531162

**స్వాధీనత ప్రకటన**

[రూల్ 8(1)] (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ప్రాంతీయ కార్యాలయం, విశాఖపట్నం** అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002, అందలి రూలు 3 తో కలిపి చదవవలసిన సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ 16/08/2023వ తేదీన జారీచేసిన డిమాండ్ నోటీసు మీకు అందిన తేది నుండి 60 రోజుల లోపు నోటీసులో పేర్కొనబడిన సదరు బకాయి **రూ. 10,93,104.82 (అక్షరాల పది లక్షల తొంభై మూడు వేల నూట నాలుగు రూపాయలు మరియు ఎనభై రెండు పైసలు)** మొత్తమును తిరిగి చెల్లించవలసినదిగా ఋణగ్రహీత(లు)/హామీదారు(లు): **శ్రీమతి బండారు వరలక్ష్మి మరియు శ్రీ బండారు మధుబాబు** వారిని కోరుతూ డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

ఋణగ్రహీత మరియు హామీదారులు బకాయి మొత్తమును చెల్లించుటలో విఫలమైనందున, దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సదరు రూల్ 8 ప్రకారము సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ వివరించిన ఆస్తిని **08-11-2023 వ తేదీన స్వాధీనపరచుకున్నారని** ఋణగ్రహీతలు/హామీదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా ఋణగ్రహీతలు/హామీదారులను ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా ఈ ఆస్తితో ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదు మరియు సదరు ఆస్తికి సంబంధించి ఎట్టి లావాదేవీలు జరిపిన అవి **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, తగరపువలస బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బకాయి రూ. 10,93,104.82 (అక్షరాల పది లక్షల తొంభై మూడు వేల నూట నాలుగు రూపాయలు మరియు ఎనభై రెండు పైసలు)** + వడ్డీ మరియు ఇతర ఛార్జీలు కలిపి మొత్తమునకు లోబడివుంటాయి.

సదరు చట్టం సందలి సెక్షన్ 13(8) ప్రకారం, సెక్యూర్డ్ ఆస్తులను లీజు, అప్పగించుట లేదా విక్రయించుట ద్వారా బదిలీచేయుట కొరకు బహిరంగ వేలం లేదా ప్రజల నుండి కొటేషన్లు లేదా టెండర్లు కోరుట లేదా ప్రైవేటు ఒప్పందం కొరకు అమ్మకపు నోటీసు ప్రచురణ తేదీకు ముందుగా ఏ సమయంలోనైనా పైన తెలిపిన మొత్తంతో పాటు అన్ని ఖర్చులు, ఛార్జీలు మరియు మాకు సంభవించిన వ్యయాలు అన్నింటినీ చెల్లించి సెక్యూర్డ్ ఆస్తులను మీరు విడిపించుకోవలసినదిగా కోరడమైనది.

**స్థిరాస్తి వివరములు:**

**(డాక్యుమెంట్ నెం.6599/2015, భీమునిపట్నం ఎస్ఆర్ఒ, శ్రీ బండారు మధుబాబు పేరునగల ఆస్తి):** విశాఖపట్నం జిల్లా, భీమునిపట్నం రిజిస్ట్రేషన్ సబ్-జిల్లా, భీమునిపట్నం మండలం, భీమునిపట్నం మున్సిపాలిటీ పరిధి, చిట్టివలస గ్రామం, వేలమపేట, వార్డు నెం. 13, బ్లాక్ నెం. 59, సి.జె. మిల్స్ రోడ్డు దగ్గర, ఎస్.నెం. 34/4, అసెస్‌మెంట్ నెం. 1089007003, ఎలక్ట్రికల్ సర్వీస్ కనెక్షన్ నెం. 2858 & 7822, ఇంటి డి.నెం. 4-59-137, మొత్తం 116 చ॥గ॥ లేదా 97.44 చ॥మీ॥ స్థలంలో **77.32 చ॥గ॥ స్థలం మరియు అందులోని 1వ అంతస్తు 935 చ॥అ॥, 2వ అంతస్తు 170 చ॥అ॥ గల ఆర్‌సిసి శ్లాబ్ డాబా ఇల్లు. మొత్తం ఆస్తికి హద్దులు:** తూర్పు: శీల రమేష్ యొక్క శ్లాబ్ ఇల్లు, దక్షిణం: 2 అ॥ రస్తా, పడమర: 3 అ॥ రస్తా మరియు 1వ అంతస్తుకి వెళ్ళే మెట్లు, ఉత్తరం: సి.జె. మిల్స్‌కు వెళ్లే రోడ్డు.

తేది: 08.11.2023
ప్రదేశం: విశాఖపట్నం

సం/- ఛీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

**ఇండియన్ బ్యాంక్ — గోపాలపట్నం శాఖ**

11-7 టు 11, మెయిన్ రోడ్డు, రామాలయం ఎదురుగా, గోపాలపట్నం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ - 530027.

**స్థిరాస్తుల అమ్మకానికి అమ్మకం ప్రకటన**

"APPENDIX- IV-A" (రూలు 8(6)కు నిబంధన చూడండి)

**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూలు 8(6) నిబంధనలతో చదువబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.**

ఈ విధంగా సాధారణంగా ప్రజలకు మరియు ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు నోటీసులు ఇవ్వడమైనది. క్రింద వివరించిన స్థిరాస్తి సెక్యూర్డు క్రెడిటార్, తనఖా పెట్టిన వీటిని **ఇండియన్ బ్యాంక్, గోపాలపట్నం శాఖ, విశాఖపట్నం** యొక్క అధీకృత అధికారి సాంకేతికంగా స్వాధీనతలోనికి తీసుకున్నారు. అమ్మకం **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే మరియు అక్కడ ఏమున్నదో అదే"** పద్ధతిపై **ది.14-12-2023**న అమ్మబడుతుంది. **ఇండియన్ బ్యాంక్, గోపాలపట్నం శాఖ, విశాఖపట్నం**కు బకాయి మొత్తం **ది.09-11-2023 నాటికి రూ.5,29,166/- (అక్షరాల ఐదు లక్షల ఇరవై తొమ్మిది వేల నూట అరవై ఆరు రూపాయలు మాత్రము)** తదుపరి జమకూడు వడ్డీ, ఖర్చులు, ఇతర ఛార్జీలు మొ॥నవి. **ఋణగ్రహీత : 1. శ్రీ ఉప్పాడ చలపతిరావు (ఋణగ్రహీత/దరఖాస్తుదారు),** తండ్రి : శ్రీ ఉప్పాడ జగన్నాయకులు, డి.నెం.30-82-89, ఫ్లాట్ నెం.301, 2వ ఫ్లోర్, అమృత ఎన్‌క్లేవ్, వడ్లపూడి, తిరుమల నగర్, విశాఖపట్నం - 530046. **వేరొక చిరునామా:** 18-01-65/5, 2వ ఫ్లోర్, విష్ణు లక్ష్మీ నిలయం, దాబా గార్డెన్స్, కె.జి.హెచ్. డౌన్, మహారాణిపేట, విశాఖపట్నం - 530020. **2. శ్రీ బాగాడి కామేశ్వరరావు (ఋణగ్రహీత/సహ-దరఖాస్తుదారు),** తండ్రి : శ్రీ బి. తాతయ్య (లేటు), డి.నెం.36-92-198/1, అల్లూరి సీతారామరాజు నగర్, బర్మా క్యాంప్, కంచర్లపాలెం గోల్కొండ, విశాఖపట్నం - 530008. **3. శ్రీ చొల్లంగి సత్య సూర్య వరప్రసాద్ రావు (హామీదారు),** తండ్రి : చొల్లంగి అనంతరావు, 16-240, వారాహగిరి కాలనీ, పోర్ట్ హాస్పిటల్ దగ్గర, వారాహగిరి కాలనీ, సాలగ్రామపురం, విశాఖపట్నం (అర్బన్), విశాఖపట్నం - 530024.

ఇ-వేలం ద్వారా అమ్మకానికి ప్రతిపాదించబడిన ఆస్తుల యొక్క నిర్దిష్ట వివరములు దిగువన పేర్కొనబడినవి

| ఆస్తి యొక్క పూర్తి వివరణ : | రిజర్వు ధర | ధరావత్తు | ఈ - వేలము తేది మరియు సమయం | ఆస్తిపై ఎన్‌కంబ్రెన్స్ |
|---|---|---|---|---|
| **నివాస ఇంటి ఆస్తి :** సమాన తనఖాలో గల విశాఖపట్నం జిల్లా, పెద గంట్యాడ రిజిస్ట్రేషన్ ఎస్ఆర్ఓ, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, విశాఖపట్నం జిల్లా, విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్, వడ్లపూడి గ్రామం, తిరుమల నగర్, ఎస్.నెం.59/2, ప్లాట్ నెం.90/పి, ఎల్.పి. నెం.23/36, లోని 200 చ॥గ॥ల మొత్తం విస్తీర్ణంలో 18.18 చ॥గ॥లు లేదా 15.20 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా విస్తీర్ణంతో "అమృత ఎన్‌క్లేవ్" 2వ అంతస్తు నందు 600 చ॥అ॥లు (కామన్ ఏరియాలతో సహా) మరియు స్టిల్ట్ ఫ్లోర్ నందు 10 చ॥అ॥ల స్కూటర్ పార్కింగ్‌తో, డి.నెం.30-82-89తో గల నివాస ఫ్లాట్ నెం.301 యావత్తు ఆస్తి. **ఆస్తి హద్దులు: తూర్పు:** ఫ్లాట్ నెం.91/పి లోని ఆర్‌సిసి ఇల్లు, **దక్షిణం:** ఫెర్రో హద్దు, **పడమర:** 33 అ॥ల వెడల్పు రోడ్డు, **ఉత్తరం :** ఫ్లాట్ నెం.90. **2వ అంతస్తు నందు గల ఫ్లాట్ నెం.301 హద్దులు: తూర్పు:** కామన్ కారిడార్ నివాస యూనిట్ నెం.302, **దక్షిణం:** ఓపెన్ టు స్కై, **పడమర :** ఓపెన్ టు స్కై, **ఉత్తరం :** ఓపెన్ టు స్కై | రూ. 14,16,000/- (అక్షరాల పద్నాలుగు లక్షల పదహారు వేల రూపాయలు మాత్రమే) | రూ. 1,41,600/- (అక్షరాల ఒక లక్షా నలభై ఒక్క వేల ఆరు వందల రూపాయలు మాత్రమే) | **14-12-2023** సమయం : ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గం॥ల వరకు (బిడ్డింగ్ ప్రక్రియలో పాల్గొనడానికి బిడ్డర్ల డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికెట్ అవసరం లేదు) బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/- (అక్షరాల పదివేల రూపాయలు) | లేదు |
| **ఆస్తి ఐడి నెం.: IDIB3153445194** | | | | |

**ఇ-వేలంలో పాల్గొనడానికి ఇఎమ్‌డి మొత్తాన్ని చెల్లించడానికి చివరి తేదీ మరియు సమయం : ది.13.12.2023 & సాయంత్రం గం.5 :00 ని॥లకు**

వేలం బిడ్ ఫారం మరియు నియమనిబంధన వివరములను మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ **MSTC LTD.** వారి వెబ్‌సైట్ **(www.mstcecommerce.com/auction/home/ibapi)** నందు ఆన్‌లైన్ బిడ్‌లో పాల్గొనుటకు చూడవలసినదిగా బిడ్డర్స్‌కు సలహానీయటమైనది. ఇ-వేలం పూర్తి విధానం సాంకేతిక సహాయం కొరకు **MSTC** హెల్ప్‌డెస్క్ నెం. 033-23400020/23400021/23400022 మరియు సర్వీసు ప్రొవైడర్‌లో లభించు ఇతర హెల్ప్‌లైన్ నెంబర్‌లను సంప్రదించండి. MSTC LTD. రిజిస్ట్రేషన్ స్టేటస్ కోసం దయచేసి **ibapiop@mstcecommerce.com** మరియు ధరావత్తు స్టేటస్ కోసం దయచేసి **ibapifin@mstcecommerce.com** **సంప్రదించవచ్చును.** ఆస్తి వివరాలు మరియు ఆస్తి ఫొటోగ్రాఫ్ మరియు వేలం నిబంధనలు మరియు షరతుల కోసం దయచేసి **https://ibapi.in**ను సంప్రదించండి. మరియు ఈ పోర్టల్‌కు సంబంధించిన వివరణలకోసం హెల్ప్‌లైన్ నెంబర్ '18001025026' మరియు '011-41106131' నందు సంప్రదించండి. **https://ibapi.in** మరియు **www.mstcecommerce.com**లో వెబ్‌సైట్‌లోని ఆస్తికోసం చూస్తున్నప్పుడు పైన పేర్కొన్న ఆస్తి ఐడి నెంబర్‌ను ఉపయోగించి బిడ్డర్లు చూడగలరు.

ప్రదేశం : విశాఖపట్నం
తేది : 10-11-2023

సం/- అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్, విశాఖపట్నం

# మళ్లీ జగనే కావాలి

## సంక్షేమ పథకాల రూపంలోనే చౌడపల్లి సచివాలయం-1కు ఖర్చు చేసింది రూ.25 కోట్లకు పైబడే: వైఏపీనీడ్స్ జగన్ కార్యక్రమంలో ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి



పాడేరు,నవంబర్10, ప్రభాతవార్త

మాకు మళ్ళీ జగనే సీఎంగా కావాలి. సంక్షేమ, అభివృద్ధి పాలనతో రాష్ట్రాన్ని స్వర్ణయగంగా మార్చిన వైఎస్ జగన్మోహన్ రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి కావాలని పాడేరు నియోజకవర్గ ప్రజలు ముక్తకంఠంతో కోరుకుంటున్నారు అని పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. చింతపల్లి మండలం చౌడపల్లి గ్రామ సచివాలయం-1లో శుక్రవారం ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి పల్లెకు పోదాం కార్యక్రమాలను కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సచివాలయం పరిధిలో 32 సంక్షేమ పథకాల రూపంలో ఆర్థిక సహకారం అందించిన వివరాలను గణాంకాలతో సహా కూడిన బోర్డును ఏర్పాటు చేశారు. అనంతరం వైఎస్ఆర్సిపి జెండా పతాకావిష్కరణను నిర్వహించారు. ప్రజలతో కలిసి వివిధ కులాల పెద్దలు, గ్రామ పెద్దలు, నాయకులు అందరితో కలిసి సమావేశం నిర్వహించి అక్కడ జరిగిన అభివృద్ధిని వివరించి ఇంకా చేపట్టి తెలిసిన అభివృద్ధి కార్యక్రమాలపై ఆరా తీశారు. అనంతరం సాహఫంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో భాగ్యలక్ష్మి మాట్లాడుతూ నాలుగున్నరేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం చేసిన సంక్షేమాన్ని ప్రతి ఒక్కరూ చూడండి. ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందిస్తూ అభివృద్ధి పనులు చేపట్టారు. గ్రామంలో వేలకోట్ల సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు మహా యజ్ఞంలా సాగే సంక్షేమ సారథి జగన్మోహన్ రెడ్డికే పట్టం కట్టాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ పంచాయితీ సచివాలయంలో జరిగిన అభివృద్ధిని ఎమ్మెల్యే వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గెమ్మిలి లలిత, స్థానిక ఎంపిటిసి మీనా కుమారి, ఎంపీపీ కోరాబు అనూషా దేవి, జడ్పిటిసి పోతురాజు బాలయ్య పడాల్, మండల అధ్యక్షులు మోరి రవి, మండల కన్వీనర్ పాంగి గుణ బాబు, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ మీరా, సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు దురియా పుష్పలత, చింతపల్లి ఎంపిటిసి పద్మ, కోఆప్షన్ సభ్యులు నాజర్ వలి, సచివాలయ కన్వీనర్లు వంతల చైతన్య, కోరాబు కరుణవిధి, లోచలి రాజారావు, వంతల దాసు బాబు, వైఎస్ఆర్సిపి నాయకులు సింహాచలం సాగిన గంగన్న పడాల్, లకే కార్తీక్, అరడా గంగన్న దొర, మత్సలింగం పడాల్, అర్జున్, కొర్ర బాలరాజు, గృహసారథులు, వాలంటీర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జాతీయ ఆర్చరీ పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించిన బైరాగి నాయుడుకు ఘన స్వాగతం

## యువత పాడేరులో విజయోత్సవ ర్యాలీ



పాడేరు,నవంబర్10, ప్రభాతవార్త

జాతీయ ఆర్చరీ పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించి స్వగ్రామం విచ్చేసిన గోల్డ్ మెడలిస్ట్ గెమ్మెలి బైరాగినాయుడుకు అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రంలో యువత, క్రీడాకారులు, కుటుంబ సభ్యులు, మిత్రులు శుక్రవారం పాడేరులో ఘనంగా స్వాగతం పలికారు. ఇటీవల గోవాలో జరిగిన 37వ జాతీయ క్రీడల్లో అల్లూరి సీతారామరాజు జిల్లా, పాడేరు మండలం, సుండ్రుపుట్టు గ్రామానికి చెందిన గెమ్మెలి బైరాగినాయుడు ఆర్చరీలో స్వర్ణ పతకాన్ని సాధించాడు. ఆంధ్రప్రదేశ్ తరపున ఆర్చరీలో పాల్గొన్న గెమ్మెలి బైరాగినాయుడు గోల్డ్ మెడల్ సాధించాడు. 37వ నేషనల్ గేమ్స్ ఆఫ్ ఇండియాగా పిలవబడే ఈ నేషనల్ గేమ్స్ గోవాలో అక్టోబర్ 25న ప్రారంభం కాగా నవంబర్ 9వ తేదీ వరకూ జరిగాయి. అదే సమయంలో రెక్కాడితే గానీ డొక్కాడని సామాన్య గిరిజన కుటుంబానికి చెందిన బైరాగినాయుడు తల్లిదండ్రులు గెమ్మెలి రాజంనాయుడు, సత్యవతి పాడేరు మండలం సుండ్రుపుట్టు గ్రామానికి రెండు దశాబ్దాల క్రితం బ్రతుకుతెరువు కోసం జి.మాడుగుల నుండి వలస వచ్చారు. గెమ్మెలి రాజంనాయుడు, సత్యవతిలకు ముగ్గురు సంతానం, వీరు కూలీ పనికి వెలితేనే పూట గడిచేది. ఈ దంపతుల మూడవ సంతానం గెమ్మెలి బైరాగినాయుడు. చదువుతో పాటుగా క్రీడల పట్ల చిన్ననాటి నుంచి మక్కువగా ఉండే బైరాగినాయుడు ఆర్చరీ ఎన్.ఐ.స్ క్వాలిఫైడ్ కోచ్ అడపా సుధాకర్ నాయుడు ఆధ్వర్యంలో శిక్షణ పొందాడు. గతంలో 2015 సంవత్సరంలో కేరళలో జరిగిన 35వ జాతీయ క్రీడల్లో గెమ్మెలి బైరాగినాయుడు గోల్డ్ మెడల్ సాధించి మన్యం కీర్తిని చాటి చెప్పాడు. తాజాగా గోవాలో జరిగిన 37వ జాతీయ క్రీడల్లో ఆర్చరీలో స్వర్ణ పతాకాన్ని సాధించాడు. 2018 ఓపెన్ డీఎస్సిలో స్పోర్ట్స్ కోటాలో ఉపాధ్యాయునిగా ఎంపికయ్యాడు బైరాగినాయుడు. అనంతగిరి మండలం పినకోట పంచాయతీ దాయత్రి ఎలిమెంటరీ పాఠశాలలో ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్న బైరాగినాయుడు గతంలో పాడేరులో ఏర్పాటు చేసిన ఆర్చరీ అకాడమిని తెరిస్తే గిరిజన క్రీడాకారులకు ఉపయోగకరంగా ఉంటుందని, తాను శిక్షణ ఇస్తానని తెలిపారు. రెండవ పర్యాయం బంగారు పతకం సాధించి మన్యానికి సగర్వంగా విచ్చేసిన బైరాగినాయుడుకు గిరి యువత ఘనంగా స్వాగతం పలికి, అల్లూరి జిల్లా కేంద్రంలో యువత భారీ ర్యాలీ తీశారు. ఆర్చరీ విజేతకు మాజీ ఎమ్మెల్యే ఈశ్వరి పలువురు సన్మానించారు. ఈ కార్యక్రమంలో వందేమాతరం శ్రీనన్న టీమ్ తదితరులు పాల్గొన్నారు.

# మహాశక్తి పథకం మహిళలకు ఒక వరం : మండల టిడిపి అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాసరావు

మునగపాక, నవంబర్ 10, ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన మహాశక్తి పథకం మహిళలకు ఒక వరం అని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దొడ్డి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని నాగులపల్లి గ్రామంలో నియోజకవర్గ ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావు ఆదేశాలు మేరకు బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. దొడ్డి శ్రీనివాసరావు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు మహానాడులో ప్రవేశపెట్టిన పథకాల ద్వారా ప్రజలకు మరింత సంక్షేమ ఫలాలు అందుతాయని, మహాశక్తి ఈ పథకం ఎంతో ఉపయోగపడుతుందని 18 సం.ల నిండిన ప్రతి మహిళకు నెలకు 1500 రూపాయలు చొప్పున ఇస్తారని అన్నారు. సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తారని, జిల్లా పరిధిలో మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం కల్పిస్తారని అన్నారు.బీసీలందరికీ రక్షణ చట్టం తెచ్చి,బీసీ సాధికారతను కాపాడుతారని అన్నారు. ప్రతి అన్నదాతకు సంవత్సరానికి పెట్టుబడి సాయం కింద 20 వేల రూపాయలు ఇస్తారని తెలిపారు. చంద్రబాబు నాయుడు భవిష్యత్తు ఉద్దేశించి దూర దృష్టితో ఆంధ్ర రాష్ట్రం ఆర్థికంగా ఉండాలంటే ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలన్న దానిపై ముందస్తు ప్రణాళికని సిద్ధం చేస్తారని అన్నారు. ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంలో గాని, యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో, రాష్ట్రంలో పరిశ్రమల రావడానికి గాని ఎంతగానో కృషి చేస్తారని అన్నారు. 2024లో చంద్రబాబును ముఖ్యమంత్రి చేయాలని కోరారు.మండల బిటిడిపి ఇన్చార్జ్ శరగడం యోగి నాగేశ్వరరావు, యూనిట్ ఇంచార్జ్ పి రాజ నాయుడు, తోటాడ గ్రామ శాఖ సెక్రెటరీ పి మురళి, భూత్ ఇన్చార్జిలు దొడ్డి వేల వెంకటరావు, కొంతాల రమేష్, మళ్ల అప్పలనాయుడు, రాపేటి శ్రీను దొక్కా శివకుమార్, పి శివ, నేల పిల్లి గంగా రాజు,కదులూరి శంకర్, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# విశాఖ నగరంలో తగ్గిన రహదారి ప్రమాదాలు



మాధవధార, నవంబర్ 10, ప్రభాతవార్త

రహదారి రవాణా, జాతీయ రహదారులు శాఖ భారత ప్రభుత్వం భారతదేశంలో జరిగిన రోడ్డు ప్రమాదాలు 2022 నివేదిక ప్రకారం విశాఖ నగరంలో ప్రమాదాలు గణనీయంగా తగ్గాయి. నివేదిక ప్రకారం 10 లక్షల పైన జనాభా కలిగిన నగరాలలో 34.5% ప్రమాదాలను తగ్గించడం ద్వారా విశాఖ నగరం దేశంలోనే అగ్ర స్థానంలో నిలిచింది. 2021లో విశాఖ నగరంలో 2339 ప్రమాదాలు జరుగగా, 2022లో 1531 ప్రమాదాలు మాత్రమే జరిగాయి. దేశంలో అత్యధిక ప్రమాదాలు జరిగిన 50 నగరాలలో, విశాఖ నగరం 2021లో (2339) 7వ స్థానంలో నిలవగా, 2022లో (1531) 808 ప్రమాదాలు తగ్గించడం ద్వారా 22వ స్థానంలో నిలిచింది (34.5%) అలాగే 2021లో 368 రహదారి ప్రమాద మరణాలు (15వ స్థానం) జరుగగా, 2022లో 358 (18వ స్థానం) నమోదయ్యాయి. అలాగే ప్రమాదాలలో గాయపడిన వారి సంఖ్య 2021లో 1533 (14వ స్థానం) కాగా, 2022లో 1288 (22వ స్థానం)గా నమోదయ్యాయి. 31.4% ప్రమాదాలు తగ్గడంలో చెన్నై 2వ స్థానంలో, 28.4% ప్రమాదాలు తగ్గడంలో పాట్నా 3వ స్థానం, 15% ప్రమాదాల తగ్గడంలో ముంబాయి 4వ స్థానంలో నిలిచాయి. నగరంలో 1531 ప్రమాదాలలో అత్యధికంగా 1228 (83.14%) ప్రమాదాలు అతివేగం కారణంగా జరుగగా, ఈ ప్రమాదాలలో 301 మంది మరణించగా 1842 మంది గాయపడడం జరిగింది. విశాఖ నగరంలో రాంగ్ రూట్ లో వాహనాన్ని నడపడం ద్వారా 27 ప్రమాదాలు జరుగగా 9 మంది మరణించగా, మరో 26 మంది గాయపడ్డారు. ప్రమాదాలలో అత్యధికంగా 1017 ప్రమాదాలు సరళ రహదారి (స్ట్రయిట్ రోడ్డు)పై జరుగగా, 111 ప్రమాదాలు రోడ్ల మలుపుల్లో, 473 కూడళ్ల వద్ద, (నాలుగు రోడ్లు, 7 మరియు జంక్షన్లు) 11 ప్రమాదాలు కల్వర్టులపై జరిగాయి. ద్విచక్ర వాహన ప్రమాదాలు అత్యధికంగా నమోదు ప్రమాదాలు, 179 మరణాలు, గాయపడిన వారు 748), ఆటోలు (51 మరణాలు, లారీలు (30 ప్రమాదాలు, 7 మరణాలు, బస్సులు (18 ప్రమాదాలు, 4మరణాలు, తర్వాత స్థానంలో ఉన్నాయి. 418 ప్రమాదాలలో 105 మంది పాదచారులు ప్రాణాలు కోల్పోయారు. జిల్లా కలెక్టర్, రహదారి భద్రత కమిటీ చైర్మన్ వారి ఆధ్వర్యంలో తరచుగా రహదారి భద్రతా కమిటీ సమావేశాలలో నిర్వహించగా రహదారుల విస్తరణ, స్పీడ్ బ్రేకర్లు, సిగ్నల్స్ ఏర్పాటు, కూడళ్ల అభివృద్ధి, ఇతర రహదారి అభివృద్ధి కార్యక్రమాలకు సుమారుగా రూ.21 కోట్లు ఖర్చు పెట్టడం జరిగింది. అంతేకాకుండా పోలీసు, రవాణా శాఖ ఆధ్వర్యంలో డ్రంక్ ఎండ్ డ్రైవ్, ఓవర్ స్పీడ్, ఇతర రహదారి భద్రతా నిబంధనల ఉల్లంఘనలపై ప్రతి రోజు కేసుల నమోదుతో పాటు 4200 పైగా డ్రంక్ ఎండ్ డ్రైవ్ కేసులు నమోదు చేసి రూ.5 లక్షల వరకు జరిమానా విధించడం జరిగింది. అంతేకాకుండా పోలీసు, రవాణా శాఖ ఆధ్వర్యంలో ప్రధాన కూడళ్ళు, కాలేజీలు, స్కూళ్లలో అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. అలాగే ప్రమాదాలలో గాయపడిన క్షతగాత్రులను 108, ప్రైవేటు అంబులెన్సుల ద్వారా గోల్డెన్ అవర్‌లో ఆసుపత్రులకు తరలించడానికి కృషి చేస్తున్నామని తెలియచేయడమైనది. రహదారి ప్రమాదాలలో గాయపడిన క్షతగాత్రులను రక్షించినవారికి రూ.5వేల రివార్డు అందజేయడం జరుగుతుంది. జిల్లాలో రహదారి ప్రమాదాలను పూర్తిగా లేకుండా చేసేందుకు విజన్ జీరో అనే నినాదంతో పని చేస్తున్న రవాణా, పోలీసు శాఖలకు ప్రజలు సహకరించాలని కోరడమైనది.

# ఔటర్ రింగ్ రోడ్డు ప్రారంభం



మునగపాక, నవంబర్ 10, ప్రభాతవార్త

మండలంలోని తోటాడ పంచాయతీ గవర్ల అనకాపల్లి గ్రామంలో ఆవ కాలువకు ఆనుకొని నిర్మించిన ఓటర్ రింగ్ రోడ్డు, స్మశాన వాటిక అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం సర్పంచ్ దొడ్డి మంగవేణి కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ మళ్ళ జయలక్ష్మి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రజల భాగస్వామ్యం ఉన్నప్పుడే అభివృద్ధి అనేది సాధ్యపడుతుందని అన్నారు. ఆరు లక్షలతో స్మశాన వాటిక అభివృద్ధి, మరో ఆరు లక్షలతో రింగ్ రోడ్డు నిర్మాణం చేయడం చూస్తుంటే వైసీపీ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమానికి ఏ విధంగా ప్రాధాన్యత ఇస్తుందో ఇట్టే అర్ధమవుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటీసీ పెంటకోట సోమ సత్యనారాయణ, ఎంపీటీసీలు కాండ్రేగుల వెంకటలక్ష్మి, మద్దాల వీరునాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు ఆడారి గణపతి అచ్చియ్యనాయుడు, కోశాధికారి మళ్ళ ఈశ్వరరావు,వైసీపీ నేతలు షేక్ ఇస్మాయిల్, దొడ్డి బాలాజీ, సచివాలయ కన్వీనర్లు పొలమరశెట్టి జగదీష్ బాబు, పి గంగాజీ, గుత్తేదారులు ఆర్ రవి, ఎం ఎన్ నాయుడు, డి బుజ్జి, పి గంగాజీ, ఎం ప్రసాద్, పి సంతోష్, వార్డు సభ్యులు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# రింతాడ సచివాలయంలో పల్లెకు పోదాం కార్యక్రమం

## పంచాయితీలో నాలుగేళ్లలో రూ.33కోట్ల 48 లక్షలు లబ్ధి ప్రజలకు చేకురింది : సర్పంచ్ బొబ్బిలి లక్ష్మి

గూడెంకొత్తవీధి నవంబర్ 10 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అనేక సంక్షేమ పథకాల ద్వారా రింతాడ పంచాయతీ పరిధిలో ప్రజలకు 33 కోట్ల 48 లక్షల రూపాయలు లబ్ధి చేకూరిందని సర్పంచ్ బొబ్బిలి లక్ష్మీ అన్నారు.శుక్రవారం రింతాడ పంచాయితీలో పల్లెకు పోదాం కార్యక్రమన్ని సర్పంచ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథులుగా ఎంపీపీ బోయిన కుమారి, అల్లూరి జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు బొబ్బిలి లక్ష్మణ్ హాజరయ్యారు. ఈఓ పిఆర్డి పాపారావు నోడల్ ఆఫీసర్‌గా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో రింతాడ సచివాలయాల్లో గత నాలుగు సంవత్సరాలుగా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అభివృద్ధి పథకాలను గురించి వివరించటం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రింతాడ పం చాయితీల పరిధిలో ప్రజలకు గత నాలుగేళ్లలో ప్రభుత్వం 33 కోట్ల 48 లక్షలు వరకు లబ్ధి చేకూర్చిందని వివరించారు. ప్రజలకు అందిస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను వివరిస్తూ అర్హత ఉండి సంక్షేమ పథకాలు పొందని వారందరికీ లబ్ధి చేకూర్చాలని తెలిపారు. స్థానిక ఎంపీటీసీలు కిల్లో ఈశ్వరమ్మ, కన్వీనర్లు, వైసీపీ సీనియర్ నేతలు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు వాలంటీర్లు, పాల్గొన్నారు.

# సంస్థ కాలనీలో నాలుగు లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణం

## కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించిన ఎంపీపీ బోయిన కుమారి, ఎస్టీ సెల్ అధ్యక్షులు బొబ్బిలి లక్ష్మణ్



గూడెంకొత్తవీధి, నవంబర్ 10, ప్రభాతవార్త

మండలంలో పూజారిపాకలు సంస్థ కాలనీలో సుమారు నాలుగు లక్షల రూపాయల వ్యయంతో మంజూరైన సీసీ రోడ్డు నిర్మాణానికి ఎంపీపీ బోయిన కుమారి అల్లూరి జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు బొబ్బిలి లక్ష్మణ్ శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు నిర్విరామంగా అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని దీనిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని రాబోయే ఎన్నికల్లో మళ్లీ వైయస్సార్సీపి నే గెలిపించే విధంగా ప్రజలు ముందుకు రావాలని ఎంపీపీ బోయినకుమారి కోరారు. ఈ సందర్భంగా అల్లూరి జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు బొబ్బిలి లక్ష్మణ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో రకాల అభివృద్ధి సంక్షేమ పథకాలను నిరంతరం అమలు చేస్తూ ముందుకు వెళుతుందని అటువంటి ప్రభుత్వాన్ని మళ్లీ గెలిపించుకునే బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుభద్ర, ఎంపీటీసీలు వైసిపి నాయకుడు అరుణ్ కుమార్, కోఆప్షన్ సభ్యులు షేక్ దావూద్, కృప తదితరులు పాల్గొన్నారు.

# టూరిజం కార్మికుల సమ్మె విరమణకు అధికారులు చేసిన చర్చలు విఫలం

## నేటినుండి సమ్మెకు టూరిజం కార్మికులు పిలుపు

అరకులోయ, నవంబరు 10, ప్రభాతవార్త



టూరిజం కార్మికులు తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ ఈనెల 11వ తేదీ శనివారం నుండి చేపట్టనున్న సమ్మెను విరమించేందుకుగాను శుక్రవారం ఉదయం నుండి సాయంత్రం వరకు టూరిజం కార్మికులు, సంఘ నాయకులు, అనంతగిరి జడ్పిటిసి సభ్యులు దిసరి గంగరాజుతో టూరిజం రీజనల్ డైరెక్టర్ శ్రీనివాస్, డివిజనల్ మేనేజర్ హరిత జరిపిన సుదీర్ఘ చర్చలు విఫలం అయ్యాయి. దీంతో శనివారం ఉదయం 6 గంటల నుండి టూరిజం కార్మికులు సమ్మె బాట పడుతున్నట్లు టూరిజం కార్మికుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గంగ రాజు, అల్లూరి సీతారామరాజు జిల్లా అధ్యక్షులు ఆర్ఆర్‌వి నరసింహ (రాజు), కార్యదర్శి అంజలి రావు, రాష్ట్ర జనరల్ సెక్రెటరీ బాబురావు తదితరులు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టూరిజం కార్మికుల డిమాండ్లు సాధనకై టూరిజం అధికారులతో జరిపిన చర్చలు విఫలం కావడంతో శనివారం ఉదయం నుండి సమ్మె బాట పడుతున్నట్లు వారు స్పష్టం చేశారు. టూరిజం కార్మికులు న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలని కోరుతూ కోరుతూ గత నెల 7న సమ్మె నోటీసును యాజమాన్యానికి అందించడం జరిగిందన్నారు. అయితే టూరిజం అధికారులు, ప్రజా ప్రతినిధులు తమ సమస్యల పరిష్కారానికి గడువు కావాలని అడగడంతో ఇంతవరకు వేచి చూశామన్నారు. అయితే ఉదయం నుండి సాయంత్రం వరకు టూరిజం అధికారులతో జరిగిన సుదీర్ఘ చర్చల్లో తమకు న్యాయం జరగకపోవడంతో నేటి నుండి సమ్మె బాట పడుతున్నట్లు తెలియజేశారు. తమ కోరికలు గొంతెమ్మ కోరికలు కావని, న్యాయమైన కోరికలని వారు చెప్పారు. టూరిజం కార్మికుల డిమాండ్లు నెరవేర్చే వరకు తమ సమ్మె కొనసాగుతుందని వారు చెప్పారు. కార్మికుల డిమాండ్లపై గతంలో కూడా పలు దఫాలు అధికారులు ప్రజాప్రతినిధులతో చర్చలు జరిగినప్పటికీ ఫలితం లేకపోవడంతో తప్పనిసరి పరిస్థితులలో సమ్మెకు వెళ్తున్నట్లు వారు స్పష్టం చేశారు. కాగా టూరిజం కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, 2010 లో టూరిజం కార్పొరేషన్ యాజమాన్యం చేసిన ఒప్పందం అమలు చేయాలని, కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ కార్మికులందరికీ హెచ్ ఆర్ పాలసీ అమలు చేయాలని, సర్వీస్ మరియు క్వాలిఫికేషన్ పద్ధతిలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలుచేసి, కాంట్రాక్టు మరియు ఔట్సోర్సింగ్ కార్మికులకు పదోన్నతి కల్పించాలని, డైలీ వేజ్ కార్మికులందరినీ అప్కాసులో కలపాలని, కార్పొరేషన్‌లో పనిచేస్తున్న కార్మికులందరికీ గ్రాడ్యుటీ అమలు చేయాలన్న డిమాండ్లు సాధన కై కార్మికులు సమ్మెబాట పడుతున్నారు. ఇదిలా ఉండగా అల్లూరి సీతారామరాజు జిల్లాలో అనంతగిరి మండలంలో మూడు, అరకులోయ మండలంలో రెండు, లంబసింగిలో ఒక టూరిజం యూనిట్ ఉండగా వాటిలో 300 మంది కాంట్రాక్టు, డైలీ వేజ్, మేన్ పవర్ కార్మికులు పనిచేస్తున్నారు. ఈ కార్యక్రమంలో టూరిజం కార్మికులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్‌కి జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమం


యలమంచిలి, నవంబర్ 10, ప్రభాతవార్త



యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో ఎన్టీఆర్ కాలనీ సచివాలయంలో శుక్రవారం ఆంధ్రప్రదేశ్‌కి జగన్ ఎందుకు కావాలంటే అనే కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రమా కుమారి, వైస్ చైర్మన్ గుప్త ఎలమంచిలి వైఎస్ఆర్సిపి పట్టణ అధ్యక్షుడు ఎర్రయ్యదొర మున్సిపల్ కమిషనర్ కొండలరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఎన్టీఆర్ కాలనీ సచివాలయ పరిధిలో ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు అభివృద్ధి కార్యక్రమాలు గురించి పూర్తిగా విశ్లేషించారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత సచివాలయాలు ఏర్పాటు చేసిన తర్వాత ప్రతి సచివాలయంలోని డిస్ప్లే బోర్డును ఏర్పాటు చేశారు. ఈ బోర్డులో సచివాలయ పరిధిలో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు వార్డు అభివృద్ధి గురించి పూర్తిగా పొందుపరిచారు. మున్సిపల్ చైర్‌పర్సన్ రమా కుమారి మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందేటట్లు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వంలో ఏ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరాలంటే ఎన్నో ప్రయాసలో వ్యత్యాశలు గురు కావాల్సి వచ్చేదని కానీ జగన్ ముఖ్యమంత్రి అయ్యాక సచివాలయ వ్యవస్థ ద్వారా వాలంటీర్ వ్యవస్థ ద్వారా నేరుగా లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు చేరుతున్నాయని దీనివల్ల రాబోయే రోజుల్లో కూడా ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని ఎన్నుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. వార్డ్ కౌన్సిలర్లు సచివాలయ సిబ్బంది వాలంటీర్లు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# కే.అగ్రహారంలో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారంటీ

మాడుగుల నవంబర్ 10, ప్రభాతవార్త



కె కోటపాడు మండలం కె సంతపాలెం పంచాయతి, కవికొండల అగ్రహారం గ్రామం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో జరిగిన బాబు షూరిటీ భవిష్యత్తు గారంటీ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. మాడుగుల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు పైలా ప్రసాదరావు ఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో టిడిపి గెలుపు ఖాయమని, చంద్రబాబు ముఖ్యమంత్రి అయి రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడిపిస్తారని అన్నారు.టిడిపి మేనిఫెస్టో అంశాలను వివరించారు. వైకాపా ప్రభుత్వ అనాలోచిత విధానాలు, కక్షసాధింపులతో ప్రజలు విసిగిపోయారని అన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి ఇంచార్జి పివిజి కుమార్,మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రొంగలి మహేష్, క్లస్టర్ ఇంచార్జి కన్నూరు సూర్యనారాయణ, యూనిట్ ఇంచార్జి రెడ్డి ప్రభాకర్, వెన్నెల అప్పారావు,ఆదిరెడ్డి రమణ, కొల్లి వెంకటరమణ, సింహాద్రప్పుడు, పైలా సోమునాయుడు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వాకాడ చిన్న, చల్లా రామునాయుడు, పోల్ మేనేజ్మెంట్ ఇంచార్జి జురెడ్డి రాము, జనసేన నాయకలు చుక్క నారాయణమూర్తి, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రపంచ దేశాలు ఆయుర్వేదం వైద్యం వైపు చూస్తున్నాయి

## కేరళ ఆయుర్వేద వైద్య సంచాలకులు డా.పిఎమ్ఎస్ రవీంద్రనాథ్

## -శ్రీ ప్రకాష్‌లో ఘనంగా ధన్వంతరి జయంతి వేడుకలు



పాయకరావుపేట,నవంబర్ 10,ప్రభాతవార్త

ప్రపంచ దేశాలు నేడు ఆయుర్వేదం వైద్యం వైపు చూస్తున్నాయని కేరళ రాష్ట్రం పూంతోట్టం ఆయుర్వేద ఆశ్రమం ఫౌండర్, ప్రముఖ ఆయుర్వేద వైద్య సంచాలకులు డా.పిఎమ్ఎస్ రవీంద్రనాథ్ తెలిపారు. జాతీయ ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా ఆయుర్వేద మూల పురుషుడు ధన్వంతరి జయంతి వేడుకలలో భాగంగా స్థానిక శ్రీ ప్రకాష్ ఆయుర్వేద ఆసుపత్రిలో శ్రీ ప్రకాష్ ఆయుష్ చారిటబుల్, రీసెర్చ్ ట్రస్ట్ ఫౌండర్ ట్రస్టీ సిహెచ్.వికె నరసింహారావు,రామసీత దంపతుల ఆధ్వర్యంలో సిబ్బంది శుక్రవారం వేద పండితుల శాస్త్రోక్త మంత్రోచ్ఛారణల నడుమ ధన్వంతరి హోమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డా.పిఎమ్ఎస్ రవీంద్రనాథ్ మాట్లాడుతూ ఆయుర్వేదం మన పూర్వీకులు మనకిచ్చిన గొప్ప సంపదని అన్నారు. మనిషి ఆరోగ్యకరమైన జీవన విధానానికి దారిచూపే మంచి ఆయుధం అన్నారు. ప్రపంచ దేశాలు కూడా నేడు ఆయుర్వేద వైద్య ఆవశ్యకతను గుర్తించి ఈ వైద్య విధానానికి మరింత ప్రాధాన్యతనిస్తున్నాయని తెలిపారు. శ్రీ ప్రకాష్ ఆయుష్ ట్రస్ట్ ఫౌండర్ ట్రస్టీ సిహెచ్.వికె. నరసింహారావు మాట్లాడుతూ కేరళ రాష్ట్రంలో ప్రసిద్ధి చెందిన ఆయుర్వేద వైద్యాన్ని ఇక్కడ పరిసర ప్రాంత ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశ్యంతో ఇక్కడ ఆయుర్వేద చికిత్సాలయాన్ని స్థాపించి వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా శ్రీ ప్రకాష్ ఆయుష్ చారిటబుల్,రీసెర్చ్ ట్రస్ట్ ఫౌండర్ ట్రస్టీ సిహెచ్.వికె నరసింహారావు ఆయుర్వేద వైద్య రంగంలో విశిష్ట సేవలందించిన ప్రముఖ ఆయుర్వేద వైద్యులు, భారతదేశంలో ప్రముఖ అష్ట వైద్యశాలగా గుర్తింపు పొందిన కేరళలోని పూంతోట్టం ఆయుర్వేద ఆశ్రమమం ఫౌండర్, మెడికల్ డైరెక్టర్ డాక్టర్ పిఎమ్ఎస్ రవీంద్రనాథ్ సహా తమిళనాడు రాష్ట్రం కోయంబత్తూరులోని సాయిగ్రామ్ ఆయుర్వేద హాస్పిటల్, రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ ప్రధాన కార్య నిర్వహణ అధికారి డా.ఆలపాటి రాజేంద్రప్రసాద్‌లను ఘనంగా సన్మానించారు. ధన్వంతరి జయంతి రోజున ఆయుర్వేదంలో విశిష్ట సేవలందించిన ఆయుర్వేద నిపుణులను సన్మానించడం ఆనందదాయకమని ఆయుష్ చారిటబుల్, రీసెర్చ్ ట్రస్ట్ ఫౌండర్ ట్రస్టీ సిహెచ్.వికె నరసింహారావు అన్నారు. శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల సంయుక్త కార్యదర్శి సి.హెచ్.విజయ్ ప్రకాష్, సమీరా, దంపతులు, ఉపాధ్యాయ సిబ్బంది, శ్రీ ప్రకాష్ ఆయుర్వేద చికిత్సాలయ ప్రధాన వైద్యులు డాక్టర్ రమేష్ బాబు, సిబ్బంది తుని, పాయకరావుపేట పట్టణాలకు చెందిన ప్రముఖులు, ఆయుర్వేద ప్రియులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక హోదా సాధన కోసం కలిసికట్టుగా ఉద్యమిద్దాం : దేవరపల్లి

నక్కపల్లి,నవంబర్ 10, ప్రభాతవార్త



ప్రత్యేక హోదా సాధన కోసం పార్టీలు, ప్రజా సంఘాలు ప్రజాపక్షంగా కదలి రావాలని ఉత్తరాంధ్ర జిల్లాల పర్యటనలో భాగంగా జై ఆంధ్ర ఉద్యమ నేత ఐపిసి, ఐపిటియుసి రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి మహేష్ పిలుపునిచ్చారు. మండలంలోని వేంపాడు గ్రామంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రగతి ప్రత్యేక హోదా విభజన చట్టం హామీలతోనే ముడిపడి ఉందని దానికోసం ఎంతటి త్యాగాలకైనా సిద్ధంగా ఉన్నామని అన్నారు. మోడీ పది సంవత్సరాలు ప్రత్యేక హోదా కల్పిస్తామని తిరుపతి బహిరంగ సభలో ఇచ్చిన హామీకి పది సంవత్సరాలు నిండాయని ప్రధాని ఏపీకి ఇచ్చిన హామీ నిలబెట్టుకోలేకపోయారని హోదా సాధిస్తా పార్లమెంటు సీట్లు ఇమ్మని ఒకసారి అవకాశం ఇమ్మని హోదా సాధించలేని సీఎం జగన్మోహన్ రెడ్డి తను ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేకపోయారని అన్నారు. అమరావతి రాజధాని అని చెబుతూ రాజధాని నిర్మాణం చేయకుండా ఆదాయ వనరులతో ఎపి రాష్ట్రాన్ని బలోపేతం చేయకుండా రాష్ట్ర అభివృద్ధి లేని రాష్ట్రంగా అప్పులు ఊబిలోకి నెట్టేసారని అన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులను పరిశ్రమలను ప్రోత్సహించే విధానాలు లేకపోయినా పాత పరిశ్రమలను కొనసాగించే పరిస్థితి లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తంచేశారు. ఇలాంటి పరిస్థితులే కొనసాగితే పరిశ్రమలకు ఉచిత విద్యుత్ అందించవలసిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. రాష్ట్ర ప్రజల అభివృద్ధి కోసం ప్రజా పక్షంగా ప్రశ్నిస్తే వేధింపులు కక్షపూరిత చర్యలకు పోలీసులను ఉపయోగిస్తున్నారని అన్నారు. విభజనతో వచ్చిన విద్యాలయాలకు నిధులు కేటాయించాలని భవన నిర్మాణాలు పూర్తి చేసి వెంటనే సిబ్బందిని అధ్యాపకుల నియమాలు జరిగేలా సీఎం కేంద్రంపై పోరాడాలని అన్నారు. తెలంగాణ కన్నా వెనకబడి ఉన్న ఉత్తరాంధ్రా సీమాంధ్రా జిల్లాల బుందేలఖండ్ తరహా ప్యాకేజీని కల్పిస్తే ఈ జిల్లాలకు ఇచ్చినట్టే ఇచ్చి ఏకపక్షంగా వెనక్కి కేంద్రం తీసుకుంటే సీఎం మాట్లాడలేకపోయారని అన్నారు. ఇలాంటి సీఎం ఉన్నా లేకపోయినా ఒకటేనని అన్నారు. అఖిలపక్షం వేయమని అడుగుతున్నా రాష్ట్రం పట్ల రాష్ట్ర ప్రజల పట్ల నిరంకుసత్వాన్ని ప్రదర్శిస్తున్న సీఎం జగన్ మోహన్ రెడ్డిని గద్దె దింపుతామని అన్నారు. అన్ని పార్టీలను సంఘాలను కలుపుకొని ప్రజాపక్షంగా డిసెంబరు 28న బహిరంగ సభ నిర్వహిస్తున్నామని అన్నారు. దానిలో భాగంగా రాష్ట్ర పర్యటన జరుగుతుందని ఇంటికొకరుగా కదిలి వచ్చి బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో, జై ఆంధ్ర జేఏసీ అధికార ప్రతినిధి గోరింత అప్పలరాజు, అనకాపల్లి జిల్లా జేఏసీ చైర్మన్ దూలపల్లి నాగేశ్వరరావు ఏపీ ఎస్సీ ఎన్జీవో, ఎఫ్ పి ఓ ప్రెసిడెంట్ గట్టెం నానాజీ, గ్రామ కమిటీ ప్రెసిడెంట్ పెదపూడి అప్పారావు, గోరింట రమణ, బోడపాటి ఆంటోని, దేవా భక్తుల డానియల్, కాండ్రకోట సింహాచలం, కాండ్రకోట దేవుడు, కుందేటి సత్యనారాయణ ఎఫ్‌పిఓ ఉప సర్పంచ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# వైకాపా ప్రభుత్వ తీరుతో రైతాంగం అస్తవ్యస్తం


ఎస్.రాయవరం, నవంబరు 10, ప్రభాతవార్త



సైకో జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో రైతన్నల బ్రతుకు కూలి బ్రతుకుగా మారిందని తెదేపా మహిళా అధ్యక్షురాలు, పొలిట్ బ్యూరో సభ్యురాలు, మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత అన్నారు. శుక్రవారం ఉదయం సైతారుపేట గ్రామం నుండి యస్ రాయవరం వరకు పాదయాత్ర చేపట్టారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ కరువుతో అల్లాడుతున్న రైతాంగానికి తెదేపా పార్టీ అండగా ఉంటుందన్నారు. సాగునీరు రాక రైతాంగం అల్లాడుతున్నారని, సాగు నీరు వచ్చేందుకు దోహదపడే వరహానదిలోని గ్రోయిన్లు శిధిలావస్థకు చేరడంతో పంటకు నీరందక ఎండిపోతున్నా పట్టించుకునే నాధుడే లేడన్నారు. ఎకరాకు ముప్పై వేల రూపాయలు పెట్టుబడి పెడితే ఇరవై బస్తాలు దిగుబడి రాని పరిస్థితి ఉందన్నారు. అప్పుల బాధతో రైతులు ఆత్మహత్య చేసుకుంటే ఆ రైతుకు పరిహారం ఇవ్వాలని, ఈ ప్రభుత్వం ఏదో జబ్బుతో చనిపోయాడంటూ ప్రచారం చేయడం బాధాకరమన్నారు. 2019 నుండి రైతులు దీనస్థితికి చేరుతున్నారన్నారు. పంటకు గిట్టుబాటు ధర మాటలా వుంచి, కేంద్రప్రభుత్వం రైతులకు ఇచ్చే మొత్తాన్ని కూడా దశల వారీగా ఇస్తున్న ఘనత సైకో జగన్ కే చెల్లిందన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా రైతులకు యాభై వేల లోపు తక్షణమే మాఫీ చేయగా, లక్ష దాటిన వారికి దశల వారీగా రుణమాఫీ చేశారని గుర్తు చేశారు. రైతన్నల కోసం మిత్ర పార్టీ జనసేనతో కలసి పోరాటం చేస్తామన్నారు. అనంతరం పాదయాత్రగా వచ్చి తహశీల్దారుకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల పార్టీ అధ్యక్షులు అమలకంటి అబద్ధం, కొప్పిశెట్టి వెంకటేష్, జానకి శ్రీను, పెదిరెడ్డి చిట్టిబాబు, మాజీ ఎంపిపి యేజర్ల వినోద్ రాజు, కోన అప్పలరాజు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


# బేస్ బాల్ పోటీల్లో రాష్ట్రస్థాయికి ఇద్దరు విద్యార్థినుల ఎంపిక

ఎస్.రాయవరం, నవంబరు 10, ప్రభాతవార్త



ఈ నెల 9న నర్సీపట్నం మండలం, వేములపూడిలో జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లాస్థాయి ఆటల పోటీల బేస్ బాల్ విభాగంలో ఇద్దరు విద్యార్థినులు రాష్ట్రస్థాయికి ఎంపికయినట్లు వ్యాయామోపాధ్యా యుడు కె శ్రీనువాసరావు తెలిపారు. శుక్రవారం ఆయన తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రమైన రాయవరం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని బేస్ బాల్ అండర్ 14 విభాగంలో కె వర్షిణి, అండర్ 17 విభాగంలో జి వాహినిలు రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారన్నారు. వీరి ఎంపికపట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయుడు యమ్ఎస్ సత్యన్నారాయణ, ఉపాధ్యాయబృందం అభినందనలు తెలిపారు.

# జాతీయ స్థాయి యోగ పోటీలకు కొత్తపేట హైస్కూల్ విద్యార్థి ఎంపిక....



యలమంచిలి, నవంబర్ 10, ప్రభాతవార్త

67వ జాతీయస్థాయి పాఠశాల క్రీడా పోటీలకు యలమంచిలి కొత్తపేట జిల్లా పరిషత్ హైస్కూల్ నందు పదవ తరగతి చదువుతున్న గొంతిన లయ వర్ధన్ అయినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలిపారు. ఇటీవల పశ్చిమగోదావరి జిల్లా వీరవాసరంలో జరిగిన రాష్ట్ర స్థాయి యోగా పోటీలలో ఉమ్మడి విశాఖ జిల్లా తరపున పాల్గొన్నాడు. ఈనెల 23 తేదీ నుండి 27వ తేదీ వరకు త్రిపురలో జరిగే జాతీయస్థాయి. పాఠశాలల యోగ పోటీలలో. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరపున పోటీలలో పాల్గొంటారని జాతీయ స్థాయికి ఎంపిక కావడం పట్ల ప్రధానోపాధ్యాయుడు వైవి రమణ. వ్యాయామ ఉపాధ్యాయుడు సిహెచ్ వెంకట్రావు ఉపాధ్యాయులు అభినందించారు. ఏ.ఏ.ఎన్. మూర్తి, ఇందిరా. జాతీయ స్థాయికి ఎంపిక కాబడిన లయవర్ధన్‌ని అభినందించారు.

# పూరిళ్ళు దగ్ధం, లక్ష ఆస్తి నష్టం

నక్కపల్లి, నవంబర్ 10, ప్రభాతవార్త



మండలంలోని బంగారమ్మపేటలో అగ్ని ఆహుతికి ఒక పూరిళ్ళు దగ్ధం అయ్యింది. శుక్రవారం మధ్యాహ్నం సూరాడ భూ లోకమ్మ పూరిళ్ళుకు మంటలు వ్యాపించాయి. చుట్టు ప్రక్కల వాళ్ళు బిగ్గరగా కేకలు వేయటంతో ఒక్కసారిగా బయటకు వచ్చానని ఇంతలో ఇల్లు పూర్తిగా కాలిపోయింది అన్నారు. బట్టలుతో మొత్తం అంతా కాలి బూడిద అయిందన్నారు. సుమారు లక్షరూపాయలు వరకు ఆస్తి నష్టం వాటిల్లిందని వారు తెలిపారు. ఈ సమా చారాన్ని నక్కపల్లి తహశీల్దార్‌కు తెలియపర్చగా ఆర్ఐ, వీర్వోను సంఘటన ప్రదేశాన్ని పరిశీలించారు.

## జగనన్న పాలన.. ఓ నూతన అధ్యాయానికి శ్రీకారం

విశాఖపట్నం, నవంబర్ 10, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని చేపడుతున్న రాష్ట్రానికి జగనన్న ఎందుకు కావాలి అనే కార్యక్రమం మాజీమంత్రి ,భీమిలి నియోజకవర్గ శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నియోజకవర్గం పరిశీలకులు పసుపులేటి బాలరాజు ముఖ్య అతిథిగా ఆనందపురం మండలంలోని బోని, పద్మనాభం మండలంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ముత్తంశెట్టి శ్రీనివాసరావు చేతుల మీదుగా వైసీపీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మా నమ్మకం నీవే జగనన్న అనే నినాదంతో ఈ నాలుగు ఏళ్లలో సంక్షేమం అభివృద్ధి కింద అందించిన వివరాలను ఫ్లెక్సీ రూపంలో ఆవిష్కరించిన దానిని ముత్తంశెట్టి శ్రీనివాసరావు బాలరాజు చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేశారు. అనంతరం జగనన్న రాష్ట్రానికి ఎందుకు కావాలి అనే విషయాన్ని గడప గడపకు నాయకులు కార్యకర్తలు అభిమానుల చేరేలా ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. మాజీమంత్రి భీమిలి నియోజకవర్గం పరిశీలకులు పసుపులేటి బాలరాజు, భీమిలి మండలం పద్మనాభం మండలం వైసీపీ శ్రేణులు సచివాలయం కన్వీనర్లు, గృహ సారథులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## జగన్ ప్రభుత్వంలో ప్రజలకు జరిగిన మేలును తెలియజేయాలి

విశాఖపట్నం, నవంబర్ 10, ప్రభాతవార్త

యల్లపువానిపాలెం 1 సచివాలయానికి సంబంధించి వివిధ పథకాల కింద 17,38,07,823 రూపాయలు మంజూరు చేశారు. శుక్రవారం సాయంత్రం 89వ వార్డు నాగేంద్రకాలనీ లో పిఎసిఎస్ చైర్మన్ ఆళ్ల పైడిరాజు, ఆధ్వర్యంలో మన జగనన్న ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని ముందుగా పార్టీ జెండా ఎగురవేసి సచివాలయం పరిధిలో లబ్ధిదారులకు వివిధ పథకాల కింద మంజూరు చేసిన నిధులకు సంబంధించి మా నమ్మకం నువ్వే జగనన్న అనే పోస్టర్ ను ఆవిష్కరించిన అనంతరం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో ప్రజలకు జరిగిన మేలును తెలియజేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాడు నేడు కార్యక్రమం ద్వారా ఆసుపత్రులు వైయస్సార్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వచ్చిన మార్పులను గమనించాలన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు విషయంలో గత ప్రభుత్వంలో ఏ విధంగా ఉన్నాయి మన ప్రభుత్వం లో ఏ విధంగా ఉన్నాయి అన్న విషయాన్ని గడపగడపకు చాటి చెప్పాలని అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నాకు అప్పగించిన బాధ్యకు కట్టుబడి నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేస్తున్నానని స్పష్టం చేశారు. యల్లపువానిపాలెం సచివాలయానికి సంబంధించి వివిధ పథకాల కింద పదిహేడు కోట్ల ముప్పై ఎనిమిది లక్షల ఏడు వేల ఎనిమిది వందల ఇరవై మూడు రూపాయలు మంజూరు చేయడం జరిగిందన్నారు. పవన్‌కళ్యాణ్ రాష్ట్ర ప్రజల సంక్షేమం గురించి ఆలోచించకుండా కేవలం చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రి చేయాలని కాంక్షతోనే టిడిపికి మద్దతు ఇవ్వడం జరిగిందన్నారు. చంద్రబాబునాయుడు పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పథకాలను కాపీ కొడుతున్నారని విమర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనే ఎందుకు ఏపీ కావలంటే అన్న అంశంపై సమగ్రంగా పార్టీ నాయకులకు వివరించారు. ప్రజలకు కరపత్రాలను పంపిణీ చేశారు పశ్చిమ నియోజకవర్గం పరిశీలకులు ఎస్ఏ రహమాన్, జీవీఎంసీ కోఆప్షన్ సభ్యులు బెహర భాస్కరరావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలంటే పశ్చిమ నియోజకవర్గానికి ఆడారి ఆనంద్‌కుమార్ ఎందుకు కావాలంటే అనే అంశాన్ని ప్రజలకు సమగ్రంగా వివరించాలన్నారు. పశ్చి నియోజకవర్గం ఇన్చార్జిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత నియోజకవర్గం అభివృద్ధి దిశగా పయనిస్తుంది అన్నారు.ఎమ్మెల్యేగా ఆడారి ఆనంద్‌కుమార్ ని గెలిపించుకుంటే మన భవిష్యత్తు మారుతుందని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఏపీడి శ్రీరాం, వివిధ వార్డుల కార్పొరేటర్లు, వార్డ అధ్యక్షులు జేసిఎస్‌క్లస్టర్ కన్వీనర్లు సచివాలయం క్లస్టర్ కన్వీనర్లు, మాజీ కార్పొరేటర్లు రాష్ట్ర కార్పొరేషన్ సభ్యులు అనుబంధ సంఘాల సభ్యులు, గృహసారథులు, సోషల్ మీడియా కోఆర్డినేటర్లు పార్టీ అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## 'తాటిపూడి' పైపులైను పగిలిపోయింది

గోపాలపట్నం, నవంబర్ 10, ప్రభాతవార్త:

నగరానికి తాగునీరందించే తాటిపూడి పైపులైను మరో మారు పగిలిపోయింది. వందల కొద్దీ గ్యాలన్ల నీరు వృథాగా మారింది. దిగువ ప్రాంతాలలోని వుడాకాలనీ, రైతుబజారు, ప్రభుత్వాసుపత్రి ప్రాంతాలు జలమయమయ్యాయి. పైపులైనుపై వెలసిన ఆక్రమణల వల్లే తరచూ ప్రమాదాలు సంభవిస్తున్నా తూతూ మంత్రపు పనులతో సరిపెడుతున్న వైనంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇక్కడి పెట్రోల్ బంకు దరి ప్రధాన రహదారిని ఆనుకుని వున్న తాటిపూడి పైపులైను శుక్రవారం రాత్రి 9 గంటల ప్రాంతంలో పగిలిపోయింది. నగరంలోని టిఎస్ఆర్ కాంప్లెక్స్ వద్ద నున్న జివిఎంసి సరఫరా కేంద్రానికి త్రాగునీటిని సరఫరా చేసే పైపులైను భారీగా దెబ్బతినడంతో వందల కొద్దీ గ్యాలన్ల నీరు వృధాగా ఏరులైపారింది. దిగువ ప్రాంతంలోని బిఎస్ఎన్ఎల్ కార్యాలయం, వుడాకాలనీ, రైతుబజారు, 30 పడకల ప్రభుత్వాసుపత్రిలో త్రాగునీరు సరస్సును తలపించే రీతిన పేరుకుపోయింది. పెద్ద శబ్దంతో పైపులైను ఒక్కసారిగా పగలిపోవడంతో ఆ ప్రాంతంలో వున్న జనం భీతావాహులయ్యారు. ఏం జరిగిందో తెలుసుకునే లోగానే ఒక్క ఉదుటున నీరు పొంగిపొర్లింది. స్థానికులు సంబంధిత అధికారులకు సమాచారమందించడంతో నీటి సరఫరాను నిలిపివేయడంతో పెనుప్రమాదం తప్పింది.

**తరచూ ఇదే తరహా సంఘటనలు**

ఈ ప్రాంతంలో తరచూ ఇదే తరహా సంఘటనలు చోటుచేసుకుంటున్నాయి. గతంలో అనేక మార్లు తాటిపూడి పైపులైను పగిలిపోయి గ్యాలన్ల కొద్దీ త్రాగు నీరు వృధాగా మారింది. దిగువ ప్రాంతాలలోని అపార్ట్‌మెంట్ల సెల్లార్లలో నీరు చేరిపోయిన సంఘటనలు అనేకం. ఇక్కడి టెలికాం గోడ కూలిన ప్రమాదంలో ఒక కారు పూర్తిగా దెబ్బతినడం, సంబంధిత యాజమాని తృటిలో ప్రాణాపాయం నుంచి తప్పించుకోవడం వంటి దుర్ఘటనలు మరువక ముందే మరలా పైపులైను పగిలిపోవడం గమనార్హం.

**ఒత్తిడే కారణం**

నగరంలో ఎక్కడా లేని విధంగా గోపాలపట్నం పెట్రోల్‌బంకు ప్రాంతంలో తాటిపూడి పైపులైను పగిలిపోతుండడం బట్టి ఇక్కడ వెలిసిన ఆక్రమణలే కారణమన్నది స్పష్టమవుతుంది. సాధారణంగా ప్రభుత్వ పైపులైనుకు ప్రత్యేకంగా 20 అడుగుల వెడల్పున పైపులైను వున్నంత పొడవు మేరకు స్థలాన్ని ఖచ్చితంగా విడిచిపెట్టాల్సి వుంది. కనీసం రహదారిని కూడా నిర్మించకూడదు. అయినప్పటికి ఈ ప్రాంతంలో పైపులైను పైనే వాణిజ్య సముదాయాలు వెలిసాయి. వీటికి తోడు బోర్లను, మరుగుదొడ్లను నిర్మించడం గమనార్హం. ఇప్పుడు వీటి ఒత్తిడే పైపులైను తరచూ పగిలిపోవడానికి కారణం.

**భయం గుప్పిట్లో దిగువ ప్రాంతాలు**

కాగా తరచూ పైపులైను పగలిపోవడం, జాయింట్లు లీకవడం వంటి కారణాల వల్ల దిగువ ప్రాంతాల భూమి పొరల్లో నీరు ధారాలంగా వచ్చే పరిస్థితి వుంది. దీంతో తమ భవనాల పునాదులకు ఎటువంటి ప్రమాదం జరుగుతుందోనని ముఖ్యంగా వుడాకాలనీ ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఏ నిమిషంలో ఏం ప్రమాదం ముంచుకొస్తుందోనన్న ఆందోళన వెంటుతున్నారు.

**ఆక్రమణలపై చర్యలు శూన్యం**

గతంలో పైపులైను ఆక్రమణలను తొలగించి మొత్తం స్థలాన్ని చదును చేసారు. ఆక్రమణదారులందరికి మానవతాదృక్పథంతో పద్మనాభనగర్‌లో స్థలాలను కూడా కేటాయించారు. అయితే రాజకీయ అండ దండలతో మరలా అదే ఆక్రమణదారులు బరితెగించి పైపులైను స్థలాన్ని కబ్జా చేసి రెండు, మూడు అంతస్తుల భవనాలను నిర్మించేసి లక్షలాది రూపాయలను అద్దెలకు ఇచ్చుకుని రెండు చేతులా ఆర్జిం చేస్తున్నారు. ఈ ఆక్రమ నిర్మాణాలపై కొరడా ఝుళిపించాలని, పైపులైను ఒత్తిడి పూర్తిగా తొలగేలా చర్యలు చేపట్టాలని, సదరు ప్రాంతాన్ని పార్కింగ్‌కు వినియోగించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.


## బాధిత కుటుంబానికి వైఎస్సార్ బీమా అందజేత

ఆరిలోవ, నవంబర్ 10, ప్రభాతవార్త :



స్థానిక 12వ వార్డు పరిధిలోగల సచివాలయం -1, దుర్గానగర్‌లో నివాసముండే కోరుకొండ అప్పలనాయుడు అనే వ్యక్తి ప్రమాదంలో మృతిచెందాడు. వార్డు కార్పొరేటర్ అక్కరమాని రోహిణిరామన్ ఆదేశాలు మేరకు వైఎస్సార్ బీమా పథకం ద్వారా మృతుడు కుటుంబానికి 5 లక్షల రూపాయలు ఆర్థిక సాయంలో భాగంగా తక్షణ సహాయం కింద అప్పలాచారి భార్య జ్యోతికు 10వేల రూపాయలు పార్టీ సీనియర్ నాయకులు కన్నెటి సుబ్బారెడ్డి చేతులు మీదుగా అందజేశారు.తదుపరి నగదును నామిని ఖాతాకు వేయుటకు చేరుతాయని తెలిపారు. సచివాలయం వెల్ఫేర్ సెక్రటరీ రామలక్ష్మి , పార్టీ నాయకులు వాసు, అర్జున్, మోహార్, రొంగలి శ్రీను సచివాలయం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 12వ వార్డులో 'జగనన్నే ఎందుకు కావాలంటే'



ఆరిలోవ, నవంబర్ 10, ప్రభాతవార్త :

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమం, అభివృద్ధితో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగే విధంగా అందిస్తున్న సంక్షేమ పాలన జగనన్నే ఎందుకు ఆదర్శనీయమని వార్డు కార్పొరేటర్ అక్కరమాని రోహిణిరామన్ అన్నారు. ఈ మేరకు స్థానిక 12వ వార్డు నెహ్రూనగర్‌లో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. ప్రతి గడపకు వెళ్ళి ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలకు జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలు నూటికి నూరుశాతం పూర్తి చేసిన ఘనత ఆయనకే దక్కిందని తెలియజేసి ఇంటింటికి కరపత్రాలు అందజేశారు. ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల నుంచి ఛీత్కారాలను ఎదుర్కొంటున్న సమయంలో మళ్లీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి ఎందుకు కావాలంటే అంటూ ఒక కొత్త కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళుతున్నామన్నారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు సత్తిమూరారెడ్డి, కన్నెటి సుబ్బారెడ్డి, మనోజ్, అర్జున్, మోహన్, రంగలి శ్రీను, సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పేద, బడుగు, బలహీన వర్గాలు మళ్ళీ జగన్నే ముఖ్యమంత్రిగా కోరుకుంటున్నారు

### యలమంచిలి నియోజకవర్గ శాసనసభ్యులు కన్నబాబురాజు



మునగపాక, నవంబర్ 10, ప్రభాతవార్త

పేద, బడుగు, బలహీన వర్గాలు మళ్లీ జగన్నే ముఖ్యమంత్రిగా చేయాలని కోరుకుంటున్నారని యలమంచిలి నియోజకవర్గ శాసనసభ్యులు కన్నబాబు రాజు అన్నారు. మండలంలో టి.సిరసపల్లి గ్రామంలో ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలి కార్యక్రమాని కి కన్నబాబు రాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ భారతదేశంలో ఏ రాష్ట్రంలోని లేని విధంగా సంక్షేమ పథకాలు అమలు చేశారని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమం అభివృద్ధితో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని ఆయన అన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా అంతు చిక్కిన వ్యాధులకు కూడా మెరుగైన వైద్య సౌకర్యం కల్పిస్తూ ఆరోగ్యశ్రీలో లేని వాటికి మించి కార్పొరేటర్ వైద్యం పేద ప్రజలకు చేరువ చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి దక్కిందని ఆయన అన్నారు. తండ్రి వైఎస్సార్‌కు మించిన సుపరిపాలన అందిస్తూ ప్రజల గుండెల్లో నిలవాలన్న సంకల్పంతో సంచలనాత్మకమైనటువంటి నిర్ణయాలతో ముందుకు సాగుతున్నారని అన్నారు. మరల 2024లో ఏపీకి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. జిల్లా కేంద్ర సహకార బ్యాంకు మాజీ అధ్యక్షులు సుకుమార్ వర్మ,ఎంపీపీ మళ్ల జయలక్ష్మి, జడ్పిటిసి పెంటకోట సోము సత్యనారాయణ, మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆడారి గణపతి అచ్చియ్య నాయుడు,గ్రామ సర్పంచ్ మద్దాల ధనలక్ష్మి నాగప్పరావు, ఎంపీటీసీ మద్దాల వీరునాయుడు, మండల సచివాలయ కన్వీనర్ పొలిమేర పూర్ణచంద్ర గణేశ్వరరావు, గ్రామ శాఖ అధ్యక్షులు పొలమరశెట్టి జగ్గారావు,సచివాలయ కన్వీనర్లు, మండలంలో వివిధ గ్రామాల సర్పంచులు సుందరపు తాతాజీ, ఇందల హేమలత, ఎంపిటిసిలు బొడ్డేడ బుజ్జి, మండల బీసీ సెల్ అధ్యక్షులు కాండ్రేగుల జగన్, మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ద్వారం జానకిరామ్, అల్లవరపు రమణబాబు, మండల నాయ కులు దొడ్డి బాలాజీ, ఎలమంచిలి మార్కెట్ కమిటీ చైర్మన్ పిల్లి కనకలక్ష్మి అప్పారావు, జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బొద్దపు శ్రీరామమూర్తి, మునగపాక జడ్పీ పాఠశాల చైర్మన్ ఆడారి సంతోష్, మునగపాక పిఎసిఎస్ పర్సన్ ఇన్చార్జి కోనపల్లి రామ మోహనరావు, కోయిలాడ జగదీశ్వరరావు, బొడ్డేడ లిల్లీ, సరిసా శ్రీనివాసరావు, గృహసారథులు, వాలంటీర్లు, పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ అద్దె వాహనాల సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక అధ్యక్ష కార్యదర్శులుగా మాదిరెడ్డి నరేంద్ర కుమార్ నాడెల సాయి ప్రసాద్ ఏకగ్రీవం



గూడెంకొత్తవీధి, నవంబర్ 10, ప్రభాతవార్త

మహిళా శిశు సంక్షేమ శాఖ అద్దె వాహనాల యాజమాన్యం నూతన కార్యవర్గం ఎన్నిక ఏలూరు వేదికగా నిర్వహించారు. ఈ నూతన కార్యవర్గ ఎన్నికలలో అధ్యక్ష కార్యదర్శులుగా మాదిరెడ్డి నరేంద్ర కుమార్, ప్రధాన కార్యదర్శిగా జీకేవీధి కాలనీ ప్రాంతీయులు నాడెలి సాయి ప్రసాద్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా వివిధ మండలాలలో ఉన్న ఐసిడిఎస్ ప్రాజెక్టులలో అద్దె వాహ నాలను ఏర్పాటు చేయడమే కాకుండా తమ సమస్యల పరిష్కారం కోసం సంఘాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగిందని ఈ సంఘంలో 12 మంది సభ్యులతో కూడిన కార్యవర్గాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగిందని ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్ తెలిపారు. తనపై భరోసాతో అందించిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని తమ బృందం సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.



## ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమం

యలమంచిలి, నవంబర్ 10, ప్రభాతవార్త

యలమంచిలి మండలం లైను కొత్తూరు గ్రామంలో శుక్రవారం ఎంపీపీ బోదుపు గోవింద్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమం నిర్వహించి జండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ బోదుపు గోవిందు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం ప్రస్తుతం అమలు పరిచిన అమలుపరుస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు భవిష్యత్తులో సంక్షేమ పథకాలు అమలు కావాలన్నా కొత్తవి రావాలన్నా తిరిగి ఆంధ్రప్రదేశ్‌కు జగనే ముఖ్యమంత్రి కావాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శేషు వైసీపీ మండల పార్టీ అధ్యక్షుడు త్రినాథ్ వైసీపీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## కల్వర్టు నిర్మాణ పనులు ప్రారంభం



యలమంచిలి, నవంబర్ 10, ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో పూర్ణ సాయి కాలేజ్ సమీపంలో వార్డు నెంబర్ 14లో ఎన్నో సంవత్సరాల నుంచి ప్రజలు పడుతున్న ఇబ్బందులను గుర్తించి స్థానిక మున్సిపల్ వైస్ చైర్మన్ గుప్తా చొరవతో కల్వర్టు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ ప్రాంతంలో చిన్నపాటి వర్షానికి కాలువ నీళ్లు రోడ్డుపై ప్రవహించడంతోపాటు రెండు మూడు రోజులు కాలువతో బురదమయంగా రోడ్డు అంతా ఉండేది దీంతో అటు కాంప్లెక్స్‌కు రైల్వే స్టేషన్‌కి వెళ్లేవారు చాలా ఇబ్బందులకు గురయ్యారు. ఇది ఎన్నో సంవత్సరాల నుంచి ఈ ప్రాంత వాసులు ఇబ్బందులను గురి చేసేది దీనిని దృష్టిలో ఉంచుకొని మున్సిపల్ వైస్ చైర్మన్ గుప్త దగ్గరుండి కల్వర్టు నిర్మాణ పనులను పర్యవేక్షిస్తున్నారు.

## ఇంటింటికి వైసిపి జెండా ఆవిష్కరణ పార్టీ శ్రేణులకు గర్వకారణం


### వైసిపి జిల్లా అధ్యక్షులు బొడ్డేడ ప్రసాదరావు -వెంకట నగరంలో ఘనంగా వైసిపి జెండా ఆవిష్కరణ



పాయకరావుపేట, నవంబర్ 10,ప్రభాతవార్త

ఇంటింటికి వైసిపి జెండా ఆవిష్కరణ పార్టీ శ్రేణులకు గర్వకారణ మని వైసిపి జిల్లా అధ్యక్షులు బొడ్డేడ ప్రసాదరావు అన్నారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ చిక్కాల రామారావు ఆధ్వర్యం లో మండలంలోని వెంకటనగరం పంచాయతీలో శుక్రవారం జరిగిన ఆంధ్రప్రదేశ్‌కు జగన్ ఎందుకు కావాలి అనే కార్యక్ర మంలో ఆయన పాయకరావు పేట ఎమ్మెల్యే గొల్ల బాబురావు సహా పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటికి జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా జిల్లా పార్టీ అధ్యక్షులు బొడ్డేడ ముందుగా ఆ గ్రామంలోని ప్రధాని కూడలిలో గల ఆలయం వద్ద వైసిపి జెండాను ఆవిష్కరించారు. ఆ తర్వాత ఆయన ఎమ్మెల్యే బాబురావుతో కలిసి ఇంటింటికి వెళ్లి ఆయా గృహస్థుల సమ్మతితో గ్రామస్తుల ఇంటి ముందు వైసిపి జెండాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాబురావు మాట్లాడుతూ వెంకట్ నగరం గ్రామస్తులు వైసీపీకి ఎల్లప్పుడు అండగా ఉంటారని అన్నారు. ఇంటింటికి పార్టీ జెండా ఆవిష్కరణ మహద్భాగ్యంగా భావిస్తున్నానన్నారు. ఎంపీపీ ఇసరపు పార్వతి తాతారావు,జడ్పీటీసీ లంక సూరిబాబు, అనకాపల్లి జిల్లా ప్రసార కమిటీ అధ్యక్షులు దగుపల్లి సాయి, రాష్ట్ర మత్స్యకార కార్పోరేషన్ డైరెక్టర్ చోడపల్లి శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ పల్లెల మణికంఠ స్వామి, పాయకరావుపేట నియోజవర్గం సోషల్ మీడియా కన్వీనర్ కొంకిపూడి రామకృష్ణ, మండల వైసీపీ నాయకులు, పాయకరావుపేట ఉప సర్పంచ్ జగతా శీను, పాల్మన్ పేట సర్పంచ్ కూడా కోటేశ్వరరావు, ఎంపీటీసీ మోస మాంకాలమ్మ, ఆపార్టీ నాయకులు గడ్డమూరి శ్రీనివాసరావు, పన్నీర్ బాబ్జి, ఎంపీటీసీ పల్లెల లచ్చబాబు, చక్రవర్తి సహా వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జి.అగ్రహారం పాఠశాలలో చెకుముఖి పోటీలు



మాడుగుల, నవంబర్ 10, ప్రభాతవార్త


జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో శుక్రవారం మాడుగుల మండలం జి.అగ్రహారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల స్థాయి చెకుముకి పోటీలు నిర్వహించారు. ఈ పరిక్షలో 9 మంది బాలురు, 16 మంది బాలికలు మొత్తం 25 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక తరపున వి.ఎన్.బి. దేవ వర్మ మాస్టారు పరిశీలకులుగా వ్యవహరించారు. ఉపాధ్యాయులు ఏ.ప్రసాదరావు, గాసన్న, అనిల్ కుమార్, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పాన్‌షాప్‌లో మద్యం బాటిళ్లు స్వాధీనం

చోడవరం, నవంబర్ 10, ప్రభాతవార్త

చోడవరం కొత్తూరు పరిధిలో పెట్రోల్ బంక్ దగ్గర ఉన్న పాన్ షాప్‌లో ఎటువంటి లైసెన్సు లేకుండా 10 క్వార్టర్ బాటిల్ కలిగివున్న శివాలయం వీధికి చెందిన బొడ్డి రామలక్ష్మి అను ఆమెని చోడవరం సబ్ ఇన్‌స్పెక్టర్ అప్పలనాయుడు ఆమెని స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేశారు.

## అందరం కాలుష్య రహిత దీపావళి జరుపుకుందాం



నక్కపల్లి, నవంబర్ 10, ప్రభాతవార్త

గుడివాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు కాలుష్య రహిత దీపావళిపై హెచ్.ఎం. నాగన్నదొర ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు అవగాహన కల్పించారు. తదుపరి తాము తయారు చేసిన పర్యావరణహిత ప్రమిదలు వెలిగించి విద్యార్థులంతా ఆనందంతో మురిసిపోయారు. ఈ కార్యక్రమంలో హెచ్.ఎం. నాగన్నదొర మాట్లాడుతూ మనం జరుపుకోబోయే దీపావళిని పర్యావరణానికి నష్టం కలగకుండా, వాయు కాలుష్యం, శబ్ద కాలుష్యంలను తగ్గుంచుటకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. తద్వారా జీవకోటికి నష్టం వాటిల్లదని, మనమంతా ఆనందంగా, ఆరోగ్యంగా ఉండాలంటే పర్యావరణాన్ని కాపాడుకోవాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మహేశ్వరీ, శ్రీదేవి, సుబ్బలక్ష్మి, భవాని, కమల, పద్మావతి, పీ.డీ. కుందూరు రాజు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా గంజాయి తరలిస్తున్న ఆరుగురు అరెస్ట్

అరకులోయ, నవంబర్ 10, ప్రభాతవార్త

అరకులోయ మీదుగా అక్రమంగా గంజాయి తరలిస్తున్న ఆరుగురు వ్యక్తులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు అరకులోయ ఎస్ఐ సంతోష్ కుమార్ తెలిపారు. శుక్రవారం విలేకరులకు ఎస్ఐ మాట్లాడుతూ బెంగళూరుకు చెందిన ఇద్దరు వ్యక్తులు, డుంబ్రిగూడ మండలం కించుమండకు చెందిన నలుగురు వ్యక్తులు 13 కిలోల గంజాయిని తరలిస్తుండగా, అరకులోయ ఆర్టీసీ బస్టాండ్ వద్ద పట్టుకున్నామని ఆయన తెలిపారు. ఈ మేరకు వారిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించామన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇరువురికి తీవ్రగాయాలు

ఎస్.రాయవరం, నవంబరు10, ప్రభాతవార్త

మండలంలోని కొరుప్రోలు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇరువురు వ్యక్తులు గాయపడినట్లు స్థానిక ఎస్ఐ పి ప్రసాదరావు తెలిపారు. శుక్రవారం సాయంత్రం గుర్రాజుపేట గ్రామానికి చెందిన ఆటో డ్రయివర్ కుందేటి రమణ (45) కొరుప్రోలు జనసేన జంక్షన్ వద్ద ఆటో నిలిపి, యస్‌బిఐ కౌంటర్ వద్ద పని ముగించుకుని ఆటో వద్దకు వచ్చేందుకు రోడ్డు దాటుతున్నాడు. అదే సమయంలో అడ్డురోడ్డు నుండి కొరుప్రోలు వస్తున్న బైకిస్టు గుండ్రోజు రామ మణికంఠ(23) ఆటోడ్రయివర్ సత్తిబాబును ఢీ కొట్టడంతో ఇరువురుకి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను స్థానికులు 108లో నక్కపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్సానంతరం మెరుగైన వైద్యం కోసం అనకాపల్లి ఆసుపత్రికి తరలించారు. ఎస్ రాయవరం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ తెలిపారు.

## విశాఖలో భారీగా ఎస్సైల బదిలీలు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ మహా నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో భారీగా ఎస్సైల బైలీలు జరిగాయి. మొత్తం 36 మందిని బదిలీ చేస్తూ నగర పోలీస్ కమిషనర్ రవిశంకర్ అయ్యన్నార్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసారు. రానున్న సాధారణ ఎన్నికలతో పాటుగా మరిన్ని సవాళ్ళతో కూడుకొని ఉండడంతో స్వయంగా సి.పి రవిశంకర్ ప్రతి సబ్-ఇన్స్పెక్టర్ల పనితీరును, వారి సమస్యలను పరిగణలోనికి తీసుకొని వీలైనంత వరకూ వారు కోరుకొన్న ప్రాధాన్యతలనూ పరిగణలోనికి తీసుకొని స్థాన చలనం చేసారు. మునుపెన్నడు లేని విధంగా స్వయముగా సీపీ ప్రతీ అంశాన్ని పరిశీలించి, ప్రతి స్టేషన్‌కు, నగరానికి ఉత్తమ సేవలు అందేవిధముగా ఈ బదిలీలను నిర్వహించారు. ఈ సందర్భంగా సి.పి మాట్లాడుతూ సమస్యలో ఉన్న బాధితులకు అండగా నిలవాలని, నిర్వర్తించే విధుల్లో పోలీస్ శాఖ యొక్క ప్రతిష్ట పెంపొందించాలని, బదిలీ పై కొత్త స్థానాలకు వెళుతున్న వారికి తెలియజేసారు, నచ్చిన చోట పోస్టింగ్ ఇచ్చి నిక్కచ్చిగా, సంతోషంగా ఉద్యోగం చేయించడమే ప్రధాన ధ్యేయమని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీపీతో పాటు డీ.సీ.పీ-1 కే. శ్రీనివాసరావు, డీ.సీ.పీ-2 కే. ఆనంద్ రెడ్డి, ఏ.డీ.సీ.పీ (క్రైమ్స్) ఏ.డీ.సీ.పీ(ట్రాఫిక్) ఇతర అధికారులు పాల్గొన్నారు.

### బదిలీ అయిన 37 మంది ఎస్సైలే వీరే ...


టూటౌన్ క్రైమ్‌లో ఉన్న కె. శ్రీనుని ద్వారకా లా అండ్ ఆర్డర్‌కు, ఆనందపురం లా అండ్ ఆర్డర్‌లో ఉన్న పి.నరసింహమూర్తిని దిశా ఉమెన్ పీఎస్‌కు, త్రీ టౌన్ లా అండ్ ఆర్డర్‌లో డి.రామును పెందుర్తి లా అండ్ ఆర్డర్ కు,సిటీ విఆర్‌లో ఉన్న జి.మోహన్‌ను పిసిఆర్‌కు, ఎయిర్పోర్ట్ క్రైమ్‌లో ఉన్న టి.రుక్మాంగద రావును స్టీల్‌ప్లాంట్ క్రైమ్‌కు, పద్మనాభం లా అండ్ ఆర్డర్‌లో ఉన్న ఎమ్.భరత్ కుమార్ రాజును సిటీ టాస్క్ ఫోర్స్‌కు, టూటౌన్ లా అండ్ ఆర్డర్‌లో ఉన్న ఎం.శ్రీనివాసరావును దిశా ఉమెన్ పీఎస్‌కు, ఆనందపురం క్రైమ్‌లో ఉన్న ఏ.మన్మథరావును గాజువాక క్రైమ్‌కు, కంచరపాలెం ట్రాఫిక్‌లో ఉన్న పి.పాపారావును స్పెషల్ బ్రాంచ్‌కు, వన్ టౌన్ లా అండ్ ఆర్డర్‌లో ఉన్న హరికృష్ణను గాజువాక లా అండ్ ఆర్డర్‌కు, ఆనందపురం ట్రాఫిక్‌లో ఉన్న రఘురాంను సిటీ విఆర్‌కు, ఎయిర్పోర్ట్ క్రైమ్‌లో ఉన్న డి.కాంతారావును దిశా ఉమెన్ పీఎస్‌కు, టూటౌన్ లా అండ్ ఆర్డర్‌లో ఉన్న ఏ.విజయ కుమార్‌ను గాజువాక ట్రాఫిక్‌కు, పిఎంపాలెం లా అండ్ ఆర్డర్‌లో ఉన్న డి. విశ్వనాథంను వన్ టౌన్ ట్రాఫిక్‌కు, ఆరిలోవ లా అండ్ ఆర్డర్‌లో ఉన్న జి.అప్పారావును మల్కాపురం ట్రాఫిక్‌కు, ఆరిలోవ ట్రాఫిక్‌లో ఉన్న కుమార్‌ను స్పెషల్ బ్రాంచ్‌కు, పిఎంపాలెం లా అండ్ ఆర్డర్‌లో ఉన్న సోమరాజును పిసిఆర్ కు, ఎంవిపి క్రైమ్‌లో ఉన్న సురేష్ కుమార్‌ను పిఎంపాలెం లా అండ్ ఆర్డర్‌కు, ద్వారకా ట్రాఫిక్‌లో ఉన్న రమణ మూర్తిని వన్ టౌన్ క్రైమ్‌కు, ఆనందపురం లా అండ్ ఆర్డర్‌లో ఉన్న శ్యామ్ సుందర్ ను న్యూ పోర్ట్ లా అండ్ ఆర్డర్‌కు, ఎమ్మార్ పేట క్రైమ్‌లో ఉన్న నెమరం బాబును ఆనందపురం క్రైమ్‌కు, వన్ టౌన్ క్రైమ్‌లో ఉన్న పి.శ్రీనివాసరావును గాజువాక లా అండ్ ఆర్డర్‌కు, గాజువాక ట్రాఫిక్‌లో ఉన్న పైడి అప్పలనాయుడును ఎమ్మార్ పేట లా అండ్ ఆర్డర్ కు, గోపాలపట్నం క్రైమ్‌లో ఉన్న నర్సింగరాజును స్పెషల్ బ్రాంచ్‌కు, ఎమ్మార్ పేట లా అండ్ ఆర్డర్ లో ఉన్న డి.శ్రీనివాసరావును దువ్వాడ లా అండ్ ఆర్డర్‌కు, వన్‌టౌన్ ట్రాఫిక్‌లో ఉన్న వెంకట భాస్కరావును ద్వారకా ట్రాఫిక్ కు, న్యూ పోర్ట్ లా అండ్ ఆర్డర్‌లో ఉన్న ఏ.మన్మథరావును పిఎంపాలెం లా అండ్ ఆర్డర్‌కు, పిసిఆర్‌లో ఉన్న తమ్మునాయదును యధావిధిగా పిసి ఆర్‌లోనే, స్టీల్‌ప్లాంట్ క్రైమ్‌లో ఉన్న ఎల్.శ్రీనివాసరావును సిటీ విఆర్‌కు, ఎయిర్పోర్ట్ లా అండ్ ఆర్డర్‌లో ఉన్న పి.శివను ఆనందపురం లా అండ్ ఆర్డర్‌కు, వన్ టౌన్ లా అండ్ ఆర్డర్‌లో ఉన్న జి.సం తోష్‌ను ఆనంద పురం లా అండ్ ఆర్డర్‌కు, పెందుర్తి లా అండ్ ఆర్డర్‌లో ఉన్న జె.సురేష్‌ను పద్మనాభం లా అండ్ ఆర్డర్‌కు, ద్వారకా లా అండ్ ఆర్డర్‌లో ఉన్న ఈ.అప్పలరాజును ఆనందపురం ట్రాఫిక్‌కు, మల్కాపురం ట్రాఫిక్‌లో ఉన్న సుదర్శనరావును పిఎంపాలెం లా అండ్ ఆర్డర్‌కు, దిశా ఉమెన్ పీఎస్‌లో ఉన్న రూపా వతిని యధావిధిగా దిశా లోనే, టాస్క్ ఫోర్స్ ఉన్న శంకర్ రావును టూటౌన్ లా అండ్ ఆర్డర్‌కు బదిలీ చేసారు.

## శిక్షలు కఠినంగా ఉంటేనే నేరస్తులకు భయం ఉంటుంది

విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త

శిక్షలు కఠినంగా ఉంటేనే నేరాలు చేయాలనుకొనే వాళ్ళు భయపడతారని నగర పోలీస్ కమిషనర్ రవిశంకర్ అయ్యన్నార్ అన్నారు. శుక్రవారం సాయంత్రం పోలీస్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాలుగు ఏళ్ళ బాలికపై లైంగిక దాడికి పాల్పడిన కేసులో న్యాయస్థానం నిందితుడికి 25 ఏళ్ళ జైలు శిక్ష విధించినట్టు తెలిపారు. ఉక్కు నగరం నూతన సిఐఎస్ఎఫ్ భవనం సమీపంలో 4 ఏళ్ళ బాలిక వారి ఇంటికి సమీపంలో జరుగుతున్న లోహ్రి కార్యక్రమం చూడటానికి వెళ్ళింది. అక్కడ రాజేష్ కుమార్ అనే వ్యక్తి బాలికకు మయా మాటలు చెప్పి తన ఇంటికి తీసుకెళ్ళి పాప ప్రైవేట్ భాగాలను తాకి లైంగిక దాడికి పాల్పడటంతో సదరు బాలికకు రక్తస్రావం కావడంతో, బాలిక తన ఇంటికి వెళ్ళి ఆమె తల్లికి చెప్పడంతో రక్తస్రావం గుర్తించిన ఆమె వెంటనే స్టీల్ ప్లాంట్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో పోలీసులు నేరస్తుడిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసారు. ఈ మేరకు ఆ కేసు విచారణ అనంతరం నేరం రుజువు కావడంతో స్పెషల్ పోక్సో కోర్టు జడ్జి ఆనంది నేరస్తుడు రాజేష్ కుమార్‌కు 25 ఏళ్ళ జైలు శిక్ష, రూ.5, వేల జరిమానా, బాధితురాలికి రూ.5, లక్షల నష్ట పరిహారం చెల్లించాలని తీర్పు ఇవ్వడం ఇచ్చినట్టు సీపీ రవిశంకర్ తెలిపారు. ఈ కేసులో నేరస్తుడికి కన్విక్షన్ పడుటలో ప్రతిభ కనబరిచిన స్పెషల్ పోక్సో పీ.పీ కరణం కృష్ణని, కేసు ట్రయిల్ జరగడంలో పురోగతి చూపించిన కేసు ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ దిశా పోలీస్ స్టేషన్ ఏ.సి.పి వివేకానందని, (సి.యం.ఎస్) ద్వారా నిరంతరం పర్యవేక్షిస్తూ శిక్ష పడటంలో ప్రతిభ కనబరిచిన అధికారులను, సిబ్బందిని నగర పోలీసు కమిషనర్ డా.ఏ.రవిశంకర్ అభినందించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన దిశ స్పీడ్ ట్రైల్ చట్టం ద్వారా విశాఖ నగరంలో గడిచిన వారం రోజుల్లో ఇద్దరు వ్యక్తులకు యావజ్జీవ కారాగార శిక్ష పడటంలో ఎంతో ఉపయోగపడిందన్నారు.


## జాలంపల్లిలో పశు విజ్ఞాన బడి



మాడుగుల, నవంబర్ 10, ప్రభాతవార్త

మాడుగుల మండలం జాలంపల్లి గ్రామంలో శుక్రవారం కింతలి వల్లాపురం పశు వైద్యాధికారి డా.నరేశ్ ఆధ్వర్యంలో పశు వైద్య శిబిరం, పశు విజ్ఞాన బడి కార్యక్రమము నిర్వహించారు. ఈ శిబిరంలో 16 గర్భ కోశ వ్యాధులకు చికిత్సలు, 20 పశువులకు సాధారణ చికిత్స, 10 దూడ పెయ్యలకు బ్రూసెల్లా వ్యాధి నిరోధక టీకాలు, 185 గొర్రెలకు డీ వార్మింగ్ మందులు పంపిణీ చెయ్యడమైనది. 20 పశువులకు వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు.ఈ నెల 30 వరకు నిర్వహించే బ్రూసెల్లోసిస్ వ్యాధి నిరోధక టీకా కార్యక్రమంలో పాడి రైతు లందరూ తమ వద్ద ఉన్న 4 నెలలు వయసు దాటిన ఆడ పెయ్యలకు టీకాలు వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గడుతూరి దార మల్లేశ్వరి(చిన్ని), బోర లక్ష్మి (చిన్న), అంబులెన్సు వైద్యాధికారి డా. శైలంద్ర, పారా వెట్ కిషోర్, ల్యాబ్ టెక్నిషియన్ కుమారి,పశు వైద్య సహాయకులు చంద్ర రావు పాల్గొన్నారు.

## విజయవాడ ప్రజారక్షణ భేరీకి కదలిరండి



మాడుగుల, నవంబర్ 10, ప్రభాతవార్త

అసమానతలు లేని అభివృద్ధి కోసం ఈనెల 15వ తేదీన విజయవాడలో సిపిఎం ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రజా రక్షణ బేరి బహిరంగ సభ జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఇరట నరసింహ మూర్తి పిలుపునిచ్చారు. శుక్రవారం వి.మాడుగుల మండలంలో మాడుగుల పంచాయతీలో గదబురులో ర్యాలీ చేసి కరపత్రాలు పంచుతూ విస్రుతంగా ప్రచారం నిర్వహించారు. అనంతరం నరసింహమూర్తి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న విధానాలను ప్రజలకు వివరించి ప్రజా రక్షణ బేరి బహిరంగ సభ జయప్రదం చేయాలని కోరారు. మన రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధికి గుండెకాయ లాంటి విశాఖ ఉక్కును తెగనమ్మడానికి తయారయింది. వైసీపీ ప్రభుత్వ విద్యా విధానంతో ప్రభుత్వ పాఠశాలలో మూతబడుతున్నాయి. లక్షలాదిమంది ప్రభుత్వ ఉద్యోగులకు ఉపాధ్యాయులకు పెన్షన్ విషయంలో ఇచ్చిన హామీని తుంగలో తొక్కి జిపిఎస్ పేరుతో జగన్ ప్రభుత్వం అంగన్వాడీలకు ఆశాలకు కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు అనకాపల్లి జిల్లాలో ఉండే గిరిజనులకు 5వ షెడ్యూల్లో చేరుస్తామని చేసిన వాగ్దానాలన్నీ గాలికి ఎగిరిపోయాయి ప్రజలు తమ కష్టం గురించి చెప్పుకోవాలంటే వినడానికి ఒక్కరోజు కూడా తీరిక లేదు ఎంతసేపు నవరత్నాల గురించి తప్ప తిరిగే ధరలు నిరుద్యోగం గిట్టుబాటు లేని వ్యవసాయం రక్షణ కరువై చేతివృత్తులు కవులు రైతులు ఈ ప్రభుత్వానికి కనిపించడం లేదు పైగా కరెంటు సార్జీలు ఇసుక ధరలు ప్రభుత్వమే పెంచింది ఉపాధిని దెబ్బతీస్తున్నారు చిన్న పరిశ్రమలు మూతబడుతున్నాయి వైసిపి పాలనలో ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తున్నారు నిరసనను కూడా తెలియజేయడానికి వీలు లేకుండా నిర్బంధాలు ముంద అరెస్టులో బైండోవర్ కేసులు బనాయిస్తున్నారు ప్రజా సమస్యలపై కలశకట్టుగా పోరాడాలని విజయవాడలో ఈ నెల 15 జరుగు సిపిఎం ప్రజా రక్షణ భేరి మోగిస్తుంది అందరూ కదిలి రండి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం రాష్ట్రంలో అసమానతలు లేని అభివృద్ధిని సాధిద్దాం అన్నారు. ఈ కార్యక్రమంలో శిరగం రాజు టుకూరు సోమనాయుడు. భూలోక కుమ్మరి వెంకటేష్ ఓంద్రు కొండమ్మ ఎంగిలి భూలోకమ్మ తదితరులు పాల్గొన్నారు.

## యూ.టి.ఫ్ నూతన కమిటీ ఎన్నిక...




ఎటపాక, నవంబర్ 10, ప్రభాతవార్త

ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నూతన కమిటీ ఎన్నిక యూ.టి.ఫ్ జిల్లా కార్యదర్శి కృషయ్య సమక్షంలో శుక్రవారం యూ.టి.ఫ్ మండల కార్యాలయంలో జరిగింది. మండల అధ్యక్షుడుగా యస్.వి.వి.సాగర్ ప్రధాన కార్యదర్శిగా కే.శ్రీనివాస్‌ను గౌరవ అధ్యక్షులుగా పూనెం నాగేశ్వరరావు కోశాధికారిగా ప్రభాకర్ మహిళా సహాయ అధ్యక్షురాలుగా షేక్ జహిదా బేగం సహాయ అధ్యక్షులుగా కాటం హరినాథ్ ఎన్నుకోవడం జరిగింది. అనంతరం జిల్లా కార్యదర్శి కృష్ణయ్య మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రతిపక్షం ఉన్నప్పుడు చేసిన వాగ్దానాలను అమలు చేయడం పూర్తిగా విఫలం అయిందని అన్నారు. అధికారంలోకి వచ్చాక ఇచ్చిన మాట మర్చిపోయిందని ఎద్దేవా చేశారు. ఏజన్సీ ప్రాంతంలోని మెగా డి.ఎస్సీ నిర్వహించి ఉపాధ్యాయుల ఖాళీలను భర్తీ చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తామని అన్నారు. అయిన అధికారంలోకి వచ్చి నాలుగున్నర ఎండ్లు అవుతున్న ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయలేదని అన్నారు. ఏకోపాధ్యాయ పాఠశాల ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి డి.ఎస్సీ నిర్వహించి ఉపాధ్యాయుల ఖాళీలను భర్తీ చేయాలి అని కోరారు.

## మాతృభూమిలో డా.జమాల్ ఖాన్ నిరంతర వైద్యసేవలు

### తెలుగు రాష్ట్రాల నుండి క్యూ కడుతున్న రోగులు -రాష్ట్రం దాటినా జనం మనిషి జమాల్‌కు తగ్గని జనాదరణ

వి.ఆర్.పురం, నవంబర్ 10, ప్రభాతవార్త



ప్రముఖ, సుప్రసిద్ధ ఆయుర్వేద వైద్యులు, అడవి దేవుడు డా.జామాల్ ఖాన్ తన మాతృభూమి అయిన ఒడిస్సా రాష్ట్రం, మోటు తాలుక లోని ఇష్మాయిల్ నగర్‌లో గల, అఫ్రీన్ ఆయుర్వేద దవాఖాన ఇప్పుడు నిరంతర వైద్య శిబిరంగా మారింది. ఇటివల వరకు సంబంధిత దవాఖానలో వారానికి ఒక్కరోజు మాత్రమే తన వద్దకు వచ్చే రోగులకు వైద్య సేవలు అందించిన జమాల్ ఖాన్, ఇప్పుడు తన శిబిరాన్ని నిరంతర వైద్య శిబిరంగా రూపు దిద్దారు. దీంతో గడిచిన మూడు రోజులుగా, ఎపి, తెలంగాణా రెండు తెలుగు రాష్ట్రాల నుండి రోగులు జమాల్ ఖాన్ వైద్యం కోసం వైద్య శిబిరానికి క్యూ కడుతున్నారు.

### అధికారుల చర్యలతో, రోగులకు తప్పని తిప్పలు.........

ఆంధ్రా ప్రాంతంలోని వి.ఆర్.పురం, చింతూరు, కూనవరం, ఎటపాక మండలాల్లో గత నెల 6న వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఆర్.ఎం.పి, పి.ఎం.పిల వైద్య శిబిరాలపై దాడులు నిర్వహించి క్లీనిక్‌లను మూసేశారు. ఇదే క్రమంలో ఆయుర్వేద వైద్యులు జమాల్‌ఖాన్‌కు చెందిన ఎటపాక, నిమ్మలగూడెం గ్రామాల్లోని అఫ్రీన్ ఆయుర్వేద దవాఖానలపై సైతం దాడులు నిర్వహించి, సంబంధిత ఆయుర్వేద వైద్యశాలను మూసివేసిన విషయం పాఠకులకు తెలిసిందే. ఈ పారిణామంతో డాక్టర్ జమాల్ ఖాన్ గడిచిన 4రోజులుగా తన వైద్య సేవలను రోగులకు ఇష్మాయిల్ నగర్‌లోని క్యాంపులోనే అందిస్తున్నారు. అయితే జమాల్ ఖాన్ వనమూలికల వైద్యం పట్ల ఆసక్తి ఉన్న సుదూర ప్రాంతాల రోగులు, అధికారుల చర్యల పట్ల తమకు ఇంతకాలం అందుబాటులో ఉన్న వైద్యం ఇప్పుడు అందనంత దూరమైందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### అవార్డు గ్రహీతను అవమానిస్తారా?........

ఇటీవల దేశ రాజధాని ఢిల్లీలో హొలిస్టిక్ మెడిసిన్ రిసెర్చ్ ఫౌడేషన్ ఆధ్వర్యంలో 3.వ ప్రపంచ స్థాయి మహాసభ జరిగింది. అట్టి మహాసభలో నేపాల్, యూకె, బంగ్లాదేశ్, ఆస్ట్రేలియా, మలేషియా, సింగపూర్, శ్రీలంక, ఫిలిపియన్స్, కెనడా, ఇండోనేషియా పది దేశాలకు చెందిన సాంప్రదాయ ఆయుర్వేద వైద్య ఉద్దండులు పాల్గొన్నారు. అట్టి మహాసభలో, డాక్టర్ జమాల్ ఖాన్‌కు అరుదైన రాష్ట్రీయ వైద్య సమ్మాన్ అవార్డుతో సత్కరించిన విషయం మనందరికీ తెలిసిందే. అయితే తన ఆయుర్వేద వైద్య సేవలతో, మన్యానికి కీర్తి ప్రతిష్టలు తీసుకొని వచ్చిన, అవార్డు గ్రహీతను అవమానిస్తారా? అంటు ఆయన అభిమానులు అధికారుల తీరును ప్రశ్నిస్తున్నారు.

### జమాల్ ఖాన్ ఆయుర్వేద కేంద్రాలను పునరుద్ధరించాలి.........

ఎన్నో ఏళ్లుగా తన వనమూలికల వైద్యంతో తన వద్దకు వెళ్లిన రోగులకు ఉచితంగా వైద్య సేవలు అందించి, పాముకాటు, ఇతరత్రా దీర్ఘకాలిక రోగాలను నయంచేసి ఎందరివో ప్రాణాలు కాపాడిన, ప్రాణదాత జమాల్ ఖాన్ ఆయుర్వేద వైద్య శిబిరాలను పునరుద్ధరించాలని రోగులు డిమాండ్ చేస్తున్నారు. అధికారులు ఆదిశగా ఆలోచించి, తమకు జమాల్ ఖాన్ వనమూలికల వైద్యం అందుబాటులోకి తేవాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

## భవిష్యత్ గ్యారంటీ బాబు ష్యూరిటీ కార్యక్రమానికి అపూర్వమైన ప్రజాస్పందన : తెదేపా మాజీ ఎమ్మెల్యే పల్లా

గాజువాక, నవంబర్ 10,ప్రభాతవార్త



చంద్రబాబు నాయుడు ప్రకటించిన భవిష్యత్తు షూరిటీ-బాబు గ్యారెంటీ పథకాలకు రాష్ట్ర ప్రజలు అపూర్వ రీతిలో స్పందిస్తున్నారని, ఎప్పుడు ఎన్నికలు జరిగినా వైసిపి తెలుగుదేశం పార్టీ ప్రభంజనంలో కొట్టుకుపోతుందని విశాఖ పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. గాజువాక తెదేపా కార్యాలయంలో 72,73,74,75,76, వార్డుల కార్యకర్తల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ 4సం 8 నెలల జగన్మోహన్ రెడ్డి పాలల్లో నవ్యాంధ్రప్రదేశ్ దేశంలోనే నవ్వుల ఆంధ్రప్రదేశ్ అయిందని అన్నారు. తన అసమర్థతను కప్పి పుచ్చుకోవడానికి వ్యవస్థను అడ్డుపెట్టుకొని ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు నాయుడు పైన తప్పుడు కేసులు పెడుతూ పగటి కలలు కంటున్నారని అన్నారు. విజ్ఞులైన రాష్ట్ర ప్రజలు వైసిపి పార్టీని కూకటి వేళ్లతో పెకలిస్తారని అన్నారు. భవిష్యత్తు ష్యూరిటీ- బాబు గ్యారెంటీ. ప్రతిష్టాత్మకంగా ప్రజలలోనికి తీసుకువెళ్లాలని అన్నారు. ఓటరు ఎన్రోల్మెంట్ పైన ప్రత్యేకమైన దృష్టి సారించాలని కోరారు. గాజువాక నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త ప్రత్యేక ఆహ్వానితులు జరిగిన ఈ కార్యక్రమంలో జీవీఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గంధం శ్రీనివాసరావు, తెదేపా నాయకులు పులి వెంకటరమణారెడ్డి, మొల్లి పెంటిరాజు, తమ్మిన విజయకుమార్, సింగార్ అనంత్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గాజువాకలో ఢిల్లీ బీజేపీ పరిశీలకులు సాయిరాం పర్యటన

### -బూత్ స్థాయిలో పార్టీ బలోపేతమే లక్ష్యం : బీజేపీ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు

గాజువాక, నవంబర్ 10, ప్రభాతవార్త



గాజువాక 65వ వార్డు బానోజీతోటలో బీజేపి గాజువాక కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు ఆధ్వర్యంలో ఢిల్లీ నుండి వచ్చిన పరిశీలకులు సాయిరాంతో కలసి పోలింగ్ బూత్ అధ్యక్షులను ఇంటింటికి వెళ్లి కలిసారు. నియోజకవర్గంలో పార్టీ స్థితిగతులను వివరించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ఓటర్లకు తెలియజేస్తున్నామని తెలిపారు. సాయిరాం మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో బీజేపిని గాజువాకలో అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అన్నారు. ప్రతి బూత్‌లో వున్న ఓటరు లిస్టు తీసుకొని ప్రతి పేజికి ఒక అధ్యక్షులను నియమించ వలసిన సూచనలు ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు శర్మ, మండల అధ్యక్షులు పేర్ల అప్పారావు, నాగేశ్వరరావు, రంజిత్, దుర్గాభవాని, అనురాగ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక నాయకులు మన్యం దేవిడ్‌కు ఘన నివాళులు




గాజువాక, నవంబర్ 10, ప్రభాతవార్త

విజయవాడ నగర మున్సిపల్ యూనియన్ ప్రధాన కార్యదర్శి మన్యం దేవిడ్ అకాల మరణం కార్మిక లోకానికి తీరనిలోటని జీవీఎంసీ కాంట్రాక్టు యూనియన్ నాయకులు అన్నారు. జీవీఎంసీ 87వ వార్డు పాతగాజువాక కార్మికుల మస్టర్ పాయింట్ వద్దనుండి సచివాలయం వద్ద శుక్రవారం సంతాప కార్యక్రమం జరిగింది. జీవిఎంసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు మాట్లాడుతూ మన్యం దేవిడ్ అనారోగ్యం కారణంతో మృతి చెందడం బాధాకరం అని అన్నారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలియజేసారు. ఆయన సేవలను కొనియాడారు. ముందుగా ఆయనకు శ్రద్ధాంజలి ఘటిస్తూ ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గాజువాక జోన్ కమిటీ అధ్యక్షులు గొలగాని అప్పారావు, వర్కింగ్ ప్రెసిడెంట్ సోమరాజు, గణేష్, రమారావు, దేవి, పైడ్రాజు, సత్తిబాబు, దమయంతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయం

హుకుంపేట, నవంబర్ 10, ప్రభాతవార్త



కులమత పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయం అని జగనన్న పాలనలో ప్రతి పేదవాడికి మేలు జరిగిందని అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అన్నారు. రాష్ట్రానికి జగన్ ఎందుకు కావాలి పల్లెకు పోదాం కార్యక్రమంలో భాగంగా డి చింతల వీధి దిగుడు పుట్టుగుడ గ్రామాలలో శుక్రవారం ఆయన పర్యటించారు. అనంతరం గూడ సచివాలయ కేంద్రంలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించి పార్టీ జెండా ఎగురవేశారు. రాష్ట్రానికి జగన్ ఎందుకు కావాలని కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జగన్‌తోనే రాష్ట్రానికి మంచి భవిష్యత్తు ఉందని గిరిజన ప్రాంతంలో పథకాలు అందించడమే కాకుండా ప్రత్యేక దృష్టి సారించారన్నారు. అటవీ హక్కు పత్రాలు పంపిణీ చేసి పూర్తి హక్కు కల్పించే ప్రభుత్వము ఏ రాష్ట్రంలో చేయలేదని ఆయన పేర్కొన్నారు. గ్రామ సచివాలయం వ్యవస్థ ఏర్పాటు చేసి సమస్యల పరిష్కారం జరగడానికి ప్రజలకు మేలు చేసిన ప్రభుత్వం ఒక వైసీపీకే దక్కిందన్నారు. కొండ కోనల్లో నివసిస్తున్న మన గిరిజన కోసం ఆరోగ్య సురక్ష వంటి బృహత్తర కార్యక్రమాలు చేపట్టి ప్రజల చెంతనే వైద్యం అందుతుందని ఇటువంటి మహత్తర కార్యక్రమాలు చేపట్టిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అవసరం రాష్ట్రానికి ఎంతో ఉందని గిరిజన అభ్యున్నతే ప్రధమ ధ్యేయంగా పనిచేస్తున్న వైసిపి ప్రభుత్వాన్ని ప్రజలు ఆదరించాలని ఆయన కోరారు. జడ్పిటిసి సభ్యులు రేగం మత్స్యలింగం, ఎంపిపి వెంకట్రావు, వైసిపి మండల అధ్యక్షులు గెమ్మెలి, కొండబాబు, నాయకులు గండిబోసి సత్యం, సొమ్మెల్, వైస్ ఎంపీపీ ప్రియాంక, సర్పంచ్ వెంకటపూర్ణిమ, కోటి బాబు, అనిల్, సింహాచలం పాల్గొన్నారు.

## మార్కెటింగ్ విధానాన్ని కొత్త పుంతలు తొక్కించాలి



గాజువాక, నవంబర్ 10,ప్రభాతవార్త

విశాఖ స్టీల్ ప్లాంట్‌లో నాన్ ఎగ్జిక్యూటివ్‌గా జాయిన్ అయి నేడు డైరెక్టర్(కమర్షియల్)గా అర్హత సాధించిన జివిఎన్ ప్రసాద్‌ను వారి కార్యాలయంలో శుక్రవారం స్టీల్ సిఐటి యు కార్యవర్గం కలసి అభినందించారు. ఈ సందర్భంగా స్టీల్ సిఐటియు గౌరవాధ్యక్షులు జె అయోధ్య రామ్ మాట్లాడుతూ నేడు స్టీల్‌ప్లాంట్ మార్కెటింగ్ విధానాలు మూలంగా అత్యంత కష్ట కాలంలో ఉందని, దీనిని అధిగమించి స్టీల్ మార్కెట్లో మన స్టీల్‌కి ఉన్న మంచి పేరును మరింత ఇనుమడించే విధంగా మార్కెటింగ్ విధానాలను కొత్త పుంతలు తొక్కించాలని ఆయన కోరారు. దీనికి స్టీల్ సిఐటియుగా పూర్తి మద్దతును అందిస్తామని ఆ దిశగా మీ ఆలోచనలను పంచుకోవడానికి మేము సిద్ధంగా ఉన్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్టీల్ సిఐటియు ప్రధాన కార్యదర్శి యు రామస్వామి, స్టీల్ సిఐటియు అధ్యక్షులు వైటి దాస్, కార్యదర్శవర్గ సభ్యులు పి శ్రీనివాసరాజు, గంగాధర్, యు వెంకటేశ్వర్లు, టివి కె రాజు, కె.వి సత్యనారాయణ, కృష్ణమూర్తి, మరిదయ్య, కార్యవర్గ సభ్యులు కెఆర్ కె రాజు, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దార్ కార్యాలయంలో బూత్ లెవెల్ అధికారుల సమావేశం

పెదబయలు, నవంబర్ 10,ప్రభాతవార్త



బిఎల్‌ఓలతో మాట్లాడుతున్న తహశీల్దార్ కృష్ణారావు స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం బూత్ లెవెల్ అధికారుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో 18 ఏళ్ళు నిండిన యువత యువకులకు ఓటరు జాబితాలో పేర్లను నమోదు చేయుటకు ఏవిదంగా అన్నా అంశంపై తహశీల్దార్ సిహెచ్ కృష్ణారావు అవగాహనా కల్పించారు. డిసెంబర్ 3,4 తేదీల్లో వారికీ కేటాయించిన బూతుల్లో అందుబాటులో ఉండాలని వివాహనంతరం అలాగే మృతి చెందిన వారు నూతనగా ఓటరు నమోదు అరిశీలించి నమోదు చేయాలన్నారు. పేర్లు మార్పు కొరకు అందుబాటులో గల సంబంధిత అధికారులకు సంప్రదించాలని తహశీల్దార్ కృష్ణరావు పేర్కొన్నారు.

## జగన్మోహన్ రెడ్డీ ఎందుకు సిఎం కావాలి అనే కార్యక్రమం



పెదబయలు నవంబర్ 10ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్‌కి మళ్లీ వైస్ జగన్మోహన్ రెడ్డీ ఎందుకు సిఎం కావాలి అనే కార్యక్రమాన్ని మండలం అధ్యక్షులు వంతాల ఆనందరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జేసిస్ కన్వినర్ గంపరాయి అజయ్ కుమార్ స్థానిక సర్పంచ్ చెండా రవిశంకర్ జడ్పీటీసీ సభ్యులు కూడా బొంజుబాబు రాష్ట్ర కార్యదర్శి జర్సింగి సూర్య నారాయణ మాజీ జడ్పీటీసీ కొంటా సూర్యనారాయణ మాజీ జడ్పీటీసీ జర్సింగి గంగభవాని రూడాకొట్ట సర్పంచ్ కాతారీ సురేష్ కుమార్ నాయకులు కొమ్మ బాలరాజు రవి తదితరులు పాల్గొన్నారు.

## కార్తీకమాసం పురస్కరించుకొని ప్రత్యేక బస్సులు

నర్సీపట్నం, నవంబర్ 10, ప్రభాతవార్త



కార్తీకమాసం పురస్కరించుకొని నర్సీపట్నం ఆర్టీసీ డిపో నుంచి పంచరామ క్షేత్రాలు, శబరిమల యాత్రకు ప్రత్యేక బస్సులు నడుపుతున్నామని ఆర్టీసి డిపో మేనేజర్ ధీరజ్ తెలిపారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ వాడపల్లి వెంకటేశ్వరస్వామి పుణ్యక్షేత్రానికి ప్రతీ శనివారం ఉదయం 5 గంటలకు బస్సు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. గ్రూపులుగా వెళ్లే ప్రయాణికులకు ప్రత్యేక సదుపాయం ఉంటుందని పేర్కొన్నారు. ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## చెట్టుపల్లిలో రాష్ట్రానికి జగనే ఎందుకు కావాలి కార్యక్రమం



నర్సీపట్నం, నవంబర్ 10, ప్రభాతవార్త

శుక్రవారం నర్సీపట్నం మండలం చెట్టుపల్లి-1 సచివాలయంలో ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎంపిపి సుర్ల రాజేశ్వరి మాట్లాడుతూ పాదయాత్రలో ఇచ్చిన హామీలను నెరవేర్చారన్నారు. రాజకీయాలు, పార్టీలు, కులమతాలకు అతీతంగా అర్హత గల వారందరికి సంక్షేమ పథకాలు అందజేస్తున్నారన్నారు. అటువంటి ముఖ్యమంత్రి మనం గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఎంపిడిఒ జయమాధవి, మండల పార్టీ అధ్యక్షులు సుర్ల సత్యనారాయణ, వైస్ ఎంపిపి ఇన్నం రత్నం, జెఎఎస్ మండల కన్వీనర్ చినాబు, యూత్ అధ్యక్షులు నానాజీ, మహిళ అధ్యక్షురాలు, సచివాలయం కన్వీనర్లు మావూరి రాజారావు, రమణ, సచివాలయం సిబ్బంది, వాలంటీర్స్, గృహసారధులు పాల్గొన్నారు.

## 60లక్షలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

నర్సీపట్నం, నవంబర్ 10, ప్రభాతవార్త



నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్గా గణేష్ శుక్రవారం నర్సీపట్నం మున్సిపాలిటీలోని పలు వార్డుల్లో రూ.80లక్షలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 20వ వార్డు సీతయ్యపాలెం సంబంధించి రూ.5 లక్షలతో సిసి రోడ్డు, 19వ వార్డు పాతబయపురెడ్డిపాలెం, కొత్తబయపురెడ్డి పాలెంకు సంబంధించి 20లక్షలతో సిసి రోడ్డు, డ్రైన్లు, 20వ వార్డు కొత్తబయపురెడ్డి సచివాలయం బలిఘట్టంకు సంబంధించి రూ. 5లక్షలతో సిసి రోడ్డు నిర్మిస్తున్నట్లు చెప్పారు. అలాగే 18వ వార్డు బలిఘట్టం సంబంధించి రూ.12 లక్షలతో సిసి రోడ్డు, 17వ వార్డు బలిఘట్టంకు సంబంధించి 18లక్షలతో సిసి రోడ్డు, డ్రైన్లు, కల్వర్టుల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి, వైస్ చైర్మన్ కోనేటి రామకృష్ణ, మున్సిపల్ కమిషనర్ రవిబాబు, వైసిపి మున్సిపాలిటీ అధ్యక్షులు ఏకా శివ, జగనన్న సచివాలయాల కన్వీనర్ తమరాన శ్రీను, వైసిపి కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

## నర్సీపట్నం నియోజకవర్గ బిఎస్పీ అభ్యర్థిగా బొట్టా నాగరాజు

### నర్సీపట్నంలో విజయవంతమైన బహుజన రాజ్యాధికార సభ

నర్సీపట్నం, నవంబర్ 10, ప్రభాతవార్త



బహుజన్ సమాజ్ పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ అభ్యర్థిగా బొట్టా నాగరాజుని పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బి.పరంజ్యోతి ప్రకటించారు. గురువారం సాయంత్రం నర్సీపట్నం సిటీ క్లబ్ ఆవరణంలో బిఎస్సీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ బొట్టా నాగరాజు అధ్వర్యంలో బహుజన రాజ్యాధికార సభ నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిధిగా హాజరైన పరంజ్యోతి మాట్లాడుతూ రాష్ట్రంలో 10 శాతం ఉన్న రెండు కులాలు మాత్రమే అధికారంలో ఉంటున్నాయని, 85 శాతం ఉన్న బహుజనులు మాత్రం అధికారానికి దూరంగా ఉన్నారన్నారు. బహుజనులకు రాజ్యాధికారం సాధించడమే బియస్పి ప్రధానం లక్ష్యమన్నారు. అందులో భాగంగా ప్రజల మనిషి, నిత్యం ప్రజా సమస్యలపై పోరాటం చేసే బొట్టా నాగరాజుకి నియోజకవర్గ అభ్యర్థిగా ప్రకటించామని, నియోజకవర్గంలో బహుజనులంతా ఆయనకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వాలు ప్రజల్ని మోసం చేస్తున్నాయని, వాటిని ఇంటికి పంపించే సమయం వచ్చిందన్నారు. అలాగే నర్సీపట్నం. నియోజకవర్గ పార్టీ అభ్యర్థి నాగరాజు మాట్లాడుతూ నన్ను అభ్యర్థిగా ప్రకటించిన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పరంజ్యోతికు కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటి వరకు ఇక్కడ పాలించిన ఎమ్మెల్యేలంతా భూదందాలు, లంచాలకు మరిగి నర్సీపట్నం ప్రజల్ని దోచుకుంటున్నారని ధ్వజమెత్తారు. సభ ప్రారంభానికి ముందు సిఎంఆర్ సెంటర్ నుండి అబీద్ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అలాగే ర్యాలీలో ఏర్పాటు చేసిన కోలాటం పలువురిని ఆకట్టుకుంది. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరణం తిరుపతిరావు, విశాఖ జిల్లా అధ్యక్షులు బోని కృష్ణ, ఇంచార్జ్ ప్రభాకర్, అనకాపల్లి జిల్లా అధ్యక్షులు చిన్నరావు, జిల్లా నాయకులు సుభాషిణి, నియోజకవర్గ అధ్యక్షులు ఎన్.చిరంజీవి. కార్యదర్శి సంజీవ్ వాడపల్లి, కన్వీనర్ కొల్లు గంగాధర్, బివియస్ జిల్లా కన్వీనర్ ఆనంద్, పార్టీ టౌన్ కన్వీనర్ సూరిబాబు కిల్లడ, సీనియర్ నాయకులు చిటికెల అప్పలనాయుడు పాల్గొన్నారు.

## మహిళా సాధికారితే... రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్

గొలుగొండ, నవంబర్ 10, ప్రభాతవార్త



మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకే రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్ అన్నారు. చీడిగుమ్మల గ్రామంలో జెడ్పిటిసి నిధులు 10 లక్షలతో నూతనంగా నిర్మించిన మహిళా సాధికారిక భవనంను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలని ప్రభుత్వం ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. చీడిగుమ్మల 2 సచివాలయంలో మళ్లీ జగనే కావాలి కార్యక్రమంలో పాల్గొని ఎమ్మెల్యే ప్రసంగించారు. అలాగే మళ్లీ జగనన్నే ముఖ్యమంత్రిగా రాష్ట్రానికి కావాలంటూ చేపట్టిన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన అన్నారు. ప్రజలు కోరుకుంటున్నారని మరలా జగనన్నే ముఖ్యమంత్రిని చేయాలని ఉద్దేశంతో సిద్ధంగా ఉన్నారన్నారు. జగనే ఎందుకు ముఖ్యమంత్రి కావాలో వివరిస్తూ ఇచ్చిన హామీలన్నీ తూచా తప్పకుండా అమలు చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డిదే అన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చిటికెల భాస్కర్ నాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు లెక్కల సత్యనారాయణ, జడ్పిటిసి సుర్ల వెంకటగిరి బాబు, ఎంపీపీ గజ్జల మణికుమారి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షురాలు సుజాత, వైస్ ఎంపీపీ వైస్ ఎంపీపీ ఆదినారాయణ, ఎంపీటీసీ లెక్కల అప్పలనాయుడు, పిఎసిఎస్ అధ్యక్షులు కిలపర్తి పెద్దిరాజు, ఏఎంసి చైర్మన్ కొల్లు సత్యనారాయణ, ఎంపీడీవో ఎస్ దేవిడ్ రాజు, సర్పంచ్ చిన్నబ్బాయి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 11న వీరభద్రనగర్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

పీఎం పాలెం, నవంబర్ 10, ప్రభాతవార్త

11న పులగవాణిపాలెం మెయిన్ రోడ్ క్రాసింగ్ లైన్స్ తొలగించే పనులు పెట్టడం వలన ఉదయం 9గంటల నుండి సాయంత్రం 3గంటల వరకు వీరభద్రనగర్, ప్రశాంతినగర్, బీసీ కాలనీ, శ్రీప్రకాష్ స్కూల్ ఏరియాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగునని పోలాకి శ్రీనివాసరావు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆపరేషన్ జోన్ 3 విశాఖపట్నం తెలిపారు.

## కరువు మండలంగా ప్రకటించాలని సిపిఎం పార్టీ ఆందోళన

ముంచంగిపుట్టు, నవంబర్ 10, ప్రభాతవార్త




ముంచింగిపుట్టు మండల వ్యాప్తంగా సకాలంలో వర్షాలు కురువకపోవడంతో వరి, రాగులు, సాములు, చిరుధాన్యాలు, వాణిజ్య పంటలతో పాటు రాజ్ పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని, అందుకు కరువు మండలంగా ప్రకటించి నష్టపోయిన గిరిజన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం మండల కేంద్రంలో గల ఎంపీడీవో కార్యాలయ సమావేశం మందిరంలో జరిగిన సర్వసభ్య సమావేశ మందిరం ఎదుట సిపిఎం నాయకులు, గిరిజన రైతులు ఆందోళన చేపట్టారు. తక్షణమే అధికారులు స్పందించి కరువు మండలంగా ప్రకటించి నష్టపోయిన గిరిజన రైతులకు ఆదుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి పి.భీమరాజు రాష్ట్ర ప్రభుత్వానికి కోరారు. లేనిపక్షంలో భవిష్యత్తులో గిరిజన రైతులతో భారీఎత్తున ఆందోళన చేపడతామని ఆయన హెచ్చరించారు. అనంతరం స్థానిక వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాసబాబుకు నష్టపోయిన రైతుల దరఖాస్తులు అందజేశారు. సిపిఎం పార్టీ నాయకులు ఎం.ఎం శ్రీను, నారాయణ, గాసిరం దొర, జీనాబంధలతో పాటు గిరిజన రైతులు పాల్గొన్నారు.

## మండల స్థాయి అధికారులు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు

### ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర -వాడి వేడిగా మండల సర్వసభ్య సమావేశం -పలు సమస్యలపై అధికారులను నిలదీసిన ఎంపిటిసిలు సర్పంచులు -విద్యాశాఖలో నాడు నేడు పనులు, జీవో నెం.3పై వాడి వేడిగా సాగిన సర్వసభ్య సమావేశం

ముంచంగిపుట్టు, నవంబర్ 9 ప్రభాతవార్త



అన్ని ప్రభుత్వ శాఖల మండల స్థాయి అధికారులు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని అధికారులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ జవాబుదారీతనంగా విధులు నిర్వహించాలని జిల్లా పరిషత్ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర అన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు వ్యాలీ నియోజకవర్గం ముంచంగిపుట్టు మండల కేంద్రంలో శుక్రవారం స్థానిక ఎంపీడీవో ఆధ్వర్యంలో ఎంపీపీ అరిసెల సీతమ్మ అధ్యక్షతన ఆరవ విడత మండల సర్వసభ్య సమావేశం వాడి వేడిగా జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల సర్వసభ్య సమావేశంలో తొలుత రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న పలు సంక్షేమ పథకాలు గురించి జిల్లా పరిషత్ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర సభ్యులకు వివరించడం జరిగింది. అనంతరం సమావేశంలో ప్రధానంగా విద్య శాఖకు సంబంధించి నాడు నేడు పనులు పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరతతో పాటు జీవో నెం.3 రద్దు వంటి అంశాలపై వాడి వేడి చర్చతోపాటు మాటల యుద్ధం సాగింది. గ్రామాల్లో ప్రభుత్వ పథకాలపై అధికారుల పర్యవేక్షణ కొరవడం ముఖ్యంగా ఇంజనీరింగ్ అధికారులు మండల కేంద్రంలో అందుబాటులో ఉండకపోవడం స్థానిక సిహెచ్సి వైద్యాధికారులు సక్రమంగా విధులు నిర్వహించకుండా నిర్లక్ష్యం వహించడం వంటి సమస్యలపై అలాగే విద్యాశాఖలో నాడు నేడు పనులు సక్రమంగా జరగడం లేదని చాలాచోట్ల పాఠశాల భవనాలు అసంపూర్తిగా ఉండడమే కాకుండా కొన్ని గ్రామాల్లో అసలు పాఠశాలలు లేవని దీంతో విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారని అదేవిధంగా పాఠశాల భవనాలు లేక విద్యార్థులు గ్రామాల్లో రచ్చబండల వద్ద ఆరుబయట విద్యను అభ్యసిస్తున్నారని సభ్యులు ధ్వజమెత్తారు. జీవో నెంబర్ 3 రద్దు వలన కేవలం మైదాన ప్రాంతంలో గల గిరిజనేతర నిరుద్యోగులకు ఉద్యోగులకు మేలు జరుగుతుందే తప్ప గిరిజన ఉద్యోగులకు గాని నిరుద్యోగులకు గాని ఎటువంటి మేలు జరగడంలేదని వారన్నారు. గిరిజన ప్రాంతంలో ఉద్యోగాలు కేవలం గిరిజనేతరులకే వస్తున్నాయి తప్ప గిరిజన నిరుద్యోగులకు రావడంలేదని టిడిపి దారిల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి, సిపిఎం లక్ష్మీపురం పంచాయతీ సర్పంచ్ కొర్ర త్రినాథ్, వైస్ ఎంపీపీ పాటు బోయి సత్యనారాయణలు, సభ్యులు ధ్వజమెత్తారు. సర్వసభ్య సమావేశానికి గైర్హాజరైన మండలస్థాయి అధికారులపై సంబంధిత ఉన్నతాధికారులకు జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేస్తామని ఆమె అన్నారు. విద్యాశాఖకు సంబంధించి త్వరలోనే ఖాళీలు భర్తీ అయ్యేవిధంగా చర్యలు చేపడతామని ఆమె హామీ ఇచ్చారు అనంతరం విద్యా వైద్యం త్రాగునీరు రహదారులు రెవెన్యూ వ్యవసాయ శాఖ గిరిజన సహకార సంస్థ వంటి శాఖల పనితీరు అభివృద్ధి సమస్యలపై సుదీర్ఘ చర్చ జరిగింది ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కే కిరణ్ కుమార్, తహశీల్దార్ నర్సమ్మ, గిరిజన సహకార సంస్థ మేనేజర్ సిహెచ్ మోహన్, వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్ బాబు, ఏటిడబ్ల్యూఓ స్వర్ణలత, ఎంపీటీసీలు సర్పంచులు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కృష్ణాదేవి పేట రేంజర్ కార్యాలయంలో అటవీ అమరవీరుల దినోత్సవం

గొలుగొండ, నవంబర్ 10, ప్రభాతవార్త



అటవీ శాఖలో విధి నిర్వహణలో అమరులైన సిబ్బందికి నివాళులర్పిస్తూ కృష్ణా దేవి పేట రేంజర్ కార్యాలయంలో అమరవీరుల దినోత్సవం నిర్వహించారు. రాష్ట్ర అటవీ అమరవీరుల సందర్భంగా ఏర్పాటుచేసిన సంస్మరణ దినం ఘనంగా నిర్వహించారు. అమరులైన తోటి సిబ్బందికి నివాళులర్పించి నినాదాలు చేశారు. ఆనంతరం ర్యాలీలో మార్చ్ ఫాస్ట్ నిర్వహిస్తూ సిబ్బందిని స్మరించారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో కేవీ రాజేష్, గొలుగొండ సెక్షన్ అధికారులు లక్ష్మణ్, సుబ్బారావు, గార్డులు గౌరేశు, సత్యనారాయణ, ఎరుకులమ్మ, బ్యేస్ క్యాంఫ్ సిబ్బంది తదితరులు పాల్లోన్నారు.


## జగనన్నతో ప్రతి కుటుంబానికీ మేలు

### గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి



పాడేరు,నవంబర్10, ప్రభాతవార్త

ఈ నాలుగేళ్ల కాలంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ప్రతి కుటుంబానికీ మేలు జరిగిందని పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. చింతపల్లి మండలం కోటగున్నాలు కాలనీ, కోటగున్నాలు, నిమ్మపాడు, కుడుముసారి, తురుబొంగుల గ్రామాలలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 282 గడపలను సందర్శించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ నాలుగేళ్ల కాలంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో సంక్షేమ పథకాల రూపంలో అందించిన ఆర్థిక సాయాన్ని గణంకాలతో సహా వివరించే ప్రయత్నం చేశారు. జగన్మోహన్ రెడ్డి ప్రతి పేద కుటుంబానికి చేసినటువంటి మేలుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా భాగ్యలక్ష్మి మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గరనుంచి వివిధ సంక్షేమ పథకాల రూపంలో ప్రతి కుటుంబానికీ మేలు చేసి భరోసాగా నిలవడమే లక్ష్యంగా పనిచేసిందని చెప్పారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేశారా? లేదా? తన వాడా? పగవాడా? మన వాడా? ఏ రాజకీయ పార్టీ? ఏ కులం అనే విషయాలను పక్కనపెట్టి అర్హత ఒకటే ప్రామాణికంగా తీసుకొని సంక్షేమ పథకాలు అమలు చేసినటువంటి భారతదేశంలో ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ మాత్రమే అన్నారు.అందులో పారదర్శకతను చూపించినటువంటి మొట్టమొదటి వ్యక్తి జగన్మోహన్ రెడ్డిని చెప్పేందుకు తాను ఎంతో సంతోషిస్తున్నానన్నారు. ప్రజలు చేత ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులు అంతా ప్రజలకు జవాబిదారితనంగా ఉండాలని ప్రతి శాసనసభ్యులు తమను గెలిపించిన ప్రజల వద్దకు వెళ్లి సమస్యలు తెలుసుకుని పరిష్కారం దిశగా అడుగులు వేయాలన్న ఉద్దేశంతో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని రూపొందించడం జరిగిందని ఆమె చెప్పారు. అందుకే రాష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తుందని 2024లో మళ్లీ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చి రాష్ట్రంలో మళ్లీ సుభిక్ష పాలన చేయబోతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బొండా కాంతమ్మ, వైస్ సర్పంచ్ ఆగురు కోటి, బొండా సింహాచలం, స్థానిక ఎంపీటీసీ గెమ్మిలి పార్వతి, ఎంపీపీ కోరాబు అనూషా దేవి, జడ్పిటిసి పోతురాజు బాలయ్య పడాల్, మండల పార్టీ అధ్యక్షుడు మోరి రవి, సర్పంచ్ ఫోరం అధ్యక్షుల దురియ పుష్పలత, తమ్మెంగుల సర్పంచ్ సమితి లక్ష్మయ్య, ట్రైకార్ డైరెక్టర్ సుర్ల లోవరాజు, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు నాగూరు బాబు, కో ఆప్షన్ సభ్యులు నాజర్ వలీ, స్వచ్ఛంద్ర కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ మీరా, ఎంపీటీసీ పద్మ, సచివాలయ కన్వీనర్ బచ్చుల బొజ్జన్న దొర, గబాలంగి మోహన్, సాగిన శ్రీరాములు, శ్రీను, వైఎస్ఆర్సిపి నాయకులు యోసెఫ్, సుబ్బారావు, వార్డ్ మెంబర్ మువ్వల రమేష్, బాలరాజు, అప్పన్న, సూరిబాబు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు, సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.



ప్రముఖ పారిశ్రామికవేత్త ముత్యాల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో శుక్రవారం గంగాదేవి పేట నుండి 50 మంది మహిళలను బస్సులో అన్నవరం, సింహాచలం, ఋషి కొండపై ఉన్న వెంకటేశ్వర స్వామి దర్శనానికి తీసుకెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమానికి మూలపేట పంచాయతీ ఉప సర్పంచ్ మొల్లేటి దేవిచంద్ర స్వయంగా తీసుకెళ్లడం జరిగింది. -మునగపాక, ప్రభాతవార్త

## ప్రజాభివృద్ధే మన జగన్ జీవిత లక్ష్యం

బొబ్బిలి, నవంబర్ 10ప్రభాతవార్త




మన రాష్ట్ర ప్రజల అభివృద్ధే వైఎస్ జగన్‌మోహనరెడ్డి జీవిత లక్ష్యమని ఎమ్మెల్యే ,శంబంగి వెంకటచినప్పలనాయుడు, ఎంపిపి శంబంగి లక్ష్మి, శంబంగి వేణుగోపాలనాయుడు అన్నారు. గురువారం పట్టణంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మనకు వై.ఎస్.జగన్‌మోహనరెడ్డి ముఖ్యమంత్రి గా మళ్ళీ జగన్‌కావాలి అని మన దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా అబివృద్ధి చేసి చూపారని అన్నారు. ఎంపిపి పారాది గ్రామంలో ముందుగా ముఖ్యమంత్రి సంక్షేమపధకాలకు ఖర్చు చేసిన జాభితా విడుదల చేసారు. అనంతరం రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి పార్టీ జంధా ఆవిస్కరించారు. అనంతరం సభనుద్దేసించి మాట్లాడుతూ సంక్షేమ పధకాలు అందజేసిన మన ముఖ్యమంత్రి మళ్ళీ తెచ్చుకోనే భాద్యత మన కు ఎంతైనా అవసరమని అన్నారు. జాతి మతం , రాగ ద్వేసాలకు అతీతంగా ప్రజల అవుసరాలకు అనుగుణంగా అమ్మవడి ,విద్యాధీవెన, వసతి దీవెన, వృద్దాప్య ఫించన్, వైఎస్ఆర్ చేయూత జగనన్న చేదోడు, వాహన మిత్ర, రైతు భరోషా , వైఎస్ఆర్ ఆసరా , జలయజ్ఞం తదితర సంక్షేమ పధకాలు అందజేసి ప్రజా సంక్షేమం పై అలుపెరుగని కృషి చేసేన నాయుకుడుగా నిలిచాడని అన్నారు. ఈకార్యక్రమంలో మండలపార్టీ నాయకులు ఉత్తరావల్లిఅప్పలనాయుడు మాట్లాడుతూ మనకు జగన్ ఎందుకు రావాలి అంటే మనకు మన గ్రామాలకు 4సంవత్సరాలుగా చేసిన అభివృద్ధే మనం చూస్తూన్నాం కదాఅని అన్నారు. అలాంటి నాయకులు మనకు కావాలి మల్లి గెలిపించుకొవాలని పిలుపు నిచ్చారు. ఈసందర్భంగా జేసిఏ కన్వీనర్ తమ్మిరెడ్డి దామోదరరావు, జెడ్పీటీసి సంకిలి శాంతకుమారి, ఉత్తరావల్లి ధనంజయ్, అధికార్లు ,అనదికార్లు పార్టీనాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మీకు ఇచ్చిన ఇంటిపన్నులు వెంటనే ఒసూళ్ళు చేయాలి

బొబ్బిలి, నవంబర్10 ప్రభాతవార్త



బొబ్బిలి పట్టణంలో పన్నులు వేగవంతంగా వషూళ్ళుచేయాలని కమీనర్ ఎస్ శ్రీనివాసరావు ఆదేశించారు. గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో సచివాలయ సిబ్బంది, ప్లానింగ్ అండ్ రెగ్యూలేటీ శక్రటరీలకు సమీక్ష సమావేశం ఏర్పాటు చేసారు. వార్డు ఎడ్మిన్ సెక్రటరీలకు అసెస్మెంట్ లిస్టు ప్రకారం నిర్ధేశించిన టార్గెట్‌ను పూర్తిచేయాలని ఆయన వారికి ఆదేశించారు.ఇంటి పన్నులు కోళాయి పన్నులు,ఖాళీ స్థలాలు కు రోజువారి టార్గెట్ ప్రకారం వసూళ్ళలు చేయాలని అన్నారు. ఈకార్యాక్రమంలో రెవిన్యూ ఈఫీషర్ టౌన్‌ప్లానింగ్ ఆఫీసర్ తదిరులు పాల్గొన్నారు.

## పాలస్తీనాపై ఇజ్రాయిల్ చేస్తున్న దాడులను ఆపాలి

### సీపిఎం, సీపిఐ డిమాండ్



విజయనగరం అర్బన్, నవంబర్ 10 ప్రభాతవార్త

పాలస్తీనా, గాజాపై ఇజ్రాయిల్ చేస్తున్న అక్రమ రాకెట్ దాడులు, తీవ్రంగా ఖండిస్తున్నామని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు రెడ్డి శంకరరావు, సిపిఐ నాయకులు నాగభూషణ్ తీవ్రంగా ఖండించారు. విజయనగరంలోని ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద వామపక్ష పార్టీల నిరసన కార్యక్రమ ం ఉద్దేశించి వారు మాట్లాడారు. అమెరికా తన అదిపత్యం కోసం పాలస్తీనా, ఇజ్రాయిల్ దేశాల మధ్య జాత్యహంకార చిచ్చు రేపి యుద్దానికి ఆజ్యం పోసిందని విమర్శించారు. చిన్న పిల్లలను మహిళలను కూడా విడిచిపెట్టకుండా శరణార్ధ శిబిరాల వద్ద బాంబుల వర్షం కురిపించి ప్రాణాలతీసేందుకు ఇజ్రాయిల్ కారణమైందన్నారు. ఈ దుశ్చర్యను ప్రపంచ దేశాలు ఐక్యరాజ్య సమితి కూడా ఖండిస్తున్న భారత ప్రదాని నోరు విప్పకపోవడం దారుణమన్నారు. దాడులను ఆపాలని ప్రపంచశాంతి నెలకొల్పాలని ఆకాంక్షిస్తూ భారతదేశం అమెరికాని, ఇజ్రాయిల్‌ను హెచ్చరించాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా ఈ రోజు వామపక్షాలు నిరసన కార్యక్రమాలు దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్నామన్నారు. పాలస్తీనా ప్రజలకి, ప్రజాతంత్ర వాదులు పెద్ద ఎత్తున మద్దతు ఇవ్వాలని ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు పి.రమణమ్మ, జగన్మోహన్, రామ్మోహన్, నగర కమిటీ నాయకులు బి.రమణ, వెంకటేష్, ఆనంద్, సిపిఐ నాయకులు గంగరాజు తదితరు వామపక్షాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## పాలకులకు పట్టని అయ్యప్పనగర్‌లో స్పీడ్‌బ్రేకర్ల సమస్య


విజయనగరం అర్బన్, నవంబర్ 10 ప్రభాతవార్త



అయ్యప్పనగర్ నుంచి ప్రధాన రహదారి పైకి వచ్చే చోట స్పీడ్ బ్రేకర్స్ లేనందున నెల రోజుల్లో ఇప్పటికే ముగ్గురు మరణించారు. నిన్నరాత్రి ప్రమాదం జరిగి 8 మంది పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. ఒక యువకుడు ప్రాణాపాయ స్థితిలో ఉన్నాడు. అయినా నేటికీ మున్సిపల్ అధికారులుకి చలనం లేదు. ఇంకెంత మంది ప్రాణాలు కోల్పోవాలి? ఎందుకు స్పీడ్ బ్రేకర్లు రోడ్డుపై లైట్ వేయరని అయ్యప్ప నగర్ ప్రజలు పట్టణ పౌర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రోడ్డుపైకి వచ్చి రోడ్డు బంద్ చేశారు. వెంటనే స్పీడ్ బ్రేకర్స్, రోడ్డుపై లైట్ వేయాలని డిమాండ్ చేశారు. అధికారులు వచ్చి సమాధానం చెప్పాలని అంతవరకు కదిలేది లేదని రోడ్‌పై కూర్చున్నారు. గత రెండేళ్లుగా స్పీడ్ బ్రేకర్స్ వేయాలని అనేక మార్లు అధికార్లకు వినతి పత్రాలు సమర్పించారు. చివరికి మన శాసనసభ్యులు మన కాలనీకి వచ్చి మన ముందే డీ చెప్పినా అధికార్లకు ఏటువంటి స్పందన రాలేదు. ఈ పరిస్థితుల్లో స్పందన కార్యక్రమంలో జేసికి వినతి పత్రం సమర్పించారు. జెసి మున్సిపల్ అధికారులకి పిలిచి మాట్లాడి రెండు రోజుల్లో స్పీడ్ బ్రేకర్స్ అయ్యప్పనగర్,హనుమాన్‌నగర్, పాలిటెక్నికల్ కళాశాల వద్ద వేస్తామని చెప్పారు గాని కలెక్టర్ తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారని జెసి మాకు చెప్పారు. తగిన పరిష్కారం జరుగుతుందని ఆశించాం కానీ జరగలేదు. ఈ లోగా మరో ప్రమాదం జరిగిందని విజయనగరం పట్టణ పౌర సంక్షేమ సంఘం కార్యదర్శి రెడ్డి శంకరరావు, అయ్యప్పనగర్ ప్రజల కమిటీ కన్వీనర్ యు.ఎస్.రవి కుమార్ ప్రస్తుటించారు. వెంటనే అధికారులు అయ్యప్పనగర్ మెయిన్‌రోడ్డు, హనుమాన్ నగర్ వద్ద వెంటనే రెడ్డి దుక స్పీడ్ బ్రేకర్స్ వేయాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యపై ఈ రోజు వెంటనే అధికారులు అయ్యప్పనగర్ మెయిన్‌రోడ్డులో స్పీడ్ బ్రేకర్స్ వేయకపోతే పోరాట ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈలోగా పోలీసు వారు వచ్చి అక్రమంగా ఎత్తుకెళ్ళి వ్యాన్లో కుక్కి అరెస్టు చేశారు. ఈ అరెస్టును అయ్యప్పనగర్ అసోసియేషన్, పట్టణ పౌర సంక్షేమ సంఘం తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి పి.రమణమ్మ, సిఐటియు నగర కార్యదర్శి బి.రమణ, అధ్యక్షుడు జగన్మోహన్, అయ్యప్ప నగర్ అసోసియేషన్ కార్యదర్శి ఎన్.సుధీర్, ప్రసాద్, చౌదరి, నారాయణరావు, అయ్యప్పనగర్ ప్రజలు పాల్గొన్నారు.

## వయోజనులు ఓటర్లుగా నమోదు కావాలి

బాడంగి, నవంబర్ 10 ప్రభాతవార్త



బాడంగిలో స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో సిబ్బంది, ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్వీప్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో మాట్లాడుతూ 18 సంవత్సరాల నిండిన వయోజనులు ఓటర్లుగా నమోదు చేసుకోవాలని తహశీల్దార్ అబుబక్కర్ సూచించారు. ప్రిన్సిపాల్ వి.శంకరరావు మాట్లాడుతూ ఓటు వజ్రాయుధమని, ప్రలోభాలకు లొంగవద్దని సూచించారు. అనంతరం విద్యార్థులచే ఓటరు ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఇందులో ఎన్ఎస్ఎస్ పి.ఒ డి.సూర్యనారాయణ విద్యార్థులు పాల్గొన్నారు.


## హెల్త్ అలవెన్స్ బకాయిలు తక్షణమే చెల్లించాలి

విజయనగరం అర్బన్, నవంబర్ 10 ప్రభాతవార్త



హెల్త్ అలవెన్స్ బకాయిలు తక్షణమే చెల్లించాలని సిఐటియు ఆధ్వర్యంలో అసిస్టెంట్ కమిషనర్‌ను నిలదీసిన మున్సిపల్ కార్మికులు ఎఫ్1 రమేష్ రాజుకి వినతి ఏపీ మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో విజయనగరం కార్పొరేషన్ కార్యాలయం వద్ద బకాయి హెల్త్ అలవెన్స్‌లు తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేస్తూ మున్సిపల్ కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. ఆఫీసు ముందు బయట నుంచి అసిస్టెంట్ కమిషనర్ ప్రసాదరావు అడ్డుకున్నారు. మూడు నెలలు హెల్త్ అలవెన్స్ బకాయిలు ఎప్పుడు చెల్లిస్తారని నిలదీశారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యుడు ఎ.జగన్మోహనరావు మాట్లాడుతూ 2021లో జనవరి, 2022లో సెప్టెంబర్, 2023లో అక్టోబర్ నెల హెల్త్ అలవెన్స్ బకాయిలు ఉన్నాయని, గత కొంతకాలంగా ఇవ్వాలని అడుగుతుంటే అధికారులు సమాధానం చెప్పడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఎక్కడ లేని టెక్నికల్ సమస్య ఇక్కడే ఎందుకు వచ్చిందని ప్రశ్నించారు.

## ఉచిత గ్యాస్ కనెక్షన్ల పంపిణీ



మక్కువ, నవంబర్ 10 ప్రభాతవార్త

మక్కువ సాయిశాంతేశ్వర హెచ్.పి గ్యాస్ ఏజెన్సీ వారి ఆధ్వర్యంలో 55 గ్యాస్ కనెక్షన్లు గిరిజన మహిళలకు ఉచితంగా అందించారు. ఉజ్వల దీపావళి పథకం కింద కేంద్ర ప్రభుత్వం గ్యాస్ కనెక్షన్ లేని వారికి ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు పంపిణీ చేశారు. చెముడు పంచాయతీ పరిధిలోని లింగావలస, బురదగెడ్డవలస, పాలికివలస, మార్కొండపుట్టి, పంచాయతీ పరిధిలోకొండపేటవలస, మర్రివానివలస గ్రామాల వారికి ఉచితంగా గ్యాస్ స్టౌవ్‌ల కనెక్షన్లు పంపిణీ చేశారు. గ్యాస్ స్టౌవ్‌ల పంపిణీ కార్యక్రమంలో సాయి శాంతేశ్వర ఏజెన్సీ నిర్వాహకులు మావుడి ప్రసాదరావు గొంగాడ బూషణం పాల్గొన్నారు

## వైపిపి కోటకు బీటలు... గిరిశిఖరాల్లో పార్టీకి బారీషాక్



పాచిపెంట, నవంబర్ 10 ప్రభాతవార్త

2004 నుంచి 2019 ఎన్నికలు వరకు పాచిపెంట మండలం నాడు కాంగ్రెస్‌కి నేడు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా నిలుస్తూ వస్తోంది. అలాంటి వైసిపి కోటకు నేడు గిరిశిఖర గ్రామాల్లో బీటలు వారుతున్నాయి. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అప్పటి నుంచి అనేక రకాలుగా సంక్షేమ పథకాలు ప్రజలకు ఆదుకుంటున్నారని నాయకులు ఓవైపు చెబుతున్నప్పటికీ, ప్రజల్లో మాత్రం ఒకింత వ్యతిరేకత వ్యక్తమవుతుంది. అది పార్టీ పట్ల వ్యతిరేకతతో లే ఓ వ్యక్తి పట్ల వ్యతిరేకతో తెలియడం లేదు. మండలంలోని గిరిశిఖర పంచాయతీలైన గొట్టూరూ, బొర్రమామిడి, మూటకూడు తదితర పంచాయతీలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా నిలిచేవి అలాంటి కంచుకోటలో తెలుగుదేశం పార్టీ నేడు పాగ వేస్తోంది అందులో భాగంగా ఇటీవల ఇదే ప్రాంతం నుంచి అనేక మంది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన మద్దతుదారులు సాలూరు తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి గుమ్మడి సంధ్యారాణి ఆధ్వర్యంలో తెలుగుదేశంపార్టీ తీర్థం పుచ్చుకుంటునానరు. ముఖ్యంగా యువత రోజురోజుకీ పార్టీ పట్ల తీవ్ర విస్మయం వ్యక్తం చేస్తునానరు. గతంలో వాలంటీర్‌గా పని చేసిన ఓ యువకుడే గిరిశిఖర ప్రాంతాల్లో తెలుగుదేశంపార్టీ బలపరచడంలో కీలక పాత్ర వహిస్తున్నాడు, ఆ పంచాయతీలో మండల కేంద్రానికి చెందిన ఒక చోటానాయకుడు గిరిజన ప్రజలను మోసం చేస్తూ, అభివృద్ధి పనులకై మంజూరైన డబ్బును పనులు చేపట్టకుంఆనే స్వాహా చేయడం పట్ల అక్కడ యువత తీవ్ర వ్యతిరేక వ్యక్తం చేస్తున్నారు. గిరిజన ప్రాంతాల్లో గిరిజనేతరులు పెత్తనం ఎక్కువైపోతుందని, గిరిజనేతరులు చేసే మోసానికి గిరిజనులు బలైపోతున్నారని ఇలా అయితే గిరిజనులు ఎప్పుడు బాగుపడతారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యే పీడీక రాజన్నదొర మంచి వ్యకిత అనే సానుకూల భావం వారిలో ఉన్నప్పటికీ మండల కేంద్రానికి చెందిన ఒక చోటా నాయకుడు చేసిన అవినీతి అక్రమాలను వ్యతిరేకిస్తూ తెలుగుదేశంపార్టీలో చేరేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకున్నారు. ఇందులో భాగంగా మొదటగా వాలంటీర్ అయినా ఆనందరావు తన వాలంటీర్ ఉద్యోగానికి రిజైన్ చేసే సుమారు వంద కుటుంబాలతో తెలుగుదేశంపార్టీలో చేరడం జరిగింది. అనంతరం దఫాదఫాలుగా తెలుగుదేశంపార్టీలో ప్రజలను చేరుస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి కోలుకోలేని దెబ్బతీస్తున్నాడు. నిన్నటికి నిన్న ఓవైపు ప్రజా సాధికార యాత్ర జరుగుతున్న సమయంలో కూడా సుమారు 90 వైఎస్సార్ మద్దతు దారు కుటుంబాలు వైసిపిని విడిచి టీడీపీలో చేరాయి ఇప్పటికే మండలం ఓవైపు గ్రూపు రాజకీయాలతో ఓరెత్తుతుంది. ఇలాంటి సమయంలో తెలుగుదేశంపార్టీలో చేరికలు వైసిపికి ఒకింత కలవరానికి గురి చేస్తున్నాయని చెప్పాలి. అదిష్టానం ఈ విషయంపై దృష్టిసారించకపోతే రాబోయే ఎన్నికల్లో వైస్సార్ పార్టీకి బారీ నష్టం తప్పదని పలువురు ఆయా గ్రామాల్లో చర్చించుకుంటునానరు. వైసిపి అదిష్టానం ఏ రకంగా వ్యవహరిస్తుందో వేచి చూడాలి...

## టాలెంట్ టెస్ట్ పేపర్ ఆవిష్కరణ

బాడంగి, నవంబర్ 10 ప్రభాతవార్త



స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో జన విజ్ఞాన వేదిక ఆంధ్రప్రదేశ్ వారి ఆధ్వర్యంలో సమగ్ర శిక్షణ సహకారంతో చెకుముకి సైన్స్ సంబరాలు 2023లో భాగంగా పాఠశాల స్థాయిలో 8,9,10 తరగతుల విద్యార్థులలో సైన్స్ పైన సంపూర్ణ అవగాహన, కుతూహలం, సైన్స్ విజ్ఞానం, మూఢనమ్మకాలను విడనాడేలా విద్యార్థులలో అవగాహన కలిగేటట్లు ఈ టాలెంట్ టెస్ట్ రాష్ట వ్యాప్తంగా నిర్వహిస్తున్నారని నిర్వాహకులు తెలిపారు. ఈ టెస్టులో పెద్ద మొత్తంలో విద్యార్థులు పాఠశాలల నుంచి హాజరయ్యారు. ఈ టెస్టులో విజేతలు నవంబర్ 30వ మండల స్థాయి, డిసెంబర్ 17న జిల్లాస్థాయి, జనవరి 27,28న రాష్ట్రస్థాయి పోటీ పడతారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి హెచ్.ఎం తెంటు వెంకటలక్ష్మి, సైన్స్ ఉపాధ్యాయులు సబ్బేనా సత్యనారాయణ, కె.ఈశ్వరరావు, డి.రమేష్, రామారావు, ఐ.వి ప్రసాద్ ఇతర ఉపాధ్యాయులు రామారావు, గోవిందరావు పాల్గొన్నారు.

## పేదలకు అన్నదానం భగవంతుడు ఇచ్చిన వరం

శృంగవరపుకోట, నవంబర్ 10 ప్రభాతవార్త



పేదలకు అన్నదానం చేయడం నాకు భగవంతుడు ఇచ్చిన వరంగా బావిస్తున్నాని ఎస్.కోట టీడీపీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి తెలిపారు. దివంగత నేత మాజీ మంత్రి కోళ్ళ అప్పలనాయుడు జ్ఞాపకార్థం సతీమణి కోళ్ళ పైడితల్లమ్మ ఆశీస్సులతో మాజీ ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ళ అప్పలరాంప్రసాద్ ఆధ్వర్యంలో ఎస్.కోటలోని తహశీల్దార్ కార్యాలయం ఎదురుగా అన్నా క్యాంటీన్ పేరిట ఏర్పాటు చేసిన నిత్య అన్నదానం కార్యక్రమం శు క్రవారం వందవ రోజుకు చేరుకుంది ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కోళ్ళ పాల్గొని నిత్య అన్నదానం కార్యక్రమం వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ముందుగా కేక్‌ను కట్ చేశారు. అనంతరం కోళ్ళ మాట్లాడుతూ నిత్య అన్నదానం కార్యక్రమంలో ప్రతీరోజూ మద్యాహ్నం 300 మంది పేదలకు భోజన ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. టీడీపీ హయంలో చంద్రబాబు అన్నా క్యాంటీన్‌లను ఏర్పాటు చేసి పేదలకు ఆకలి తీర్చేరని జగనాసురుడు వచ్చి అన్నా క్యాంటీన్‌లను మూసివేసి పేదల ఉసురు పోసుకున్నాడని ఆమె విమర్శించారు. ప్రతీరోజు అన్నా క్యాంటీన్ నిర్వాహణ బాధ్యతలు చూస్తున్న పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలకు, ఈ సందర్భంగా పేరుపేరునా ఆమె కృతజ్ఞతలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే కోళ్ళతో పాటు పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పేదలకు భోజనాలు వడ్డించారు. మాజీ ఎమ్మెల్యే కోళ్ళ దంపతులు పేదలకు నిత్య అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేసి పేదల పాలిటి పెన్నిదని నిరూపించుకున్నారని అన్నా క్యాంటీన్ వద్ద పలువురు పేదలు ఆమెను కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ళ అప్పలరాంప్రసాద్, రాష్ట్ర టీడీపీ బీసీ సెల్ అధికార ప్రతినిధి కోళ్ల వెంకటరమణ, టీడీపీ నాయకులు రెడ్డి వెంకన్న, కొణదం మల్లేశ్వరరావు, రమణాజీ, వెంకన్నబాబు, శ్రీనాదుల శ్రీను, బీశెట్టి అరుణ, రాష్ట్ర ఐటీడీపీ కార్యదర్శి సి.హెచ్. కిరణ్, నియోజకవర్గ ఐటీడీపీ కార్యదర్శి ఎ.చెల్లయ్య, తెలుగు మహిళలు, తెలుగు యువత పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతు ఉత్పత్తిదారుల సంఘాలను బలోపేతం చేయాలి

గరుగుబిల్లి, నవంబర్ 10 ప్రభాతవార్త



మండలంలోని తోటపల్లి జట్టు నూతన కార్యాలయ భవనంలో శుక్రవారం నాడు డిజిటల్ గ్రీన్ పౌండేషన్ వారి 20 లక్షల ఆర్థిక సహకారం ఎఫ్‌పిఒ మూడు లక్షలు, నిర్మించడానికి కావాల్సిన స్థలం జస్ట్‌ట్రస్ట్ ఉచితంగా విరాళంగా ఇవ్వడంతో నిర్మించబడిన సరుకుల నిల్వ గొడౌన్, ప్రాసెసింగ్ యూనిట్ ప్రారంభోత్సవం జరిగింది. దీనిని అన్నపూర్ణేశ్వరి గిరిశక్తి ఎఫ్‌పిఓ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ జట్టు సంస్థ పరిధిలో 3 ఎఫ్‌పిఓలకు చెందిన రైతుల సరుకులను నిల్వ చేసుకోవడానికి వ్యాపారంలో ఆర్థిక అభివృద్ధిని పెంచుకోవడానికి ఈ గొడౌన్‌ను ఉచితంగా ఉపయోగించుకోవచ్చనని రైతులు ఆర్థిక స్థితిగతులు మెరుగుపరచడానికి, రైతు ఉత్పత్తి చేసిన పంటలు, పదార్థాలు వినియోగదారులకు నేరుగా చేరువయ్యే విధంగా దళారీ బెడద లేకుండా ఫలితాలను రైతు ఉత్పత్తిదారుల సంఘాలు నేరుగా అందుకునేందుకుగాను ఇది మంచి అవకాశమని తెలియజేశారు. ప్రతీ సీజన్‌లో ప్రకృతి వ్యవసాయం దార్రా పండించే పంటలు మార్కెట్ చేయాలని, మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా వ్యాపార కార్యక్రమాలు నిర్వహించానలి వచ్చిన లాభాల్లో వాటాదారులకు పంచాలని, వాటాదారులను ఎక్కువ సంఖ్యలో చేర్పించాలని మహిళలను ఎక్కువగా చేర్చుకోవాలని వారి బాగస్వామ్యం కూడా ఎక్కువగా ఉండటం వలస సంఘాలు పటిష్టంగా ఉంటాయన్నారు. ప్రాంగణంలో ప్రకృతి వ్యవసాయానికి సంబంధించిన కార్యక్రమాలని పరిశీలించి అవినాష్‌కుమార్ సంతృప్తిని వ్యక్తం చేశారు. ప్రాసెసింగ్ యూనిట్ పనిచేయు విధానాలను పరిశీలించి అభివృద్ధికి ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జట్టు వ్యవస్థాపకులు డాక్టర్ డి.పారినాయుడు, డిజిటల్ గ్రీన్ పౌండేషన్ పైనాన్స్ మేనేజర్ శశిబాల, డిజిఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ సురేంద్ర, ప్రకృతి వ్యవసాయ జిల్లా డిపిఎం పి.షణ్ముఖరాజు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్.ప్రహరాజ్, ఎఫ్‌పిఒ ఆర్.వై.ఎస్.ఎస్ కన్సల్టెంట్ టి.శివాజీ, ఎఫ్‌పిఒ అధ్యక్షులు వెంకటనాయుడు, మన్మధరావు, జమ్మయ్య రతులు షేర్ హోల్డర్స్ పాల్గొన్నారు.

## ప్రతిపక్షాల గొంతు నొక్కుతున్నారు : మాజీ మంత్రి పడాల అరుణ

గజపతినగరం, నవంబర్ 10 ప్రభాతవార్త




అధికార వైకాపా ప్రభుత్వం ప్రశ్నించే రపతిపక్షాల గొంతునొక్కుతుందని మాజీ మంత్రి, జనసేన రాష్ట్ర పిఏసి సభ్యుడు పడాల అరుణ అన్నారు. శుక్రవారం ఆమె తన స్వగృహం వద్ద ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నియంత్రల వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వ తప్పిదాలను ఎత్తి చూపితే అక్రమ అరెస్టులు హౌస్ అరెస్టు చేస్తున్నారని, ఇలాంటి విధానానిన గతంలో ఏ ప్రభుత్వాలు చేయలేదన్నారు. రాష్ట్రంలో తీవ్ర వర్షాబావ పరిస్థితులు పట్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని దీనిపై సమగ్రంగా ప్రభుత్వం సర్వే చేపట్టి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రైతు భరోసా నిధులు అధికార పార్టీ కాజేస్తుందని ఆరోపించారు. ముఖ్యమంత్రి బటన్ నొక్కి మూడు రోజులు కావస్తున్న రైతు భరోసా నిధులు రైతులు ఖాతాల్లో జమ కాలేదన్నారు. కేంద్రం ఇస్తున్న పిఎం కిషన్ నిధులను తన నిధులుగా రాష్ట్ర ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మునకాల జగన్నాథరావు, పడాల శరత్‌చంద్, వర్మరాజు షేఖ్ ఫిరోజ్, ఉమ యశ్వంత్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
25 Glorious years
వార్త

## గాజాపై ఇజ్రాయిల్ దాడులను ఖండించండి

శృంగవరపుకోట, నవంబర్ 10 ప్రభాతవార్త



పాలస్తీనా దేశంలోని గాజాపై గత నెల రోజులుగా జరుగుతున్న దాడులను ఇజ్రాయిల్ దేశం వెంటనే ఆపాలని అలాగే ఇజ్రాయిల్ దాడులను ఖండించాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పి.కామేశ్వరరావు పిలుపునిచ్చారు. అలాగే పాలస్తీనాపైన ఇజ్రాయిల్ దేశం చేస్తున్న పోరును సమర్థిస్తునన అమెరికా, బ్రిటన్, జర్మని దేశాల మొండి వైఖరిని ఖండించారు. ఇజ్రాయిల్ దేశం పాలస్తీనాలోని గాజాపై చేస్తున్న ఆరాచక దాడులను ఖండిస్తూ సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కామేశ్వరరావు ఆధ్వర్యంలో నాయకులు ఎస్.కోటలోని దేవి బొమ్మ జంక్షన్ వద్ద రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కామేశ్వరరావు మాట్లాడుతూ గాజా, పాలసీనాపైన ఇజ్రాయిల్ జరుపుతున్న దాడులు మూలంగా వేలాది మంది పిల్లలు, వృద్ధులు, మహిళలు అమాయక ప్రజలు చనిపోతున్నా ఆ సమస్య పరిష్కారానికి మానవతా దృక్పతంతో ఇతర దేశావేవి ముందుకు రాకపోవడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. ఐక్యరాజ్య సమితి చేసిన సూచనలను కూడా లెక్కచేయకుండా దాడులు కొనసాగించడం అన్యాయమని తెలిపారు. ఇజ్రాయిల్ ఇప్పటికైనా పాలస్తీనా దేశంపై చేస్తున్న దాడులు ఆపేలా భారత ప్రదాని మోడీ కృషి చేయాలని, పాలస్తీనాకు మద్దతుగా నిలవాలని కోరారు. అమెరికా, జర్మనీ, బ్రిటల్ దేశాలు ఇజ్రాయిల్ దేశాన్ని రెచ్చగొట్టి దోరణిని విడనాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు మద్ది కృష్ణ, మండల నాయకులు ఎస్.కె.స్వామిపై అప్పారావు, దోమ రామకృష్ణ అచ్చిబాబు, ఎం.నారాయణరావు, కోలా సాయి బి.నాగేశ్వరరావు బహుదూర్ తదితరులు పాల్గొన్నారు.

## వైద్యాధికారిగా బాద్యతలు స్వీకరించిన డాక్టర్ సంతోష్‌కుమార్



గరుగుబిల్లి, నవంబర్ 10 ప్రభాతవార్త

గరుగుబిల్లి వైద్యాధికారిగా డాక్టర్ సంతోష్‌కుమార్ ఎం.ఎస్ అర్థో నియమితుల య్యారు. డాక్టర్ సంతోష్ కురుపాం వాసి కావటంతో సొంత నియోజకవర్గం గరుగుబిల్లి ప్రజలకు వైద్యసేవలు అందించడటం అదృష్టంగా బావిస్తున్నానని స్పెషలైజేషన్ అర్థోపెడిక్ చేయటం వల్ల ప్రజలకు అన్ని రకాల వ్యాధులు నయం చేసి వైద్య సేవలు అందిస్తానని గ్రామ ప్రజలు తమ సేవలు వినియోగించుకోవాలని తెలిపారు.

## బాబు షూరిటీ భవిష్యత్‌కు గ్యారంటీ కార్యక్రమం

రామభద్రపురం, నవంబర్ 10 ప్రభాతవార్త



జాతీయ తెలుగుదేశం పార్టీ అద్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ప్రవేశ పెట్టిన మినీ మ్యానోపెస్టోపై బాబు షూరిటీ భవిష్యత్‌కు గ్యారంటీ కార్యక్రమం మన గ్రామంలో చింతలవీధిలో జరుపుకొనుట కోసం రామభద్రపురం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ శ్రేణులందరూ శుక్రవారం సాయంత్రం ఐదు గంటలకు తెలుగుదేశంపార్టీ కార్యాలయం దగ్గర హాజరయ్యారు. చింతల రామకృష్ణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మాట్లాడుతూ రానున్న రోజుల్లో నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా చూడాలని అన్నారు.

## జన విజ్ఞాన వేదిక ఆద్వర్యంలో చెకుముకి సైన్స్‌టాలెంట్ టెస్ట్

కొత్తవలస, నవంబర్ 10 ప్రభాతవార్త



జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్‌కి 450 మంది విద్యార్థులు హాజరు, ఆలోచన దృక్పథం పెంపొందించడమే లక్ష్యంగా కొత్తవలస మండలంలో చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ వియ్యంపేట డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ గురుకులం బాలికల పాఠశాలలో ప్రిన్సిపాల్ టి.జయశ్రీ ఆద్వర్యంలో నిర్వహించిన రూ.110 మంది విద్యార్థులు, జెపి హెచ్.ఎస్ స్కూల్‌లో హెచ్.ఎం జి.సాంబశివరావు ఆధ్వర్యంలో 60 మంది విద్యార్థులు, అమరావతి స్కూల్‌లో ప్రిన్సిపాల్ సి.హెచ్ సతీష్‌కుమార్ ఆధ్వర్యంలో 60 మంది విద్యార్థులు కస్తూరిబాస్కూల్‌లో ప్రిన్సిపాల్ కె.విజయకుమారి ఆధ్వర్యంలో 60 మంది విద్యార్థులు, ఓపి జిందాల్ భారత్ విద్యా మందిర్ స్కూల్‌లో ప్రిన్సిపాల్ బి.ఎస్.ఎస్.చక్రవర్తి ఆధ్వర్యంలో 70 మంది విద్యార్థులు, జిల్లా పరిషత్ హైస్కూల్ కంటకాపల్లి స్కూల్‌లో హెచ్.ఎం.వి.అరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో 50 మంది విద్యార్థులు ఏపీ, మోడల్ స్కూల్‌లో ప్రినిసపాల్ ప్రకాశరావు ఆధ్వర్యంలో వంద మంది విద్యార్థులు పరీక్షకి అటెండ్ అయినట్లు జన విజా ఒన వేదిక కొత్తవలస మండల కన్వీనర్ సత్యారావు తెలిపారు. 8,9,20 తరగతి విద్యార్థులలో సైన్స్ పట్ల ఆసక్తి అవగాహన, మూడు నమ్మకాలపై విశ్వాసం, శాస్త్ర సాంకేతిక రంగాలపై శాస్త్రీయ దృక్పతం పెంపొందించడమే చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. పాఠశాల స్థాయిలో ఎంపికైన విద్యార్థులు నవంబర్ 30న జరిగే మండల స్థాయి పరీక్షకి విద్యార్థులు పాల్గొంటారని తెలిపారు.

## సంధ్యారాణికి స్పీకర్, మంత్రులను విమర్శించే స్థాయి లేదు

సాలూరు, నవంబర్ 10 ప్రభాతవార్త :



అధినేత చంద్రబాబు నుంచి స్థానిక టీడీపీ నాయకులు ఎవరికి గుమ్మిడి సంధ్యారాణిపై నమ్మకం లేదని అలాగే స్పీకర్‌ను, వైకాపా మంత్రులను విమర్శించే స్థాయి ఆమెకు లేదని సాలూరు నియోజకవర్గ మండలస్థాయి నాయకులు పెద్దింటి మాధవరావు, వైస్ ఎంపిపి రెడ్డి సురేష్ విమర్శించారు. శుక్రవారం ఉదయం మామిడిపల్లిలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రజా క్షేత్రంలో ఒక్కసారిగా గెలవలేదని సంధ్యారాణి నేడు స్పీకర్ మంత్రులను విమర్శించడం హస్యాస్పదంగా ఉందని, ఒక్కసారి గెలవలేని ఆమె విమర్శింప నైతిక హక్కు ఉందా అని ఆత్మ పరిశీలన చేసుకోవాలన్నారు. ఇప్పటికే టీడీపీ ఎమ్మెల్యే టిక్కెట్‌ను సంధ్యారాణికి రాకుండా ఎస్ఆర్ఐకు కేటాయించాలని టీడీపీ నాయకులే బహిరంగంగా ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ప్రజా విశ్వాసంను పొందడమే డిప్యూటీ సీఎం రాజన్నదొరకు తెలిసిన రాజకీయమని విలువలతో కూడిన రాజకీయాలు చేయడం వల్ల ప్రజలు నమ్మకం ఆశీర్వాదంతో నేడు ఉప ముఖ్యమంత్రిస్థాయిలో ఎదిగారని అన్నారు. ప్రజలకు మేలు చేయడం వంటి విలువలతో కూడిన నిబద్దత వల్లే నియోజకవర్గంలో రాజన్నదొర ప్రతి ఎన్నికల్లో విజయఢంకా మోగిస్తున్నారని ఆయనపై నాయకులకు కార్యకర్తలకు ప్రజలకు అపార నమ్మకం ఉందని తెలిపారు. కొబ్బరికాయ కొట్టి వదిలేయడమే టీడీపీ అభివృద్ధికి నిదర్శనమని అలా కాకుండా వైకాపా ప్రభుత్వంలో జగన్మోహన్‌రెడ్డి ప్రజలకు సంక్షేమ పథకాలు నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు చేయడం ప్రజలందరికీ తెలుసునని తెలుగుదేశంపార్టీ నాయకులు మాటల ను ఎవరు నమ్మరన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాస్థాయి నాయకులు దండి శ్రీనివాసరావు, సువ్వాడ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ బోనెల విజయచంద్ర హౌస్ అరెస్టు

పార్వతీపురం, నవంబర్ 10 ప్రభాతవార్త



వైఎస్సార్ పార్టీ తలపెట్టిన సామాజిక సాధికార బస్సు యాత్ర సందర్భంగా ముందుస్తుగా జాగ్రత్త చర్యలో భాగంగా పోలీసులు పార్వతీపురం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి బోనెల విజయ్‌చంద్రను, టీడీపీ నాయకులను హౌస్ అరెస్టు చేశారు. ఈ సందర్భంగా విజయచంద్ర మాట్లాడుతూ పార్వతీపురంలో ప్రజాస్వాగతం నడపటం లేదని, వైసిపి నాయకులు ప్రజాస్వామ్యాన్ని నిలుపునా ఖూనీ చేస్తున్నారన్నారు. ప్రజలకు రాజ్యాంగం ఇచ్చిన స్వేచ్చను కాలరాస్తూ తమ ఇష్టాను సారంగా పోలీసులను ఉపయోగించి ప్రశ్నించే గొంతును అణగదొక్కాలని చూస్తున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి నడిస్తే, స్థానిక పార్వతీపురంలో ఎమ్మెల్యే జోగారావు ఎస్టేట్ నడుస్తుందన్నారు. వాళ్ల పాదయాత్రలు, బస్సుయాత్రలు చేసుకుంటే మమ్మల్ని మా కార్యక్రమాలు చేసుకోకుండా గృహనిర్భందం చేయడం ఎంతవరకు సబబు అని అన్నారు. బాల్‌ని గట్టిగా బలం ఉపయోగించి గోడకు కొడితే అది తిరిగి వస్తుందని విషయాన్ని వైసిపి నాయకుల గుర్తుంచుకోవాలని, వారు చేసే ప్రతి చర్యకి ప్రతిచర్య ఉంటుందన్నారు. తెలుగుదేశం పార్టీలో యువ రక్తం ప్రవహిస్తోందని ఇటువంటి అన్యాయాన్ని సహించేది లేదని రాబోయే ఎన్నికల్లో దీనికి సమాధానం ప్రజలు చెబుతారన్నారు.

## సూపర్‌స్టార్ కృష్ణ విగ్రహాన్ని ఆవిష్కరించిన కమల్‌హాసన్



లెజెండరీ నటుడు, సూపర్‌స్టార్ కృష్ణ విగ్రహాన్ని ఉలగ నాయగన్ 'పద్మశ్రీ' పురస్కార గ్రహీత కమల్‌హాసన్ శుక్రవారం ఉదయం విజయవాడలో ఆవిష్కరించారు.. భారతీయ సినిమాలో చెరగని ముద్ర వేసిన దిగ్గజ వ్యక్తికి ఇది గొప్ప నివాళి అనొచ్చు.. సూపర్‌స్టార్ కృష్ణ పట్ల సాంస్కృతిక అభిమానాన్ని ప్రతిబిం బిస్తూ కమల్‌హాసన్ పాల్గొనటం ఈ వేడుక కు ప్రతిష్టను జోడించింది. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమంలో దేవినేని అవినాష్ తదితరులు పాల్గొన్నారు.. కృష్ణ అభిమానులు, శ్రేయోభిలాషులు పెద్దఎత్తున పాల్గొన్నారు..

## రిలీజ్‌కు రెడీ అవుతున్న 'ది ట్రయల్'

స్పందన పవల్లి, యుగ్‌రామ్, వంశీ కోటు లీడ్ రోల్స్‌లోనటిస్తున్నచిత్రం ది ట్రయల్. ఈసినిమాను ఎస్ఎస్‌ఫిలింస్, కామన్‌మ్యాన్ ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి.. ది ట్రయల్ చిత్రాన్ని టాలీవుడ్ ఫస్ట్ ఇంటరాగేటివ్‌ఫిల్మ్‌గా దర్శకుడు రామ్ గన్ని రూపొందించారు. స్మృతి సాగి, శ్రీనివాస నాయుడు కిల్లాడ నిర్మించారు.. సుదర్శన్‌రెడ్డి కో ప్రొడ్యూసర్‌గా



వ్యవహరిస్తున్నారు.. దిట్రయల్ మూవీ నుంచి ఇప్పటికే రిలీజ్ చేసిన ఫస్ట్‌లుక్ పోస్టర్, టీజర్‌కు మంచి స్పందన వచ్చింది. థియేటర్లలోసినిమాకు ఇదే పాజిటివ్ స్పందన వస్తుందని యూనిట్ సభ్యులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈనెల 24న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల చేయబోతున్నారు. ఇప్పటి దాకా తెలుగుతెరపైచూడిని కంప్లీట్ ఇంటరాగేటవ్ కథతో ప్రేక్షకులకు సరికొత్త సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ ఇస్తుందని యూనిట్‌నమ్మకంతో చెబుతోంది.

## సమాజంలో ఆడవాళ్ల పరిస్థితులు : ఓంకార్ శ్రీనివాస్

హన్సిక లీడ్‌రోల్‌లో ఓంకార్ శ్రీనివాస్ దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం మై నేమ్ ఈజ్ శృతి... వైష్ణవి ఆర్ట్స్ పతాకంపై బురుగు రమ్య ప్రభాకర్ నిర్మిస్తున్నారు. నవంబర్ 17న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈసందర్భంగా దర్శకుడు ఓంకార్ శ్రీనివాస్ సినిమా విశేషాలను పంచుకున్నారు. ఆయన మాటల్లోనే.. పలుచిత్రాలకు రైటర్‌గా పనిచేసిన నేను ఈచిత్రంతో దర్శకుడిగా పరిచయం అవుతున్నాను.. కమర్షియల్ ఎలిమెంట్స్‌తో ఒక సోషల్ ఇష్యూని ప్రేక్షకులకు తెలియజేసే ప్రయత్నమే మైనేమ్ ఈజ్ శృతి... కంప్లీట్ స్క్రీన్‌ప్లే బేస్డ్ సినిమా ఇది... ప్రతి ఒక్కరి జీవితం ఆడవారితో ముడిపడి ఉంటుంది.. అలాంటి ఆడవారికి సమాజంలో జరుగు తున్న పరిస్థితులను కళ్లకుకట్టినట్టు చూపించాం.. ఆర్గాన్ మాఫియా కిడ్నీ మాఫియా, లాంటి చూస్తుంటాం.. కానీ ఇందులో స్కిన్‌కు సంబంధించిన అంశాన్ని తీసుకున్నాం.. దీని కోసం నాలుగు సంవత్సరాలపాటు రీసెర్చ్‌చేశాం.. బ్లడ్‌బ్యాంకులు ఎలా ఉన్నాయో స్కిన్‌కు సంబంధించిన బెంగళూరు కూడ దేశంలోఉన్నాయి.. అందులో నేపాల్‌లోచాలా పెద్దది.. స్కిన్ మాఫియా ట్రాప్‌లో పడకుండా తనను తాను కాపాడుకునే పాత్రలో హన్సిక కన్పిస్తారు. హన్సిక వాల్ల అమ్మ రియల్‌గా స్కిల్ డాక్టర్ కావటంతో హన్సిక ఈస్టోరీకి బాగా కనెక్ట్ అయ్యారు. విలేజ్ నుంచి తన డ్రీమ్‌ను నెరవేర్చుకోవటానికి సిటీకి వచ్చేఅమ్మాయిగా ఆమె కన్పిస్తుంది.. హ్యాపీగా గడుస్తున్న జీవితంలోకి అనుకోని సంఘటన జరుగుతుంది. ఆ ఘటనకు హన్సిక ఎలా రియాక్ట్ అయ్యిందనేది సినిమాలోచూడాల్సిందే.. ఆడవాళ్లు మగవారికంటే చాలా స్ట్రాంగ్‌గా ఉంటారనేది ఈసినిమా సారాంశం.. మంచి టీం, టెక్నీషియన్లు దొరకటం నా అదృష్టం..నిర్మాతలు సపోర్ట్ మర్చిపోలేను..కాన్సెప్ట్‌నచ్చి ట్రైలర్‌నుహీరోరామ్ విడుదలచేశారు. ఒక్క కట్ చెప్పకుండా సెన్సార్ అభినందించటం ఆనందంగా ఉంది.



## 30 మిలియన్ వ్యూస్.

కోట బొమ్మాళి పిఎస్ చిత్రం నుంచి విడుదలైన లింగి లింగి లింగిడి ..అంటూ సాగిన శ్రీకాకుళం మాస్ జానపద పాటకు కొన్ని కోట్ల వ్యూస్ లభించటంతో పాటు సోషల్ మీడియాలో వైరల్‌గా మారి, ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచింది.. ఇటీవల ఈ పాట 30 మిలియన్ వ్యూస్‌ను పూర్తిచేసుకున్న సందర్భంగా యూనిట్ సెలబ్రేషన్ నిర్వహించింది.. 30మిలియన్ వ్యూస్ కేక్‌ను కటన చేసి తమ సంతోషాన్ని వ్యక్తం చేసింది..గీతా ఆర్ట్స్ 2 సంస్థ, జిఎ2 పిక్చర్స్ బ్యానర్ మలయాళ సూపర్‌హిట్ నాయాట్టు చిత్రానికి రీమేక్‌గా కోట బొమ్మాళి పిఎస్‌ను నిర్మించింది..




ఈసినిమాకు నిర్మాతలుగా బన్నీవాస్, విద్యా కొప్పినీడి వ్యవహరిస్తున్నారు. తేజ మార్ని దర్శకడు.. శ్రీకాంత్ మేక ప్రధాన పాత్రలో నటించారు. ఈచిత్రంలో వరలక్ష్మీశరత్‌కుమార్ ప్రత్యేక పాత్రలో నటిస్తున్నారు.. రాహుల్ విజయ్, శివాని రాజశేఖర్ కీలకపాత్రల్లో నటిస్తున్నారు.. ఈ 30 మిలియన్ సెలబ్రేషన్ వేడుకలో బన్నీ వాస్ మాట్లాడారు. లింగి లింగి లింగిడి..పాటకు వచ్చిన స్పందన ఆనూహ్యమన్నారు.. సోషల్‌మీడియాలో వైరల్‌గా ఉన్న ఈ పాట భవిష్యత్‌లో మరింత ఆదరణ నోచుకుంటుందని అన్నారు. ఇటీవల విడుదలైన టీజర్‌కు మంచి స్పందన వచ్చిందన్నారు. తప్పకుండా మా చిత్రానికి ప్రేక్షకులు విజయాన్ని అందిస్తారనే నమ్మకం ఉందన్నారు పాట 30 మిలియన్ వ్యూస్ సాధించటం తమకెంతో ఆనందంగా ఉందన్నారు. హీరో రాహుల్ విజయ్, హీరోయిన్ శివాని, నిర్మాత బన్నీవాస్, విద్యా కొప్పినీడి, దర్శకుడు తేజ మార్ని తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ ప్రేక్షకులకు తమ థాంక్స్ తెలిపారు. నవంబర్ 24న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.




## 'కన్నప్ప'లో మోహన్‌బాబు, శరత్‌కుమార్

డైనమిక్ స్టార్ విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్టు కన్నప్ప మూవీపై జాతీయస్థాయిలో భారీ అంచనాలు నెలకొన్నాయి.. ప్రభాస్, మోహన్‌లాల్, శివరాజ్‌కుమార్ వంటి వారు ఈచిత్రంలోకి రావటం ఈమూవీ స్థాయి పెరిగింది.. ఇపుడు ఈ భారీ తారాగణంలోకి నటుడు శరత్‌కుమార్, కలెక్షన్‌కింగ్ మోహన్‌బాబు కూడ వచ్చారు.. దక్షిణాదిలో శరత్‌కుమార్‌కు హీరోగా, నటుడిగా క్రేజ్ ఉన్న సంగతి తెలిసిందే.. హీరోగా ప్రముఖ పాత్రల్లో ఎంతో విలక్షణంగా నటించి ప్రేక్షకుల హృదయాల్లో స్థానం సంపాదించుకున్నారు. ఆయన ఇపుడు కన్నప్పలోనటించేందుకు సిద్ధమయ్యారు. కొన్ని దశాబ్దాలుగా ప్రేక్షకులను తన నటనతోమెప్పిస్తూ వస్తున్న శరత్ కుమార్ ఈసారి అందరినీ ఆశ్చర్యపర్చ నున్నారు.. శివభక్తుడైన కన్నప్ప జీవిత చరిత్రచుట్టూ ఈ సినిమా కథ ఉంటుంది. అతని భక్తిని, ఆయన భక్తికి ఉన్న శక్తిని ఇప్పటికీ అందరూ తలచకుంటారు. శ్రీకాళహస్తిలోని గుడిలో ఈచిత్రాన్ని లాంఛనంగా ప్రారంభించిన సంగతి తెలిసిందే. ముఖేష్‌కుమార్ సింగ్ ఈచిత్రాన్నిభారీ ఎత్తున తెరకెక్కిస్తున్నారు.



## చియాన్ విక్రమ్ 'ధృవ నక్షత్రం' ట్రైలర్

వర్సటైల్ హీరో చియాన్ విక్రమ్ నటిస్తు్న పాన్‌ఇండియా మూవీ ధృవనక్షత్రం.. రితూ వర్మ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈసినిమాను గౌతమ్ వాసుదేవ్ మీనన్ ఓంద్రగ ఎంటర్‌టైన్‌మెంట్, ఒరుపూరిలియోరు ఫిల్మ్ బ్యానర్లపైనిర్మిస్తూ రూపొందిస్తున్నారు. రెండు భాగాలుగా తెరపైకి రానున్న ఈసినిమా ఫస్ట్‌లుక్ పార్ట్ ధృవనక్షత్రం చాప్టర్ 1 యుద్ధ కాండం ఈనెల24న థియేటర్లలోగ్రాండ్‌గా విడుదలయ్యేం దుకు సిద్ధమవుతోంది.. ట్రైలర్‌ను తాజాగా విడుదల చేశారు. ముంబైపై టెర్రిస్టు దాడి జరిగినపుడు అప్పటి ఎన్ఎస్‌జి టీమ్‌లో ఉన్న ఓసీనియర్ అధికారి తమ వృత్తిలోని సవాళ్లను



గురించి మరో వ్యక్తికి చెబుతుం టాడు.. చట్టంలోని రూల్స్ రెగ్యులేషన్స్ ఉగ్రవాదులను ఎదుర్కోవటంలో తమకు అడ్డుగా మారుతున్నాయని అందుకే చట్టంతో పనిలేని బేస్‌మెంట్ అనే ఓ కోవర్ట టీంను తయారుచేసినట్టు ఆ సీనియర్ అధికారి వెల్లడి స్తారు. 11 మంది ఉండే బేస్‌మెంట్ కోవర్ట్ టీంలోకి స్పెషలిస్టు ఆఫీసర్‌గా జాన్ వస్తాడు.. ఈ కోవర్ట్ టీం తరపున టెర్రరిస్టుతోజాన్ చేసే పోరాటాన్ని ట్రైలర్‌లో ఆసక్తికరంగా చూపించారు. జాన్‌క్యారెక్టర్ విక్రమ్ కూల్ అండ్ స్టైలిష్‌గా కన్పించారు. ఈసినిమాలోడైరెక్టర్ గౌతమ్ వాసుదేవ్ మీనన్ ఓ కీరోల్‌లో నటించారు.

## 'బూట్ కట్ బాలరాజు' పాట

బిగ్‌బాస్ ఫేమ్ సోహెల్ టైటిల్‌రోల్‌లో శ్రీ కోనేటి దర్శకత్వంలో గ్లోబల్ ఫిలిమ్స్, కథ వేరుంటాది బ్యానర్లపై ఎండి పాషా నిర్మిస్తున్న చిత్రం బూట్ కట్ బాలరాజు.. మేఘ లేఖ, సునీల్, సిరిహన్మంత్, ఇంద్రజ నటిస్తున్నారు.. ఇప్పటికే విడుదలైన ఈచిత్రం ప్రమోషనల్ కంటెంట్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది.. బీమ్స్ సిసిరోలియో ఈచిత్రం కోసం చార్ట్‌బస్టర్ ఆల్బమ్‌ను కంపోజ్ చేశారు. ఇప్పటికే విడుదలైనరాజు నా బాలరాజు, తాగుదాం తాగి ఆగుదాం.. పాటలకు మంచి స్పందన వచ్చింది. తాజాగా ఈచిత్రం టైటిల్ సాంగన రింగు రింగు బిళ్ల ..ను విడుదల చేశారు. మాస్ అండన ఎనర్జిటిక్‌గా ఉంది..బోలే షావలి,రఘురామ్ అద్భుతంగా ఆలపించారు. దేవ్ పవార్ లిరిక్స్ అందించారు. ప్రేమ్‌రక్షిత్‌మాస్టర్ కొరియోగ్రఫీ అందిం చారు. సోనాల్ మాస్ డ్యాన్స్ మూమెంట్స్ గ్రేస్‌ఫుల్‌గా ఉన్నాయి.



## 'భగవంత్ కేసరి' చిరస్థాయిగా నిలిచిపోతుంది: బాలకృష్ణ

నందమూరి బాలకృష్ణ 'భగవంత్ కేసరిన చిత్రం బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్ విజయాన్ని అందుకుని బాక్సాఫీస్‌కా షేర్‌గా నిలిచింది.. అనిల్ రావిపూడి దర్శకత్వంలో కాజల్ అగర్వాల్ హీరోయిన్‌గా, శ్రీలీల కీలకపాత్రలో నటించిన చిత్రమిది..షైన్ స్క్రీన్స్ పతాకంపై దసరా కానుకగా అక్టోబర్ 19న విడుదలై ప్రపంచ వ్యాప్తంగా అన్నివర్గాల ప్రేక్షకులను ఆకట్టుకుంది. రికార్డు బ్రేకింగ్




కలెక్షన్లతో దూసుకుపోతోంది. ఈనేపథ్యంలో యూనిట్ గ్రాండ్‌గా బాక్సాఫీస్‌కా షేర్ సెలబ్రేషన్ నిర్వహించారు. ప్రముఖ దర్శకుడు కె.రాఘవేంద్రరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన యూనిట్ సిబ్బందిని షీల్డులు అందించారు.

## యూనిక్ క్యారెక్టర్ బేస్డ్ మూవీ జపాన్: రాజు మురుగన్

హీరో కార్తీ తన 25వ చిత్రం జపాన్‌తో ప్రేక్షకులకు ముందుకు వచ్చారు.. రాజు మురుగన్ దర్శకత్వం వహించారు. శుక్రవారం విడుదలైన ఈచిత్రం సూపర్‌హిట్ బ్లాక్‌బస్టర్ అందుకుంది.. డ్రీమ్ వారియర్ పిక్చర్స్ పతాకంపై ఎస్ఆర్ ప్రకాష్‌బాబు, ఎస్ఆర్‌ప్రభునిర్మించారు. అనుఇమ్మాన్యుయేల్ హీరోయిన్‌గా నటించింది. ఈసందర్భంగా దర్శకుడు రాజు మురుగన్ మీడియాతోమాట్లాడారు.ఆయన మాటల్లోనే. జర్నిలిస్టుగా, రచయితగా పనిచేశాక నేను సినిమాల్లోకి రావటానికి చార్లీచాప్లిన్ గొప్ప స్ఫూర్తి.. అవార్డులు కోసం చిత్రాలు తీయాలనే ఆలోచన ఉండదు.. ప్రేక్షకులు ఇచ్చే గుర్తింపే ముఖ్యం.. అవార్డులను అదనపుబోనస్‌గా భావిస్తాను. ప్రేక్షకుల ప్రేమ, అభిమానం, ఆప్యాయత నాకుచాలా ముఖ్యం. వారి అభిమానంతోజోకర్‌చిత్రానికి అవార్డు తీసుకోవటం గొప్ప ఆనందాన్ని ఇచ్చింది. ఫిల్మ్‌మేకింగ్‌ను లింగుస్వామి గారి వద్ద నేర్చుకున్నాను.. ఆయన చిత్రాలుయాక్షన్ జోనర్‌లో ఉంటూనే మంచి రొమాంటిక్‌గా ఉంటాయి. నేను ఇంతకు ముందు చేసిన సినిమాల్లో పెద్ద హీరోలు లేరు.. కార్తి మంచి స్నేహితుడు. ఆయనంటే నాకు చాలా ఇష్టం.. సామాజిక బాధ్యత కలిగిన వ్యక్తి. ఆయన్ని కలిసినపుడు హ్యూమర్‌తో కూడిన మంచి కథ రాస్తే ప్రాజెక్టు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కథ చేయటానికి కార్తీ గారే నన్ను మోటివేట్ చేశారు. కార్తిగారులాంటి పెద్ద హీరోలతో సినిమా చేసినపుడు సందేశం భారీస్థాయిలో ప్రేక్షకులకు చేరుతుంది. కార్తీ, నిర్మాతలు ప్రభు, ప్రకాష్‌గారి సహకారంతో ఈచిత్రం ఇంత గ్రాండ్‌గా వచ్చి విజయం సాధించింది.. కార్తీగారు మేకింగ్‌లో సలహాలు, కొన్ని ఆలోచనలు పంచుకున్నారు.. ఆయన సపోర్ట్‌తోనే ఈసినిమా ఇంత పెద్దగా మారింది. కథ, కథనాలు చెప్పినపుడు సినిమా టేకింగ్ సమయంలోకార్తీగారు చాలా ప్రశ్నలు అడుగుతారు.. ఎందుకు ఇన్ని ప్రశ్నలు వేస్తున్నారో అని మనం ఆశ్చర్యపోతాం.. అతని ప్రశ్నలుమనలోచాలా కొత్త ఆలోచనలను రేకెత్తిస్తాయి.. కార్తీగారితో పనిచేయటం మంచి ఎక్స్‌పీరియన్స్. ముందుగా నిర్మాతలను అభినందించాలి.. సినిమాకు కావాల్సిన ఫ్రీడమ్, మంచి బడ్జెట్‌ను ఇచ్చారు. ఎక్కడా రాజీపడలేదు.. నిర్మాత ప్రభుగారు నాతో మరో సినిమా చేయాలని ఉందని చెప్పటం చాలా ఆనం దాన్ని కల్గించింది. చిన్నా,పెద్దా అనే తేడాలు లేకుండా అన్ని రకాల సినిమాలుచేయాలని ఉంది.. ముందుగా మనకు నచ్చిన సినిమాచేస్తే, ప్రేక్షకులు తప్పకుండా ఆదరిస్తారని నమ్ముతాను.. నా సినిమాలన్నీ ప్యాషన్‌తో చేసినవే.. జపాన్ మమ్మల్ని నెక్ట్స్‌లెవల్‌కు తీసుకెళ్లిందని కచ్చితంగా చెప్పగలను.



## అందరూ కనెక్ట్ అవుతారు: నిర్మాత కొమ్మాలపాటి

ఫీల్ గుడ్ లవ్ కాన్సెప్ట్‌తో దినేష్ తేజ్, హెబ్బాపటేల్, పాయల్ రాధాకృష్ణ హీరోహీరోయిన్లుగా నటించిన చిత్రం అలా నిన్నుచేరి.. విజన్ మూవీ మేకర్స్ బ్యానర్‌పై కొమ్మాలపాటి శ్రీధర్ సమర్పించారు. కొమ్మాలపాటి సాయిసుధాకర్ నిర్మించారు. ఈమూవీని మారేష్ శివన్ తెరకెక్కించారు.. ఆస్కార్ విజేత చంద్రబోస్ పాటలు అందించారు.. సుభాష్ ఆనంద్ సంగీతం అందించారు.. ఈచిత్రం నవంబర్ 10న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈసందర్భంగా నిర్మాత సాయి సుధాకర్ మీడియాతోమాట్లాడారు. ఆయన మాటల్లోనే.. ఆడియెన్స్ నుంచి మంచి స్పందన వస్తోంది.. మరీ ముఖ్యంగా విలేజ్ నుంచి ఎక్కువగాస్పందన వస్తోంది.. వారంతా కూడా ఫస్టహాఫ్‌కి ఎక్కువగా కనెక్ట్ అయ్యారు. ప్రీరిలీజ్ వేడుకలో మా నాన్నగారు మాట్లాడారు.. ఆల్‌రెడీ మా నాన్న సినిమాను చూశారు.. ప్రేమ, లక్ష్యం మధ్య ఉండే సంఘర్షణ అనేది అందరి జీవితాల్లో కామన్‌గా ఉంటుంది. సినిమా చూసిన చాలా మంది తమ జీవితాన్ని చూసుకున్నట్టుగా ఉందని అన్నారు. సినిమా బాగా తీశానని మా నాన్నమెచ్చుకున్నారు. ఈచిత్రానికి సుభాష్ ఆనంద్ సంగీతం ప్రధాన బలం.. ఆయనకు చంద్రబోస్ సాహిత్యం మరింత బలాన్ని ఇచ్చింది. ఈ టీంలో అందరూ కొత్తవాళ్లే.. మాలాంటి వాళ్లకు సీనియర్ కెమెరామెన్ ఆండ్రూగారు దొరకటం మా అదృష్టం..కథ, కాన్సెప్ట్ నచ్చితే ఏ జానర్‌లో అయినా సినిమా తీస్తాం. కథకు ఎవరు సెట్ అయితే అప్రోచ్ అవుతాం.. టాలెంట్ ఎవరి దగ్గర ఉంటుందో చెప్పలేం.. ఇపుడు యూట్యూబ్‌లో కూడ ఎంతో మంది వండర్స్ క్రియేట్ చేస్తున్నారు.. అన్నివర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునేలా సినిమా తీసేందుకు ప్రయత్నిస్తుంటాను.. థ్రిల్లర్ జార్‌లో ఓ కథను విన్నాను.



## 'గీతశంకరం' ఫస్ట్‌లుక్



ఎస్ఎస్ఎంజి ప్రొడక్షన్స్ పతాకంపై ముఖేష్ గౌడ్, ప్రియాంక శర్మ జంటగా నూతన దర్శకుడు రుద్ర దర్శకత్వంలో ప్రముఖ వ్యాపారవేత్త కె.దేవానంద్ నిర్మిస్తున్న ప్రేమకథా కావ్యం గీతా శంకరం.. ప్రస్తుతం షూటింగ్ దశలో ఉన్న ఈచిత్రం ఫస్ట్‌లుక్‌ను దీపావళి సందర్భంగా శుక్రవారం సంస్థ కార్యాలయంలో ఆవిష్కరించారు.. నిర్మాత దేవానంద్ మాట్లాడుతూ, మా ఇష్టదైవమైన శ్రీ సెల్వమహాగణపతి పేరుపై ఆయన దీవెనలతో స్థాపించిన మా ఎస్ఎస్ఎంజి సంస్థ పేరున ప్రారంబించిన ప్రతి పని విజయవంతంగా పూర్తి చేశామన్నారు.. తొలిసారిగా చిత్ర నిర్మాణంలోకి అడుగుపెట్టామన్నారు.. ఇక్కడ కూడ తప్పకుండా విజయం సాధిస్థామనే నమ్మకం ఉందన్నారు. ఇదొక మంచి ప్రేమకథా దృశ్యకావ్యం అన్నారు.. ప్రస్తుతం షూటింగ్ దశలో ఉందన్నారు. ఈనెల 14 నుంచి కొత్త షెడ్యూల్ ప్రారంభం అవుతుందని తెలిపారు. దర్శకుడు రుద్ర చెప్పిన పాయింట్ బాగా నచ్చిందన్నారు. యూనిట్ కష్టపడి పనిచేయటం చాలా హ్యాపీగా ఉందన్నారు. కార్యక్రమంలో నటుడు మురళీధరన్, దర్శకుడు రుద్ర, హీరో ముఖేష్ గౌడ్, హీరోయిన్ ప్రియాంక శర్మ తదితరులు మాట్లాడారు.

## కోడలును హతమార్చిన అత్తమామలు

**-ఆత్మహత్యగా చిత్రీకరణ... భయంతో లొంగుబాటు**

ఇచ్ఛాపురం, నవంబర్ 10 ప్రభాతవార్త





కూతురు తర్వాత కోడలును కూతురుగా భావించాలని అంటారు. అలాంటి కోడల్ని దారుణంగా చంపి ఆపై ఆత్మహత్యగా చిత్రీకరించి సుమారు నెల రోజుల వ్యవధి తర్వాత భయంతో అత్తమామలు లొంగిపోయిన ఘటన చోటు చేసుకుంది. సిఐ ఆర్.ఈశ్వర్‌ప్రసాద్ సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ కేశుపురం పంచాయతీ నీలాపుపుట్టుగ గ్రామానికి చెందిన నీలాపు మీనాకుమారి (22) అనే వివాహిత గత నెల 7న ఇంటిలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు రూరల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అత్తమామలు నీలాపు అన్నపూర్ణ, జగ్గారావులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి శవానికి పంచనామా నిర్వహించి పోస్టుమార్టం చేశారు. ఈ విషయమై మృతురాలి తల్లి పైల మోహిని అనుమానం వ్యక్తం చేస్తున్నట్లు ఫిర్యాదు చేసింది. పోస్టుమార్టం నివేదిక రాకుండానే హత్యకేసు తెలిసిపోతుందని భావించి విఆర్వో శంకరరావు సమక్షంలో స్వచ్ఛందంగా లొంగిపోయారు. ఆరేళ్ల క్రితం నీలాపుపుట్టుగ గ్రామానికి చెందిన నీలాపు మోహనరావుతో వివాహం కాగా వీరికి ఇద్దరు సంతానం. భర్త మోహనరావు ఉపాధి నిమిత్తం పోలెండ్‌లో పని చేస్తున్నాడు. కడుపు నొప్పి తాళలేక ఆత్మహత్యకు పాల్పడినట్లు తొలుత ఫిర్యాదు చేశారు. గత కొంత కాలంగా ఇంటిలో గొడవలు జరుగుతుండడంతో గోడకు నెట్టి గొంతు నులిమి కాళ్లపై కదలకుండా కూర్చుని హత్య చేసినట్లు అనంతరం వరుసకు మృతురాలి మరిది అయిన నీలాపు హేమరాజు సహకారంతో బట్టలను తొలగించి వేరే డ్రెస్ వేసి కేసును తారుమారు చేసినట్లు అంగీకరించడంతో హత్యకేసుగా నమోదు చేసి ముగ్గురుని అరెస్ట్ చేసి కోర్టుకు తరలించినట్లు సిఐ చెప్పారు. గ్రామాల్లో పెద్దమనుషులు తప్పుడు తీర్పులు ఇస్తూ సమాజానికి ఇబ్బందులు కలిగిస్తున్నారని ఇలాంటి వారిపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ సమావేశంలో ఇన్‌చార్జ్ ఎస్సై కె.గోవిందరావు పాల్గొన్నారు.

## వ్యాధి పీడిత చిన్నారులకు విద్యార్థులు వితరణ

ఇచ్ఛాపురం, నవంబర్ 10 ప్రభాతవార్త



కేశుపురం గ్రామానికి చెందిన శివంగి కూర్మారావు, భూలక్ష్మి దంపతుల కవల పిల్లలు హర్షవర్ధన్, హర్షితలు బోన్‌మేరో వ్యాధితో బాధ పడుతూ చికిత్స పొందుతున్నారు. స్థానిక స్వర్ణభారతి విద్యాసంస్థ విద్యార్థులు 35వేలు రూపాయలు విరాళాలు పోగు చేసి చైర్మన్ చాట్ల తులసీదాస్‌రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ నీలిమరెడ్డి, ప్రిన్సిపాల్ ఆశి గౌరీశంకర్‌రెడ్డి, కాలేజీ ప్రిన్సిపాల్ జల్లు జయప్రకాష్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్‌టియు మండల అధ్యక్షునిగా సుకాంత్ లిమాయి

ఇచ్ఛాపురం, నవంబర్ 10 ప్రభాతవార్త



పిఆర్‌టియు ఉపాధ్యాయ కార్యవర్గ ఎన్నికలు సుదీర్ఘ విరామం తర్వాత జరిగాయి. మండల మరియు పట్టణ శాఖ నూతన కార్యవర్గ ఎన్నికలకు బైరి అప్పారావు ఎన్నికల పరిశీలకులుగా తానేటి కేశవరావు ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. మండల అధ్యక్షునిగా సుకాంత్ లిమాయి, ప్రధాన కార్యదర్శిగా ఎస్.చంద్రశేఖరరావులను ఎన్నికున్నారు. గౌరవ అధ్యక్షులుగా రాజగోపాలం, ఇతర కార్యవర్గ సభ్యులుగా గణపతిరావు, సత్యన్నారాయణ, శశిబాల, శ్యాంకుమార్, రాంబాబు, ఇప్పిలి లలిత, జిల్లా కౌన్సిలర్లుగా లోహిదాసు, గోవిందరావు, ఫల్గుణరావులను ఎన్నుకున్నారు.

## దివ్యాంగ మెజిషియన్‌కు ఆర్థికసాయం

ఇచ్ఛాపురం, నవంబర్ 10 ప్రభాతవార్త




పలాసకు చెందిన దివ్యాంగ మెజిషియన్ భాస్కరరావుకు శాంతినికేతన్ స్కూల్ విద్యార్థులు ఆర్థికసాయం అందించారు. పాఠశాల ఆవరణలో ఇంద్రజాల ప్రదర్శన నిర్వహించిన అనంతరం ఇంటరాక్ట్ క్లబ్ అధ్యక్షులు లక్ష్మీనర్సింహరెడ్డి, తేజేష్, మాధవి, కెసిపూరి, సురేఖ, శంకర్, శ్రీధర్, పద్మజ, జయలక్ష్మి, రాజ్యలక్ష్మిలు స్కూల్ చైర్మన్ దక్కత కృష్ణమూర్తిరెడ్డి చేతుల మీదుగా 3వేల రూపాయలు అందించారు.

## జుత్తు చారిటబుల్ ట్రస్ట్ పుస్తకాలు వితరణ

ఇచ్ఛాపురం, నవంబర్ 10 ప్రభాతవార్త



జుత్తు జగనన్న మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలను అందజేశారు. స్థానిక ఎంఈఓ కార్యాలయ ఆవరణలో తెలుగు మీడియం, ఇంగ్లీష్‌మీడియం, ఇతర మీడియం విద్యార్థులకు పుస్తకాలను అందజేశారు. వీటిని ఉన్నత పాఠశాలలకు అందించనున్నట్లు ఎంఈఓ కె.అప్పారావు చెప్పారు. కార్యక్రమంలో చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు జుత్తు సింహాచలం, ఉపాధ్యక్షులు శశిభూషణ్, ఎంఆర్‌సి సిబ్బంది పాల్గొన్నారు.

## పోలింగ్ స్టేషన్ కన్వీనర్లు కష్టపడి పని చేయాలి


ఇచ్ఛాపురం, నవంబర్ 10 ప్రభాతవార్త



మండలం మున్సిపాలిటీ పరిధిలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన పోలింగ్ స్టేషన్ కన్వీనర్లు రానున్న ఎన్నికల నిమిత్తం కష్టపడి పని చేయాలని ఆ పార్టీ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్ అన్నారు. ఈ మేరకు వైఎస్సార్ కళ్యాణ మండపం ఆవరణలో సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం ఈదుపురం సచివాలయం పరిధిలో జగనన్న ఎందుకు కావాలి అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీడాప్ చైర్మన్ సాడి శ్యాంప్రసాద్‌రెడ్డి, రెడ్డిక కార్పోరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరెడ్డి, ఎంపీపీ బోర పుష్ప, జెడ్పీటీసీ ఉప్పాడ నారాయణమ్మ, మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి, పిఎసిఎస్ చైర్మన్ నర్తు నరేంద్రయాదవ్, వైస్ ఎంపీపీలు దువ్వు వివేకానందరెడ్డి, దున్న గురుమూర్తి, పట్టణ మండల అధ్యక్షులు ప్రకాష్ పట్నాయక్, రాజశేఖర్‌రెడ్డి, కారంగి మోహన్‌రావు, ఉప్పాడ రాజారెడ్డి, సర్పంచ్ నర్తు ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు. ఫకీరుపేట సచివాలయం పరిధిలో జరిగిన కార్యక్రమంలో కాళ్ల దేవరాజు, సాలిన ఢిల్లీరావు, చల్ల దేవరాజు, ప్రత్తి అన్వేష్, చాట్ల లోహిదాసు, తదితరులు పాల్గొన్నారు.

## సంతబొమ్మాళిలో ఘనంగా సైన్స్ దినోత్సవం

సంతబొమ్మాళి, నవంబర్ 10 ప్రభాతవార్త్త



సంతబొమ్మాళిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రపంచ సైన్స్ దినోత్సవం సందర్భంగా జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన చెకుముకి సైన్స్ ప్రతిభా పరీక్ష ప్రశ్నాపత్రం శుక్రవారం ఎంఈఓ జె.చిన్నవాడు, హెచ్ఎం బి.కామరాజులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు సైన్స్ పట్ల అభివృద్ధి పెంచుకుని శాస్త్రవేత్తలుగా రాణించాలని కోరారు. కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు కుప్పిలి కామేశ్వరరావు, సైన్స్ ఉపాధ్యాయులు బి.వెంకటరమణ, ఎ.మోహనరావు, వెంకటరావు తదితరులు పాల్గొన్నారు. అలాగే దండుగోపాలపురం జెడ్పీ హైస్కూల్‌లో ప్రపంచ సైన్స్ దినోత్సవం సందర్భంగా జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో శుక్రవారం 8, 9, 10 తరగతుల విద్యార్థులకు చెకుముకి ప్రతిభా పరీక్ష నిర్వహించారు. 98 మంది విద్యార్థులు ఈ పరీక్షల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు కుప్పిలి కామేశ్వరరావు మాట్లాడుతూ తార్కిక ఆలోచన అనేది మనిషి ఎదుగుదలకు మూలమన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం కొత్త చైతన్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జెమ్స్ హాస్పిటల్ సహకారంతో మెగా ఉచిత వైద్యశిబిరం

పాతపట్నం, నవంబర్ 10 ప్రభాతవార్త



జనసేన పార్టీ నాయకులు బర్రి ఉమ జన్మదినం సందర్భంగా జెమ్స్ హాస్పిటల్ సహకారంతో మెగా ఉచిత వైద్యశిబిరాన్ని ఆర్ఎల్‌పురం గ్రామంలో శుక్రవారం నిర్వహించారు. ఈ వైద్య శిబిరానికి చుట్టుప్రక్కల ప్రాంతాల నుంచి సుమారు 196 మంది హాజరయ్యారు. వైద్యులు వారికి వైద్య పరీక్షలు నిర్వహించి అనంతరం అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. కంటి పరీక్షలు చేసుకున్న వారిలో 18 మంది కంటి ఆపరేషన్ కోసం ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో పాతపట్నం నియోజకవర్గ సీనియర్ నాయకులు సలాన మోహనరావు, జనసేన నాయకులు నక్క క్రాంతి, మిత్తన ప్రసాద్, వందన నారాయణరావు, సిష్టి గిరిబాబు, ఆర్ఎంపి డాక్టర్ రవీంద్ర పట్నాయక్, జెమ్స్ మేనేజర్ నారాయణరావు, జెమ్స్ పిఆర్‌ఓ అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు

## నాణ్యత ప్రమాణాలు పాటించకుంటే చర్యలు తప్పవు

**రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యుడు బి.కాంతారావు**

ఆమదాలవలస, నవంబర్ 10 ప్రభాతవార్త



పాఠశాలలో అంగన్వాడీలో చిన్నారులకు, విద్యార్థులకు భోజనం పథకంలో నాణ్యతా ప్రమాణాలు పాటించకుంటే సంబంధిత సిబ్బందిపై చర్యలు తప్పవని రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యుడు బి.కాంతారావు హెచ్చరించారు. ఆమదాలవలసలో పలు రేషన్ డిపోలను అంగన్వాడీ కేంద్రాలను, ఎంఎల్‌సి పాయింట్‌లను, మధ్యాహ్న భోజన పథకాన్ని శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పలు డిపోల్లో ధరలు పట్టికలు, సమయపాలన, అంగన్వాడీలో స్టాక్ రికార్డు వ్యత్యాసాలు ఉన్నాయని, వారందరిపై 6ఎ కేసు నమోదు చేయాలని డిప్యూటీ తహశీల్దార్ డి.అమర్నాథ్‌కు ఆదేశించారు. మండల కేంద్రంలోని సివిల్ సప్లయ్ గొడౌన్‌ను తనిఖీ చేశారు. స్టాకు వివరాలు సక్రమంగా ఉండాలన్నారు. బొడ్డేపల్లిపేటలో బియ్యాన్ని పంపిణీ చేస్తున్న తీరు పరిశీలించారు. అక్కడ కార్డుదారులు బియ్యం ప్లాస్టిక్ బియ్యం వస్తున్నాయని సభ్యుల దృష్టికి తీసుకుని వచ్చారు. ఈ సందర్భంగా కమిషన్ సభ్యులు కాంతారావు మాట్లాడుతూ బియ్యం నీళ్లలో కరగడం లేదనే ఫిర్యాదు మేరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు పోషక విలువలతో కూడిన 50 కేజీల బియ్యంలో కేనార్‌తో కూడిన 5 కేజీల బియ్యాన్ని అందులో కలపడం జరిగిందని వివరించారు. ఈ విషయంపై ప్రజల్లో అవగాహన కల్పించాలని అధికారులకు ఆదేశాలు కూడా ఇవ్వడం జరిగిందన్నారు. అనంతరం లక్ష్మీనగర్ ఉన్నత పాఠశాల, మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో తూనికలు, కొలతలు అధికారి విశ్వేశ్వరరావు,పిటి అమర్నాథ్, ఐసిడిఎస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పిసిని చంద్రమోహన్‌కు జనసేన నాయకుల ఘన సన్మానం

ఆమదాలవలస, నవంబర్ 10 ప్రభాతవార్త



ఆమదాలవలస నియోజకవర్గ జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఇటీవల రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన పిసిని చంద్రమోహన్‌కు ఆముదాలవలస పట్టణంలోని అమ్మ ఫంక్షన్‌హాల్‌లో జనసేన సీనియర్ నాయకులు పాపారావు మరియు తూర్పుకాపు రాష్ట్ర యువజన సంఘం ఉపాధ్యక్షులు కొల్ల జయరాం అధ్యక్షతన ఘన సన్మాన కార్యక్రమం మరియు అభినందన సభ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన నియోజకవర్గ ఇన్‌చార్జ్ పేడాడ రామ్మోహన్ మాట్లాడుతూ ఈ సన్మాన సభకు అంతా తానై అహర్నిశలు శ్రమించిన జనసేన నాయకులు కొల్ల జయరాంకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. అలాగే పిసిని చంద్రమోహన్ పవన్ కళ్యాణ్ భావజాలం నచ్చి జనసేన పార్టీలో చేరడమే కాకుండా రాష్ట్ర స్థాయిలో పార్టీకి సేవలందించడం ఎంతో సంతోషకరమని అభిప్రాయపడ్డారు. రానున్న రోజుల్లో మిత్రపక్షమైన టీడీపీతో కలిసి పని చేస్తూ ఉమ్మడి జనసేన టీడీపీ ప్రభుత్వ స్థాపనకై కృషి చేస్తామని అలాగే పవన్ కళ్యాణ్‌ను ముఖ్యమంత్రి హోదాలో చూడబోతున్నామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన సీనియర్ నాయకులు పాత్రుని పాపారావు, సరుబుజ్జిలి మండల అధ్యక్షులు పైడి మురళీమోహన్, పొందూరు మండల అధ్యక్షులు యలకల రమణ, ఎంపీటీసీ అంపిలి విక్రం, కొంచాడ సూర్య, తోట సునీత, సుశీల, మజ్జి రాంబాబు, మామిడి సత్యన్నారాయణ, సీపాన రమేష్, రుంకు అనంత్, తూలుగు సతీష్, గార బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

## జలజీవన్ మిషన్ ద్వారా మంచినీటి పథకం శంకుస్థాపన

**ఇంటింటికి త్రాగునీరు కల్పనే ధ్యేయం : ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం**

ఆమదాలవలస, నవంబర్ 9 ప్రభాతవార్త



నియోజకవర్గంలో ప్రతి ఇంటికి స్వచ్ఛమైన త్రాగునీరు అందించేందుకే జలజీవన్ పథకం అమలు యొక్క ఉద్దేశ్యమని ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. శుక్రవారం ఆమదాలవలస మండలం కొత్తవలస గ్రామంలో 95 లక్షల అంచనాలతో జలజీవన్ మిషన్ పథకంలో భాగంగా వాటర్ ట్యాంక్ మరియు పైపులైను పనులకు సభాపతి శంకుస్థాపన చేశారు. అనంతరం సరుబుజ్జిలి మండలం చిగురువలస మరియు వెన్నెలవలస గ్రామాల్లో సుమారు కోటి 13 లక్షల నిధులతో జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి మంచినీటి కొళాయి కార్యక్రమానికి శంకుస్థాపన చేశారు. చిగురువలస గ్రామంలో సుమారు 9 లక్షల నిధులతో 200 మీటర్ల పనులు పూర్తి చేసిన సిసి రోడ్లు ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పలు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజలకు అందిస్తున్నారని అన్నారు. అదే విధంగా త్రాగునీటి అవసరాన్ని గుర్తించి జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి మంచినీటి కొళాయి పథకాన్ని ప్రవేశపెట్టి రాష్ట్రంలో ప్రతి గ్రామంలో త్రాగునీరు అందించాలనే లక్ష్యంతో పని చేస్తున్నారని అన్నారు. జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి మంచి నీటి కొళాయి పనులు ముమ్మరంగా జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో కొత్తవలస సర్పంచ్ మెట్ట నాగజ్యోతి, ఉపసర్పంచ్ గురుగుబెల్లి అప్పలనాయుడు, ఎంపీటీసీ కూటికుప్పల ఉషారాణి, సన్యాసిరావు, సర్పంచ్ ఎన్ని రామచంద్రరావు, దశరథ, సోమరాజు తేజేశ్వరరావు, మెట్ట ఆనందరావు, తదితరులు పాల్గొన్నారు.

## మనసున్న మారాజు మన ముఖ్యమంత్రి

**జగనన్న పాలనలో లక్షలాది కుటుంబాల్లో వెలుగులు : స్పీకర్ తమ్మినేని సీతారాం**

బూర్జ, నవంబర్ 10 ప్రభాతవార్త



ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా మనసుతో పరిపాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మనసున్న మారాజని, గడప వద్దకే మంచి పాలన తీసుకు వచ్చిన ఆయన దేశంలోనే అత్యుత్తమ సీఎంగా చరిత్ర సృష్టించారని ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం అన్నారు. బూర్జ మండలం చిన్న లంకాం గ్రామంలో శుక్రవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి గడపకు వెళ్లి సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తమ్మినేని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేనిఫెస్టోను దైవంగా భావించి అందులో హామీలను ఇప్పటికే 99 శాతం అమలు చేసి హామీ ఇవ్వని ఎన్నో అంశాలను సైతం పరిష్కరించారని పేర్కొన్నారు. పెన్షన్ల పెంపు మొదలుకుని లక్షలాది ఉద్యోగాల కల్పన, రైతు భరోసా, అమ్మఒడి, వసతి దీవెన, విద్యాదీవెన, నాడునేడు, విప్లవాత్మక మార్పులతో ఆరోగ్యశ్రీ, వైఎస్సార్ వాహనమిత్ర, చేయూత, మత్స్యకార భరోసా, కాపునేస్తం లాంటి ఎన్నో కార్యక్రమాలు లక్షలాది కుటుంబాల జీవితాల్లో వెలుగులు నింపాయని అన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకునే ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆయన పేర్కొన్నారు. ముందుగా మధ్యాహ్న భోజన పథకం వంట పాత్రలను అందజేశారు. అంగన్వాడీ కేంద్రం వద్ద పిల్లలో కాసేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ బెజ్జపురం రామారావు, మండలపార్టీ అధ్యక్షులు రాష్ట్ర టిడ్కో డైరెక్టర్ కండపు గోవిందరావు, వైస్ ఎంపీపీలు బుడుమూరు సూర్యారావు, కరణం కృష్ణమనాయుడు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఇసాయి వెంకటరావు, మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు స్థానిక ఎంపీటీసీ గుమ్మడి రాంబాబు, స్థానిక సర్పంచ్ సీర ప్రభావతి, నాయకులు బింగి కృష్ణ, సీర రంగారావు, బత్న కృష్ణమూర్తి, కొయ్యన జగన్నాథం, సీర ఢిల్లీశ్వరరావు, సాయిబునాయుడు, గోవిందరావు, తదితర వైఎస్సార్ పార్టీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## కొత్తూరులో ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల అమ్మకాలు

కొత్తూరు, నవంబర్ 9 ప్రభాతవార్త



స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఎపిసిఎన్ఎఫ్ సిబ్బంది మాస్టర్ శిక్షకులు ఎస్.సూర్య నారాయణ ఆధ్వర్యంలో ఏడో వారం ప్రకృతి వ్యవ సాయ ఉత్పత్తుల అమ్మకాలు జరిపారు. కార్యక్రమానికి ప్రత్యేక ఐటిడిఎ ప్రకృతి వ్యవసాయ ఎన్ఎఫ్ఏ ముసలినాయుడు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఏడో వారం ప్రకృతి ఉత్పత్తుల అమ్మకాల్లో భాగంగా ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది నవరా బియ్యం తీసుకుని అమ్మకాలు ప్రారంభించారు. అలాగే స్థానికంగా పండించే జనుములు 30 కేజీలు, శ్యామదుంపలు 30కేజీలు, ఆర్గానిక్ బెల్లం 10 కేజీలు, కొర్ర బియ్యం 10 కేజీలు, చోడిపిండి 10 కేజీలు నవారా బియ్యం 5 కేజీలు బ్లాక్ రైస్ 5 కేజీలు, బ్లాక్ రైస్ అటుకులు 5 కేజీలు, ఢిల్లీ బాస్మతి రైస్ 2 కేజీలు, కొర్ర, రాగి, సామ బిస్కెట్ 10 డబ్బాలు అమ్మకాలు జరిగాయి. దివాలీ పండుగకు కావల్సిన చిరుధాన్యాలు, పప్పు ధాన్యాలు, జనుములు, బెల్లం జోరుగా వినియోగదారులు కొనుగోలు జరపడం విశేషం. మాస్టర్ శిక్షకులు ఎస్.సూర్యనారాయణ, ఐటిడిఎ ఎన్.ఎఫ్.ఎ ముసలినాయుడు, మార్కెటింగ్ శిక్షకులు చిన్నమ్ముడు, యూనిట్ ఇన్‌చార్జ్ పెంటయ్య, రాములమ్మ, చిన్నమ్మి, గోవింద్, ఐసిఆర్‌పిలు ఎస్.ముఖలింగం, రమణమ్మ, శ్రీలత, భూదేవి, మాధవి పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరికీ గాయాలు

బూర్జ, నవంబర్ 9 ప్రభాతవార్త

మండలంలోని గోపిదేవిపేట సమీపంలో శుక్రవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు తీవ్ర గాయాలతో రోడ్డున పడి ఉన్నారు. ఇంతలో అటుగా వచ్చిన ప్రయాణీకులు 108 వాహనానికి ఫోన్ చేశారు. వారిని వెంటనే 108 వాహనంలో పాలకొండ ఏరియా ఆసుపత్రికి తీసుకు వెళ్లారు. అక్కడ వైద్యులు క్షతగాత్రులను పరీక్షించి పరిస్థితి విషమించిందని శ్రీకాకుళం కిమ్స్ ఆసుపత్రికి రిఫర్ చేశారు. స్థానికుల కథనం ప్రకారం పెద్దపేట పంచాయతీ పరిధిలో ఉన్న జగన్నాధపురం గ్రామానికి చెందిన దోమ చిరంజీవి ఎం.మధుసూధన్‌రావు ద్విచక్ర వాహనంపై సరుబుజ్జిలి వెళ్లి తిరిగి వారి స్వగ్రామమైన జగన్నాధపురం వస్తుండగా గోపిదేవిపేట దాటిన తర్వాత ద్విచక్ర వాహనం అదుపు తప్పి ఈ ప్రమాదం జరిగింది.




శ్రీకాకుళం వార్త 25 Glorious years


## డాక్టర్ బిఆర్అంబేద్కర్ గురుకులంలో జిల్లా సమన్వయాధికారి తనిఖీ

పాతపట్నం, నవంబర్ 10 ప్రభాతవార్త



పాతపట్నం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకులంను శుక్రవారం జిల్లా సమన్వయ అధికారి బాలాజీ నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. 10వ తరగతి విద్యార్థులతో మాట్లాడి రానున్న పబ్లిక్ పరీక్షల్లో మంచి ఉత్తీర్ణత సాధించాలని ఆయన విద్యార్థులకు సూచించారు. అదే విధంగా ఉపాధ్యాయులందరూ సిలబస్ పూర్తి చేసి 10వ తరగతి మరియు ఇంటర్మీడియెట్ నందు మెరుగైన ఫలితాలు వచ్చే విధంగా కృషి చేయాలని ఆయన ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆర్.వి.కృష్ణతార, కె.వి.రామ్మూర్తి, త్రినాధరావు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ అటల్ టింకరింగ్ లాబ్స్ పరిశీలన

పాతపట్నం, నవంబర్ 10 ప్రభాతవార్త



రాష్ట్ర స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ ఆధ్వర్యంలో మండలంలో మోడల్ స్కూల్ అటల్ టింకరింగ్ లాబ్స్‌ను పరిశీలించారు. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పదం, నవీన సాంకేతిక విజ్ఞానంను పెంపొందించేందుకు ఈ లాబ్స్ మేలు చేస్తాయని తెలిపారు. పన్నెండు సంవత్సరాల నుంచి 18 సంవత్సరాలు వయస్సున్న విద్యార్థుల్లో కొత్త ఆవిష్కరణలకు ఉపయోగపడే గణ ఆలోచన, సంయోజిత అభ్యాసం వంటి నైపుణ్యాలను అభివృద్ధి చేయడం, నూతన ఆవిష్కరణలకు కావల్సిన వస్తువులు, పరికరాలను వినియోగించుకోవాలని తెలిపారు. లాబ్స్ నిర్వహణను, ప్రయోగాలను నిర్వహించి అటల్ లాబ్స్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అటల్ ల్యాబ్స్‌తో పాటు పాఠశాలలోని ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజికల్ సైన్స్ లాబ్స్ కూడా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో టాస్క్‌ఫోర్స్ కమిటీ సభ్యులు ఎస్.వి.రమణ, జిల్లా సైన్స్ అధికారి కుమారస్వామి, ప్రిన్సిపాల్ కె.వి.రత్నకుమారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సిఎం చిత్రపటానికి పాలాభిషేకం

పాతపట్నం, నవంబర్ 10 ప్రభాతవార్త



రాష్ట్రంలో పని చేస్తున్న జర్నలిస్టులకు మూడు సెంట్లు స్థలం ఇవ్వాలని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి క్యాబినెట్ ఆమోదించడం పట్ల పాతపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే రెడ్డి శాంతి క్యాంపు కార్యాలయం నందు శుక్రవారం పాతపట్నం నియోజకవర్గం వర్కింగ్ జర్నలిస్ట్‌లు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రెడ్డి శాంతి మరోసారి సిఎంగా జగన్మోహన్‌రెడ్డి కావాలని జర్నలిస్టులు కోరుకోవాలని పిలుపునిచ్చారు.

## రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు కాగితాపల్లి ప్రాజెక్టు ఎంపిక

రేగిడి, నవంబర్ 10 ప్రభాతవార్త



రాష్ట్రస్థాయి వైజాగ్ ప్రదర్శనకు కాగితాపల్లి ప్రాజెక్టు ఎంపిక కాబడిందని కాగితాపల్లి జెడ్పీహెచ్ స్కూల్ హెచ్ఎం ఆర్.సుధాకర్ తెలిపారు. ఈ మేరకు హెచ్ఎం సుధాకర్ స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ నవంబర్ 9న విజయనగరంలో జరిగిన జిల్లాస్థాయి ఎన్‌సిఎస్‌సి వైజ్ఞానిక ప్రదర్శనలో జెడ్పీహెచ్ స్కూల్ కాగితాపల్లి భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు గొర్లె రమేష్ ఆధ్వర్యంలో 8వ తరగతి విద్యార్థి దూబ తేజేశ్వరరావు ప్రదర్శించిన డెంగ్యూ నివారణలో మొక్కల ప్రమేయం అనే ప్రాజెక్టు ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి ప్రదర్శనకు ఎంపికయ్యిందని తెలిపారు. ప్రాజెక్టు గైడ్ సైన్స్ ఉపాధ్యాయుడు రమేష్‌ను అలాగే విద్యార్థి తేజేశ్వరరావును మండల విద్యాశాఖ అధికారులు వరప్రసాదరావు ఎరకయ్య, పాఠశాల విద్యాకమిటీ చైర్మన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్.సుధాకర్ మరియు పాఠశాల సిబ్బంది తదితరులు అభినందించారు.

## వైకాపా జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్సీ

వీరఘట్టం, నవంబర్ 10 ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం వీరఘట్టం సచివాలయం 1 పరిధిలో వైఎస్సార్ పార్టీ జెండాను ప్రభుత్వ విప్ పాలవలస విక్రాంత్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వైకాపా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో వీరఘట్టం ఎంపీపీ దమలపాటి వెంకటరమణనాయుడు, కర్రి లీలాప్రసాదరావు, కర్రి గోవిందరావు, దిబ్బ లలితకుమారి, బోగి మణి, బురాడ లక్ష్మినారాయణ, కెంగువ ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా జిల్లా కోశాధికారి లోతుగెడ్డ చేతుల మీదుగా చేప పిల్లలు పంపిణీ


కొత్తూరు, నవంబర్ 10 ప్రభాతవార్త



మండలంలోని కంఠమానుగూడలో స్థానిక మండల పరిషత్ వైస్ ఎంపీపీ వైకాపా జిల్లా కోశాధికారి లోతుగెడ్డ తులసీవరప్రసాదరావు చేతుల మీదుగా చేపపిల్లల పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనుల అభివృద్ధి కొరకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చేస్తున్న కృషి ఎంతో గొప్పదని ఆయన అన్నారు. చేపపిల్లల పెంపకం ద్వారా గ్రామానికి అదనపు ఆదాయం పొందవచ్చున్నారు. కార్యక్రమంలో ఆయన వెంట ఎంపీపీ సవర సావిత్రి, మండల ప్రత్యేక ఆహ్వానితులు అంపిలి ప్రశాంత్, మెట్టూరు బిట్ 3 సర్పంచ్ కొయిలాపు శ్రీనివాసరావు, స్కూల్ కమిటీ చైర్మన్ వడమ శ్రీను, బడ్డి త్రినాథ్, వైఎస్సార్ సీపీ టీం జగనన్న సోషల్ మీడియా సభ్యులు ఇసై ప్రశాంత్‌కుమార్, రేగానా తిరుపతిరావు, రవ్వల మన్మోహన్ తదితరులు ఉన్నారు.

## జెడ్పీటీసీ వసంతరెడ్డి జన్మదిన వేడుకల్లో అభిమానుల సందడి

సంతబొమ్మాళి, నవంబర్ 10 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలం జెడ్పీటీసీ పాల వసంతరెడ్డి జన్మదిన వేడుకలు అభిమానులు కోలహంతో సందడిగా మారింది. హెచ్ఎన్‌పేట వైసీపీ కార్యాలయం వద్ద శుక్రవారం వసంతరెరడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో అభిమానులతో పాటు వైసీపీ పార్టీ శ్రేణులు పెద్దఎత్తున పాల్గొని వసంతరెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. అభిమానుల మధ్య కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఈ సందర్భంగా వేడుకల్లో పాల్గొన్న వారికి వసంతరెడ్డి స్వీట్ బాక్స్‌లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా వసంతరెడ్డిని పార్టీ నాయకులు, అభిమానులు పూలహారాలతో సత్కరించారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వార్డు మెంబర్లు, అభిమానులు పాల్గొని మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని ఉన్నతమైన పదవులు సాధించాలని ఆశీర్వదించారు. అనంతరం టెక్కలిలో వసంతరెడ్డి నివాసం వద్ద, పార్టీకార్యాలయంలో టెక్కలి నియోజకవర్గం 4 మండలాల నుంచి వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు.



పాతపట్నం ఎస్సై మహమ్మద్ యాసిన్ శుక్రవారం స్థానిక బస్టాండ్ వద్ద దిశా యాప్ గురించి ప్రయాణికులకు తెలియజేస్తూ వినియోగదారుల సెల్‌ఫోన్‌లో దిశా యాప్‌ను లోడ్ చేస్తున్నారు. ప్రభాతవార్త-పాతపట్నం

11-11Pg10:Layout 1 11/11/23 12:08 AM Page 1



# అఫ్ఘాన్‌పై 5 వికెట్ల తేడాతో సఫారీలు ఘన విజయం

## ఆఖరి లీగ్ మ్యాచ్‌లో 244 పరుగులకు అఫ్ఘానిస్తాన్ ఆలౌట్




**అహ్మదాబాద్, నవంబరు 10, ప్రభాతవార్త:** అఫ్ఘాన్‌పై 5 వికెట్ల తేడాతో దక్షిణాఫ్రికా ఘన విజయం సాధించింది. అహ్మదాబాద్ వేదికగా శుక్రవారం వన్డే వరల్డ్ కప్‌లో ఇంకా 15 బంతులు మిగిలి ఉండగా 47.3 ఓవర్లలో 247 పరుగులు చేసి దక్షిణాఫ్రికా గెలుపును కైవసం చేసుకుంది. సెమీస్ చేరే అవకాశాలు లేనప్పటికీ విజయం కోసం ఆఖరి వరకూ ఆఫ్ఘాన్ జట్టు పోరాడింది. అఫ్ఘాన్లు నిర్దేశించిన 245 పరుగుల స్వల్ప ఛేదనలోనూ సఫారీలు తడబడ్డారు. ఒకానొక దశలో 130 పరుగులకే 4 వికెట్లు కోల్పోయిన వాండర్ డస్సెన్ (76 నాటౌట్) నిలకడగా ఆడుతూ దక్షిణాఫ్రికా జట్టును విజయతీరాలకు చేర్చారు. క్వింటన్ డికాక్ 41 పరుగులు, డెంబ బవుమా 23 పరుగులు, ఐడెన్ మార్క్రమ్ 25 పరుగులు, హెన్రిచ్ క్లాసెన్ 10 పరుగులు, డేవిడ్ మిల్లెర్‌క 24 పరుగులు, ఆండిలే ఫెహ్లుక్వాయో నాటౌట్‌గా 39 పరుగులు చేశారు. ఇక వన్డే వరల్డ్ కప్‌లో సెమీస్ ఆశలు సజీవంగా ఉండాలంటే భారీ తేడాతో నెగ్గాల్సిన మ్యాచ్‌లో అఫ్ఘాన్ చేతులెత్తేసింది. తమ ఆఖరి లీగ్ మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఆఫ్ఘాన్ మరో ఆలోచన లేకుండా మొదట బ్యాటింగ్ ఎంచుకుంది. అయితే ఆఫ్ఘానిస్తాన్ నిర్ణీత 50 ఓవర్లలో 244 పరుగులకు ఆలౌట్ అయింది. టోర్నీ ఆసాంతం నిలకడగా రాణిస్తున్న టాపార్డర్ బ్యాటర్లు విఫలమయ్యారు. ఆల్ రౌండర్ అజ్మతుల్లా ఒమర్జాయ్ 107 బంతుల్లో 97 పరుగులు చేసి నాటౌట్‌తో 7 ఫోర్లు, 3సిక్సర్లు చేసి తృటిలో సెంచరీని కోల్పోయాడు. ఓపెనర్లు రహ్మానుల్లా గుర్బాజ్ 22 బంతుల్లో 25 పరుగులు, 3 ఫోర్లు, 1 సిక్సర్ చేయగా, ఇబ్రహీం జద్రాన్ 30 బంతుల్లో 15 పరుగులు, 3 ఫోర్లు చేసి తొలి వికెట్‌కు 41 పరుగులు జోడించారు. కానీ నాలుగు పరుగుల వ్యవధిలో అఫ్ఘాన్ ఓపెనర్లతో పాటు, కెప్టెన్ హష్మతుల్లా షాహిది (2) వికెట్లను కోల్పోయారు. 45 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయిన అఫ్ఘాన్ రెహ్మత్ షా 46 బంతుల్లో 26 పరుగులు, 2 ఫోర్లు, అజ్మతుల్లా ఆదుకునే ప్రయత్నం చేశారు. ఈ జోడీ నాలుగో వికెట్‌కు 49 పరుగులు జోడించింది. అర్ధ సెంచరీ భాగస్వామ్యం నెలకొల్పిన ఈ జోడీని లుంగి ఎంగిడి విడదీశాడు. ఆ తర్వాత అఫ్ఘాన్ క్రమం తప్పకుండా వికెట్లు కోల్పోయింది.

ఇక్రామ్ అలిఖిల్ 12 పరుగులు, మహ్మద్ నబీ 2 పరుగులు, రషీద్ ఖాన్ 14 పరుగులతో విఫలమయ్యారు. ఒక వైపు వికెట్లు పడుతున్నా అజ్మతుల్లా మాత్రం పట్టుదలతో బ్యాటింగ్ చేసి 71 బంతుల్లోనఅర్ధ సెంచరీకి చేరుకున్నాడు ఈ వరల్డ్‌కప్‌లో అజ్మతుల్లాకు ఇది మూడో హాఫ్ సెంచరీ. రషీద్ ఖాన్ నిష్క్రమించగానే అఫ్ఘాన్ ఇన్నింగ్స్ త్వరగానే ముగుస్తుందని భావించినా లోయరార్డర్‌లో నూర్ అహ్మద్ 32 బంతుల్లో 26 పరుగులు, 4ఫోర్లు చేసి కొద్దిసేపు వికెట్ల పతనాన్ని అడ్డుకున్నాడు.

అజ్మతుల్లా, నూర్‌లు 8వ వికెట్‌కు 44 పరుగులు జోడించగా, ఈ జోడీని కొయెట్జ్ విడదీశాడు. ఇక ఎంగిడి వేసుకున్న 47వ ఓర్లో 4, 6 తో 80 పరుగుల్లోకి వచ్చిన అజ్మతుల్లా అతడే వేసిన 49వ ఓవర్లో సిక్సర్ బాది 90 పరుగుల్లోకి రావడంతో అందరి కళ్లూ అతడి సెంచరీ మీద పడ్డాయి. రబాడా వేసిన చివరి ఓవర్లో నవీన్ ఉల్ హక్ తొలి బంతికి సింగిల్ తీశాడు. అజ్మతుల్లా రెండో బాల్‌కు సింగిల్‌కు రాగా మూడో బంతికి నవీన్ ఒక్క పరుగు తీసి అజ్మత్‌కు స్ట్రైక్ ఇచ్చాడు కానీ 4, 5 బంతికి పరుగు రాలేదు. ఆఖరి బందికి నవీన్ ఉల్ హఖ్ రనౌట్ అవడంతో ఆఫ్ఘాన్ ఇన్నింగ్స్ ముగిసింది. సఫారీ బౌలర్లలో కొయెట్జ్ నాలుగు వికెట్లు తీయగా, ఎంగిడి, మహారాజ్‌లు తలా రెండు వికెట్లు పడగొట్టారు.

# ఏషియన్ ఆర్చరీ చాంపియన్‌షిప్‌లో

# భారత్‌కు మూడు స్వర్ణాలు

న్యూఢిల్లీ: ఏషియన్ ఆర్చరీ చాంపియన్‌షిప్‌లో భారత్‌కు ఒకే రోజు మూడు స్వర్ణాలు, ఒక రజతం, ఒక కాంస్యం దక్కింది. భారత స్టార్ ఆర్చర్ ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వెన్నం జ్యోతి సురేఖ అంతర్జాతీయ వేదికపై మరోసారి సత్తా చాటింది. థాయిలాండ్‌లో జరుగుతున్న ఏషియన్ అర్చరీ చాంపియన్‌షిప్‌లో టీమ్ ఈవెంట్‌లో స్వర్ణం, వ్యక్తిగత ఈవెంట్‌లో రజతం గెలుచుకుంది. మహిళల కాంపౌండ్ ఈవెంట్‌లో జ్యోతి, పర్ణీత్ కౌర్, అదితి స్వామిలతో కూడిన భారత జట్టు విజేతగా నిలిచింది. ఫైనల్‌లో భారత జట్టు 234-233 తేడాతో చైనీస్ తైపీకి చెందినవాంగ్‌లు యున్, చెన్ యి హ్సు వాన్, హువాంగ్ జో త్రయాన్ని ఓడించి గోల్డ్ మెడల్ సాధించింది.

మహిళల కాంపౌండ్ వ్యక్తిగత ఈవెంట్‌లో పర్ణీత్ కౌర్ ఆసియా చాంపియన్‌గా అవతరించింది. ఫైనల్‌లో పర్ణీత్ కౌర్ 145(9)-145(8) తేడాతో జ్యోతి సురేఖపై గెలిచింది. మొదటి మూడో గేములు ముగిసే సరికి 87-85తో జ్యోతిని లీడ్‌లో ఉండగా, ఆ తర్వాత పర్ణీత్ పుంజుకుంది. గాలుగో గేమ్‌లో పైచేయి సాధించి, ఐదో గేమ్‌ను గ్రా చేసుకున మ్యాచ్‌ను టై బ్రేకర్‌కు మళ్లించి మరీ విజయం సాధించింది. అంతర్జాతీయ స్థాయిలో పర్ణీత్ కౌర్‌కు ఇదే తొలి స్వర్ణం. మరోవైపు జ్యోతి రజతంతో సరిపెట్టి టోర్నీలో రెండో పతకం గెలుచుకుంది. అలాగే అదితి స్వామి, ప్రియాన్స్‌లతో కూడి భారత ద్వయం 156-151 తేడాతో థాయిలాండ్ జంటను ఓడించింది.

అలాగే పురుషుల కాంపౌండ్ కేటగిరీలో అభిషేక్ శర్మ 147-146 తేడాతో కొరియాకు చెందిన జూ జైహున్‌పై నెగ్గి కాంస్య పతకం సాధించాడు. దాంతో ఒక్క రోజునే భారత్ మూడు స్వర్ణాలు, ఒక రజతం, ఒక కాంస్యం గెలుచుకుంది. దాంతో టోర్నీలో పతకాల సంఖ్య 7కు చేరింది.

# శ్రీలంకకు షాకిచ్చిన ఐసిసి

## సభ్యత్వం సస్పెండ్ చేస్తూ కీలక నిర్ణయం

**న్యూఢిల్లీ:** వరల్డ్ కప్‌లో వరుస ఓటములతో పాటు, క్రికెట్ బోర్డు సభ్యులందరినీ తొలగిస్తూ ఆ దేశ ప్రభుత్వం తీసుకున్న నిర్ణంతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న శ్రీలంక క్రికెట్ బోర్డు (ఎస్ఎల్‌సీ)కు మరో భారీ షాక్ తగిలింది. ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ)లో ప్రస్తుతం ఉన్న ఫుల్ మెంబర్‌షిప్ హోదా కలిగిన శ్రీలంక జట్టు సభ్యత్వాన్ని సస్పెండ్ చేస్తున్నట్లు శుక్రవారంనసంచలన ప్రకటన చేసింది. నశ్రీలంక క్రికెట్ స్వయం ప్రతిపత్తితో వ్యవహరించలేకపోతుందని, బోర్డులో ప్రభుత్వం జోక్యం చేసుకోవడంపై ఐసీసీ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. సభ్యత్వాన్ని సస్పెండ్ చేస్తూ తీసుకున్న నిర్ణం తక్షణమే అమల్లోకి వస్తుందని తెలిపింది.

# నేడు పెరేడ్ గ్రౌండ్స్‌లో బిజెపి ఆధ్వర్యంలో మాదిగల విశ్వరూప సభ

## ప్రధాని మోడీ రాక సందర్భగా భారీ బందోబస్తు, పరిసర ప్రాంతాలలో ట్రాఫిక్ ఆంక్షలు

**హైదరాబాద్, నవంబర్ 10, ప్రభాతవార్త:** సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో శనివారం నాడు బిజెపి ఆధ్వర్యంలో జరగనున్న మాదిగల విశ్వరూప సభకు ప్రధాని నరేం ద్ర మోది సహా బిజెపి ప్రముఖులు హాజరు కానుండడంతో పరేడ్ గ్రౌండ్స్‌తో పాటు పరిసర ప్రాంతాలలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇప్పటికే పరేడ్ గ్రౌండ్స్‌ను ఎస్‌పిజి కమెండోలు తమ స్వాధీనంలోకి తీసుకోగా వారికి సహకరించేందుకు సిటీ పోలీసులు రంగంలో దిగారు. భద్రతా ఏర్పాట్లను కొత్వాల్ సందీప్ శాండి ల్యాతో పాటు శాంతి భద్రతల అదనపు కొత్వాల్ విక్రం సింగ్ మాన్ సహా ఇతర అధికారులు స్వయంగా పర్యవేక్షించ సాగారు. సభా వేదికపై ముందుగా నిర్ణయించిన వారు మినహా ఇతరులను అనుమతించబోమని పోలీసు అధికారులు తెలిపారు. మోది పాల్గొననున్న వేదిక సహా మొత్తం పరేడ్ గ్రౌండ్స్‌ను ఎస్‌పిజి కమెండోలు క్షుణ్ణంగా తనిఖీ చేశారు.

**ప్రధాని మోడీ సభ నేపథ్యంలో ట్రాఫిక్ ఆంక్షలు**

కాగా, ప్రధాని మోది పాల్గొననున్న మాదిగల విశ్వరూప సభ నేపథ్యంలో పరేడ్ గ్రౌండ్స్ పరిసరాలలో శనివారంవారం మధ్యాహ్నం రెండు గంటల నుంచి రాత్రి ఎనిమిది గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ఈ మేరకు సిటీ ట్రాఫిక్ చీఫ్ సుధీర్‌బాబు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా సికింద్రాబాద్, టివోలి జంక్షన్, పరేడ్ గ్రౌండ్స్ పరిసరాలలో ట్రాఫిక్ రద్దీ వుండే వీలున్నందున ఈ మార్గాలలో రాకపోకలు సాగించే వారు ఇతర మార్గాలను ఎంచుకోవాలని సుధీర్ బాబు కోరారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, జెబిఎస్‌కు వచ్చే ప్రయాణీకులు ముందుగానే బయలు దేరాలని ఆయన కోరారు. ఇదే సమయంలో చిలకలగూడ చౌరస్తా, ఆలుగడ్డ బావి చౌరస్తా, సంగీత్ చౌరస్తా, వైఎంసిఎ చౌరస్తా, ప్యాట్నీ చౌరస్తా, ఎస్‌బిహెచ్ చౌరస్తా, ప్లాజా, సిటిఓ జంక్షన్, బ్రూక్‌బాండ్ జంక్షన్, టివోలి జంక్షన్, స్వీకార్, ఉప కార్ జంక్షన్, సికింద్రాబాద్ క్లబ్, తిరుమల్ గిరి చౌరస్తా, తాడ్‌బండ్ చౌరస్తా, సెంటర్ పాయింట్, డై మండ్ పాయింట్, బోయిన్‌పల్లి చౌరస్తా, రసూల్‌పురా, బేగంపేట్ లలో ట్రాఫిక్ ఇబ్బందులు వుంటాయని గుర్తించారు. ఈ ప్రాంతాల గుండా రాకపోకలు సాగించే వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని ట్రాఫిక్ చీఫ్ కోరారు.

**ట్రాఫిక్ మళ్లింపు వివరాలు**

1. బోయిన్‌పల్లి తాడ్‌బండ్ నుంచి టివోలి వైపు వచ్చే వాహనాలను బ్రూక్‌బాండ్, రాణీగంజ్ వైపు మళ్లిస్తారు. 2. సంగీత్ చౌరస్తా నుంచి బేగంపేట్ వచ్చే వాహనాలను వైఎంసిఎ నుంచి బాలంరాయి వైపు మళ్లిస్తారు. 3. బేగంపేట్ నుంచి సంగీత్ చౌరస్తా వైపు వచ్చే వాహనాలను స్వీకార్ ఉపకార్ మీదుగా బాలంరాయి వైపు మళ్లిస్తారు. 4 కార్ఖానా నుంచి ప్యాట్నీ వైపు వచ్చే వాహనాలను క్లాక్ టవర్ వైపు మళ్లిస్తారు. 5. సికింద్రాబాద్ ఎస్‌బిహెచ్ నుంచి స్వీకార్ ఉపకార్ వైపు వచ్చే వాహనాలను వైఎంసిఎ వైపు మళ్లిస్తారు. 6. ఆర్‌టిఎ తిరుమల్‌గిరి నుంచి ప్లాజా వైపు వచ్చే వాహనాలను బాలంరాయి వైపు మళ్లిస్తారు. 7. టివోలి చౌరస్తా నుంచి ప్లాజా వైపు వచ్చే మార్గాన్ని ఇరువైపులా మూసివేస్తారు. 8. జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు నుంచి బేగంపేట్ వైపు వచ్చే వాహనాలను పంజాగుట్ట నుంచి ఖైరతాబాద్ వైపు మళ్లిస్తారు.

# బైజూస్‌కు షాకిచ్చిన కోర్టు!

**వాషింగ్టన్, నవంబరు 10:** ఆర్థిక కష్టాల్లో కొట్టుమిట్టాడుతున్న ఎడ్‌టెక్ సంస్థ బైజూస్‌కు మరో షాక్ తగిలింది. కంపెనీకి చెందిన ఓ యూనిట్‌ను రుణదాతల గ్రూప్ తమ అధీనంలోకి తీసుకోవడాన్ని డెలావెర్ ఛాన్సరీ కోర్టు సమర్థించింది. బైజూస్ పలుసార్లు రుణ చెల్లింపు నిబంధనలను ఉల్లంఘించిందని నిర్ధారించింది. బైజూస్‌కు రెడ్‌వుడ్ ఇన్వెస్ట్‌మెంట్స్, సిల్వర్ పాయింట్ కేపిటల్ సహా మరికొన్ని సంస్థలు 1.2 బిలియన్ డాలర్ల రుణాన్ని అందచేశాయి. కానీ కొవిడ్ తర్వాత ఎడ్‌టెక్ బిజినెస్ దెబ్బ తినడంతో కష్టాల్లో కూరుకుపోయిన బైజూస్ వాయిదాలను సకాలంలో చెల్లించలేకపోయింది. ఇది రుణ ఎగవేతకు దారితీసింది. ఫలితంగా నిబంధనల ప్రకారం, రుణదాతలు ఎంపిక చేసిన టిమోతీ పోల్ అనే వ్యక్తి కంపెనీకి చెందిన 'బైజూస్ ఆల్ఫా'లో ఏకైక డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టారు. ఈ నియామకం రుణ షరతుల ప్రకారమే జరిగినట్లు తాజాగా కోర్టు తేల్చింది. ఆయన




నియామకాన్ని సవాల్ చేస్తూ బైజూస్ వేసిన పిటిషన్‌ను కొట్టివేసింది. రోజురోజుకీ బైజూస్ ఆర్థిక కష్టాలు పెరిగిపోతున్న నేపథ్యంలో 1.2 బిలియన్ డాలర్ల రుణాన్ని వసూలు చేసుకోవడం కోసం రుణదాతలు తీవ్ర ఒత్తిడి తెస్తున్నారు. ఈ క్రమంలో కంపెనీ రుణ అవసరాల నిమిత్తం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 'స్పెషల్ పర్పస్ వెహికల్' బైజూస్ ఆల్ఫాను తమ ప్రయోజనాలను రక్షించేలా హోల్డింగ్ కంపెనీలా మార్చినట్లు రుణదాతల తరపు న్యాయవాది తెలిపారు. ఎడ్‌టెక్ కంపెనీని పూర్తిగా టేకోవర్ చేయడం తమ ఉద్దేశం కాదని స్పష్టం చేశారు.

# చైనా బ్యాంకు ఐసిబిసిపై సైబర్ దాడి

**బీజింగ్, నవంబరు 10:** చైనాకు చెందిన అతిపెద్ద బ్యాంకు 'ఇండస్ట్రియల్ అండ్ కమర్షియల్ బ్యాంకు ఆఫ్ చైనా లిమిటెడ్ (ఐసిబిసి)' అమెరికా యూనిట్‌పై సైబర్‌దాడి జరిగింది. దీంతో ఈ సంస్థ కొన్ని యూఎస్ ట్రెజరీ ట్రేడ్‌లను నిర్వహించలేకపోయింది. దాడి ప్రభావం మరింత విస్తరించకుండా కొన్ని వ్యవస్థలను వేరుచేయడం వల్లే ట్రేడ్‌లను నిలిపివేయాల్సి వచ్చిందని కంపెనీ వివరించింది. వీటిని తర్వాత ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా సెటిల్ చేసినట్లు వెల్లడించింది. ఈ వారంలోనే ఈ ఘటన జరిగినట్లు తెలిపింది. న్యూయార్క్ కేంద్రంగా పనిచేస్తున్న ఈ కంపెనీ తాజా సైబర్‌దాడిపై విచారణ చేపట్టినట్లు ఐసిబిసి వెల్లడించింది. అలాగే దర్యాప్తు సంస్థలకూ సమాచారం ఇచ్చినట్లు తెలిపింది. కంపెనీ బ్యాంకింగ్, మెయిల్ సహా ఇతర ఏ వ్యవస్థలపై దాడి ప్రభావం లేదని స్పష్టం చేసింది. దీనిపై సంస్థ ఇంతకుమించి ఎలాంటి విషయాలను బహిర్గతం




చేయలేదు. అయితే రష్యన్ మాట్లాడే ర్యాన్‌సమ్‌వేర్ సిండికేట్ అయిన లాక్‌బిట్ గ్రూప్ ఈ దాడి వెనకాల ఉన్నట్లు కొన్ని నివేదికలు వెల్లడించాయి. పాత సోవియట్ యూనియన్‌లో లేని దేశాలపై ఈ గ్రూప్ సైబర్ దాడులకు పాల్పడుతుంటుందని తెలిపాయి. 2019 నుంచి ఇది క్రియాశీలకంగా పనిచేస్తున్నట్లు సమాచారం. ఇప్పటి వరకు వేలాది సంస్థలపై ఇది సైబర్‌దాడులకు పాల్పడ్డట్లు తెలుస్తోంది.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, నవంబరు 10:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల సంకేతాల మధ్య ఉదయం నష్టాలతో ప్రారంభించిన సూచీలు చివరలో ఒక్కసారిగా వచ్చిన కొనుగోళ్ల మద్దతు లభించడంతో లాభాల్లో ముగిసాయి. రాబోయే రోజుల్లో మరిన్ని రేట్ల పెంపులు తప్పకపోవచ్చని అమెరికా ఫెడ్ చైర్మన్ పావెల్ చేసిన వ్యాఖ్యలతో పాటు రూపాయి బల హీనతలు కూడా సూచీలపై ప్రతికూల ప్రభావం చూపాయి. చివరికి సెన్సెక్స్ 72.48 పాయింట్లు పెరిగి 64,904.68 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 30.05 పాయింట్లు పెరిగి 19,425.35 పాయింట్ల వద్ద నిలిచింది. ఎన్‌టిపిసి, టెక్ మహీంద్రా, అల్ట్రాటెక్ సిమెంట్స్, బజాజ్ ఫైనాన్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, యాక్సిస్ బ్యాంకు, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టాటా స్టీల్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, టాటా మోటార్స్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. మహీంద్రా అండ్ మహీంద్రా, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, టైటాన్, ఇండస్ ఇండ్ బ్యాంకు, ఇన్ఫోసిస్, టిసిఎస్, విప్రో, ఏసియన్ పెయింట్స్, మారుతి సుజుకి వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. సెప్టెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో హిండాల్కో ఇండస్ట్రీస్ ఏకీకృత ఆదాయం వార్షిక ప్రాతిపదికన 3.6 శాతం తగ్గి రూ.54,169 కోట్లకు చేరింది. ఏకీకృత లాభం 0.4శాతం తగ్గి రూ.2,196 కోట్లుగా నమోదైంది. కంపెనీ షేరు శుక్రవారం 0.71 శాతం నష్టపోయి రూ.481 వద్ద నిలిచింది.



# వాణిజ్యం

# ఎం అండ్ ఎం లాభం రూ.3,451 కోట్లు

**ముంబై, నవంబరు 10:** మహీంద్రా అండ్ మహీంద్రా శుక్రవారం తన రెండవ త్రైమాసికం ఫలితాలు విడుదల చేసింది. రూ.3,451.88 కోట్ల స్టాండ్‌లోన్ నికర లాభాన్ని నివేదించింది. గత ఆర్థిక సంవత్సరం ఇదే త్రైమాసికంలో రూ.2,068 కోట్ల నుంచి 66.9శాతం తీవ్ర వృద్ధిని నమోదు చేసింది. 2024లో కార్యకలాపాల ద్వారా ఆటోమొబైల్ మేజర్ స్వతంత్ర రాబడి 15.7శాతం పెరిగి రూ.21,010.13 కోట్ల నుంచి రూ.24,చ309.89 కోట్లకు చేరుకుంది. ఆపరేటింగ్ స్థాయిలో సెప్టెంబర్ 2023తో ముగిసిన త్రైమాసికంలో వడ్డీ, పన్ను, తరుగుదల, రుణ విమోచనకు ముందు ఆదాయాలు 20శాతం పెరిగి రూ.2,443 కోట్ల నుంచి రూ.2,935 కోట్లకు చేరింది. ఎబిటా మార్జిన్ 11.6శాతం నుంచి 12.1శాతానికి పెరిగింది. ఏకీకృత ప్రాతిపదికన మహీంద్రా అండ్ మహీంద్రా ఆదాయం 15శాతం పెరిగి 34,436కోట్లకు చేరుకుంది. నికర లాభం 6శాతం పెరిగి రూ.2,348కోట్లకు చేరుకుంది. రెండవ త్రైమాసికంలో ఆటో, ఫార్మ్, సర్వీసెస్ అంతటా నిర్వహణ పనితీరు బలంగా ఉంది. ఆటో వేగంగా వృద్ధి చెంది దాని నిర్వహణ లాభాలను రెట్టింపు చేసింది. కఠినమైన మార్కెట్ పరిస్థితులు ఉన్నప్పటికీ వ్యవసాయం నిలకడగా కొనసాగుతోంది. సమీక్షిస్తున్న త్రైమాసికంలో ఆటోమోటివ్ సెగ్మెంట్ సంవత్సరానికి 22శాతం విలువైన ఆదాయ వృద్ధిని సాధించి రూ.18,405.46 కోట్లకు చేరుకుంది. సెగ్మెంట్ లాభం రూ.883.11 కోట్ల నుంచి 88శాతం పెరిగి రూ.1,662.35 కోట్లకు చేరుకుంది. ఆటో సెగ్మెంట్ 18శాతం వృద్ధితో 22.078 యూనిట్ల వద్ద అత్యధిక త్రైమాసిక వాల్యూమ్‌లను నమోదు చేసింది. ట్రాక్టర్ మార్కెట్ వాటా 150 బిపిఎస్ పెరిగి 41.6శాతానికి చేరుకుంది. ఇది ఒక దశాబ్దంలో దాని అత్యధిక రెండవ త్రైమాసిక మార్కెట్ వాటాగా ఉంది. 'మేము బలమైన హెచ్1 ఎఫ్24 ఆపరేటింగ్ పనితీరును ఇపిఎస్‌తో రూ.52.4కి అందించాము. 18శాతం పెరిగింది. మా మూలధన కేటాయింపు చర్యల ద్వారా కార్యాచరణ కొలమానాలు మరియు విలువ సృష్టిపై దృష్టిసారించాం. మేము 18శాతం కంటే ఎక్కువ ఆర్ఓఇని అందించడం కొనసాగిస్తునాం' అని మహీంద్రా అండ్ మహీంద్రా లిమిటెడ్ గ్రూప్ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ మనోజ్ భట్ అన్నారు. రెండవ త్రైమాసికంలో ఆటో, ఫార్మ్, సర్వీసెస్‌లో నిర్వహణ పనితీరు పటిష్టంగా ఉందని మహీంద్రా అండ్ మహీంద్రా లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ అండ్ సిఇఒ డాక్టర్ అనీష్ షా తెలిపారు. ఆర్థిక ఫలితాలు విశ్లేషకుల అంచనాలను మించిపోయాయి. ఐదు బ్రోకరేజ్ సంస్థల సగటు అంచనా ప్రకారం కంపెనీ పిఏటి సంవత్సరానికి 37 శాతం పెరిగి రూ.2,844 కోట్లకు చేరుకుంటుందని అంచనా వేశారు.

# పవన్ ముంజాల్ ఆస్తులు జప్తు

**న్యూఢిల్లీ, నవంబరు 10:** ప్రముఖ వాహన తయారీ సంస్థ హీరో మోటోకార్ప్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ ముంజాల్‌కు చెందిన రూ.24.95 కోట్ల విలువ చేసే ఆస్తులను జప్తు చేసినట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ తెలిపింది. ఆయనపై నమోదైన మనీలాండరింగ్ కేసు దర్యాప్తులో భాగంగానే ఈ చర్యలు చేపట్టినట్లు శుక్రవారం వెల్లడించింది. భారత్ నుంచి విదేశీకరెన్సీని అక్రమంగా తరలించారంటూ పవన్‌ముంజాల్ సహా మరికొందరిపై 'డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్' ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగానే దర్యాప్తు చేపట్టినట్లు ఇడి తెలిపింది. 54 కోట్ల విలువ చేసే విదేశీ కరెన్సీని పవన్ ముంజాల్ భారత్ నుంచి బయటకు తరలించారని డిఆర్ఐ తమ ఫిర్యాదులో ఆరోపించింది. దీనిపై దర్యాప్తు జరపగా పవన్ ముంజాల్ ఈ కరెన్సీని ఇతరుల పేరు మీద జారీచేసి, తర్వాత దాన్ని ఆయన విదేశాల్లో తన వ్యక్తిగత ఖర్చులకు వాడుకున్నట్లు ఇడి తెలిపింది. ఈ విదేశీ నిధులను ఓ ఈవెంట్ మేనేజ్‌మెంట్ కంపెనీ తమ ఉద్యోగుల పేరు మీద వివిధ డీలర్లనుంచి విత్‌డ్రాచేసినట్లు పేర్కొంది. సదరుకంపెనీ ఈమొత్తాన్ని పవన్ ముంజాల్ రిలేషన్‌షిప్ మేనేజర్‌కు ఇచ్చినట్లు తెలిపింది. ఆయన దీన్ని పలు బిజినెస్ ట్రిప్పుల్లో విదేశాలకు వెళ్లినప్పుడు సీక్రెట్‌గా తీసుకెళ్లినట్లు వివరించింది. రెమిటెన్స్ స్కీమ్ ప్రకారం ఒక వ్యక్తి ఒక యేడాదిలో 2.5 లక్షల డాలర్లు మాత్రమే తీసుకెళ్లడానికి అనుమతి ఉంటుంది.

# ఉద్యోగులకు ఇపిఎఫ్ఒ గుడ్‌న్యూస్

**ముంబై, నవంబరు 10:** ఉద్యోగ భవిష్యనిధి సంస్థ (ఇపిఎఫ్ఒ) ఉద్యోగులకుగుడ్‌న్యూస్ అందించింది. 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పిఎఫ్ నిల్వలపై వడ్డీ మొత్తానికి పిఎఫ్ ఖాతాదారుల ఖాతాల్లో జమ చేస్తోంది. ఇప్పటికే కొందరి ఖాతాల్లో వడ్డీ మొత్తాలు జమఅవ్వగా, ఇంకా పలువురి ఖాతాల్లో జమకావాల్సి ఉంది. అకౌంట్లలో కనిపించడానికి కాస్త సమయం పడుతుందని ఇపిఎఫ్ఒ ఓ ఎక్స్ యూజర్‌కు ఇచ్చిన సమాధానంలో పేర్కొంది. 2022-23ఆర్థిక సంవత్సరానికి ఇపిఎఫ్ నిల్వలపై 8.15 శాతం వడ్డీ చెల్లించేందుకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. దీంతో ఇపిఎఫ్ఒ వడ్డీని ఆయా ఖాతాల్లో జమ చేస్తోంది. ఇపిఎఫ్ వడ్డీ మొత్తం జమా అయ్యిందో లేదో ఇపిఎఫ్ఒ వెబ్‌సైట్ ద్వారా తెలుసుకోవచ్చు. ఇపిఎఫ్ఒ వెబ్‌సైట్‌లో సర్వీసెస్ విభాగంలోకి వెళ్లి 'ఫర్ ఎంప్లాయీస్' సెక్షన్ ఎంచుకోవాలి. అందులో మెంబర్ పాస్‌బుక్‌ను ఎంచుకోవాలి. తర్వాత లాగిన్‌పేజీలో యుఎఎన్, పాస్‌వర్డ్‌తో లాగిన్ అవ్వడం ద్వారా ఇపిఎఫ్ బ్యాలెన్స్‌ను చెక్ చేసుకోవచ్చు. కేంద్రం తీసుకొచ్చిన ఉమాంగ్ యాప్ ద్వారా కూడా పిఎఫ్ వడ్డీ మొత్తం జమ అయ్యిందో లేదో చూసుకోవచ్చు. ఉమాంగ్ యాప్‌లో ఇపిఎఫ్ సెక్షన్‌లోకి వెళ్లి వ్యూ పాస్‌బుక్ ఆప్షన్ ఎంచుకోవాలి. ఆ తర్వాత యుఎఎన్ నంబర్ ఎంటర్ చేసి గెట్ ఒటిపి ఆప్షన్ ఎంచుకోవాలి. తర్వాత మొబైల్ నంబర్‌కు వచ్చే ఒటిపిని ఎంటర్ చేయాలి. అప్పుడు ఇపిఎఫ్ అకౌంట్ వివరాలు కనిపిస్తాయి. కావాలంటే ఇ-పాస్ బుక్‌ను పిడిఎఫ్ రూపంలో డౌన్‌లోడ్ కూడా చేసుకోవచ్చు.

# క్షీణించిన భారత్ రూపాయి

**న్యూఢిల్లీ, నవంబరు 10:** భారత రూపాయి రికార్డుస్థాయిలో పడిపోయింది. యుఎస్ ట్రెజరీ దిగుబడుల పెరుగుదల మధ్య ఆసియా దేశాల మార్కెట్ల బలహీనతతో యుఎస్ డాలర్‌తో పోలిస్తే భారత్ రూపాయి రికార్డు స్థాయికి పడిపోయింది. స్థానిక కరెన్సీ దాని మునుపటి ముగింపు 83.28తో పోలిస్తే డాలర్‌కి జీవితకాల కనిష్టస్థాయి 83.3050కి చేరుకుంది. రూపాయి శుక్రవారం సెషన్ ఫ్లాట్‌గా 83.28 వద్ద ప్రారంభమైంది. రూపాయి గతంలో జీవిత కాల కనిష్టస్థాయి 83.2950 ఆరు కరెన్సీల బుట్టకు వ్యతిరేకంగా గ్రీన్‌బ్యాక్ బలాన్ని అంచనా వేసే డాలర్ ఇండెక్స్ 0.02శాతం తగ్గి 105.89 వద్ద ట్రేడవుతోంది. గురువారం అమెరికా కరెన్సీతో రూపాయి ఒక పైసలు తగ్గి 83.28 వద్ద ముగిసింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.